బుధవారం 9-8-2017

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 10

సంచిక: 139



'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL





ON SALE
ఎలెక్ట్రానిక్స్
Apple iPhone SE (32GB)
₹26,000
₹19,999
Honor 6X (64GB)
₹13,999
₹12,999
Coolpad Note 5 Lite (16GB, 3GB RAM)
₹8,999
₹6,999
Intel Core i3 6th Gen Laptops
Starting at ₹25,990 ₹22,990
Seagate 1TB Hard Drive
₹7,999
₹4,099
Refrigerators
MIN 20% OFF
TP-Link Wireless-N Router
₹1,499
₹899
TCL 109.3 cm (43) 4K UHD LED TV
₹39,990
₹30,990
LG 28 Ltrs Convection Microwave Oven
₹13,990
₹11,990
boAt Headphones
MIN 50% OFF
ఫ్యాషన్
విమెన్స్ క్లాతింగ్
40-70% OFF
pantaloons
W
JEALOUS 21
People
మెన్స్ క్లాతింగ్
40-70% OFF
Levi's
GAP
VAN HEUSEN
MARKS & SPENCER
షూస్
40-70% OFF
adidas
Reebok
Bata
Clarks
వాచెస్
30-60% OFF
TITAN
CASIO
GIORDANO timewear
CITIZEN
ఇతర ఆఫర్లు
Fitbit Charge 2
amazon prime
₹14,999
₹9,749
Pigeon Cruise Induction Cooktop
₹3,195
₹1,199
Nivia Sports Products
MIN 30% OFF
Morphy Richards Iron
₹1,095
₹499
బెడ్‌షీట్స్
MIN 40% OFF
Bombay Dyeing
Raymond Home
SPACES
SWAYAM
బొమ్మలు
MIN 20% OFF
FUNSKOOL
Hot Wheels
LEGO
Barbie
గ్యాస్ స్టవ్‌లు
MIN 30% OFF
Prestige
Sunflame
Pigeon
Ambrane Power Banks
MIN 55% OFF
Cello Plastic Canister Set (18 Piece)
₹998
₹699
Electronic Accessories
amazonbasics
MIN 30% OFF
Samsung EVO Plus 32GB MicroSDHC Card
₹1,149
₹699
Kindle Paperwhite
₹10,999
₹8,999
Additional offers worth ₹4199
amazon.in
goomo
NO-COST EMI
Buy now, pay later in installments
అదనపు క్యాష్‌బ్యాక్*
15% యాప్ పై | 10% సైట్ పై
SBI Debit Card
SBI Card Make life simple
*కనీస లావాదేవీ: ₹5000, గరిష్ట క్యాష్‌బ్యాక్: ₹1500 ప్రతి కార్డ్ అకౌంట్ పై. SBI క్రెడిట్ కార్డ్ పై EMI లావాదేవీలు కూడా ఉన్నాయి.
AMAZON APP ని ఇప్పుడే డౌన్‌లోడ్ చేసుకోండి.
ప్రతిరోజు రాత్రి 9గంటలకు గోల్డెన్ అవర్ డీల్స్
amazon.in


‘ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి గొంతు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి’

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 10 సంచిక: 139

బుధవారం 9-8-2017



మాతోనే ఉన్నాడు

- ఫ్యామిలీలో

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సాక్షి స్పోర్ట్స్
బుధవారం 9-8-2017

తులసీ చైతన్యకు రజతం



ప్రపంచ పోలీసు క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ స్విమ్మర్ ఎం.తులసీ చైతన్య రజత పతకం సాధించాడు. అమెరికాలో జరుగుతున్న ఈ క్రీడల్లో విజయవాడకు చెందిన హెడ్ కానిస్టేబుల్ తులసీ 3.2 కిలో మీటర్ల ఓపెన్ స్విమ్మింగ్ రేసులో 49ని.02 సెకన్లలో గమ్యానికి చేరి రెండో స్థానాన్ని పొందాడు. 2013లో ఐర్లాండ్‌లోని బెల్‌ఫాస్ట్‌లో జరిగిన ప్రపంచ పోలీసు క్రీడల్లో తులసీ 3 స్వర్ణాలు గెలిచాడు.

సురేఖకు ప్రధాని అభినందన



'అర్జున అవార్డు'కు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసింది. ఈ సందర్భంగా ఆమెను అభినందించిన మోదీ... భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు, మురళీమోహన్, 'శాప్' చైర్మన్ పీఆర్ మోహన్ తదితరులు సురేఖ వెంట ఉన్నారు.

'బంగారు' బానిసలు!

ఒలింపిక్స్‌లో తమకు పతకం కావాలి... ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తమ దేశం జెండా ఎగరాలి... ఎలాగైనా, ఏం చేసైనా సరే! అందుకు డబ్బున్న దేశాలు ఎంచుకున్న మార్గం పేద దేశాల అథ్లెట్లను తీసుకొచ్చి తమ దేశం తరఫున ఆడించడం. వారికి ధన కనకాదుల ఆశ చూపించి తమ లక్ష్యం నెరవేర్చుకోవడం. బహ్రెయిన్, టర్కీ, అజర్‌బైజాన్, కజకిస్తాన్... దేశం పేరు ఏదైనా అందరి ఆలోచనలు ఒకటే. అద్దె ఆటగాళ్లు... అద్భుత ఫలితాలు, పతకాల పట్టికలో తమకు స్థానం.

సొంత దేశంలో చాలీ చాలని డబ్బు... దేవుడిచ్చిన బలమైన శరీరం తప్ప ఆటతో సొమ్ములు చేసుకునే అవకాశం లేదు. ఇలాంటి స్థితిలో తమ జీవితం మారిపోతుందనే నమ్మకంతో పరాయి దేశానికి వెళ్లేందుకు ఆఫ్రికా దేశాల అథ్లెట్లు సిద్ధమైపోతున్నారు. కానీ అక్కడ అడుగు పెట్టిన తర్వాత గానీ తమ జీవితం ముందు ఎలా ఉండబోతోందో వారికి తెలియడం లేదు. ఇస్తామన్న డబ్బులు, సౌకర్యాలు లేవు... పైగా దుర్భర పరిస్థితుల్లో వసతి, డోపింగ్ చేసేందుకు ఒత్తిడి... ఇదీ అక్కడి అసలు పరిస్థితి.



లిలీ అబ్దుల్లాయెవా



సాధించిన పతకాలతో లిలీ

ఆఫ్రికన్ అథ్లెట్ల విషాదం ◆ పతకాల వేటలో ధనిక దేశాల దుర్మార్గం
ఆశ చూపించి తమ దేశం తరఫున బరిలోకి ◆ ఆపై అథ్లెట్లకు వేధింపులు



రోజ్ చెలిమో

సాక్షి క్రీడా విభాగం

అథ్లెటిక్స్ ప్రపంచానికి సంబంధించి ఇదో చీకటి కోణం... ఆఫ్రికా దేశంలో పుట్టి ఎక్కడో మరో దేశం తరఫున పోటీ పడుతున్న ఆటగాళ్లపై జాలిని, సానుభూతిని పెంచే విషాద గాథ ఇది. దేశాలు మారినా, ఖండాలు దాటినా పేదవారి గురించి పెద్దల వ్యవహార శైలి ఎప్పుడూ ఒకేలా ఉంటుందని కళ్లకు కనిపించే వాస్తవం. విజయం సాధించే ఆటగాడికి ప్రపంచం జేజేలు కొట్టినా... వారి దృష్టిలో మాత్రం వారు 'క్రీడా బానిసలు' మాత్రమే. ఏ కొందరో తప్ప ఎక్కువ మంది ఆఫ్రికన్లకు ఇదే అనుభవం ఎదురవుతోంది. ఇదే విషయాన్ని ఇథియోపియా అథ్లెట్ లిలీ అబ్దుల్లాయెవా వెల్లడించింది. నాలుగేళ్ల పాటు యూరోప్ దేశం అజర్‌బైజాన్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆమె... అక్కడి పరిస్థితులను ప్రపంచం ముందుంచింది. వివరాలు లిలీ మాటల్లోనే...

'నేను అథ్లెటిక్స్‌లో రేస్‌లు గెలిస్తే మంచి జీతంతో పాటు ఇల్లు కొనిస్తామని, ఖరీదైన కార్లు కూడా ఇస్తామని అజర్‌బైజాన్ అధికారులు నాకు హామీ ఇచ్చారు. కానీ నాకు అందులో ఒక్కటీ దక్క లేదు. నా ప్రైజ్‌మనీని దొంగలు దోచుకెళ్లారు. బలవంతంగా డ్రగ్స్‌ను వాడించారు. ఒక్క మాటలో చెప్పాలంటే నన్ను బానిసగా చూశారు. ఆరంభంలో నెలకు 300 డాలర్ల ఇస్తామని, మంచి ఫలితం సాధిస్తే 1000 డాలర్లకు దానిని పెంచుతామని చెప్పారు. నేను యూరోపియన్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించాను. కానీ ఎప్పుడూ నెలకు 150 డాలర్లకు మించి ఇవ్వలేదు. ఎనిమిది నెలల తర్వాత నేను కోచ్‌ను నిలదీస్తే అతనే మిగిలిన డబ్బు ఉంచుకుంటున్నాడని తెలిసింది. 2011 యూరోపియన్ ఇండోర్ చాంపియన్‌షిప్‌లో 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్ పరుగులో నేను కాంస్యం సాధించాను. ఆ తర్వాత 2012 లండన్ ఒలింపిక్స్‌కు సన్నద్ధమయ్యే సమయంలో కోచ్‌లు నాతో ఆటలు మొదలు పెట్టారు. 2011 స్టాక్‌హోమ్ డైమండ్ లీగ్ సమయంలో నేను గాయపడ్డా ఎలాగైనా పరుగెత్తాలని బలవంతం చేశారు. ఒక రోజు కోచ్ నా దగ్గరకు వచ్చి నోరు తెరవమని చెప్పి నా నాలికపై ఒక టాబ్లెట్ పెట్టేశారు. దానిని నేను మింగేశాను. చివరకు ధైర్యం చేసి అడిగితే నీకు దీని వల్ల బలం వస్తుందని మాత్రమే చెప్పారు. ఆ ప్యాకెట్‌ను చూస్తే దానిపై ట్రిబ్యులస్ టెస్టోస్టెరాన్ అని రాసి ఉంది. దాని గురించి ఇంటర్‌నెట్‌లో వెతికితే ఎన్నో సైడ్ ఎఫెక్ట్‌లు కనిపించాయి. పిల్లలు పుట్టకపోవడం కూడా అందులో ఒకటి. మంచి జీవితం కోసం వస్తే భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని నేను కోపం ప్రదర్శించినా వారు పట్టించుకోలేదు. మరోసారి జార్జియాలో ట్రైనింగ్ క్యాంప్‌లో కూడా అతను నాకు కొన్ని ఇంజెక్షన్‌లు ఇచ్చాడు. ఒలింపిక్స్ పతకమే మన లక్ష్యమని, అందుకోసం బలంగా ఉండాలని కూడా చెప్పాడు (ఆ తర్వాత ఈ కోచ్‌పై జీవితకాల నిషేధం పడింది). చివరకు నాలుగేళ్ల తర్వాత నా విజయాలకు అక్కడి ప్రభుత్వం 25 వేల డాలర్లు మాత్రం ఇచ్చింది. అందులో 7 వేల డాలర్లు అక్కడి ఫెడరేషన్ అధ్యక్షుడే తీసేసుకున్నాడు. నేను ఇథియోపియాకు తిరిగొచ్చిన తర్వాత ఆ డబ్బు పంపిస్తానన్నాడు కానీ అది ఇప్పటికీ రాలేదు. అజర్‌బైజాన్ దేశం తరఫున బాగా ఆడేందుకు నేను ఎంతో శ్రమించాను. మంచి ఫలితాలు సాధించాను. కానీ వారు నన్ను మాత్రం చాలా హీనంగా చూశారు'.

వాళ్లవే పతకాలు...

ఆయిల్ సంపదలతో అలరారే దేశం బహ్రెయిన్. ఆ దేశపు ఒక్క దినార్ కెన్యా దేశపు 276 షిల్లింగ్స్ (రూపాయలు)తో సమానం! సహజంగానే ఈ డబ్బు అథ్లెట్లను ఆకర్షిస్తుంది. గత ఏడాది రియో ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్‌లో బహ్రెయిన్‌కు రెండు పతకాలు వచ్చాయి. మహిళల 3000 మీ. స్టీపుల్ చేజ్‌లో రూత్ జెబెట్ స్వర్ణం, మహిళల మారథాన్‌లో యూనిస్ కిర్వా రజతం సాధించారు. వీరిద్దరు కెన్యా దేశానికి చెందిన వారే. ఇథియోపియాకు చెందిన మర్యమ్ యూసుఫ్ జమాల్ 2012 లండన్ ఒలింపిక్స్‌లో బహ్రెయిన్ తరఫున ఆడి 1500 మీటర్ల విభాగంలో కాంస్యం గెలుచుకుంది. అంతకుముందు 2007, 2009 ప్రపంచ చాంపియన్‌షిప్‌లలో ఆమె స్వర్ణాలు గెలుచుకుంది. ప్రస్తుతం జరుగుతున్న లండన్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో మారథాన్‌లో బహ్రెయిన్‌కు బంగారం తెచ్చి పెట్టిన రోజ్ చెలిమో కెన్యా దేశస్థురాలు. గత ఏడాది రియో ఒలింపిక్స్ సమయంలో తమకు దేశం మారేందుకు అనుమతి కావాలంటూ ఐఏఏఎఫ్‌కు ఒక్క రోజులో ఏకంగా 25 దరఖాస్తులు వచ్చాయి. గత ఏడాది యూరోపియన్ చాంపియన్‌షిప్‌లో ఆరుగురు కెన్యా అథ్లెట్లు టర్కీ తరఫున పతకం సాధించారు.



జెబెట్




కిర్వా

నా పరిస్థితి కూడా అదే...



ముచెరు మైనా అనే కెన్యా అథ్లెట్ బహ్రెయిన్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 'నాది కూడా బానిస బతుకు అనిపించింది. వారు బహ్రెయిన్‌లో అడుగు పెట్టగానే మా పాస్‌పోర్ట్ తీసుకున్నారు. బయట ఎక్కడా తిరగనివ్వలేదు. ఇంటికి డబ్బులు పంపేందుకు కూడా హోటల్ నుంచి బయటకు పోనివ్వలేదు. అక్కడి పౌరసత్వం తీసుకుంటూనే కాంట్రాక్ట్ దక్కుతుందని హెచ్చరించారు. 2006లో నేను గాయపడితే ఏడాది పాటు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పెద్దగా చదువుకోని మా ఆటగాళ్లను ఏజెంట్లు మభ్యపెట్టి వేరే దేశాలకు తీసుకెళతారు. కానీ కాంట్రాక్ట్, డబ్బు వివరాలు ఏవీ స్పష్టంగా చెప్పరు. మా డబ్బులు లాక్కున్నా అడిగే దిక్కు లేదు. సరైన నిబంధనలు రూపొందించని అంతర్జాతీయ అథ్లెటిక్స్ సమాఖ్య (ఐఏఏఎఫ్)కు కూడా ఈ పాపంలో భాగం ఉంది' అని అతను చెప్పాడు.



ఇది చాలా పెద్ద సమస్య. అథ్లెట్లు అంటే వ్యాపార వస్తువులు కాదు. వారూ మనుషులే. ఆటగాళ్ళు పెద్ద వేదికపై అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలని మేం చూస్తాం. కానీ చీకట్లో వారి అమ్మకాలు, కొనుగోలు అనేది దుర్మార్గం. ఈ అంశంపై మేం ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. ఏడాది చివరిలోగా దీనికి సంబంధించి స్పష్టమైన నిబంధనలు రూపొందించి ఆటగాళ్లకు తగిన గౌరవం దక్కేలా చేస్తాం.

–సెబాస్టియన్ కో, ఐఏఏఎఫ్ అధ్యక్షుడు

కైనన్‌కు కాంస్యం

ఆసియా షాట్‌గన్ చాంపియన్‌షిప్



న్యూఢిల్లీ: మరోసారి భారత షూటర్ గురి అదిరింది. కజకిస్తాన్‌లో జరుగుతున్న ఆసియా షాట్‌గన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ షూటర్ కైనన్ షెనాయ్ కాంస్య పతకాన్ని సాధించాడు. మంగళవారం జరిగిన పురుషుల వ్యక్తిగత ట్రాప్ ఈవెంట్ ఫైనల్లో కైనన్ 30 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచాడు. ఆరుగురు షూటర్లు పాల్గొన్న ఫైనల్లో అబ్దుల్ రహమాన్ అల్ ఫైయాన్ (కువైట్–39 పాయింట్లు) స్వర్ణం నెగ్గగా... తలాల్ అల్ రషీది (కువైట్–38 పాయింట్లు) రజతం సాధించాడు. క్వాలిఫయింగ్‌లో కైనన్ 125 పాయింట్లకుగాను 116 పాయింట్లు సాధించి మూడో స్థానంతో ఫైనల్‌కు అర్హత పొందాడు. భారత్‌కే చెందిన జొరావర్ సింగ్ సంధూ 110 పాయింట్లతో 17వ స్థానంలో, బీరేన్‌దీప్ సోధి 98 పాయింట్లతో 36వ స్థానంలో నిలిచారు. ఇప్పటిదాకా ఈ టోర్నీలో భారత్ రెండు స్వర్ణాలు, ఒక కాంస్యం గెలిచింది. 'సీనియర్ స్థాయిలో నాకిదే తొలి అంతర్జాతీయ పతకం. గాలి బాగా వీచడంతో కఠిన పరిస్థితుల మధ్య ఫైనల్లో పోటీపడ్డాను. షూటింగ్ రేంజ్ కూడా సరిగ్గా లేదు. మొత్తానికి ప్రతికూల పరిస్థితుల నడుమ పతకం సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది' అని కైనన్ వ్యాఖ్యానించాడు.

నం.1 ఆల్‌రౌండర్ జడేజా

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం



దుబాయ్: శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసినందుకు భారత స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజాకు తగిన ప్రతిఫలం లభించింది. మంగళవారం విడుదల చేసిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్టు ర్యాంకింగ్స్ ఆల్‌రౌండర్ల విభాగంలో జడేజా నంబర్ వన్ ర్యాంక్‌ను అందుకున్నాడు. జడేజా 438 పాయింట్లతో అగ్రస్థానాన్ని అధిరోహించగా... ఇప్పటిదాకా ఈ స్థానంలో ఉన్న షకీబ్ ఉల్ హసన్ (బంగ్లాదేశ్) 431 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. బౌలర్ల ర్యాంకింగ్స్‌లోనూ జడేజా టాప్ ర్యాంక్‌లో ఉన్నాడు. మరోవైపు బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో పుజారా (888 పాయింట్లు) మూడో స్థానంలో, విరాట్ కోహ్లి (813 పాయింట్లు) ఐదో స్థానంలో, రహానే (776 పాయింట్లు) ఆరో స్థానంలో ఉన్నారు. స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా), జో రూట్ (ఇంగ్లండ్) వరుసగా తొలి రెండు ర్యాంక్‌ల్లో ఉన్నారు.

వెనిజులా పసిడి బోణీ

ట్రిపుల్ జంప్‌లో రోజస్‌కు స్వర్ణం

లండన్: మూడున్నర దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ... ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తొలిసారి వెనిజులా ఖాతాలో స్వర్ణ పతకం చేరింది. మహిళల ట్రిపుల్ జంప్ ఈవెంట్‌లో వెనిజులా క్రీడాకారిణి యులీమార్ రోజస్ పసిడి పతకాన్ని దక్కించుకొని కొత్త చరిత్ర సృష్టించింది. రోజస్ 14.91 మీటర్ల దూరం దూకి విజేతగా నిలిచింది. కాటరీన్ ఇబార్‌గుయెన్ (కొలంబియా–14.89 మీటర్లు) రజతం, ఓల్గా రిపకోవా (కజకిస్తాన్–14.77 మీటర్లు) కాంస్యం గెల్చుకున్నారు.

అమెరికాకు షాక్...: పురుషుల 110 మీటర్ల హర్డిల్స్‌లో ఒమర్ మెక్లాయిడ్ 13.04 సెకన్లలో రేసును పూర్తి చేసి ఈ మెగా ఈవెంట్‌లో జమైకాకు తొలి స్వర్ణం అందించగా... ప్రతీ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో ఈ విభాగంలో కనీసం కాంస్యమైనా గెలుస్తూ వచ్చిన అమెరికాకు ఈసారి ఎలాంటి పతకం రాకపోవడం గమనార్హం. మహిళల 1500 మీటర్ల విభాగంలో ఫెయిత్ కిపియోగాన్ (కెన్యా–4ని:02.59 సెకన్లు) స్వర్ణం సాధించింది. జెన్నిఫర్ సింప్సన్ (అమెరికా), కాస్టర్ సెమెన్యా (దక్షిణాఫ్రికా) కాంస్యం నెగ్గింది. మహిళల హ్యామర్ త్రో విభాగంలో అనీటా వ్లోదార్‌జిక్ (పోలాండ్–77.90 మీటర్లు) పసిడి పతకం కైవసం చేసుకుంది. మహిళల 400 మీటర్ల సెమీఫైనల్లో భారత క్రీడాకారిణి నిర్మలా షెరోన్ 53.07 సెకన్లలో గమ్యానికి చేరి ఏడో స్థానంతో సరిపెట్టుకొని ఫైనల్‌కు చేరలేకపోయింది.

అథ్లెట్స్‌కు అస్వస్థత: కలుషిత ఆహారం కారణంగా పురుషుల 400 మీటర్ల ఫైనల్లో బరిలోకి దిగాల్సిన బోట్స్‌వానా స్టార్ అథ్లెట్ ఐజాక్ మక్‌వాలా వైదొలిగాడు. మక్‌వాలాతోపాటు మరో 30 మంది అథ్లెట్లు తాము బసచేసిన హోటల్లో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు లోనయ్యారని నిర్వాహకులు తెలిపారు.



రోజస్

కుంబ్లేకు రూ. కోటి చెల్లింపు



న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టు మాజీ కోచ్ అనిల్ కుంబ్లేకు వేతన బకాయి కింద కోటి రూపాయలను బీసీసీఐ చెల్లించేసింది. ప్రతీ నెల రూ.25 లక్షలకు మించి చెల్లింపులను బీసీసీఐ తమ అధికారిక వెబ్‌సైట్‌లో చూపిస్తుంటుంది. మే, జూన్‌లకు సంబంధించి కుంబ్లేకు రూ.48.75 లక్షల చొప్పున ప్రొఫెషనల్ ఫీజు చెల్లించినట్టు బోర్డు పేర్కొంది. అలాగే పేసర్ ఇషాంత్ శర్మకు కూడా దాదాపు రూ. కోటి చెల్లించింది. మహిళల ప్రపంచ క్రికెట్‌లో రన్నరప్‌గా నిలిచిన అమ్మాయిలకు రూ.45 లక్షల చొప్పున విడుదల చేయడంతో పాటు మాజీ క్రికెటర్లు వివేక్ రజ్దాన్, శరణ్‌దీప్ సింగ్, సలీల్ అంకోలా, రితిందర్ సింగ్ సోధి, యోగ్‌రాజ్ సింగ్, రాబిన్ సింగ్‌లకు ఒకేసారి ప్రతిఫలం కింద రూ.35 లక్షల చొప్పున అందించింది.

కీలక అంశాలపై నేడు చర్చ

పలు కీలక విషయాలను చర్చించేందుకు బీసీసీఐ ఉన్నతాధికారులతో నేడు పరిపాలక కమిటీ (సీఓఏ) సమావేశం కానుంది. ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను ప్రవేశపెడితే భారత్ వైఖరితో పాటు దేశవాళీ క్రికెటర్ల వేతనాల పెంపు అంశాలు ఇందులో చర్చకు రానున్నాయి. అంతేకాకుండా ఆయా రాష్ట్ర క్రికెట్ సంఘాల్లో వెలుగు చూసిన ఆర్థిక అవకతవకలపై డెలాయిట్ సంస్థ ఇచ్చిన నివేదికతో పాటు తొమ్మిది అంశాలు అజెండాలో ఉన్నాయి. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ముందునుంచీ కూడా బీసీసీఐ ఈ విషయంలో పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ఆసియా క్రీడల్లో క్రికెట్ ఉన్నా బీసీసీఐ తమ జట్టును పంపించడం లేదు. అలాగే 1998 కామన్వెల్త్ గేమ్స్‌కు కూడా దూరంగానే ఉంది. ఇక దేశవాళీ క్రికెట్‌లో వేతనాలకు సంబంధించి 2007 నుంచి ఎలాంటి సవరణ జరగలేదు. అంతేకాకుండా పరస్పర విరుద్ధ ప్రయోజనాలపై కూడా సీఓఏ చర్చించనుంది. స్వదేశంలో జరగబోయే సిరీస్‌లకు వ్యాఖ్యాతల జాబితాపై ఆమోదం తెలపనున్నారు. కొంతకాలంగా బీసీసీఐ దూరం పెడుతున్న హర్షా భోగ్లేను ఈసారి తీసుకుంటారా అనేది ఆసక్తికరంగా మారింది. అజహరుద్దీన్‌కు సంబంధించిన బకాయిల చెల్లింపుపై కూడా ఓ నిర్ణయం తీసుకోనున్నారు.

ముక్కోణపు వన్డే సిరీస్ మనదే

శ్రేయస్ అయ్యర్ అజేయ శతకం
ఫైనల్లో దక్షిణాఫ్రికా 'ఎ'పై విజయం

ప్రిటోరియా: దక్షిణాఫ్రికా 'ఎ'తో జరిగిన ముక్కోణపు సిరీస్ ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ (131 బంతుల్లో 140 నాటౌట్; 11 ఫోర్లు, 4 సిక్సర్లు) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. ఇప్పటి దాకా జరిగిన నాలుగు రౌండ్ రాబిన్ లీగ్ మ్యాచ్‌ల్లో కనీసం అర్ధ సెంచరీ కూడా సాధించని అతను మంగళవారం నాటి తుది పోరులో మాత్రం చివరి బంతి వరకు నిలిచి దుమ్ము రేపాడు. ఫలితంగా ప్రొటీస్ జట్టుపై భారత్ 'ఎ' ఏడు వికెట్ల తేడాతో నెగ్గింది. దీంతో నాలుగేళ్ల క్రితం గెలుచుకున్న ముక్కోణపు సిరీస్‌ను తిరిగి నిలబెట్టుకున్నట్టయ్యింది. విజయ్ శంకర్ (86 బంతుల్లో 72; 9 ఫోర్లు) కూడా రాణించాడు. అఫ్ఘానిస్తాన్ 'ఎ' జట్టు కూడా ఈ సిరీస్‌లో పాల్గొంది. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య జట్టు 50 ఓవర్లలో ఏడు వికెట్లకు 267 పరుగులు చేసింది. బెహర్డీన్ (114 బంతుల్లో 101 నాటౌట్; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అజేయ శతకం సాధించగా... ప్రిటోరియస్ (61 బంతుల్లో 58; 5 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆకట్టుకున్నాడు. శార్దుల్ ఠాకూర్‌కు మూడు, సిద్ధార్థ్ కౌల్‌కు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 'ఎ' 46.5 ఓవర్లలో మూడు వికెట్లకు 270 పరుగులు చేసి నెగ్గింది. అయ్యర్, శంకర్ కలిసి మూడో వికెట్‌కు 141 పరుగులు జత చేశారు. కెప్టెన్ మనీష్ పాండే (38 బంతుల్లో 32 నాటౌట్; 1 సిక్స్) ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు సార్లు నాటౌట్‌గానే నిలిచి శ్రీలంకతో జరిగే వన్డే సిరీస్‌కు దాదాపుగా చోటు ఖాయం చేసుకున్నాడు.



అయ్యర్


బెంగళూరుతో టైటాన్స్ మ్యాచ్ టై

నాగ్‌పూర్: ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్, బెంగళూరు బుల్స్ జట్ల మధ్య మంగళవారం ఉత్కంఠ రేపిన మ్యాచ్ చివరకు 21–21తో టైగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో టైటాన్స్ ఆటగాళ్లు తుదికంటా పోరాడిన తీరు ఆకట్టుకుంది. తొలి అర్ధ భాగంలో బెంగళూరు 9–8తో పాయింట్ తేడాతో ఆధిక్యంలో నిలువగా... రెండో అర్ధభాగంలో మ్యాచ్ జరిగేకొద్దీ పుంజుకుంది. ప్రత్యర్థులకు దీటుగా కదిలిన టైటాన్స్ ఆటగాళ్లు చివరి క్షణాల్లో ఒక్కసారిగా రైడింగ్‌లో 5 (3, 2) పాయింట్లు తెచ్చారు. దీంతో స్కోరు 20–20 వద్ద సమమైంది. ఆ తర్వాత ఇరు జట్లు ఆఖరి రైడ్‌కు వెళ్లి ఒక్కో పాయింట్ తెచ్చాయి. దీంతో మ్యాచ్ టై అయింది. ఈ మ్యాచ్‌లో టైటాన్స్ కెప్టెన్ రాహుల్ చౌదరి రాణించాడు. 29 సార్లు రైడింగ్‌కు వెళ్లి 8 పాయింట్లు సాధించాడు. నీలేశ్ సాలుంకే 4, రాకేశ్, విశాల్ భరద్వాజ్ చెరో 2 పాయింట్లు, టాకిల్‌లో రాకేశ్ కుమార్ 2 పాయింట్లు చేశారు. బెంగళూరు తరఫున రోహిత్ కుమార్ 5, ఆశిష్ 3 పాయింట్లు చేయగా... మహేందర్, ప్రీతమ్ చిల్లర్, రవీందర్ పాహల్ తలా రెండు పాయింట్లు సాధించారు. అంతకుముందు జరిగిన మ్యాచ్‌లో హర్యానా స్టీలర్స్ 32–20తో గుజరాత్ ఫార్చున్ జెయింట్స్‌పై ఘనవిజయం సాధించింది. నేడు జరిగే మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్... బెంగాల్ వారియర్స్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటల నుంచి 'స్టార్ స్పోర్ట్స్–2'లో ప్రత్యక్ష ప్రసారమవుతుంది.



రాహుల్

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00
సంపుటి: 10
సంచిక: 139
బుధవారం 9-8-2017
SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'ప్రాజెక్టులు పూర్తి చేసి శాశ్వత వనరుల ద్వారా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలి'


సెన్సెక్స్ 260 పాయింట్లు డౌన్
10వేల పాయింట్ల దిగువకు నిఫ్టీ. పలు షెల్ కంపెనీలపై సెబి ఆదేశంతోనే - బిజినెస్‌లో


'బంగారు' బానిసలు!
ఆఫ్రికన్ అథ్లెట్ల విషాదం. పతకాల వేటలో ధనిక దేశాల దుర్మార్గం - స్పోర్ట్స్‌లో

నేటి నుంచి నంద్యాలలో వైఎస్ జగన్ పర్యటన


రైతునగరం నుంచి ఉపఎన్నిక ప్రచారం
పలు గ్రామాల్లో రోడ్ షో
మూడు రోజులపాటు మొదటి విడత ప్రచారం
- వివరాలు 2లో

ద్వితీయార్ధంలో సాధారణమే


- ప్రస్తుత నైరుతి రుతుపవన కాలం ద్వితీయార్థంలో సాధారణ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడించింది.

- ఫుల్‌అవుట్ IVలో

నాలుగు రోజులపాటు
మోస్తరు వానలు
- వివరాలు 2లో

కొద్ది దూరంలో మసీదు నిర్మించొచ్చు


- అయోధ్యలో రామ మందిరం–బాబ్రీ మసీదు సమస్యకు పరిష్కారంగా వివాదాస్పద స్థలానికి కొంచెం దూరంలో మసీదును నిర్మించవచ్చని ఉత్తరప్రదేశ్ షియా కేంద్ర వక్ఫ్‌బోర్డు మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది.

- ఫుల్‌అవుట్ IVలో

సర్కారుకు శరాఘాతం

సదావర్తి భూములకు మళ్లీ వేలం.. ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



రూ. 27.44 కోట్లను కనీస ధరగా నిర్ణయించండి
వేలానికి జాతీయ పత్రికల్లో ప్రకటనలు ఇవ్వండి
వేలంలో పాల్గొనే అవకాశం ఆర్కేకూ ఇవ్వండి
ఆరు వారాల్లో వేలం ప్రక్రియను పూర్తి చేయండి
ఆ తరువాత వేలంపై నివేదిక ఇవ్వండి
విచారణ సెప్టెంబర్ 21కి వాయిదా
ఆర్కేది సదుద్దేశమేనని ధర్మాసనం వ్యాఖ్య
పదేపదే మాటమార్చిన రాష్ట్రప్రభుత్వం
రూ. 5 కోట్లు అదనంగా ఇస్తే భూములిచ్చేస్తామన్న సర్కార్
ఎవరికైనా ఇచ్చేందుకు అభ్యంతరం లేదని కోర్టుకు నివేదన
ఇప్పుడు వేలం నిర్వహించేందుకు సిద్ధమని సన్నాయి నొక్కులు
వెయ్యికోట్ల గుడి భూములపై బాబు బినామీల కుయుక్తులు

5లో

గుజరాత్‌లో హైడ్రామా

నాటకీయ మలుపులతో రాజ్యసభ ఎన్నికలు

- ఓటింగ్‌లో బ్యాలెట్లు చూపిన ఇద్దరు కాంగ్రెస్ రెబల్స్
- వారిని అనర్హులుగా ప్రకటించాలని ఈసీని కోరిన కాంగ్రెస్
- అలా కుదరదని, కౌంటింగ్ కొనసాగించాలని బీజేపీ విజ్ఞప్తి
- దాదాపు ఏడు గంటలు ఆగిన కౌంటింగ్
- రాత్రి 11 గంటల సమయంలో ఆ ఇద్దరు ఎమ్మెల్యేల ఓట్లు చెల్లవన్న ఈసీ
- అర్ధరాత్రి దాటే వరకు కొనసాగుతున్న కౌంటింగ్


గాంధీనగర్‌లో ఓటు వేసిన కాంగ్రెస్ నేత అహ్మద్‌పటేల్

అహ్మదాబాద్

గుజరాత్ రాజ్యసభ ఎన్నికల రాజకీయ డ్రామా అనూహ్య ట్విస్టులతో సాగుతోంది. అతి సాధారణ పోరుగా నిలవాల్సిన ఈ పరోక్ష ఎన్నిక.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌ల మధ్య ప్రతిష్టాత్మకంగా, ప్రత్యక్ష యుద్ధంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ పటేల్ ఓటమి లక్ష్యంగా బీజేపీ.. ఆయన గెలుపు పార్టీ ప్రతిష్టగా కాంగ్రెస్ భావించడంతో రెండు పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలతో ఈ పోరాటాన్ని రక్తి కట్టించాయి. అయితే, పోలింగ్ అనంతరం కూడా ఈ డ్రామా కొనసాగుతుండటం విశేషం. ఓటింగ్ సందర్భంగా ఇద్దరు కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలు.. తన బ్యాలెట్ పేపర్లను బీజేపీ చీఫ్ అమిత్ షాకు చూపారని, అది నిబంధనలకు విరుద్ధమని, వారి ఓట్లను లెక్కించవద్దని, కౌంటింగ్ నిలిపేయాలని కోరుతూ కాంగ్రెస్ ఢిల్లీలోని ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఆ వెంటనే సీనియర్ మంత్రులతో కూడిన

మిగతా 2వ పేజీలో ▶



నూతన సీజేఐగా జస్టిస్ దీపక్ మిశ్రా

- అత్యున్నత న్యాయస్థానంలో కీలక తీర్పులను ఇచ్చిన న్యాయమూర్తి
- ఈనెల 28న బాధ్యతలను చేపట్టనున్న మిశ్రా

ఈ శతాబ్దిలో అతిపెద్ద స్కాం

రూ.500, రూ.2000 నోట్లను రెండు రకాలుగా ముద్రించారు
రాజ్యసభలో కాంగ్రెస్ ఆరోపణ

- ఫుల్‌అవుట్ IVలో

శాశ్వతంగా అధికారంలో ఉందాం

టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు



- క్విట్ ఇండియా ఉద్యమం జాతికి స్ఫూర్తినిచ్చింది
- రాజధానిలో మీడియా సంస్థలు, జర్నలిస్టులకు స్థలాలు
- మీడియాను ఆకట్టుకునేందుకేనంటూ సోషల్ మీడియాలో ప్రచారం

సాక్షి, అమరావతి:

ప్రతి గామంలోనూ టీడీపీ జెండా ఎగరాలని, రాష్ట్రంలో శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు కృషి చేయాలని టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులకు సీఎం చంద్రబాబు సూచించారు. మంగళవారం తన నివాసం నుంచి ఆయన టెలీకాన్ఫరెన్స్‌లో పార్టీ నేతలతో మాట్లాడారు. 2019 ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచించారు. సెప్టెంబర్ 1 నుంచి ఇంటింటికి టీడీపీ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. మిత్రపక్షాల గురించి మాట్లాడేటప్పుడు

మిగతా 5వ పేజీలో ▶

హత్యా రాజకీయాల చరిత్ర చంద్రబాబుదే

వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత భూమన కరుణాకర్‌రెడ్డి మండిపాటు

- వైఎస్‌ను ఫినిష్ చేస్తానని నాడు ఏ ఉద్దేశంతో అన్నావు?
- వంగవీటిని, అనంతలో 400 మందిని హత్య చేయించిన చరిత్ర నీది కాదా?
- ఎన్టీఆర్ మృతికి నీవు కారణం కాదా?
- వైఎస్సార్ కుటుంబం గురించి మాట్లాడే అర్హత బాబుకు లేదంటూ ఆగ్రహం



నంద్యాల: రాష్ట్రంలో మూడేళ్లుగా సాగుతున్న అరాచక, అవినీతి పాలన.. ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాటలను పట్టుకుని యాగీ చేయడం దారుణం అని, హత్యా రాజకీయాలను పెంచి పోషిస్తున్నది చంద్రబాబునాయుడే అని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. అసెంబ్లీ సాక్షిగా నాడు.. వైఎస్‌ను ఫినిష్ చేస్తానని ఏ ఉద్దేశంతో అన్నావని

మిగతా 2వ పేజీలో ▶



32 వేల సీట్లు మిగులు

ఇంజనీరింగ్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి సీట్ల కేటాయింపు పూర్తి
ఒక్క విద్యార్థి చేరని కాలేజీలు ఐదు
50 మందిలోపు విద్యార్థులు చేరిన కాలేజీలు 54
వెబ్‌సైట్లో సీట్ల కేటాయింపు వివరాలు

2లో

ఇక పశువులకూ ఆధార్



- దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా మారిన ఆధార్.. ఇకపై పశువులకూ అమలు కానుంది. 'యానిమల్ హెల్త్ కార్డ్' పేరుతో కేంద్ర పశుసంవర్థకశాఖ ఆదేశాల మేరకు తమిళనాడులోని కోయంబత్తూరులో మంగళవారం ప్రయోగాత్మకంగా దీన్ని ప్రారంభించారు.

2లో

ఇదండీ సంగతి



...పైలట్ తప్ప అందరూ పైనే కూర్చున్నారా!!



తెలుగు రాష్ట్రాల మధ్య
అంతర్రాష్ట్ర బదిలీలు

- ఆదేశాలు జారీ చేసిన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎస్‌లు
- జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి కేడర్లలో అవకాశం
- పరస్పర బదిలీలకూ చాన్స్

- వివరాలు 12లో



ఆరు వారాల్లో సమాచార కమిషనర్లను
నియమించండి

- ఉభయ తెలుగు రాష్ట్రాలకు హైకోర్టు ఆదేశం
- ఏం చర్యలు తీసుకున్నారో లిఖితపూర్వకంగా చెప్పండి

- వివరాలు 3లో

నంద్యాలలో నేటి నుంచి వైఎస్ జగన్ పర్యటన

రైతు నగరం నుంచి ఉపఎన్నిక ప్రచారం

సాక్షి ప్రతినిధి, కర్నూలు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల ఉప ఎన్నిక ప్రచారానికి నేటి (బుధవారం) నుంచి శ్రీకారం చుడుతున్నారు. మొదటి విడతలో మూడురోజుల (9, 10, 11 తేదీల్లో) పాటు ఆయన ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం చెప్పారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు నంద్యాల మండలం రైతునగరం నుంచి ప్రచారానికి శ్రీకారం చుడతారని వెల్లడించారు. అక్కడి నుంచి రామకృష్ణాపురం, కానాల, హైస్కూల్ కొట్టాల, అనంతరం గోస్పాడు మండలంలోని ఎం.చింతకుంట్ల, జూలేపల్లి, పసురపాడు, తేళ్లపురి గ్రామాల్లో రోడ్‌షో నిర్వహిస్తారని వివరించారు.

నాలుగురోజుల పాటు మోస్తరు వానలు

సాక్షి, అమరావతి/విశాఖపట్నం: రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు కురవడానికి పరిస్థితులు క్రమేపీ అనుకూలంగా మారుతున్నాయి. కొద్ది రోజులుగా రాష్ట్రం మీదుగా ఒడిశా/ ఛత్తీస్‌గఢ్ నుంచి అల్పపీడనద్రోణి కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా రాజస్తాన్ నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు మరో అల్పపీడనద్రోణి ఏర్పడింది. ఈ రెండింటి ప్రభావంతో మోస్తరు వర్షాలు కురవడానికి ఆస్కారం ఉంది. వీటిలో ముఖ్యంగా ఒడిశా నుంచి పయనించే అల్పపీడనద్రోణి కోస్తాంధ్రపై ఎక్కువగా ప్రభావం చూపుతోంది. మంగళవారం ఏర్పడ్డ మరో అల్పపీడనం దీనికి తోడయింది. ఫలితంగా రానున్న నాలుగు రోజులు కోస్తాంధ్రలో పలుచోట్ల, రాయలసీమలో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం రాత్రి నివేదికలో వెల్లడించింది.

మావోల చేతిలో సర్పంచ్ హతం



జగన్నాథ్ మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబ సభ్యులు

ముంచంగిపుట్టు/పెదబయలు (అరకులోయ): ఆంధ్ర–ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టులు అలజడి సృష్టించారు. ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా నందపూర్ బ్లాక్ పాడువ పోలీస్ స్టేషన్ పరిధిలోని హాటిబరి పంచాయతీ సర్పంచ్ జగన్నాథ్ కొర్రా (42)ను మావోలు నరికివేసి దారుణంగా హతమార్చారు. ఆయనకు చెందిన ట్రాక్టర్, జీపు ,కారు, బైక్‌లను తగులబెట్టారు. సోమవారం అర్ధరాత్రి తర్వాత 60 మంది సాయుధ మావోయిస్టులు వచ్చి సర్పంచ్ జగన్నాథ్ కొర్రాను గ్రామ సరిహద్దుకు తీసుకెళ్లారు. ప్రజాకోర్టు నిర్వహించి గొడ్డలితో నరికి చంపేశారు. జగన్నాథ్ పోలీస్ ఇన్ఫార్మర్‌గా పని చేస్తున్నాడని, ప్రజలను మోసం చేస్తూ అక్రమంగా ఆస్తులు కూడబెడుతున్నాడని మృతదేహం వద్ద మావోలు కరపత్రాన్ని విడిచి వెళ్లారు.

పతాకావిష్కరణ చేసేది ఇన్‌చార్జి మంత్రులే

సాక్షి, అమరావతి: ఆగస్టు 15వ తేదీన పతాకావిష్కరణ చేసే మంత్రుల జాబితాను ప్రభుత్వం విడుదలచేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. అన్ని జిల్లాల్లో ఇన్‌చార్జ్ మంత్రులు పతాకావిష్కరణ చేయాలని ప్రభుత్వం ఆదేశాల్లో పేర్కొంది. అయితే ముందు జాబితాలో ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి పేరు లేకపోవడం చర్చనీయాంశమైంది. ఆయన ఏ జిల్లాకూ ఇన్‌చార్జ్ మంత్రిగా లేకపోవడంతో అవమానం ఎదురైంది. ఆయన సొంత జిల్లా కర్నూలుకు కూడా కాల్వ శ్రీనివాసులు ఇన్‌చార్జి మంత్రిగా ఉండడంతో శ్రీనివాసులుకే పతాకావిష్కరణ చేసే అవకాశం లభించింది.

పైలట్ ప్రాజెక్టుగా ఎలక్ట్రిక్ బస్ రవాణా

సాక్షి, అమరావతి: ఎలక్ట్రిక్ బస్ రవాణా ప్రక్రియను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించాలని ఆర్టీసీ ఎండీ మాలకొండయ్యను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఆదేశించారు. రాష్ట్రంలో వివిధ రంగాల అభివృద్ధికి ఏర్పాటైన ఆస్ట్రేలియా–ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ కో–ఆపరేషన్ వర్కింగ్ గ్రూప్ ప్రతినిధులతో మంగళవారం సచివాలయంలో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆస్ట్రేలియా ముందుకు వచ్చి ఇప్పటికే అవగాహన ఒప్పందాలు చేసుకున్న నేపథ్యంలో అంశాల వారీగా చేపట్టే ప్రాజెక్టులకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సంబంధిత శాఖల కార్యదర్శులు ఆస్ట్రేలియన్ కాన్సిల్‌తో టచ్‌లో ఉండాలని ఆదేశించారు. ఆస్ట్రేలియన్ కౌన్సిలేట్ జనరల్ సియాన్ కెల్లే మాట్లాడుతూ కుదుర్చుకున్న ఒప్పందాల్లో కొన్నిటిని కార్యరూపం దాల్చేలా చేసేందుకు వచ్చే నెలలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కార్యదర్శులు, ఆర్టీసీ ఎండీ, ఆస్ట్రేలియాకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

గుజరాత్‌లో హైడ్రామా

▶ మొదటి పేజీ తరువాయి

బీజేపీ ప్రతినిధి బృందం కూడా ఈసీ కార్యాలయానికి వెళ్లి, వెంటనే కౌంటింగ్ ప్రారంభించాలని కోరింది. అయితే, ఈ విషయంలో తుది నిర్ణయం రాష్ట్రంలోని ప్రిసైడింగ్ అధికారిదేనని ఈసీ స్పష్టం చేసింది. అనంతరం, బీజేపీ, కాంగ్రెస్ ప్రతినిధి బృందాలు మళ్లీ ఈసీని కలిశాయి. ఆ తరువాత రాత్రి 11.30 గంటలకు ఆ ఇద్దరు ఎమ్మెల్యేల ఓట్లు చెల్లవంటూ ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. దాంతో మొత్తం చెల్లే ఓట్ల సంఖ్య 174గా మారింది. దాంతో అహ్మద్ పటేల్ గెలుపునకు 44 ఓట్లు సరిపోతాయి. కాంగ్రెస్‌కున్న 44 ఓట్లు, కాంగ్రెస్‌కే వేశానని చెబుతున్న జేడీయూ ఎమ్మెల్యే ఓటు కలిస్తే పటేల్ గెలుపునకు అవసరమైన ఓట్లు వచ్చేస్తాయి. పటేల్ గెలిస్తే.. అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోదీల సొంత గడ్డపై కాంగ్రెస్ సాధించిన ఘన విజయంగా దీన్ని అభివర్ణించవచ్చు. కాగా, మంగళవారం అర్ధరాత్రి దాటేంతవరకు కౌంటింగ్ కొనసాగుతోంది. మరోవైపు ఈసీ నిర్ణయాన్ని కోర్టులో సవాలు చేస్తామని బీజేపీ ప్రకటించింది. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో మంగళవారం మధ్యాహ్నానికే ఓటింగ్ ముగియగా.. నిబంధనల ప్రకారం సాయంత్రం ఐదు గంటల అనంతరం కౌంటింగ్‌కు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. అయితే ఇద్దరు రెబల్ ఎమ్మెల్యేల ఓట్లను చెల్లనివిగా ప్రకటించాలని కాంగ్రెస్‌పార్టీ రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసింది. రాఘవ్‌జీ పటేల్, భోలా గోహిల్‌లు బీజేపీ అభ్యర్థి ఓటేసిన బ్యాలెట్‌ల్ని కాంగ్రెస్ అధికారిక ఏజెంట్‌తో పాటు అమిత్ షా కూర్చున్న వైపు బీజేపీ ఏజెంట్‌కు కూడా చూపారని ఆరోపించింది. ఇది నిబంధనలకు విరుద్ధమని కాంగ్రెస్ పేర్కొంది. 'వారిద్దరు బీజేపీకి ఓటేశారు. బ్యాలెట్ పేపర్లను నాకు చూపడంతో పాటు.. బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా కూర్చున్న ఉన్న వైపు బ్యాలెట్లను ఊపుతూ బీజేపీకి ఏజెంట్‌కు కూడా చూపించారు. ప్రిసైడింగ్ అధికారిపై ఒత్తిడి ఉంది' అని కాంగ్రెస్ సీనియర్ నేత శక్తి సిన్హ్ గోహిల్ చెప్పారు.

ఫ్లాష్.. ఫ్లాష్..

గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ పటేల్ విజయం సాధించినట్లు కాంగ్రెస్ చీఫ్ విప్ మంగళవారం అర్థరాత్రి ప్రకటించారు. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరో రెండు స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు అమిత్ షా, స్మృతి ఇరానీ విజయం సాధించారు.



గుజరాత్‌లోని గాంధీనగర్‌లో కౌంటింగ్ సెంటర్ వద్ద ఆ రాష్ట్ర సీఎం విజయ్‌రూపానీ, ఎమ్మెల్యేలతో బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా

పోటాపోటీగా బీజేపీ, కాంగ్రెస్ ఫిర్యాదులు

ఓటింగ్ వీడియో దృశ్యాల్ని పరిశీలించాలని రిటర్నింగ్ అధికారిని కాంగ్రెస్ కోరగా.. సరైన స్పందన రాకపోవడంతో సీన్ ఢిల్లీకి మారింది. రాత్రి 7 గంటల సమయంలో కాంగ్రెస్ నేతలు ఈసీని కలిసి ఫిర్యాదు చేశారు. రణ్‌దీప్ సూర్జేవాలా, ఆర్పీఎన్ సింగ్‌లు ఓటింగ్ వీడియో ఫుటేజ్‌ను ఈసీకి సమర్పించారు. అయితే ఈ అంశంలో రాష్ట్ర రిటర్నింగ్ అధికారే నిర్ణయం తీసుకుంటారని ఈసీ స్పష్టం చేయడంతో కాంగ్రెస్‌కు నిరాశే ఎదురైంది. ఇంతలో బీజేపీ తరపున కేంద్ర మంత్రులు రంగంలోకి దిగారు. అరుణ్ జైట్లీ, రవి శంకర్ ప్రసాద్, పియూష్ గోయల్, దేవేంద్ర ప్రధాన్, నఖ్వీలు ఈసీని కలిసి కాంగ్రెస్ ఫిర్యాదును తిరస్కరించాలని కోరారు. కౌంటింగ్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ అర్థం లేని ఆరోపణలు చేస్తుందని వారు ఆరోపించారు. ప్రిసైడింగ్ అధికారుల నిర్ణయమే అంతిమమని ఈసీ పేర్కొన్నట్లు గోయల్ చెప్పారు.

హరియాణా ఎన్నికల్ని మర్చిపోయారా?: చిదంబరం

వెంటనే కాంగ్రెస్ పార్టీ మరోసారి ఈసీని ఆశ్రయించింది. ఆ పార్టీ నేతలు పి.చిదంబరం, రణదీప్ సింగ్ సూర్జేవాలా, అశోక్ గెహ్లాట్‌లు ఈ బృందంలో ఉన్నారు. గెలుపుపై బీజేపీ అంత దీమాగా ఉంటే.. చట్టాన్ని గౌరవించాలని చిదంబరం సూచించారు. పార్టీ ఏజెంట్‌కు తప్ప వెరెవరికీ బ్యాలెట్ చూపినా ఆ ఓట్లు చెల్లవని.. జూన్ 2016లో హరియాణా రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే పొరపాటున బ్యాలెట్‌ను సీఎల్పీ నేతకు చూపడంతో ఆ ఓటు చెల్లదని ప్రకటించారని, ఒక్క ఏడాదిలోనే చట్టాలు మారిపోతాయా? అని ఆయన ప్రశ్నించారు.

మాదే విజయం: కాంగ్రెస్

మంగళవారం మధ్యాహ్నం ఓటింగ్ పూర్తి కాగానే ముఖ్య ఎన్నికల అధికారి బీబీ స్వాయిన్ మాట్లాడుతూ.. మొత్తం 176 మంది ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ప్రకటించారు. కాంగ్రెస్ నేత అశోక్ గెహ్లాట్ మాట్లాడుతూ.. 45 ఓట్లు సాధిస్తామని, ఎన్సీపీకి చెందిన ఒక ఎమ్మెల్యే, జేడీయూ ఎమ్మెల్యేలు పటేల్‌కే ఓటేశారని చెప్పారు.

అమిత్ షా, ఇరానీల గెలుపు దాదాపు ఖరారు

గుజరాత్ అసెంబ్లీలో బీజేపీకి 121 మంది, కాంగ్రెస్‌కు 51 మంది ఎమ్మెల్యేలున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో ఏడుగురు శంకర్‌సింఘ్ వాఘేలా నేతృత్వంలో పార్టీని వీడారు. దాంతో ప్రస్తుతం కాంగ్రెస్‌కు 44 మంది ఎమ్మెల్యేలున్నారు. కాగా, ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు గానూ నలుగురు బరిలో ఉన్నారు. గెలుపు కోసం ప్రతీ ఒక్కరికి కనీసం 45 మొదటి ప్రాతినిధ్య ఓట్లు రావాల్సి ఉండగా.. ఇద్దరి ఓట్ల తిరస్కరణతో ఆ సంఖ్య 44కి తగ్గింది. బీజేపీకున్న సంఖ్యను దృష్టిలో పెట్టుకుంటే, బీజేపీ నుంచి పార్టీ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్రమంత్రి స్మృతి ఇరానీల గెలుపు ఖాయమే. మూడో స్థానం కోసం బీజేపీ నుంచి బల్వంత్ సిన్హ్ రాజ్‌పుత్, కాంగ్రెస్ నుంచి అహ్మద్ పటేల్ పోటీ పడుతున్నారు. పటేల్ గెలుపునకు కాంగ్రెస్‌కున్న 44 ఎమ్మెల్యేల ఓట్లు సాధిస్తే చాలు. ఎన్సీపీకి ఉన్న రెండు ఓట్లలో ఒకటి, జేడీయూకున్న ఏకైక ఓటు తనకే వచ్చాయని, ఇద్దరు రెబల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఓట్లను ఈసీ తిరస్కరించడంతో తన గెలుపు ఖాయమని అహ్మద్ పటేల్ ధీమాగా ఉన్నారు.

తుంగభద్రకు వరదనీరు

హొసపేటె: మూడు రాష్ట్రాల వరదాయిని తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతాలైన ఆగుంబె, శివమొగ్గ, తీర్థహళ్లి, మంగళూరు, మొరాళు, భద్రావతి తదితర ప్రాంతాల్లో వర్షాలు ఊపందుకోవడంతో మంగళవారం డ్యామ్‌కు 16,890 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరింది. దీంతో డ్యామ్‌లో నీటి నిల్వ మంగళవారం సాయంత్రానికి 45 టీఎంసీలకు చేరింది. ఇన్‌ఫ్లో ఇలాగే కొనసాగితే మరో వారం రోజుల్లో 50 టీఎంసీలకు చేరుకొనే అవకాశం ఉంది. డ్యామ్ సామర్థ్యం వంద టీఎంసీలు. సాధారణంగా స్వాతంత్ర్య దినోత్సవంనాడు పర్యాటకుల కోసం డ్యాం మొత్తం 33 గేట్లను ఎత్తేసి నీటిని విడుదల చేయడం సంప్రదాయం. కానీ ప్రస్తుతం నీటి నిల్వ తక్కువగా ఉండటంతో అన్ని గేట్లను ఎత్తడం అనుమానంగా కనిపిస్తోంది. ఆగస్టు 15కి కూడా డ్యామ్ పూర్తిగా నిండే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం డ్యాంలో నీటిమట్టం 1614.53 అడుగులు ఉంది. గత ఏడాది ఇదే సమయానికి నీటిమట్టం 1612 అడుగులతో 40.787 టీఎంసీల నీరుంది. వ్యవసాయానికి నీరు వదలడంపై ఈ నెల 10న జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.

రైల్వే స్టేషన్లలో నిఘా కట్టుదిట్టం

15 స్టేషన్లలో ఫింగర్ ప్రింట్ మిషన్లు • మరో వంద నిఘా కెమెరాలు

సాక్షి, విజయవాడ: రైల్వే ప్రయాణికులకు మెరుగైన భద్రత కల్పించేందుకు రైల్వే స్టేషన్లలో నిఘా మరింత పెంచాలని పోలీసు యంత్రాంగం నిర్ణయించింది. ఇటీవల కాలంలో బిహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి నేరస్తులు వచ్చి ఇక్కడ చోరీలు చేసి జారుకుంటున్నారు. ఇప్పటి వరకు జీఆర్పీ పోలీసుల వద్ద రైల్వేలలో వివిధ రకాల నేరాలకు పాల్పడే సుమారు 300 మంది నేరస్తుల సమాచారం ఉంది. అందులో 30 మంది మహిళలు కూడా ఉన్నారు. రైల్వే స్టేషన్లలో నేరస్తుల్ని గుర్తించిప్పుడు క్షణాల్లో వారి నేరాల చిట్టా తీసేందుకు పోలీసులు సమాయత్తమవుతున్నారు. అనుమానితుల్ని పట్టుకుని వారు నేరస్తులో, కాదో తేల్చేందుకు విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని 15 రైల్వే స్టేషన్లలో వేలిముద్రల మిషన్లు ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ, ఏలూరు, గుడివాడ, గుంటూరు, తెనాలి, రాజమండ్రి, భీమవరం, తాడేపల్లి గూడెం, తుని, కాకినాడ, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, పలాసలో వీటిని ఏర్పాటు చేస్తారు. వేలిముద్రల ఆధారంగా నేరస్తుల సమాచారాన్ని, వారితో ఉండే ఇతర ముఠా సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో క్షణాల్లో తెలుకోవచ్చు. ఇప్పటి వరకు నేరస్తులు దొరికితే వేలి ముద్రల పరిశీలన కోసం జిల్లా పోలీసు యంత్రాంగం పై ఆధారపడాల్సి వస్తోంది. విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో కేవలం 251 నిఘా కెమెరాలే ఉన్నాయి. ఇందులో అత్యధికంగా విజయవాడ రైల్వేస్టేషన్‌లో 51 ఉండగా.. తరువాత రాజమండ్రిలో 37, విశాఖపట్నంలో 32 ఉన్నాయి. మావోయిస్టుల ప్రభావం ఉండే విజయనగరం, పలాస రైల్వేస్టేషన్‌లు, కృష్ణాజిల్లాలోని గుడివాడ రైల్వే స్టేషన్‌లో ఒక్క నిఘా కెమెరా కూడా లేదు. ఈ నేపథ్యంలో మరో 100 నిఘా కెమెరాలు వివిధ స్టేషన్లలో ఏర్పాటు చేయాలని జీఆర్పీ పోలీసులు రైల్వే అధికారులను కోరారు. అమరావతి రాజధాని నేపథ్యంలో విజయవాడకు వీఐపీల రాకపోకలు పెరిగాయి. ప్రస్తుతం ఆర్పీఎఫ్ వద్ద డాగ్ స్క్వాడ్ ఉన్నప్పటికీ జీఆర్పీ పోలీసుల ఆధ్వర్యంలో మరో మూడు జాగిలాలు తెప్పించనున్నారు.

40శాతం సిబ్బంది కొరత: రాష్ట్ర విభజన తరువాత గవర్నమెంట్ రైల్వే పోలీసుల సంఖ్య బాగా తగ్గిపోతోంది. ప్రస్తుతం విజయవాడ డివిజన్‌లో 40 శాతం సిబ్బంది కొరత ఉన్నట్లు సమాచారం. విజయవాడ రైల్వేస్టేషన్‌లో మొత్తం 8 మంది ఎస్‌ఐలకు గానూ ఇద్దరే ఉన్నారు. 16 మంది హెడ్ కానిస్టేబుళ్లకు 12 మంది, 84 మంది కానిస్టేబుళ్లకు 73 మంది ఉన్నారు. ఇందులో 16 మంది ఇతర జిల్లాల్లోని స్టేషన్లకు వెళ్లిపోతున్నారు. మొత్తం 37 మంది తక్కువగా ఉండటంతో నిర్వహణ కష్టంగా ఉంది. సిబ్బందిపై ఒత్తిడి తగ్గించేందుకు ఆధునిక పరికరాల సహాయం తీసుకోవాలని పోలీసు అధికారులు భావిస్తున్నారు

హత్యా రాజకీయాల చరిత్ర చంద్రబాబుదే

▶ మొదటి పేజీ తరువాయి

ఆయన చంద్రబాబును నిలదీశారు. వంగవీటి రంగాను, అనంతపురం జిల్లాలో 400 మందిని హత్య చేయించింది నీవు కాదా? అని ప్రశ్నించారు. మంగళవారం ఆయన కర్నూలు జిల్లా నంద్యాలలో విలేకరులతో మాట్లాడారు. వంగవీటి రంగాను ఘోరాతిఘోరంగా చంపించింది చంద్రబాబేనని హరిరామ జోగయ్య తన పుస్తకంలో రాసిన విషయాన్ని గుర్తు చేశారు. పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్ మృతికి చంద్రబాబే కారణమని, బాబు ఎంత నీచుడో స్వయంగా ఎన్టీ రామారావే చెప్పారన్నారు. ఎన్టీఆర్ వీరాభిమాని మల్లెల బాబ్జీ ఆత్మహత్యకు కారకుడు చంద్రబాబు కాదా? అని ప్రశ్నించారు. నమ్మిన వారి గొంతు కోసే సంస్కృతి నీదని మండిపడ్డారు. 'నీవు ఫినిష్ అవుతావో, నేను ఫినిష్ అవుతానో తేల్చుకుందామ'ని నీవు అసెంబ్లీలో చెప్పిన మరుసటి రోజే వైఎస్ఆర్ మరణించారని, ఆ మాటలకు అర్థమేమిటని ప్రశ్నించారు. ఇలాంటి చంద్రబాబు.. హత్యా రాజకీయాల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. అలాంటి వ్యక్తి వైఎస్ కుటుంబంపై ఆరోపణలు చేయడం శోచనీయమన్నారు. చంద్రబాబుపై నక్సలైట్లు హత్యాయత్నానికి పాల్పడినప్పుడు వారిది ఉన్మాద చర్య అంటూ వైఎస్ఆర్ తిరుపతిలో గాంధీ విగ్రహం ఎదుట దీక్ష చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పరిటాల రవి హత్య కేసులో జగన్‌పై ఆరోపణలు వస్తే సీబీఐ విచారణకు ఆదేశించిన ఘనత వైఎస్ఆర్‌దే అన్నారు. చంద్రబాబు పిరికి పంద అని, తమ నాయకుడు జైలులో ఉండి కూడా ధైర్యంగా యుద్ధం చేసిన నేత అని చెప్పారు. జగన్ నీడను చూసి కూడా బాబు భయపడుతున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో ఓడిపోతామన్న భయంతో కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని, ఇక్కడి ప్రజలు బాబుకు గుణపాఠం నేర్పుతారన్నారు. చంద్రబాబును ఆయన సొంత తమ్ముడు రామ్మూర్తి నాయుడు కూడా నమ్మరని, అతని గురించి రామ్మూర్తి నాయుడు తనకు చెప్పిన మాటలను బహిరంగంగా చెప్పడం బాగుండదన్నారు.

చార్జిషీటులో పేరున్న జేసీని పార్టీలో ఎలా చేర్చుకున్నావు?

పరిటాల హత్య కేసుకు సంబంధించిన చార్జిషీట్‌లో పేరున్న జేసీని మీ పార్టీలో ఎలా చేర్చుకున్నారని భూమన.. చంద్రబాబును నిలదీశారు. పరిటాల ఎదుగుదలకు అడుగడుగునా అడ్డుపడింది చంద్రబాబేనన్నారు. జగన్ విలువతో కూడిన రాజకీయాలు చేస్తున్నారని ప్రశంసించారు. సోనియా, చంద్రబాబు కలసి అక్రమ కేసులు పెట్టించి.. జైలుకు పంపినా భయపడని స్వభావం జగన్‌దన్నారు. చంద్రబాబుకు మానవత్వం లేదని, ప్రపంచంలోనే అత్యంత నీతిమాలిన రాజకీయాలు చేస్తున్న వ్యక్తిగా పేరుగాంచారని దుయ్యబట్టారు. వైఎస్ జగన్ బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పినట్లు పచ్చ మీడియాలో వస్తోందని, క్షమాపణ చెప్పేంతటి తప్పు జగన్ చేయలేదన్నారు. సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ నేత బీవై రామయ్య పాల్గొన్నారు.

తుది విడతలోనూ 32 వేల సీట్ల మిగులు

ఇంజనీరింగ్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి సీట్ల కేటాయింపు పూర్తి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన ఏపీ ఎంసెట్–2017 తుదివిడత సీట్ల కేటాయింపు మంగళవారం పూర్తయింది. తుది విడత కౌన్సెలింగ్‌కు సంబంధించిన సీట్ల కేటాయింపు జాబితాలను అడ్మిషన్ల కమిటీ కన్వీనర్ జీఎస్ పండాదాస్ విడుదల చేశారు. అభ్యర్థులకు సీట్ల కేటాయింపు వివరాలను వెబ్‌సైట్లో పొందుపరిచారు. తుది విడత కౌన్సెలింగ్‌లోనూ ఇంకా 32,178 సీట్లు మిగిలిపోవడం విశేషం. తుది విడత కౌన్సెలింగ్‌కు ఈ నెల 5, 6 తేదీల్లో వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. మొత్తం 1,45,433 మంది ఎంసెట్ అర్హులకు గాను 77,143 మంది ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారు. తుది విడతలో 13,379 మంది ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో 467 ఇంజనీరింగ్, ఫార్మా కాలేజీల్లో కన్వీనర్ కోటా కింద 98,251 సీట్లుండగా.. మొత్తం మూడు విడతల్లోనూ 66,073 సీట్లు భర్తీఅయ్యాయి. ఇంకా 32,178 సీట్లు ఖాళీగా ఉన్నట్లు కన్వీనర్ పండాదాస్ పేర్కొన్నారు. ఈసీఈలో 5,280, కంప్యూటర్ సైన్స్‌లో 4,289, మెకానికల్‌లో 6,985, ఈఈఈలో 5,561, సీట్లు మిగిలి పోయాయి. ఒక్క విద్యార్థీ చేరని కాలేజీలు 5 ఉండగా 50 మంది లోపు విద్యార్థులున్న కాలేజీలు 54 ఉన్నాయి. చివరి కౌన్సెలింగ్‌లో 13,379 మంది ఆప్షన్లు ఇచ్చినా 2,040 మందికి మాత్రమే సీట్లు కేటాయింపులు జరిగాయి.

11వ తేదీలోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి: అభ్యర్థులు శుక్రవారంలోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడంతో పాటు సంబంధిత జాయినింగ్ ఆర్డర్ కాపీని, సర్టిఫికెట్లతో ఆయా కాలేజీల్లో చేరాలని కన్వీనర్ సూచించారు.

కష్టాన్నే నమ్ముకున్నా

- వెంకయ్యనాయుడు వ్యాఖ్యలు
- ఎన్టీఆర్ కాళ్లు మొక్కిన వాళ్లే ఆయన కాళ్లు పట్టుకు లాగేశారు



హైదరాబాద్‌లో జరిగిన 'అలుపెరగని గళం-విరామమెరుగని పయనం' గ్రంథాల ఆవిష్కరణ కార్యక్రమంలో వెంకయ్యనాయుడు, రామోజీరావు, ఏపీ, తెలంగాణ స్పీకర్లు కోడెల శివప్రసాదరావు, మధుసూదనాచారి తదితరులు

సాక్షి, హైదరాబాద్: ''నాకు ఎలాంటి నేపథ్యమూ లేకపోయినా కష్టాన్ని నమ్ముకుని ఈ స్థాయికి వచ్చా. అందరి సహకారం, ఆదరాభిమానాలతో అర్హతకు మించిన పదవులు నాకు దక్కాయి'' అని ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. వెంకయ్య ఉపన్యాసాలు, రచనలు, పార్లమెంట్‌లో ప్రసంగాల సంకలనం 'అలుపెరగని గళం–విరామమెరుగని పయనం' గ్రంథాల ఆవిష్కరణ మంగళవారం హైదరాబాద్‌లో జరిగింది. తొలి సంపుటిని ఈనాడు గ్రూప్ చైర్మన్ రామోజీరావు, మలి సంపుటిని ఏపీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, మూడో సంపుటిని తెలంగాణ స్పీకర్ మధుసూదనాచారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య తన వ్యక్తిగత, కుటుంబ జీవనం, వర్తమాన రాజకీయాలపై మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

ఎవరి కాళ్లకూ దండం పెట్టలేదు

''నన్ను ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా ప్రతిపాదించినప్పుడు, కేంద్ర మంత్రి పదవి నుంచి తప్పించేందుకే ఇలా చేశారని, ఏదో పదవికి పోటీపడకుండా చేశారని అన్నారు. కానీ, నేనెప్పుడూ మంత్రి పదవిని కోరుకోలేదు. నరేంద్ర మోదీని 2019లో మళ్లీ ప్రధానిని చేశాక రాజకీయాలు వదిలేద్దామనుకున్నా. జై ఆంధ్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నా. అప్పుడే రెండు రాష్ట్రాలుగా విడిపోయి ఉంటే బాగుండేది. రెండు ప్రాంతాలూ ఇంకా బాగుపడేవి. ఎన్టీఆర్ నన్ను 1984లో రాష్ట్ర మంత్రివర్గంలోకి రమ్మన్నారు. కానీ, పార్టీ మారే ప్రసక్తే లేదని చెప్పా. అప్పట్లో అందరూ ఎన్టీఆర్ కాళ్లకు దండం పెట్టేవారు. నాకు ఇబ్బందిగా అనిపించేది. కానీ, ఆయన కాళ్లకు దండం పెట్టిన వారే ఆయన కాళ్లు పట్టుకు లాగేశారు. నాకు దేవుడి తర్వాత గొప్పవాళ్లనుకున్న వాజ్‌పేయి, అడ్వాణీల కాళ్లకు కూడా నేను దండం పెట్టలేదు. ప్రజలు తమ భవితవ్యాన్ని ప్రభుత్వాలపై వదిలేయకూడదు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా నాపై ఆరోపణలు చేశారు. నా కుమారుడి కంపెనీకి నేనేదో ఇప్పించానన్నారు. అసలు వాళ్లు ఏం వ్యాపారం చేస్తారో కూడా నాకు తెలియదు. ఏదో కంపెనీకి ఆర్డర్ ఇస్తే దాన్ని డీలర్‌కు ఇస్తారని చెప్పారు. అయినా రాజకీయ జీవితంలో ఇలాంటివి సహజమే. ప్రజాజీవితం ఇంతేనని సరిపెట్టుకున్నా. కానీ, ఆ రోజు నేను ఎంత బాధ పడ్డానో నాకే తెలియదు. రాజకీయాల కోసం ఇంట్లోంచి రూపాయి కూడా తీసుకోలేదు. రాజకీయాల ద్వారా వచ్చిన రూపాయి కూడా ఇంట్లో ఇవ్వలేదు. మర్రి చెన్నారెడ్డి సీఎంగా ఉండగా నేను, జైపాల్‌రెడ్డి ఆయనపై చేసిన తరహా విమర్శలు ఇప్పుడున్న వారిపై చేస్తే బహుశా అలా చేసేవారి శాల్తీలు కూడా బయటకు రావేమో అనిపిస్తోంది'' అని వెంకయ్యనాయుడు చెప్పారు.

విద్యలో నైతిక విలువలు భాగం కావాలి

ముప్పవరపు వెంకయ్యనాయుడు

నెల్లూరు (సెంట్రల్): విద్యాభ్యాసంలో నైతిక విలువలు ఒక భాగంగా ఉండాలని ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. నెల్లూరు జిల్లా వెంకటాచలం సమీపంలోని స్వర్ణభారత్ ట్రస్టులో మంగళవారం వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడు రోజుల్లో తాను ఉపరాష్ట్రపతి పదవి చేపట్టబోతున్నానని, అందుకే అందరినీ కలిసేందుకు వచ్చినట్టు తెలిపారు. ధనం, కులం, మతం రాజకీయాలను శాసిస్తున్నాయన్నారు. నోట్లు ఇచ్చిన వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓట్లు వేయొద్దని సూచించారు. సినిమా ప్రభావం, డ్రగ్స్ వాడకం వంటి కారణాలతో యువత పెడదోవ పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ తనకు రోల్‌మోడల్ అన్నారు. కార్యక్రమంలో మంత్రి కామినేని, వెంకయ్యనాయుడు కుమార్తె దీపావెంకట్ పాల్గొన్నారు.

ఇక పశువులకూ ఆధార్

తమిళనాడులో ప్రయోగాత్మకంగా ప్రారంభం ● తొలిదశలో ఏడు జిల్లాల్లో అమలు



తమిళనాడులో పశువులకు జారీ చేస్తున్న మూడు రకాల ఆధార్ కార్డులు

కేకే.నగర్ (చెన్నై): దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా మారిన ఆధార్.. ఇకపై పశువులకూ అమలు కానుంది. 'యానిమల్ హెల్త్ కార్డ్' పేరుతో తమిళనాడులోని కోయంబత్తూరులో మంగళవారం ప్రయోగాత్మకంగా దీన్ని ప్రారంభించారు. కేంద్ర పశుసంవర్థకశాఖ ఆదేశాల మేరకు తమిళనాడులో వెటర్నరీ ఆస్పత్రులు, డిస్పెన్సరీలు తదితర 105 కేంద్రాల ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు. తొలి దశలో ప్రయోగాత్మకంగా కోవై, సేలం, వేలూరు, విల్లుపురం, మదురై సహా ఏడు జిల్లాల్లో వీటిని అందజేయాలని నిర్ణయించారు.

మూడు రంగుల్లో కార్డులు

పశువుల ఆరోగ్యాన్ని పరిశీలించడం, వాటి సంఖ్య, సంతానోత్పత్తి, వ్యాధులు తదితర వివరాలను సేకరించి ప్రతి పశువుకు 12 అంకెలు గల సిరీస్‌తో కార్డులో నమోదు చేస్తారు. సంకరజాతి, నాటు పశువు, బర్రె అని మూడు రకాలతో వేర్వేరు రంగుల్లో ఈ కార్డులను అందిస్తారు. జిల్లా వారీగా ఎన్ని పశువులు ఉన్నాయనే వివరాలను ఈ కార్డుల ద్వారా సులువుగా తెలుసుకోవచ్చు. పశువుల యజమానుల వద్ద పశువు ఫోటో, గుర్తులు, వయసు, గుర్తింపు నంబర్, పశువులకు వేసిన ఇంజెక్షన్ల వివరాలన్నీ ఉంటాయి. ఈ వివరాలన్నీ పశు సంరక్షణ విభాగ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తారు. పశువులకు ప్రత్యేక కార్డులు ఇవ్వడం ద్వారా చోరీ సంఘటనలు, మాంసం కోసం అక్రమంగా తరలించడం వంటివి అడ్డుకోవచ్చునని పశు సంరక్షణ విభాగ అధికారులు తెలిపారు.

58 ఏళ్లకే రిటైర్ చేస్తే మళ్లీ తీసుకుని 60 ఏళ్లకు రిటైర్ చేయండి

ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులపై సుప్రీం ఆదేశాలతో దిగివచ్చిన సర్కారు

సాక్షి, అమరావతి: తొమ్మిది, పదో షెడ్యూళ్ల సంస్థల ఉద్యోగుల పదవీ విరమణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గతంలో జారీ చేసిన జీవోలో సవరణలు చేస్తూ మరో జీవో జారీ చేసింది. రాష్ట్ర విభజన తేదీ నుంచి పదవీ విరమణ వయస్సు పెంపును వర్తింపచేస్తూ ఉత్తర్వులను సవరించింది. గతంలో జారీచేసిన జీవోపై సుప్రీంకోర్టు తీర్పుతో ప్రభుత్వం దిగివచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏళ్లకు పెంచేందుకు షరతులతో కూడిన జీవోను ప్రభుత్వం జూన్ 27న జారీ చేసింది. జీవో జారీ చేసిన తేదీ నుంచి మాత్రమే పదవీ విరమణ వయసు పెంపు వర్తిస్తుందని పేర్కొంది. దీనిపై ఉద్యోగులు సుప్రీం కోర్టును ఆశ్రయించగా, రాష్ట్ర విభజన తేదీ నుంచి పదవీ విరమణ వయస్సు పెంపు వర్తింప చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ లోగా 58 సంవత్సరాలకే పదవీ విరమణ చేయించి ఉంటే వారిని మళ్లీ ఉద్యోగంలోకి తీసుకుని 60 ఏళ్ల వరకు కొనసాగించాలని మంగళవారం ప్రభుత్వం పేర్కొంది.

ఏపీ తీరానికి ఉగ్ర ముప్పు లేదు





- దేశీయ బోటును వాడినందువల్లే ముంబై దాడులు గుర్తించలేకపోయాం..
- విశాలమైన తీర ప్రాంతమున్నందున ఏ మూలనుంచైనా అక్రమ రవాణాకు వీలుంది
- కచ్చితమైన సమాచారముంటేనే వాటికి అడ్డుకట్ట వేయగలం
- అనుమానం పేరుతో రెండున్నర లక్షల ఫిషింగ్ బోట్లను తనిఖీ చేయలేం
- కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమయస్ఫూర్తితోనే హెరాయిన్‌ను పట్టుకోగలిగాం
- తీర ప్రాంత రక్షణలో మత్స్యకారులది అత్యంత ప్రధాన పాత్ర
- 'సాక్షి'తో కోస్ట్‌గార్డ్ ఏడీజీ వీఎస్ఆర్ మూర్తి

సాక్షి, న్యూఢిల్లీ

ఇటీవల పోర్‌బందర్ పోర్టులో రూ.3,500 కోట్ల విలువ జేసే హెరాయిన్‌ను కోస్ట్‌గార్డు దళాలు పట్టుకున్న సంగతి గుర్తుందా? ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించింది మరెవరో కాదు.. కోస్ట్‌గార్డు అడిషనల్ డైరెక్టర్ జనరల్ వీఎస్ఆర్ మూర్తి. ఆయన పదహారణాల తెలుగువారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పలు విషయాల్ని 'సాక్షి'తో ఆయన పంచుకున్నారు. 26/11 దాడుల తరువాత కోస్ట్‌గార్డ్ నేర్చిన పాఠాల గురించి, తీర ప్రాంత రక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి ఆయనీ సందర్భంగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతానికి ఎలాంటి ఉగ్రముప్పు లేదని చెబుతూ తమ నౌకలు, విమానాలు ఏపీ తీరప్రాంతాన్ని అనుక్షణం గస్తీ కాస్తుంటాయని తెలిపారు. వివరాలు ఆయన మాటల్లోనే..

హెరాయిన్ పట్టుకోవడంలో కోస్ట్‌గార్డు పాత్ర

రూ.3,500 కోట్లు విలువచేసే 1,500 కిలోల హెరాయిన్‌ను పట్టుకోవడం కోస్ట్‌గార్డ్ చరిత్రలో ఇదే మొదటిసారి. ఇంటెలిజెన్స్ సమాచారం, కోస్ట్‌గార్డ్ సిబ్బంది సమయస్ఫూర్తితోనే పట్టుకోగలిగాం. ఈ ఆపరేషన్‌లో మూడు నౌకలు 96 గంటలపాటు పనిచేశాయి. 3 విమానాలు, ఒక హెలికాప్టర్ సాయమూ తీసుకున్నాం. సాధారణంగా కచ్చితమైన సమాచారముండి డ్రగ్స్‌ను రవాణా చేస్తున్న బోట్లను వెంబడించినప్పటికీ.. ఒకవేళ ముఠా సభ్యులకు అనుమానమొస్తే సరుకును సముద్రంలో పడేస్తారు. అప్పుడు మా ప్రయత్నమంతా వృథా అవుతుంది. అందుకే ఈ ఆపరేషన్‌లో మా సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించారు.

డ్రగ్స్ అక్రమ రవాణాకు గల కారణాలు

భారతదేశానికి 7,516 కిలోమీటర్ల విస్తారమైన తీర ప్రాంతముంది. మాదకద్రవ్యాల్ని ఏ మూలనుంచైనా అక్రమంగా రవాణా చేసే వీలుంది. కచ్చితమైన సమాచారముంటేనే అక్రమ రవాణాను ఆపగలిగే వీలుంటుంది. సమాచారం లేకుండా మత్తు మందు, ఆయుధాల్లాంటి వాటిని రవాణా చేస్తున్న బోట్లను గుర్తించడం కష్టం. దేశంలో రెండున్నర లక్షల వరకు ఫిషింగ్ బోట్లున్నాయి. అనుమానం పేరుతో ప్రతీ బోట్లో తనిఖీలు నిర్వహించడం అసాధ్యం. డ్రగ్స్, హెరాయిన్, నిషిద్ధ పదార్థాలు పాకిస్తాన్, అఫ్ఘాన్ సముద్ర జలాలనుంచే అధికంగా వస్తున్నట్టు గుర్తించాం. అక్రమ రవాణాను అడ్డుకోవడానికి నార్కోటిక్, కస్టమ్స్, ఇతర ఏజెన్సీల సాయం తీసుకుంటాం.

తీర ప్రాంత రక్షణలో కోస్ట్‌గార్డ్ కీలక పాత్ర

తీర ప్రాంత రక్షణలో కోస్ట్‌గార్డ్ కీలక పాత్ర పోషిస్తోంది. కోస్ట్‌గార్డు ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంది. ప్రాంతీయ ప్రధాన కార్యాలయాలు గాంధీనగర్, ముంబై, చెన్నై, కోల్‌కతా, పోర్టుబ్లెయిర్‌లలో ఉన్నాయి. వీటి కింద తీర ప్రాంత రాష్ట్రాల్లో 14 జిల్లా ప్రధాన కేంద్రాలున్నాయి. వీటి కింద 42 స్టేషన్లు పనిచేస్తున్నాయి. ప్రత్యేకంగా 10 ఎయిర్‌స్టేషన్లు, ఎయిర్ ఎన్‌క్లేవ్‌లున్నాయి. కోస్ట్‌గార్డ్‌కు ప్రత్యేకంగా 20 భారీ నౌకలు, 42 గస్తీ నౌకలు, 49 హైస్పీడ్ బోట్లు, 39 డోర్నైర్ విమానాలు, 19 చేతక్ హెలికాప్టర్లు, 4 అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లున్నాయి. ఇవి 24 గంటలూ తీరాన్ని గస్తీ కాస్తుంటాయి. ఇప్పుడున్న వనరులద్వారా దేశంలో ఉన్న 1,197 ద్వీపకల్పాల్ని కలుపుకొని 4.6 మిలియన్ చ.కి.మీ. సముద్ర జల్లాల్లో గస్తీ కాయాల్సి ఉంది. ముంబై ఉగ్రదాడుల తర్వాత భారత ప్రభుత్వం తీర రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టింది. సముద్రంలో గస్తీ, బోర్డింగ్ ఆపరేషన్స్ ముమ్మరం చేశాం. రోజూ 25–30 కోస్ట్‌గార్డ్ నౌకలు, 10–12 విమానాలు గస్తీ తిరుగుతుంటాయి. ఎలక్ట్రానిక్ సర్వేలెన్స్‌లో భాగంగా కోస్టల్ సర్వేలెన్స్ పేరుతో 46 రాడార్ స్టేషన్లు నెలకొల్పాం. ఈ రాడార్, ఎలక్ట్రానిక్ ఆప్టిక్ కెమెరాల సాయంతో తీరానికి 30 మైళ్ల దూరందాకా సముద్ర జలాల్లో ఏ నౌక ఉన్నా కోస్ట్‌గార్డ్ కేంద్రంలో ఉండి పర్యవేక్షించగలం. ముంబై ఉగ్రదాడుల్లో ఉగ్రవాదులు స్వదేశీ బోట్లను వినియోగించడమే వాటిని గుర్తించలేకపోవడానికి ప్రధాన కారణం. దేశంలో ఉన్న అన్ని ఫిషింగ్ బోట్లపై పర్యవేక్షణకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

అనుక్షణం గస్తీ

ఏపీ తీరప్రాంతానికి ఎలాంటి ఉగ్ర ముప్పు లేదు. విశాఖ, కాకినాడ, నిజాంపట్నం, కృష్ణపట్నంలో మా కోస్ట్‌గార్డ్ స్టేషన్లున్నాయి. మా నౌకలు, విమానాలు ఏపీ తీర ప్రాంతాన్ని అనుక్షణం గస్తీ కాస్తుంటాయి. విశాఖలోని నౌకాదళ స్థావరాలు, కాకినాడ సమీపంలోని చమురు ఉత్పత్తి, శుద్ధి కేంద్రాలకు రక్షణ చాలా అవసరం.

ఉపయుక్తంగా ఇస్రో ప్రయోగాలు

ఇస్రో ప్రయోగాలు కోస్ట్‌గార్డ్‌కు తీర ప్రాంత రక్షణలో మెరుగ్గా ఉపయోగపడుతున్నాయి. బోట్లలో అమర్చిన డిస్ట్రెస్ అలర్ట్ ట్రాన్స్‌మీటర్‌ను ఇస్రో అభివృద్ధి చేసింది. ఇది సముద్రంలో సెర్చ్ అండ్ రెస్క్యూలో బోట్ల నుంచి వచ్చే అలర్ట్స్‌ని మెరైన్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్‌కు అందిస్తుంది. దీని ఆధారంగా ఆపదలో ఉన్నవారి జాడను తెలుసుకొని వారికి తక్షణ సాయమందిస్తాం. అలాగే ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టంను, ఇండియన్ జీపీఎస్‌ను ఇస్రో అభివృద్ధి చేసింది.

సంకెళ్లతోనైనా నడిపించండి

- రోజూ మమ్మల్ని హింసించకండి
- పోలీసులపై ముద్రగడ ఫైర్
- పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు



ముద్రగడను అడ్డుకుంటున్న పోలీసులు

కిర్లంపూడి: మాజీ ఎంపీ, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన నిరవధిక పాదయాత్రను 14వ రోజు కూడా పోలీసులు అడ్డుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడిలోని తన స్వగృహం నుంచి మంగళవారం ఉదయం బయలు దేరి గేటు వద్దకు చేరుకోగానే పోలీసులు అడ్డగించారు. పాదయాత్రకు 2009 సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం అనుమతిలేదని డీఎస్పీ రామారావు ముద్రగడ ముందు పాత పాటే పాడారు. దీంతో ఆగ్రహించిన ముద్రగడ పదే పదే 2009 గైడ్‌లైన్స్ అని చెబుతున్నారు.. ఆ గైడ్‌లైన్స్‌ని ముఖ్యమంత్రి చంద్రబాబు పాటించారా అని ప్రశ్నించారు. మీ గౌరవం దిగజార్చుకోకండని డీఎస్పీని ఉద్దేశించి అన్నారు. చేతికి సంకెళ్లు వేసి, కళ్లకు గంతలు కట్టి పోలీసులు దగ్గరుండి పాదయాత్రకు నడిపించండి. లేదా సంకెళ్లు వేసి మమ్మల్ని జైలుకైనా పంపండి. రోజూ మమ్మల్ని హింసించకండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మా అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయకుండా హింసిస్తే ఆగిపోతామనుకున్నారా.. అందుకే నిరవధిక పాదయాత్ర తలపెట్టాం. ఇటువంటి జిమ్మిక్కులు ప్రభుత్వం చేస్తుందనే ఈ నిర్ణయం తీసుకున్నాం. విరమించడానికి ఒక్కటే మార్గం మా సమస్య పరిష్కారం. లేదా మమ్మల్ని జైలుకి పంపించడం. అప్పుడే మీకు విశ్రాంతి దొరుకుతుంది' అని డీఎస్పీని ఉద్దేశించి అన్నారు. పాదయాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా నల్ల రిబ్బన్లతో చేతికి సంకెళ్లుగా చుట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వాసురెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, గౌతు స్వామి, జీవి రమణ, తుమ్మలపల్లి రమేష్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆ చేపల్ని తింటే ఇక అంతే సంగతులు

- విశాఖతీరంలో విష మత్స్యాలు
- తింటే చనిపోతారంటున్న శాస్త్రవేత్తలు
- పరిశోధనలతో వెలుగులోకి



విశాఖ హార్బర్‌లో లభ్యమైన విషపూరిత షార్ప్‌టైల్ మోలా (కప్ప చేప)

సాక్షి, విశాఖపట్నం: విశాఖ తీరంలో విషపు చేపల ఉనికి వెల్లడయింది. వీటిని తింటే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. దేశంలోని తూర్పు తీరంలోకెల్లా ఒక్క విశాఖలోనే అత్యంత అరుదైన షార్ప్‌టైల్ మోలా రకం చేప ఉన్నట్టు పరిశోధకుల పరిశీలనలో తేలింది. దీనిని సన్‌ఫిష్‌గాను, పఫర్ ఫిష్‌గా కూడా వ్యవహరిస్తారు. స్థానిక మత్స్యకారులు కప్ప చేపగా పిలుస్తారు. అర్ధచంద్రాకారంలో సుమారు 40–45 కిలోల బరువు, 1.4 మీటర్ల పొడవు ఉండే ఈ చేపలు తినేందుకు పనికిరావు. వీటిలో విషపూరితమైన సఫర్ పాయిజన్ గ్రంథులు ఎక్కువగా ఉంటాయి. ఇవి టెట్రాడోటాక్సిన్ అనే విషాన్ని విడుదలచేస్తాయి. వీటిని తింటే వాంతులవడంతోపాటు, పక్షవాతానికి గురై మరణిస్తారు కూడా. ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్సెస్ (ఎంఎల్ఆర్) విభాగం పూర్వ అధిపతి ప్రొఫెసర్ దేవర వేణు, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఫిషింగ్ టెక్నాలజీ (సీఐఎఫ్‌టీ)లో సీనియర్ రీసెర్చ్ ఫెలో డాక్టర్ ఎస్ఎం కృష్ణ, ఆదికవి నన్నయ వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.గోవిందరావు సముద్రంలో అరుదైన కొత్త జాతులు, అంతరించిపోతున్న మత్స్యసంపదపై పరిశోధనలు చేశారు. పరిశోధనల్లో ఇటీవల విశాఖ ఫిషింగ్ హార్బర్ పరిసరాల్లో ఈ కప్ప చేప (షార్ప్‌టైల్ మోలా) లభ్యమైంది. దీని ముక్కు చిలక ముక్కును పోలి ఉంటుంది. నోరు డైమండ్ ఆకారంలో ఉంటుంది. రెండు పళ్లు ఉంటాయి. ప్రపంచం మొత్తమ్మీద ఇలాంటి జాతి చేపలు 4 రకాలే ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. ఈ షార్ప్‌టైల్ చేపకు దగ్గర పోలికలున్న మరో రకం చేప పశ్చిమ తీరంలో ఉన్నట్టు ఇదివరకు గుర్తించారు. కానీ దానికి తోక మాత్రం ఉండదు. దీనిని శాస్త్రీయ పరిభాషలో మోలామోలాగా పిలుస్తారు. కాగా కప్ప చేపలు విషపూరితమని స్థానిక మత్స్యకారులకు తెలుసు. వీటిని తినడం ప్రాణాంతకమన్న విషయంపై అవగాహన కల్పించాల్సి ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

ఆరు వారాల్లో సమాచార కమిషనర్లను నియమించండి

- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలకు హైకోర్టు ఆదేశం
- ఏం చేశారో ఆ తరువాత లిఖితపూర్వకంగా చెప్పండి

సాక్షి, హైదరాబాద్: ఉభయ రాష్ట్రాల్లో సమాచార కమిషన్లకు ప్రధాన సమాచార కమిషనర్లు, ఇతర కమిషనర్లను నియమించే ప్రక్రియను ఆరు వారాల్లో పూర్తి చేయాలని ఉమ్మడి హైకోర్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను మంగళవారం ఆదేశించింది. ఆ తరువాత రాతపూర్వకంగా తమ ఆదేశాల అమలుకు తీసుకున్న చర్యలను వివరించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 21కి వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్‌రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. సమాచార కమిషన్లకు ప్రధాన సమాచార కమిషనర్, ఇతర కమిషనర్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కమిషనర్లను నియమించేలా ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేయాలంటూ స్వచ్ఛంద సంస్థ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రధాన కార్యదర్శి ఎం.పద్మనాభయ్య వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది.

మీకు అదనపు గడువు ఎందుకు?

ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి స్పందిస్తూ... ప్రధాన కమిషనర్‌తో పాటు ఇతర కమిషనర్లను ఆరు వారాల్లో నియమిస్తామని తెలిపారు. ఈ సమయంలో ధర్మాసనం జోక్యం చేసుకుంటూ... మీరెప్పటిలోపు నియామకాలు పూర్తి చేస్తారని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) డి.రమేశ్‌ను ప్రశ్నించింది. తమకు మరింత గడువు కావాలని రమేశ్ కోరగా... తెలంగాణ ప్రభుత్వం ఆరు వారాల్లో నియామకాలు పూర్తి చేస్తామంటుంటే మీకు అదనపు గడువు ఎందుకని ధర్మాసనం ప్రశ్నించింది. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 15(1) ప్రకారం ప్రతీ రాష్ట్రానికి ప్రత్యేక సమాచార కమిషన్ ఉండాలని, దీని ప్రకారం తాము ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసుకుంటామని రమేశ్ తెలిపారు. సమాచార కమిషన్ ఏర్పాటునకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అందువల్లే తాము అదనపు సమయం కోరుతున్నామని రమేశ్ తెలిపారు. ఈ అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. ఆరు వారాల్లో ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్లను నియమించాల్సిందేనని స్పష్టం చేసింది.

2017 హజ్ షెడ్యూల్ విడుదల

- 13 నుంచి తెలంగాణ యాత్రికులు
- 19 నుంచి ఆంధ్రప్రదేశ్ యాత్రికులు
- హజ్ కమిటీ ప్రత్యేక అధికారి షుకూర్ వెల్లడి

సాక్షి,హైదరాబాద్: కేంద్ర హజ్ కమిటీ ఇరు రాష్ట్రాల 2017 హజ్ యాత్రికుల షెడ్యూల్‌ను విడుదల చేసిందని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ప్రత్యేక అధికారి ఎస్ఏ షుకూర్ తెలిపారు. మంగళవారం హజ్ కమిటీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... ఆగస్టు 13 నుంచి 18 వరకు తెలంగాణ యాత్రికులు, ఆగస్టు 19 నుంచి 22 వరకు ఆంధ్రా యాత్రికులు హజ్ యాత్రకు వెళ్లనున్నట్లు తెలిపారు. నాంపల్లి హజ్‌హౌస్‌లో ఈ నెల 11 నుంచి హజ్ క్యాంప్ ప్రారంభమవుతుందన్నారు. హజ్‌కు ఎంపికైన ఇరు రాష్ట్రాల యాత్రికులకు వారు వెళ్లే తేదీ వారి మొబైల్‌ఫోన్‌కు ఎస్సెమ్మెస్ వస్తుందన్నారు. అలా రానివారు హజ్ కమిటీ కార్యాలయానికి ఫోన్ చేసి కవర్ నంబర్ చెబితే ప్రయాణ తేదీ తెలుస్తుందన్నారు. ప్రయాణ తేదీ నుంచి 48 గంటల ముందు యాత్రికులు హజ్ హౌస్‌లో రిపోర్టు చేయాలని సూచించారు. యాత్రికులు బ్యాంక్‌లో జమ చేసిన ఒరిజినల్ రశీదు, యాత్ర ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని కోరారు. కర్ణాటకలోని నాలుగు జిల్లాలకు చెందిన యాత్రికులతోపాటు..తెలంగాణ, ఆంధ్రా యాత్రికులు కూడా హైదరాబాద్ నుంచే హజ్ యాత్రకు బయల్దేరనున్నట్లు తెలిపారు.

చంద్రబాబుకు 'నంద్యాల' ఓటమి భయం

- అందుకే అడ్డదారులు వెతుకుతున్నారు
- ప్రలోభాలు, బెదిరింపులతో ప్రజాస్వామ్యం నవ్వులపాలు
- వైఎస్సార్‌సీపీ నేత తమ్మినేని సీతారాం



సాక్షి, అమరావతి: ఓటమి భయంతో చంద్రబాబు వణికిపోతూ.. గెలుపు కోసం అడ్డదారులు తొక్కుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, హైపవర్ కమిటీ అధ్యక్షుడు తమ్మినేని సీతారాం ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నిక సజావుగా జరిగేందుకు కేంద్ర బలగాలను దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు నంద్యాలలో తిష్ట వేశారని, పోలీసుల పహారాలో డబ్బులు, మద్యం పంచుతున్నారని ధ్వజమెత్తారు. రాత్రికి రాత్రే శిలాఫలకాలు లేకుండా టెంకాయలు కొట్టడం, దేవాలయాలు, దర్గాలు, ప్రార్థనా మందిరాలని చెప్పి డబ్బులు పంచడం తెలుగుదేశం పార్టీ ఓటమి భయానికి అద్దం పడుతోందన్నారు. చంద్రబాబుకు గాలి చిక్కడం లేదు గానీ లేకపోతే దాన్ని కూడా ప్యాకెట్లు కట్టి అమ్ముకునేవాడని ఎద్దేవా చేశారు. 'నా రోడ్ల మీద తిరుగుతున్నారని మాట్లాడుతున్నావ్..? అవేమన్నా మీ అబ్బగారి రోడ్లా..? నా పెన్షన్లు అని చెప్పుకుంటున్నావ్... నీ అకౌంట్‌లోంచి ఏమైనా ఇచ్చావా?' అని చంద్రబాబును ప్రశ్నించారు. అభివృద్ధి జరగడం లేదంటే.. సీఎం బెదిరిస్తూ.. కేసులు పెట్టి తాట తీస్తాననడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాలలో శిల్పామోహన్‌రెడ్డి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి

- రాష్ట్రంలో 10 లక్షల మంది హాజరవుతారని అంచనా
- ఇస్కాన్ మందిరాల్లో 15న ఉట్టి ఉత్సవాలు

సాక్షి ప్రతినిధి, తిరుపతి: దేశ వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్) ఏర్పాట్లు చేస్తోంది. దేశంలోని 76 ప్రధాన పట్టణాల్లో వేడుకలను అంగరంగ వైభవంగా జరపాలని నిర్ణయం తీసుకుంది. నిర్వహణ కోసం ముందస్తుగా 12 కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ వేడుకల కోసం ఇస్కాన్ రూ.150 కోట్లకు పైగానే ఖర్చు పెట్టనుందని సంఘ ప్రతినిధులు చెబుతున్నారు. ఏపీలోని తిరుపతి, విజయవాడ, విశాఖ నగరాలతోపాటు మరో ఏడు పట్టణాల్లో 13,14, 15 తేదీల్లో మూడు రోజులపాటు సంబరాలను నిర్వహించనుంది. ఏపీలో ఈ ఉత్సవాలకు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ఏపీలో జరిగే వేడుకలను రేవతీ రమణ ప్రభు పర్యవేక్షిస్తున్నారు. తిరుపతి మందిర అధ్యక్షులైన రేవతీ రమణ ప్రభు వారం రోజుల నుంచే రాష్ట్రంలోని వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. శ్రీకృష్ణ భగవానుని దర్శనం చేసుకున్న భక్తులకు ప్రసాదాల వితరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తిరుపతి ఇన్‌చార్జి లీలా ప్రేమప్రభు తెలిపారు. అన్ని పట్టణాల్లోనూ 15న ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకూ స్వామివారి దర్శనం అందుబాటులో ఉంటుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 3–4 గంటల మధ్య ఉట్టి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.

కేశవరెడ్డిని ప్రభుత్వం ఎందుకు కాపాడుతోంది?

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, అంజాద్ బాషా ధ్వజం
- కేశవరెడ్డి బాధితుల ధర్నాకు సంఘీభావం



కేశవరెడ్డి బాధితుల ధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, చిత్రంలో గడికోట శ్రీకాంత్‌రెడ్డి, అంజాద్‌బాషా

నంద్యాల: కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేత నాగిరెడ్డి కేశవరెడ్డిని ప్రభుత్వం ఎందుకు కాపాడుతోందో చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, అంజాద్‌బాషా డిమాండ్ చేశారు. కేశవరెడ్డి బాధితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలు జిల్లా నంద్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేశవరెడ్డి విద్యాసంస్థల అధినేతపై ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బాధితుల గోడు పట్టదా? అని ప్రశ్నించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మూడేళ్లుగా కేశవరెడ్డి స్కూళ్లలో కట్టిన డిపాజిట్లను తిరిగి చెల్లించడం లేదని, డిపాజిట్‌దారులను మానసిక వేదనకు గురి చేస్తున్నారని తెలిపారు. మంత్రి ఆదినారాయణరెడ్డి వియ్యంకుడు కావడం వల్లే కేశవరెడ్డిని ముఖ్యమంత్రి చంద్రబాబు కాపాడుతున్నారని విమర్శించారు. ధర్నాలో కేశవరెడ్డి బాధితుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, జిల్లా కార్యదర్శి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమం భూమి అక్రమంగా స్వాధీనం

- సిట్‌కు ఫిర్యాదు చేసిన మంత్రి అయ్యన్న
- రూ.40 కోట్ల విలువ చేసే 4 ఎకరాల భూమి కబ్జా



నర్సీపట్నం: విశాఖ జిల్లా నర్సీపట్నం సమీపంలో శ్రీభగవాన్ స్వామీ చిద్గగనానంద మహర్షి ఆశ్రమం నిర్వహణ కోసం కేటాయించిన సుమారు రూ. 40 కోట్ల విలువ చేసే 4 ఎకరాల భూమిని అన్యాక్రాంతమైందని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆయన మంగళవారం తన నివాసంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. చిద్గగనానంద మహర్షి భక్తుడైన పెందుర్తికి చెందిన శరగడం అప్పన్న పెందుర్తి గ్రామంలో 1962లో 140/2 సర్వే నంబరులో 15 సెంట్ల విస్తీర్ణంలో అనుబంధ ఆశ్రమాన్ని నిర్మించారన్నారు. అంతేకాకుండా అప్పటి ఆశ్రమ నిర్వాహకుడు శ్రీఅచ్యుతానంద భరత్‌స్వామికి పెందుర్తిలో తనకు ఉన్న 9.06 ఎకరాల్లో నాలుగు ఎకరాలు నుంచి వచ్చే ఆదాయాన్ని ఆశ్రమం నిర్వహణ కోసం రుణ, దాన, విక్రయ హక్కులు లేకుండా అప్పన్న 1973లో విశాఖపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వీలునామా రిజిస్ట్రేషన్ చేశారన్నారు. భరత్‌స్వామి జీవించి ఉన్నంత వరకు భూమిపై వచ్చే ఆదాయాన్ని ఆశ్రమ నిర్వహణకు ఇస్తూ ఉండేవారని, 1991లో ఆయన మృతి చెందారని చెప్పారు. అప్పన్న వారసులైన శరగడం వెంకట సాంబశివరావు, ఆయన భార్య నారాయణమ్మ, వారి సంతానమైన భాగ్యలక్ష్మి, అప్పలనాయుడులు ఆశ్రమాన్ని ధ్వంసం చేసి, 4 ఎకరాల భూమిని వారి స్వాధీనంలో ఉంచుకున్నారన్నారు. కోట్ల విలువ చేసే ఈ భూమిలో ప్రస్తుతం వాణిజ్య సముదాయం, అపార్టుమెంట్లు నిర్మించారని అయ్యన్న పేర్కొన్నారు. ఆదాయం వస్తున్నా ఆశ్రమ నిర్వహణకు కనీసం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదన్నారు. అప్పన్న వీలునామా రిజిస్ట్రేషన్ ద్వారా దఖలు పడిన నాలుగు ఎకరాల భూమిని చిద్గగనానంద స్వామి వారి ఆశ్రమానికి స్వాధీన పర్చాలని అధికారులను కోరారు. దీనిపై ఇప్పటికే సిట్‌కు ఫిర్యాదు చేశానని తెలిపారు. విశాఖలో భవిష్యత్తులో భూదందా కొనసాగకుండా చూడటమే తన లక్ష్యమన్నారు. ఇతర జిల్లాల నుంచి వలస వచ్చిన వారి భూదందాను కొనసాగిస్తే సహించబోమన్నారు.

సాక్షి
బుధవారం, ఆగస్టు 9

విప్లవం-విపత్తు

కృత్రిమ మేధస్సు, రేపటి మాట కాదు, ఇప్పటికే మన జీవితాల్లోకి ప్రవేశించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) లేదా కృత్రిమ మేధస్సు మానవ మేధస్సును అధిగమించడం, మన అదుపు తప్పిపోవడం భవిష్యత్తులో ఎన్నడో జరిగేదేమీ కాదు, కాల్పనికత అంతకన్నా కాదు, వర్తమాన వాస్తవం. కృత్రిమ మేధ మానవాళిని శాసించేదిగా మారే ప్రమాదం ఉందనే ఆందోళన చాలా కాలంగానే వ్యక్తం అవుతోంది. అలాంటి భయాలు నిరాధారమైనవని కొట్టి పారేసే వారిలో ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకెర్‌బర్గ్ ఒకరు. ఫేస్‌బుక్‌కు చెందిన రెండు చాట్ బోట్లు (సంభాషణలు సాగించగల కృత్రిమ మేధో సాధనాలు లేదా ఏజెంట్లు) ఇంగ్లిష్‌కు బదులు అంతుబట్టని భాషను సృష్టించుకుని మాట్లాడుకోవడం కనుకొనడంతో జుకెర్‌బర్గ్ సహా ప్రపంచమంతా ఉలిక్కిపడాల్సి వచ్చింది. సదరు బోట్లను షట్‌డౌన్ చేసి, ఇకపై అవి ఇంగ్లిష్‌లోనే మాట్లాడేటట్టు శాసించారు. కృత్రిమ మేధస్సు మన దేశంలో ఇంకా మనిషి చెప్పిన పనులను చేసే దశలోనే ఉన్నా, అభివృద్ధిచెందిన దేశాల్లో అది తనంతటతానుగా నిర్ణయాలు తీసుకునే దశలోకి ప్రవేశించింది. భావి పర్యవసానాలపై అంచనాలు లేకుండా పెంపొందుతున్న ఆ మలి దశ కృత్రిమ మేధస్సు అభివృద్ధికి ఉన్న పరిమితులు, ప్రమాదాలపై చర్చను ఫేస్‌బుక్ ఘటన మళ్లీ ముందుకు తెచ్చింది. కృత్రిమ మేధో సాధనాలు సొంత ప్రోగ్రామింగ్ భాషలను తయారు చేసుకునే స్థాయికి చేరితే ఎలా? అనేది పెద్ద ప్రశ్నార్థకమై నిలిచింది. అయినా కృత్రిమ మేధస్సు ఇప్పటికే మన జీవితాల్లోకి ప్రవేశించి, మనకు తెలియకుండానే మన జీవనశైలిని ఊహించని రీతిలో మార్చేస్తోంది. గూగుల్, తక్షణమే కోరిన సమాచారాన్ని అవ్వగలగడానికి కారణం అదేనని తెలియని వారే ఎక్కువ కావచ్చు. 2014లో ప్రమాదకరమైన ఈ-మెయిల్స్‌ను పంపే ఒక మాల్‌వేర్ కొందరు వ్యక్తులను, సంస్థలను లక్ష్యంగా చేసుకుని ఒక్కొక్కసారి లక్ష ఈ-మెయిల్స్‌ను పంపిస్తూ దాడి చేసింది. సదరు మాల్‌వేర్, ఇంటర్నెట్‌కు అనుసంధానితమైన లక్షకు పైగా సాధనాలను 'ఉపయోగించుకుని' తనకు తానుగా 'బోట్ నెట్'ను తయారు చేసుకుంది. వాటిలో 25 శాతమే కంప్యూటర్లు, మిగతావన్నీ స్మార్ట్ టీవీలు, ఫ్రిజ్‌ల వంటివే. 2020 నాటికి మానవ జోక్యం అవసరంలేని ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ)కు అనుసంధానితమయ్యే ఖరీదైన స్మార్ట్ వస్తువుల సంఖ్య 21.2 కోట్లకు చేరుతుందని అంచనా. వీటిలో ఫ్రిజ్‌లు, ఎయిర్ కండిషనర్లు, హోమ్ థియేటర్లు, సోలార్ హీటర్లు మొదలైనవాటి నుంచి కార్లు, నౌకలు, విమానాలు, ఎలక్ట్రిక్ గ్రిడ్ల వరకు సర్వం ఉంటాయి. ఇక రోబోలు వస్తుతయారీ రంగం నుంచి యుద్ధరంగానికి విస్తరించి, ఇంటింటి వస్తువులుగా మారుతున్నాయి. మానవ జోక్యం అవసరం లేకుండా స్వతంత్రంగా సరైన నిర్ణయాలను తీసుకోగల సూపర్ ఇంటెలిజెన్స్‌ను రూపొందించే లక్ష్యంతోనే పరిశోధనలు జరుగుతున్నాయి. ఫలితంగా కృత్రిమ మేధస్సు మన ఊహకు అందనంత వేగంగా అభివృద్ధి చెందుతూ, ఇళ్లను, కార్యాలయాలనే కాదు, దేశాలను, ప్రపంచాన్ని చుట్టేస్తోంది.

కృత్రిమ మేధో సాధనాలన్నిటి అభివృద్ధి లక్ష్యం, అవి తమంతట తాముగా నిర్ణయాలను తీసుకునేటట్టు వీలుగా తమను తాము అభివృద్ధి పరచుకునేలా చేయడమే. 'దోషులు'గా నిలిచిన చాట్ బోట్లు రెండూ ఆ లక్ష్యానికి అనుగుణంగా పని చేస్తూనే 'పట్టుబడ్డాయి'. ఒక్కొక్క ఇంగ్లిష్ వాక్యాన్ని ఒక బోట్ మరో బోట్‌కు చేరవేయడానికి బదులు, ఒక్కో వాక్యాన్ని ఒక సంకేతంగా లేదా ఒక్కో పదంగా గుర్తిస్తూ 'మాట్లాడుకుని' అవి తమ పని వేగాన్ని, సమర్థతను పెంచుకునే ప్రయత్నం చేశాయి. కృత్రిమ మేధస్సు స్వయం పరిపూర్ణతను సాధించేలా చేసే, సూపర్ ఇంటెలిజెన్స్‌ను రూపొందించాలని కోట్ల డాలర్లను కుమ్మరిస్తున్న జుకెర్‌బర్గ్‌ల కలలను నిజం చేయడానికి రెండు బోట్లు చేసిన చిన్న ప్రయత్నమే బెంబేలెత్తించడం విశేషం. ఇది, నేటి ఐటీ పరిశ్రమలోని కృత్రిమ మేధో విభాగం అభివృద్ధి క్రమంలో ఉన్న పరస్పర విరుద్ధత. కృత్రిమ మేధస్సు అభివృద్ధికి ప్రధాన చోదక శక్తులుగా ఉన్నవి బహుళజాతి కార్పొరేషన్లు, సైన్యం మాత్రమే. కృత్రిమ మేధస్సు అభివృద్ధి ఏ మేరకు సమాజ హితానికి తోడ్పడుతుంది? ఎలాంటి ఆంక్షలు అవసరం? అనే సామాజిక, నైతిక విలువలకు, ప్రాధాన్యాలకు సంబంధించిన సమస్యలు వాటికి పట్టవు. ఫ్రిజ్ తనంతట తానుగా కూరగాయలు, పాలు వగైరాలను లెక్కగట్టేసి, అయిపోతున్నాయంటే తెప్పించి, సర్దించేయడం నిజంగా అవసరమేనా? ఇలాంటి ప్రశ్నలకు సమాధానం ఎవరు ఎలా చెప్పినా, చెప్పకున్నా, వరల్డ్ ఎకనమిక్ ఫోరం తాజా నివేదిక ప్రకారం 2020 నాటికి 15 అభివృద్ధి చెందిన దేశాలలో కనీసం 50 లక్షల ఉద్యోగాల నైనా రోబోలు, ఆటోమేషన్ హరిస్తాయి. ఐఎల్ఓ తాజా అంచనా ప్రకారం కంబోడియా, ఇండోనేసియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, వియత్నాంలలో 13.7 కోట్ల కార్మికులు లేదా 56 శాతం మొత్తం శ్రామికశక్తిని రోబోలు తొలగించే ప్రమాదం ఉంది. రోబోలు మా ఉద్యోగాలను హరించివేస్తున్నాయి, మేం అప్పుడే వాటికి సిద్ధంగాలేమని అమెరికాలో మూడింట రెండు వంతుల మంది గగ్గోలు పెడుతున్నారు. పేటెన్సీతో ఉన్న ముప్పును ముందుకు తెచ్చి మరీ చూపే వారికి కొదవ లేదు. అత్యాధునిక ప్రవేశించిన డ్రైవర్‌లేని కార్లను హ్యాకర్లు అతి సులువుగా హ్యాకింగ్ చేశారు. రోబో సైనికులు అమాయకులను హతమార్చిన వార్తలు వినవస్తూనే ఉన్నాయి. అమెరికా వంటి దేశాల రక్షణ శాఖలకే హ్యాకర్ల సవాళ్లు తప్పడం లేదు. ఎన్ని సదుద్దేశాలతో రూపొందించిన సూపర్ ఇంటెలిజెన్స్ అయినా అవాంఛనీయ వ్యక్తులు లేదా సంస్థల చేతుల్లో పడకుండా ఉంటాయన్న హామీ లేదు. అమెరికాలోని ప్రముఖ కంపెనీల సీఈఓలలో అత్యధికులు కృత్రిమ మేధస్సుతో ఉన్న భద్రతాపరమైన సమస్యల గురించి భయాలను వ్యక్తం చేస్తూనే, వాటివైపు మొగ్గు చూపుతున్నట్టు తేలింది. తమ భద్రతనే కాదు, ప్రపంచం భద్రతనే గాలికొదిలి సాగుతున్న కృత్రిమ మేధస్సు అభివృద్ధిపై ఎవరు, ఎలాంటి ఆంక్షలు విధించాలో చెప్పేవారు లేరు, చెబితే వినేవారూ లేరు. ఈ సాంకేతిక విప్లవం పరిమితులు, విపరిణామాలపైకి, అవసరమైన ఆంక్షలపైకి అంతర్జాతీయ సమాజం ఇప్పటికైనా దృష్టి సారిస్తుందా?




వచ్చే వందేళ్లలో కంప్యూటర్లు మనుషుల్ని మించిపోతాయి. అది జరిగేసరికి కంప్యూటర్ల లక్ష్యాలు మన లక్ష్యాలకు అనుగుణంగా ఉండటానికి మనం హామీని కల్పించడం అవసరం.

– స్టీఫెన్ హాకింగ్స్
ఇంగ్లిష్ భౌతికశాస్త్రవేత్త

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం వర్ష ఋతువు, శ్రావణ మాసం, తిథి బ.విదియ రా.11.49 వరకు తదుపరి తదియ, నక్షత్రం శతభిషం పూర్తి, వర్జ్యం ప.12.40 నుంచి 2.19 వరకు, దుర్ముహూర్తం ప.11.40 నుంచి 12.30 వరకు అమృతఘడియలు రా.10.34 నుంచి 11.54 వరకు.

సూర్యోదయం : 5.44
సూర్యాస్తమయం : 6.27
రాహుకాలం : ప 12.00 నుంచి 1.30 వరకు
యమగండం : ఉ.7.30 నుంచి 9.00 వరకు



నమాజ్ వేళలు

ఫజర్ : 4.41
జొహర్ : 12.22
అసర్ : 4.49
మగ్రీబ్ : 6.45
ఇషా : 8.02

'మత్తు'... ఓ మారణహోమం

విశ్లేషణ



డా॥ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో నిషిద్ధ డ్రగ్స్ చలామణిలాంటి సమస్యలను పరిష్కరించడానికి కఠినమైన చట్టాలను అమలు చేయాలి. నిజానికి అలాంటి మాఫియా ఆట కట్టించడానికి కఠినమైన నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్‌స్టాన్సెస్,1985 (ఎన్‌డీపీఎస్) లాంటి పదునైన చట్టాలు మనకున్నాయి. కేవలం చట్టాలు చేసి చేతులు దులుపుకోవడంతోనే మాదక ద్రవ్యాల విషవలయం బలహీనపడదు. ఒకవైపు కఠిన చట్టాలను అమలుచేస్తూనే పిల్లలను మాదకద్రవ్యాల నుంచి రక్షించుకొనేందుకు ప్రజాచైతన్య కార్యక్రమాలు చేపట్టాలి.

తెలుగునాట మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారం చాప కింద నీరులా విస్తరించాయి. అమెరికా తదితర విదేశాల నుంచి అతిపెద్ద 'డార్క్ నెట్ వర్క్'తో, ఇంటిదొంగల సహకారంతో మత్తు పదార్థాలు సినిమా, ఐ.టి. సహా అనేక రంగాల్లోకి ప్రవేశించాయి. ఇటీవల పలువురు సినీ ప్రముఖులను విచారించడం సంచలనం సృష్టించింది. పోలీస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర నిఘా వ్యవస్థల కళ్లు గప్పి, ఎల్లలుదాటి మత్తు పదార్థాలు యథేచ్ఛగా దిగుమతి కావడం, వాటి సరఫరా వెనుక సాదాసీదా నేరగాళ్లతోపాటు అంతర్జాతీయ ముఠాల ప్రమేయం ఉండటం ప్రభుత్వాలకు పెనుసవాలుగా మారింది.

'మత్తు'కు బానిసలు

యువతీ యువకులు, పాఠశాల విద్యార్థులు సైతం ఈ మాదకద్రవ్యాలకు బానిసలు కావడం చూస్తే ఈ 'మత్తు' ఎంతగా విస్తరించిందో అర్థమవుతుంది. పిల్లలు ఇష్టంగా తినే చాక్లెట్లలో మత్తుమందు కలిపి అమ్ముతున్నారు. గంజాయి కలిపిన చాక్లెట్లు నిజామాబాద్ లాంటి జిల్లాల్లో పట్టుబడ్డాయి. ఐదు రూపాయలకు లభిస్తుండటంతో పేదలు కూడా వీటిని కొనుగోలు చేస్తున్నారు. చెత్త ఏరుకొనే వీధి బాలలు, యువకులు సైతం మార్కెట్‌లో తేలిగ్గా దొరికే 'వైట్‌నర్' వాడుతూ మత్తులో మునిగి తేలుతున్నారన్న వార్తలు ఎంతో కాలంగా వినిపిస్తున్నాయి. అంటే వారివారి సామాజిక, ఆర్థిక స్థాయి, పరిస్థితులననుసరించి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. దర్యాప్తు సంస్థల వివరాల ప్రకారం ఒక్క హైదరాబాద్‌లోనే డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థుల సంఖ్య ఇటీవల వందల నుంచి వేలకు చేరింది. నేడు ప్రతి తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం ఆదాయంలో సగటున 12.22% ఖర్చు చేస్తున్నారు. అధిక ఫీజులు చెల్లిస్తున్నంత మాత్రాన తమ పిల్లల చదువులు, బాగోగుల బాధ్యతను విద్యా సంస్థల యాజమాన్యాలకే వదిలిపెట్టడం సరి కాదు. పిల్లల దైనందిన వ్యవహారాలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎంతో అవసరం. విద్యా సంస్థలు కూడా నిబద్ధతతో వ్యవహరించాలి.

బహుముఖ వ్యూహం అవసరం

మాదక ద్రవ్యాల సమస్య జటిలమైనది. దీనిని బహుముఖ వ్యూహంతోనే ఎదుర్కోవాలి. ముఖ్యంగా లభ్యతను నియంత్రించాలి. కానీ నేడు భారత్ మత్తుపదార్థాలకు అతిపెద్ద మార్కెట్‌గా రూపొందింది. పాకిస్తాన్ నుంచి చాలాకాలంగా రాజస్తాన్, పంజాబ్ రాష్ట్రాలకు విచ్చలవిడిగా డ్రగ్స్ సరఫరా అవుతున్నాయి. సుదీర్ఘమైన మన దేశ సరిహద్దు డ్రగ్స్ మాఫియాకు అనుకూలంగా మారింది. భూ, జలమార్గాల ద్వారా, గస్తీదళాల కన్నుగప్పి డ్రగ్స్‌ను చేరవేస్తున్నట్లు చాలా సంవత్సరాల క్రితమే కేంద్ర నిఘా వర్గాలు ధృవీకరించాయి. నిజానికి మత్తు పదార్థాలను పంపి, భారత యువతను నిర్వీర్యం చేయాలన్న కుట్రపూరిత వ్యూహం పాకిస్తాన్‌ది.

పంజాబ్‌లో నిషిద్ధ మాదక ద్రవ్యాల వాడకం దశాబ్దకాలంగా విపరీతంగా పెరిగింది. ఆ రాష్ట్రంలో సామాన్యులు జరుపుకునే వేడుకలలో కూడా డ్రగ్స్‌ను చాక్లెట్ల రూపంలో అందజేస్తారని వార్తలు ఉన్నాయి. మద్యం, మాదక ద్రవ్యాలతో కూడిన విందులంటే పంజాబ్‌లో హోదాకు చిహ్నంగా పరిగణిస్తారు. అక్కడ డ్రగ్స్ మాఫియా వ్యాపార సామ్రాజ్య విలువ రూ. 60,000 కోట్లు అని అంచనా! పంజాబ్‌తో పోలిస్తే హరియాణాలో అవి కొంతవరకూ తగ్గుముఖంలో ఉన్నప్పటికీ, 'హుక్కా'ను బహిరంగంగా వాడుతున్నారు. విదేశీ వికృత సంస్కృతికి అద్దం పట్టే 'రేవ్ పార్టీ'లు దేశ రాజధాని శివారు ప్రాంతాల్లో జరుగుతున్నట్లు ఎన్నోసార్లు వెల్లడైంది. రాజస్తాన్ సంపన్న వర్గాల పిల్లల్లో 20% మంది డ్రగ్స్‌కి బానిసలైనట్లు కొన్ని స్వచ్ఛంద సంస్థలు పేర్కొంటున్నాయి.



ప్రపంచ సమస్యగా డ్రగ్స్

నిషిద్ధ మత్తుపదార్థాల సమస్య అనేక దేశాలను పట్టిపీడిస్తున్నది. ఐక్యరాజ్య సమితికి చెందిన మాదకద్రవ్యాల నేరాల లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా మత్తుమందు వినియోగదారుల సంఖ్య కొన్ని కోట్లకు పెరిగింది. అంతర్జాతీయంగా 'హెరాయిన్'వాడకం నాలుగు వందల టన్నులకు మించి ఉన్నదని 'మాదక ద్రవ్యాల ప్రపంచ అధ్యయన నివేదిక (వరల్డ్ డ్రగ్ రిపోర్టు)' స్పష్టం చేసింది. గత ఏడాది ఫిలిప్పీన్స్ దేశంలో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో రొడ్రిగో డుటెర్టే అనే అభ్యర్థి తనను అధ్యక్షునిగా ఎన్నుకొంటే మత్తు పదార్థాలను సేవించేవారిని నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వమే అంతమొందించే చట్టాన్ని చేస్తానంటూ హామీ ఇచ్చి యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించారు. తన హామీని సమర్థించుకొంటూ, తమ దేశ మానవ వనరులను కాపాడుకోవడానికి అంతకుమించిన మార్గం లేదని పేర్కొన్న రొడ్రిగోనే అధ్యక్షుడిగా ఎన్నుకోవడం చూస్తే ఫిలిప్పీన్స్ ప్రజలు ఆ సమస్యతో ఎంతగా విసిగిపోయారో అర్థమవుతుంది.

భారత్‌లో 'హెరాయిన్' వినియోగం గతంలో 20 టన్నులు. ఇప్పుడు అది ఐదారు రెట్లకు పెరిగినట్లు అంచనా. దశాబ్దం క్రితం నిర్వహించిన సర్వే ప్రకారం భారత్‌లో మత్తు పదార్థాలు సేవిస్తున్న వారి సంఖ్య 9 కోట్లు దాటింది. కొన్ని రోజుల క్రితం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు చెన్నై శివార్లలో రూ. 71 కోట్ల విలువైన మాదక ద్రవ్యాల్ని పట్టుకొన్నారు. 2016 అక్టోబర్‌లో ఉదయ్‌పూర్‌లోని ఓ పరిశ్రమ నుంచి డీఆర్ఐ స్వాధీనపరచుకొన్న 23.5 టన్నుల నిషేధిత మండ్రాక్స్ మాత్రల విలువ రూ. 3,000 కోట్లు! ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మత్తు పదార్థాల నియంత్రణకు తగిన వ్యవస్థను పటిష్టపర్చకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. మాదక ద్రవ్యాల సరఫరాను నియంత్రించడానికి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికీ ప్రత్యేకమైన మత్తుపదార్థాల నియంత్రణ వ్యవస్థే లేదు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) విభాగం ఒకటి హైదరాబాద్‌లో ఉన్నా, నామమాత్రంగా ఇద్దరు ముగ్గురు సిబ్బందితో నడుస్తున్నది. ఈ వాతావరణాన్ని స్మగ్లర్స్ తమకు అనుకూలంగా మలుచుకొంటున్నారు. అలాగని మత్తు పదార్థాల నియంత్రణ వ్యవస్థలు పూర్తిగా నిద్రావస్థలో ఉన్నాయని అనడానికి లేదు. మత్తు పదార్థాల సరఫరా, విక్రయాలకు సంబంధించి దేశంలో ఏటా 40 వేల మందికి పైగా అదుపులోకి తీసుకుంటున్నారు. కేసులు పెడుతున్నారు. కొందరికి శిక్షలు కూడా పడుతున్నాయి. కానీ, ఆ శిక్షలు పూర్తి చేసుకొని వచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతూ, మళ్లీ మళ్లీ పట్టుబడిన సందర్భాలు లేకపోలేదు.

ప్రమాదం అంచున తెలుగు రాష్ట్రాలు

తెలుగు రాష్ట్రాలలో పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ ఇటీవల హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా, వాడకం ఎక్కువైంది. వాస్తవ పరిస్థితిని మీడియా ఎక్కువ చేసి చూపించడం వల్ల నగరానికున్న బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుందని కొందరు పసలేని వాదన చేస్తున్నారు. వార్తలను దాచినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. హైదరాబాద్‌లోగానీ, మిగతా ప్రాంతాల్లోగానీ డ్రగ్స్ వాడకం పెరగడం అన్నది ఒక్కరోజులో జరిగింది కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరుడు 3,580 కిలోల గంజాయి, నాలుగు కిలోల ''అల్ఫాజోమ్'' పట్టుబడ్డాయి.

నిజానికి మద్యం కూడా మత్తు పదార్థమే! కానీ మద్యపానాన్ని ఆదాయం కోసం పాలకులే పెంచిపోషిస్తున్నారు. మద్యపానం వల్ల జరుగుతున్న అరిష్టం అంతా ఇంతా కాదు. అనేక నేరాలకు, ప్రమాదాలకు, కుటుంబ కలహాలకు, అత్యాచారాలకు మద్యపానమే కారణం. ఒకపక్క మద్యం తాగమని ప్రోత్సహిస్తూ మరోపక్క తాగి వాహనాన్ని నడిపితే శిక్షలంటూ ప్రభుత్వాలు ద్వంద్వవైఖరిని అవలంబిస్తున్నాయనే విమర్శలు లేకపోలేదు. ఇక ధూమపానం విషయంలో చట్టాలు కోకొల్లలు. కానీ, వాటి అమలు నామమాత్రమే. ప్రపంచవ్యాప్తంగా 140 కోట్ల మందికి పైగా ధూమపానంలో మునిగి తేలుతున్నారని ఎన్నో నివేదికలు వెల్లడించాయి. సిగరెట్లలో కూడా మాదక ద్రవ్యాలను నింపుతున్నారు.

చట్టాలతో పరిష్కారం అవుతుందా?

మత్తు పదార్థాలకు పిల్లలు బానిసలైపోతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్న ఆవేదనతో ఓ స్వచ్ఛంద సంస్థ ప్రజాహిత వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీం కోర్టులో దాఖలు చేసిన సందర్భంగా స్పందించిన సర్వోన్నత న్యాయస్థానం 'రోగగ్రస్త జాతిని కాదు మనం కోరుకొనేది' అని స్పష్టం చేసింది. దేశంలో విచ్చలవిడిగా సరఫరా అవుతున్న మాదక ద్రవ్యాల ముప్పు నుంచి భావి భారతపౌరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని సుప్రీంకోర్టు తెలియజేయడమే కాకుండా అందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని ఆదేశించింది. మత్తు పదార్థాలకు బానిసలైన వారి గణాంకాలను రూపొందించాలనీ, మాదక ద్రవ్యాల మాఫియాపై ఉక్కు పాదాన్ని మోపడానికి ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలనీ ఆదేశించింది.

భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో నిషిద్ధ డ్రగ్స్ చలామణిలాంటి సమస్యలను పరిష్కరించడానికి కఠినమైన చట్టాలను అమలు చేయాలి. నిజానికి అలాంటి మాఫియా ఆట కట్టించడానికి కఠినమైన నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్‌స్టాన్సెస్,1985 (ఎన్‌డీపీఎస్) లాంటి పదునైన చట్టాలు మనకున్నాయి. కేవలం చట్టాలు చేసి చేతులు దులుపుకోవడంతోనే మాదక ద్రవ్యాల విషవలయం బలహీనపడదు. ఒకవైపు కఠిన చట్టాలను అమలుచేస్తూనే పిల్లలను మాదకద్రవ్యాల బారి నుంచి రక్షించుకొనేందుకు ప్రజాచైతన్య కార్యక్రమాలు చేపట్టాలి. ముఖ్యంగా మత్తు పదార్థల వల్ల సంభవించే అనర్థాలను తెలియజెప్పగలగాలి. మద్యం, మత్తు పదార్థాలు మనిషి జీర్ణాశయం, కాలేయం, గుండె, మెదడు వంటి శరీర భాగాలను వేగంగా దెబ్బ తీసి మరణానికి చేరువ చేస్తాయని వైద్యులు చేస్తున్న హెచ్చరికలను ప్రచారాంశాలుగా మార్చాలి. మత్తు పదార్థాలు సృష్టించే మారణ హోమం నుంచి జాతిని కాపాడుకోవడం ప్రభుత్వాల ప్రాధాన్యత కావాలి! దానిని అత్యంత ముఖ్యమైన సామాజిక బాధ్యతగా స్వీకరించాలి. ప్రజలను భాగస్వాములను చేసి మారణ హోమం సృష్టించే మత్తు పదార్థాల అక్రమ రవాణా పంపిణీ, వాడకం వంటి వాటిని సమూలంగా నిర్మూలించాలి.

వ్యాసకర్త ఏపీ శాసనమండలి ప్రతిపక్ష నాయకులు
మొబైల్ : 99890 24579

నరకం చూపిన పాలన...!

కొమ్మినేని శ్రీనివాసరావుతో టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి

ఉమ్మడి రాష్ట్రంలో తన పాలనా కాలంలో చంద్రబాబునాయుడు తెలంగాణకు నరకం చూపించాడని టీఆర్‌ఎస్ సీనియర్ నేత, దుబ్బాక ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక భూమిక నిర్వహించిన సోలిపేట రామలింగారెడ్డి అంటున్నారు. నక్సలైట్లతో కనీస సంబంధం లేని వ్యక్తులను పట్టుకుపోయి చంపారని, షెల్టరిచ్చినందుకు, ఒక పూట వాళ్లకు అన్నం పెట్టినందుకు కాల్చిపడేశారని, నెలకు ఇంతమందిని చంపాలి అని టార్గెట్ పెట్టుకుని మరీ పోటీలు పడి ఎన్‌కౌంటర్లు చేశారని ఆరోపించారు. స్వయంగా తన సోదరుడు సోలిపేట కొండలరెడ్డిని కూడా ఎన్‌కౌంటర్ చేశారని, పగలు జర్నలిస్టు నేతగా, ఆర్ఎస్‌యూ కార్యకర్తగా ఉంటున్న తాను సైతం రాత్రిపూట ఇంట్లో లేకుండా బయట షెల్టర్ తీసుకునేవాడినని చెప్పారు. కక్షసాధింపునకు మారుపేరు బాబు కాగా, తనను నిందించిన వారిని కూడా మరుక్షణంలో క్షమించి వదిలేసే జననేత కేసీఆర్ అంటున్న సోలిపేట అభిప్రాయాలు ఆయన మాటల్లోనే...

ఆర్ఎస్‌యూలో పనిచేసిన మిమ్మల్ని కూడా ఎన్‌కౌంటర్ చేయాలనుకున్నారట కదా?

నన్ను టాడా కేసు కింద అరెస్టు చేశారు. ఎన్‌కౌంటర్ చేయాలని కూడా తీవ్రంగా ప్రయత్నించారు. చంద్రబాబు హయాంలో నాకు తెలిసిన అనేకమంది ఎన్‌కౌంటర్లలో చనిపోయారు. నక్సలైట్లతో కనీస సంబంధం లేని వ్యక్తులను పట్టుకుపోయి చంపారు. వైద్యం కోసం ఇంటికి వస్తే వాళ్లకు వైద్య సేవలందించారన్న సాకుతో ఆర్ఎంపీ డాక్టర్‌ని ఎన్‌కౌంటర్ చేశారు. షెల్టరిచ్చినందుకు, ఒక పూట వాళ్లకు అన్నం పెట్టినందుకు చంపేశారు. ఈ నెల ఇంతమందిని చంపాలి, వచ్చే నెలకు ఇంతమందిని చంపాలి అని టార్గెట్ పెట్టుకుని మరీ పోటీలు పడి ఎన్‌కౌంటర్లు చేశారు. టీఆర్ఎస్‌లో పనిచేస్తున్న ఈశ్వర్ అనే అతడిని టార్గెట్ చేసి తప్పుడు సమాచారం కారణంగా అతడి తమ్ముడిని ఎన్‌కౌంటర్ చేశారు. నా పరిస్థితి ఏమిటంటే పగటిపూట పెద్ద లీడర్ని. రాత్రి సమయంలో రహస్యంగా షెల్టర్‌లో ఉండేవాడిని. ఇంట్లో ఉంటే పోలీసులు పట్టుకుపోయి చంపేసేటోళ్లు. నిజంగానే బాబు పాలన ఘోరమైన పాలన. గ్రామాల్లో యువకులు రాత్రి ఇంట్లో ఉండాలంటే ప్రాణాలకు తెగించాల్సి వచ్చేది.

మీ బ్రదర్ కూడా ఎన్‌కౌంటర్ అయినట్లున్నారు కదా?

మా చిన్నమామ కుమారుడు సోలిపేట కొండల్ రెడ్డిని కాల్చి చంపారు.

తెలంగాణ ఉద్యమంలో మీ పాత్ర, మీకు గుర్తున్న కొన్ని ఘట్టాలు చెప్పండి?

తెలంగాణ ఉద్యమంపై ఘోరమైన నిర్బంధం విధించారు. నన్నయితే ప్రమాదకర శక్తిగా గుర్తించారు. బాబు హయాంలో మా దుబ్బాక నియోజకవర్గంలోనే 250 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే వాటిని ఆకలి చావులు కాదన్నారు. అవమానించారు. చితికిన చేనేత బతుకులు.. భవనాలు పెట్టిన మెతుకులు వంటి పేరుతో అప్పట్లో ఒక వ్యాసం కూడా రాశాను. అధికారంలో ఉన్నప్పుడు బాబు చేనేత కార్మికుల ఆత్మహత్యలను ఘోరంగా అవమానించాడు. అధికారం పోయాక ఆయన వాళ్లను పరామర్శ చేస్తానన్నాడు. ఈ కపటత్వం ఎందుకని మేం అడ్డుపడ్డాం.

తెలంగాణ వచ్చాక ఎలా ఫీలవుతున్నారు?

మా దుబ్బాక నియోజకవర్గం చాలా పేదది. ఒక్కటంటే ఒక్క పరిశ్రమ లేదు. కెనాల్ లేదు. ప్రాజెక్టు లేదు. పదిహేనేళ్లుగా వరుస బెట్టి కరువు. సెంటిమెంటో ఏమో కాదు కానీ... చంద్రబాబు దుబ్బాకలో అడుగుపెట్టాడు. అప్పటినుంచి సర్వనాశనమైపోయింది. భూగర్భజలం 500 అడుగులు లోతుకు పడిపోయింది. కాని ఇప్పుడు వర్షాలు కురవడం, మిషన్ కాకతీయతో పరిస్థితి మెరుగుపడింది. అప్పట్లో గ్లాసుడు నీళ్లు తాగుదామన్నా కష్టంగా ఉండేది. నీళ్లు తాగుతామంటే టీ తాగితే నీళ్లు ఇస్తామనేవారు. ఇప్పుడు మిషన్ భగీరథ 99 శాతం వరకు గ్రామాల్లోకి వస్తోంది.

కేసీఆర్ ప్రతిపక్షనేతలకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వరు. ప్రజలను కలవరు అంటున్నారు?

ప్రతిపక్షనేతలు ముఖ్యంగా కాంగ్రెస్ నేతలు మాకు సీఎం అప్పాయింట్‌మెంట్ ఇవ్వలేదు అంటూ ప్రకటనలు చేస్తుంటారు. కాని మంత్రుల చాంబర్లలో, సీఎం చాంబర్లో ఎప్పుడు చూసినా కాంగ్రెస్ నేతలే ఉంటారు. సాక్షి తరపున అక్కడ నాలుగు కెమెరాలు పెడితే మీకే అర్థమవుతుంది విషయం. వారే సీఎంని కలిసి పనులు చేయించుకుంటుంటారు. చిన్న ఉదాహరణ. కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి అడిగిన మాటమీద కేసీఆర్ ఆయనకు వందకోట్ల విలువైన ప్రాజెక్టుకు అనుమతిచ్చారు.

పదవిలో ఉన్న వారిని తీసుకుని విలీనం అంటే కుదుర్తుందా?

తెలుగుదేశం పార్టీ ఇప్పటికే వ్యవస్థాపితమై బలంగా ఉన్న రాజకీయ పార్టీ. మాది ఉద్యమపార్టీ. తెలంగాణ ప్రజల బతుకులను బాగు చేయాలని పుట్టుకొచ్చిన పార్టీ మాది.



టీడీపీ ఎమ్మెల్యేల ద్వారానే తెరాస ప్రభుత్వంపై దాడి చేయాలని చంద్రబాబు ప్రయత్నిస్తే, వాళ్లకు వాళ్లుగా ప్రభుత్వానికి సపోర్ట్ చేయాలని నిర్ణయించుకున్నారు.

ఆ నలుగురి కోసమే ప్రభుత్వం నడుస్తోందని అంటున్నారే?

తెరాసది కుటుంబ పాలన అంటున్న వారు తాము అందమైన అబద్ధం ఆడుతున్నామని వారికే స్పష్టంగా తెలుసు. మాపై విమర్శ చేస్తున్నారు కదా. చంద్రబాబు కుటుంబం పరిస్థితి ఏమిటి? బాబు, బాలకృష్ణ, లోకేశ్.. ఇదంతా కుటుంబ పాలన కాదా.. కాంగ్రెస్ పార్టీది కుటుంబ పాలన కాదా? కేటీఆర్ ఉద్యమంలో రాటుదేలి నాయకుడయ్యారు. మంత్రి అయ్యారు. లోకేశ్ ఏపీకి ఏం చేశారని మంత్రి అయ్యాడు?

మనసులో మాట

ఓటుకు కోట్లు కేసు సరే.. నయీం కేసునూ నీరు కార్చించేశారు?

వంద నాగార్జునసాగర్‌లు కట్టించిందానికంటే నయీంను తుద ముట్టించిన ఘటనే గొప్పదని నా ఉద్దేశం. నయీంను దశాబ్దాలుగా సమర్థించి కాపాడినవాళ్లు ఎవరో అందరికీ తెలుసు. నయీం ఎంత క్రూరాత్ముడో అనుభవించిన వాళ్లకే తెలుసు. కేసీఆర్ మాత్రమే నయీం పని పట్టగలిగారు. నూటికి నూరుపాళ్లు నయీం కేసు విచారణ నడుస్తోంది. ఈ విషయంలో టీఆర్ఎస్ వ్యక్తులకు సంబంధం ఉంటే వారిని కూడా పక్కన పెడుతున్నారు. నయీం కేసు వదిలే ప్రశ్నేలేదు.

బాబు, కేసీఆర్.. పాలనపై మీ అభిప్రాయం?

బాబు, కేసీఆర్ పాలనను పోలిస్తే నక్కకూ, నాగలోకానికీ ఉన్నంత తేడా ఉంది. బాబు పాలనలో మా ఊళ్లో అయిదంటే అయిదు ఫించన్లు మాత్రం ఇచ్చారు. అయిదేళ్లలో ఫించన్ల సంఖ్య పెరగలేదు. అదే కేసీఆర్ పాలనలో వృద్ధులకు, వికలాంగులకు, మాత్రమే కాదు, వితంతువులకు.. ఒంటరి మహిళలకు కూడా ఫించన్లు ఇస్తున్నారు. కొన్ని వేలమందికి ఇలా ఇస్తున్నారు. మా నియోజకవర్గంలో ఉద్యోగులను తప్పిస్తే ఇంటింటికీ ఫించన్ ఇస్తామని చెప్పాము. ఇస్తున్నాం కూడా.

> ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్య హక్కులు కాదు కదా.. కనీస విలువలకు కూడా తావు లేకుండా చేశాడు చంద్రబాబు. కేసీఆర్‌ని ఆయన కుటుంబాన్ని తిరుపతి సందర్శనలో గౌరవించారు సరే. కానీ తెలంగాణ ఎంఎల్ఏలు, మంత్రులు తిరుపతి వెళితే అక్కడి ప్రభుత్వంకానీ, అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. గంటలకొద్దీ భంగపడితే ఏ అధికారైనా కరుణిస్తే కాస్త సౌకర్యం లభిస్తోంది తప్పితే దేవుడి ముందు కూడా తెలంగాణ నాయకుల పట్ల వివక్ష చూపిస్తున్నారు.

వ్యక్తులుగా చంద్రబాబు, కేసీఆర్‌పై మీ అభిప్రాయం?

కేసీఆర్ ఒక వ్యక్తిని పడగొట్టాలని, జీవితాన్ని దెబ్బతీయాలని చూడరు. ఆయన నైజం కాదు. అదే బాబు అయితే నవ్వుతూ మాట్లాడుతూనే అవతలివాడిని ఎక్కడ తొక్కేయాలో అక్కడ తొక్కెయ్యాలని చూస్తాడు. పథకం ప్రకారం దెబ్బతీయాలని చూస్తాడు. కేసీఆర్ ఆవేశానికి గుర్రై ఎవరినైనా తిట్టినా, ఆ మరుక్షణమే మర్చిపోతారు. కక్షసాధింపు మాత్రం లేదు. చంద్రబాబు అయితే నవ్వుతూ నవ్వుతూనే గొంతు కోసేస్తాడు. చాడీలను ఏమాత్రం పట్టించుకోని మంచి లక్షణం కేసీఆర్‌కి ఉంది. చంద్రబాబుకు చెప్పుడు మాటలు వినడమే కాదు. తాను కూర్చునే కుర్చీని కూడా అనుమానించే తత్వం చంద్రబాబుది.

ఎన్టీరామారావును గద్దె నుంచి దింపిన చంద్రబాబు ఇప్పుడు మాత్రం ఆయన ఫొటోకు మొక్కుతున్నారు కదా?

మా ప్రాంతంలో దీన్ని సంపి సావు ఖర్చు పెడుతున్నట్లు లెక్కిస్తారు. అంటే మనిషిని చంపేసి తర్వాత చావు ఖర్చులకు డబ్బులిస్తారు కదా. ఎన్టీఆర్ విషయంలో చంద్రబాబు వ్యవహారం ఇలాగే ఉంది.

(సోలిపేటతో ఇంటర్వ్యూ పూర్తి పాఠం కింది లింకుల్లో చూడండి)
https://goo.gl/t2rMEM
https://goo.gl/KQim3S

వర్షార్థ మష్టౌ...



వర్షార్థ మష్టౌ ప్రయతేత మాసాన్/నిశార్థ మర్థం దివసే యతేత/ వార్ధక్య హేతో ర్వయసా నవేన/ పరత్ర హేతో రిహ జన్మనాచ"... ఇది ప్రసిద్ధ సంస్కృత శ్లోకం. గొప్ప జీవిత సత్యాన్ని చెప్పటమే కాదు జీవితాలనే మార్చిన శ్లోకం. ఇచ్చిన మూడు ఉదాహరణలు నిత్య జీవితంలో అందరికి అనుభవంలో ఉన్నవే.

"శ్రావణ భాద్రపదాల్లాగా వచ్చారు" అంటూ ఉంటారు, ఒకసారి వస్తే ఒక పట్టాన వదలరు అనే అర్థంలో. ఈ రెండునెలలు వర్షాకాలం. వాటికి ముందున్న జ్యేష్ఠ, ఆషాఢమాసాల నుంచి బాగా వానలు పడతాయి. అటు ఇటుగా వర్షాకాలం 4 నెలలు. సంవత్సరంలో మిగిలిన ఎనిమిది నెలలు ఈ నాలుగు నెలల కోసమే జాగ్రత్త పడాలి. ఈ శ్లోకం భావం స్థూలంగా ఇదే. వానలు పడుతుంటే ఎంతో గిజాటుగా ఉంటుంది. ఇంటికి కావలసిన సంభారాలు సమకూర్చుకోవటం కష్టం. కూరలు దొరకని పరిస్థితి. వడ్లు, జొన్నలు దంచుకోవటమో, గోధుమలు విసురుకోవటమో చెయ్యాలంటే జోరున వానలు పడుతుంటే ఎలా? పొయ్యి మీదకి ఎంత సమస్యో, పొయ్యి కిందకి, అంటే వంటచెరకు కూడా అంతే సమస్య. ఈ రోజుల్లో లాగా గ్యాస్ పొయ్యిలు కావు. కట్టెలు, పిడకలతో వంట. ఇవన్నీ సమకూర్చుకోవటానికి రెక్కాడితే గాని డొక్కాడని వారికి ఎక్కడ సాధ్యం? అందుకని తెలివైన వాళ్లు వానాకాలం ఇటువంటి ఇబ్బందులకి లోనవకుండా జాగ్రత్త పడతారు, చీమల లాగా.

జ్యోతిర్మయం

ఇది ఒకప్పటి మాట, ఇప్పుడు ఆ సమస్య లేదు అనుకోవటానికి లేదు. ఎప్పటి సమస్యలు అప్పుడు ఉండనే ఉంటాయి. ఇప్పుడు మురికికాల్వలు నిండి పొంగిపొర్లటం, మురికినీరు మంచినీటి గొట్టాల్లోకి చేరటం, రకరకాల అంటురోగాలు ప్రబలటం, వీధులు నీటితో నిండి, వాహనాలు కదలటానికి వీలులేక, పడవలు నడవటానికి మాత్రమే వీలుగా ఉండ టం, చెప్పాపెట్టకుండా విద్యుత్తు మొరాయించటం, ఏ ఎలక్ట్రీషియన్ రాకపోవటం, పనివాళ్లు ఎవరూ ముసుగు తియ్యటానికి ఇష్టపడక పోవటం, వగైరా వగైరా.

ఈ ఇబ్బందులని అధిగమించటానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. మన ముందు తరాలవారు పొలాలలో మురుగునీటి కాల్వలు, పంట కాల్వలు, గట్లు వానలు పడకముందే సరిచేసుకునేవారు. మనం మురుగు కాలవలలో ప్లాస్టిక్ కవర్లు లేకుండా మురుగు పోయేట్టు చేసుకోవచ్చు. కరెంట్ ఉండదనుకుని త్వరగా పనులు చేసుకోవచ్చు. బయటికి వెళ్లే పనులు వీలైనంత వరకు వానాకాలానికి ముందుగా పూర్తి చేసుకోవచ్చు.

ఇటువంటి ఏర్పాట్లు చేసుకుంటే వానలు పడుతుంటే దుప్పటి కప్పుకుని, వేడివేడి గారెలో, బజ్జీలో తింటూ పొగలు చిమ్మే కాఫీనో, టీనో ఆస్వాదిస్తూ ఆనందించవచ్చు. చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకుంటే కష్టాలుగా కనిపించేవి కూడా సుఖానుభవాలుగా మారిపోతాయి.

– డాక్టర్ ఎన్. అనంతలక్ష్మి

సర్కారుకు శరాఘాతం

సదావర్తి భూములకు మళ్లీ వేలం.. ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

మూడున్నరేళ్లుగా అన్ని రంగాలనూ అవినీతిమయం చేసి లక్షల కోట్లు కొల్లగొట్టిన చంద్రబాబు సర్కారు దేవుడు భూములను సైతం కారుచౌకగా కాజేయాలని చేసిన ప్రయత్నాలకు హైకోర్టు బ్రేక్ వేసింది. సరైన టెండర్ కూడా లేకుండా... ఎకరం రూ.6 కోట్లు పలుకుతోందని దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ లిఖితపూర్వకంగా నివేదించినా పట్టించుకోకుండా తన బినామీలకు సదావర్తి భూములు కట్టబెట్టి కమీషన్లు కొట్టేయాలనుకున్న ముఖ్యమంత్రి ప్రయత్నాలకు హైకోర్టు అడ్డుకట్ట వేసింది. సత్రం భూములను వేలం వేయాలని అధికారులు, ప్రతిపక్షాలు ఎన్నిసార్లు విన్నవించినా పెడచెవిన పెట్టిన సర్కారుకు హైకోర్టు తీర్పు శరాఘాతంలా మారింది. నిబంధనలన్నీ అతిక్రమించి మరీ బరితెగించిన ప్రభుత్వాన్ని అడ్డుకోవడానికి ప్రతిపక్షం చేసిన న్యాయపోరాటం ఎట్టకేలకు ఫలించింది. కొనేందుకు ఎవడూ ముందుకు రావడం లేదని ఒకసారి, ఆక్రమణలున్నాయని మరోసారి కోర్టును సైతం మభ్యపెట్టబోయిన చంద్రబాబు సర్కారు చివరకు యూటర్న్ తీసుకుంది. హైకోర్టు ఆదేశించినట్లుగా గడువులోగా ఆళ్ల రామకృష్ణారెడ్డి డబ్బు చెల్లించడంతో సర్కారు పెద్దలు కంగుతిన్నారు. రూ. 5 కోట్లు అదనంగా ఇస్తే సత్రం భూములు రాసిచ్చేస్తామని బీరాలు పలికిన ముఖ్యమంత్రి మాటమార్చారు. తన బినామీల తరఫు న్యాయవాది చేత మరో వితండవాదన చేయించారు. వెయ్యికోట్ల విలువైన భూములు అంటున్నారు కనుక ఆళ్ల చేత రూ.500 కోట్లు కట్టించాలని హైకోర్టులో వాదించారు. న్యాయస్థానంలో తమ ఆటలు ఇక సాగవని గ్రహించి సత్రం భూములను ఎలాగైనా సరేదక్కించుకోవడం కోసం మరో కుయుక్తికి తెరతీశారు. తాజాగా వేలం నిర్వహిస్తామని సన్నాయినొక్కులు నొక్కుతూ రక్తికట్టించే ప్రయత్నం చేశారు.

సాక్షి, హైదరాబాద్

సదావర్తి సత్రం భూముల విషయంలో చంద్రబాబు ప్రభుత్వానికి ఉమ్మడి హైకోర్టులో దిమ్మతిరిగే ఎదురుదెబ్బ తగిలింది.. వందల కోట్ల విలువైన సదావర్తి సత్రం భూములను అతి తక్కువ రేటుకే కావాల్సిన వారికి కట్టబెట్టేశారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఆ భూములకు తిరిగి వేలం నిర్వహించాలని ఉమ్మడి హైకోర్టు మంగళవారం ప్రభుత్వాన్ని ఆదేశించింది. రూ.27.44 కోట్లను కనీస ధరగా నిర్ణయించాలంది. చెన్నై సమీపంలో సదావర్తి సత్రానికి చెందిన 83 ఎకరాల భూమి వేలానికి సంబంధించి జాతీయ పత్రికల్లో కూడా ప్రకటనలు ఇవ్వాలని ప్రభుత్వానికి తేల్చి చెప్పింది. ఆళ్ల రామకృష్ణారెడ్డికి సైతం వేలంలో పాల్గొనే అవకాశం ఇవ్వాలని, అలాగే వేలం ఎప్పుడు వేస్తున్నారన్న విషయాన్ని ఆయనకు తెలియచేయాలని స్పష్టం చేసింది. ఆరు వారాల్లో వేలం ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 21కి వాయిదా వేసింది. ఆ రోజున వేలం ప్రక్రియకు సంబంధించిన అన్ని వివరాలను తమ ముందుంచాలని స్పష్టం చేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆళ్ల పిటిషన్‌తో కదిలిన డొంక..

సదావర్తి సత్రానికి చెన్నై నగరానికి సమీపంలో ఉన్న 83 ఎకరాల అత్యంత విలువైన భూమిని ప్రభుత్వం కావాల్సిన వారికి నామమాత్రపు ధరకే కట్టబెట్టిందని, దీని వల్ల వందల కోట్ల రూపాయల మేర ఖజానాకు నష్టం వాటిల్లిందని, దీనిపై దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరిపిన ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం దానిని మరోసారి విచారించింది. ఈ సందర్భంగా మొదట జరిగిన వేలంలో రూ.22.44 కోట్లకు భూములు దక్కించుకున్న వారి తరఫు న్యాయవాది బి.చంద్రసేన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, గతంలో ఇదే వ్యవహారంపై పిల్ దాఖలైందని, అందులో ఉన్న అంశాలనే ఆళ్ల రామకృష్ణారెడ్డి తన వ్యాజ్యంలో ప్రస్తావించారని తెలిపారు. ఈ వ్యాజ్యం దాఖలు వెనుక పిటిషనర్‌కు సదుద్దేశం లేదన్నారు. తాము వేలంలో కొన్న భూముల విలువ వెయ్యి కోట్లు ఉంటుందని పిటిషనర్ చెబుతున్నారని, అలాంటప్పుడు ఆయనను రూ.500 కోట్లనయినా డిపాజిట్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. అయితే ఆయన రూ.27 కోట్లే చెల్లించారని తెలిపారు. పిటిషనర్ వేలంలో పాల్గొనలేదని, అయితే ఇప్పుడు ఈ వ్యాజ్యం దాఖలు చేసి, దానిని అడ్డంపెట్టుకుని భూమిని కొట్టేసేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించారు. తమ అభ్యంతరాలన్నింటినీ రికార్డ్ చేయాలని కోర్టును కోరారు.

ఆళ్లది సదుద్దేశమే: ధర్మాసనం వ్యాఖ్య

ఈ వ్యాజ్యం దాఖలు విషయంలో పిటిషనర్ సదుద్దేశాన్ని తెలుసుకునేందుకే తాము అదనంగా రూ.5 కోట్లు చెల్లించాలని పిటిషనర్‌ను ఆదేశించామని ధర్మాసనం పేర్కొంది. తమ ఆదేశాల మేరకు పిటిషనర్ రూ.27.44 కోట్లు చెల్లించి తన సదుద్దేశాన్ని చాటుకున్నారని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'మాకు కావాల్సింది ప్రభుత్వ ఖజానాకు వేలం ద్వారా ఎక్కువ డబ్బు సమకూరడమే. అవి ప్రజల భూములు. మరోసారి వేలం వేస్తే ఎక్కువ డబ్బు వస్తుంది కాబట్టే.. పిటిషనర్‌కు కూడా భూములు ఇవ్వడం లేదు.' అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ తర్వాత సదావర్తి భూములకు తిరిగి వేలం నిర్వహించాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. నెల రోజుల్లో వేలం ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ దశలో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) డి.రమేశ్ స్పందిస్తూ, నెల రోజుల గడువు సరిపోదని, మరింత గడువు కావాలని కోరారు. సాధ్యం కాదని స్పష్టం చేసిన ధర్మాసనం ఆరు వారాల్లో వేలం ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ మొత్తానికి సంబంధించి పూర్తి వివరాలను తమ ముందుంచాలంటూ విచారణను సెప్టెంబర్ 21కి వాయిదా వేసింది.

ఇదీ కుంభకోణం...

అమరావతిలోని అమరేశ్వరాలయానికి చెందిన 'శ్రీ సదావర్తి సత్రం' భూములను కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ కుటుంబ సభ్యులు, సన్నిహితులు వేలంలో కొనుగోలు చేశారు. చెన్నై సమీపంలోని తాలంబూరు ప్రాంతంలో ఉన్న ఈ భూముల విలువ ప్రభుత్వ ధరల ప్రకారమే ఎకరా రూ. 6 కోట్లు ఉంది. అక్రడ ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థలు వేసిన వెంచర్లలో 200 గజాల ఇంటి స్థలం రూ.55 లక్షలు పలుకుతోంది. అంటే బహిరంగ మార్కెట్‌లో సదావర్తి భూముల ధర ఎకరా రూ. 13 కోట్ల వరకు ఉంటుంది. అయితే సత్రం ఈవో ఎకరా కేవలం రూ.50 లక్షల చొప్పున అమ్మకానికి ప్రతిపాదించారు. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆమోదం తెలిపారు. ఆ తర్వాత ఆ ధరను మరింత తగ్గించారు. ఎకరా రూ.27 లక్షల చొప్పున 83.11 ఎకరాలను రూ.22.44 కోట్లకు కట్టబెట్టారు. అంటే రూ. 1,080.43 కోట్ల విలువ చేసే భూమిని కేవలం రూ. 22.44 కోట్లకు కట్టబెట్టేశారన్నమాట. సర్కారు ఖజానాకు రూ. 1,058 కోట్లు నష్టం చేకూర్చారన్నమాట.

ముఖ్యమంత్రి మాట మార్చారిలా..

మాటపై నిలకడగా నిలబడని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సదావర్తి సత్రం భూముల విషయంలో అంతులేని దాగుడుమూతలతో తన స్వరూపాన్ని మరోమారు బైటపెట్టుకున్నారు. కొనేందుకు ఎవరూ రాకపోవడం వల్లనే సదావర్తి సత్రం భూములను చౌకగా ఇచ్చేశామని, ఆక్రమణలకు గురౌతున్నాయని చెబుతూ వచ్చారు. అందులో కుంభకోణమేదీ లేదని విలేకరుల సమావేశంలో హూంకరించి మరీ చెప్పారు. ఐదు కోట్లు అదనంగా ఎవరు ఇస్తే వారికే ఆ భూములు ఇచ్చేస్తామని చంద్రబాబు చెప్పారు. రూ.900 కోట్లు అంటున్నారు కాబట్టి అందులో ఒక శాతం అదనంగా ఇచ్చినా ఇచ్చేస్తామని అదే విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి మరోమారు మాటమార్చారు. ఐదు కోట్లు అదనంగా ఇచ్చిన వారికి ఆ భూములు అప్పగిస్తామని తమ అడ్వకేట్ జనరల్ ద్వారా హైకోర్టుకూ తెలిపారు. పిల్ వేసిన ఆళ్ల రామ కృష్ణారెడ్డిని రూ. 5 కోట్లు అదనంగా చెల్లించాలని హైకోర్టు ఆదేశించడం, ఆయన ఆ మేరకు హైకోర్టు చెప్పిన తేదీలలోగా ఆ మొత్తాన్ని చెల్లించేయడంతో రాష్ట్రప్రభుత్వం ఇరుకున పడింది. తన బినామీల తరఫు న్యాయవాది ద్వారా మంగళవారంనాడు హైకోర్టులో మరో విచిత్రమైన వాదన చేయించారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి సదావర్తి భూముల విలువ రూ.వెయ్యి కోట్లు ఉంటుందని చెబున్నందున ఆయనను రూ.500 కోట్లు కట్టాల్సిందిగా ఆదేశించాలని కోర్టులో వాదించారు.

సత్రం భూముల కుంభకోణంలో ముఖ్య పరిణామాలివీ..

సదావర్తి సత్రం భూములను కారు చౌకగా కొట్టేయాలనుకున్న ప్రభుత్వ పెద్దలకు హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. రిజిస్ట్రేషన్ల శాఖ అంచనాల ప్రకారమే రూ.1000 కోట్లు పైన ఉన్న భూములను రూ. 22.44 కోట్లకు కొట్టేసేందుకు చేసిన ప్రయత్నాలకు ఫుల్‌స్టాప్ పడింది. ప్రభుత్వ పెద్దల భూదోపిడీకి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) హైకోర్టులో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంతో ఈ కుంభ కోణం బట్టబయలైంది. ఈ కుంభకోణంలో ముఖ్యమైన పరిణామాలిలా ఉన్నాయి..

2014, ఆగస్టు 18: సదావర్తి సత్రం భూములపై ముఖ్యమంత్రి కార్యాలయానికి పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ లేఖ రాశారు. సీఎం కార్యాలయం ఆగమేఘాలపై స్పందించింది.

2015 ఏప్రిల్: సదావర్తి భూముల అమ్మకానికి దేవాదాయ శాఖ అనుమతించింది.

2016 మార్చి 28: 83.11 ఎకరాలను అమ్మేసేందుకు వేలం నిర్వహించారు. కాపుకార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ కుటుంబ సభ్యులు, సన్నిహితులు భూమి దక్కించుకున్నారు.

2016 ఏప్రిల్ 18: పాట దక్కించుకున్న వారికి భూములు అమ్మే విషయంపై నిర్ణయం తీసుకునే ముందు అక్కడి భూములకు అధిక ధర ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలంటూ దేవాదాయ శాఖ ప్రాంతీయ కమిషనర్ డి. భ్రమరాంబ లేఖ.

2016 ఏప్రిల్ 24: రామానుజయ కుటుంబసభ్యులు, సన్నిహితుల పేరిట సేల్ ప్రొసీడింగ్స్ జారీ.

2016 జూన్ 8: సదావర్తి భూములపై మరిన్ని ఆధారాలు సేకరించిన దేవాదాయ కమిషనర్ అనూరాధకు మరో నివేదిక సమర్పించారు. భూముల అమ్మకంలో జరిగిన లోపాలను 9 పేజీల నివేదికలో సమగ్రంగా వివరించారు.

2016 జూన్ 23: సదావర్తి భూముల కుంభ కోణంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్‌లకు ఎలాంటి సంబంధమూ లేద ని కాపు కార్పొరేషన్ చైర్మన్ రామానుజయ వివరణ.

2016 జూన్ 26: ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో సదావర్తి భూములను వైఎస్సార్‌సీపీ నిజనిర్ధారణ కమిటీ సందర్శించింది.

2016 జూలై 4: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి నివేదిక సమర్పించిన నిజనిర్ధారణ కమిటీ.

2016 జూలై 5: కొనేవాడు లేకే సదావర్తి భూములను తక్కువకు అమ్మేశామన్న దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు. వేలంలో వచ్చిన ధరకన్నా 1శాతం అధికంగా ఇవ్వడానికి ఎవరన్నా ముందుకొస్తే ఆభూములను ఇచ్చేస్తామని వ్యాఖ్య.

2016 జూలై 6: సదావర్తి భూముల వాస్తవ ధర తెలిసినా తక్కువకే అమ్మేశామని అంగీకరించిన మంత్రి మాణిక్యాలరావు.

2016 జూలై 11: ఆక్రమణలకు గురౌతున్నందునే సదావర్తి భూములు విక్రయించేశామని కోర్టుకు తెలిపిన రాష్ట్రప్రభుత్వం. తాము విక్రయించిన ధరకన్నా రూ. 5 కోట్లు అదనంగా ఎవరైనా చెల్లిస్తే వారికే ఆ భూములు ఇచ్చేస్తామని వివరణ.

2016 జూలై 20: వేలంలో వచ్చిన రూ.22 కోట్లు కన్నా రూ.5 కోట్లు ఎక్కువ ఎవరిస్తే వారికే భూములు ఇచ్చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్య. రూ.900 కోట్లు వస్తాయంటున్నారు అందులో ఒకశాతం అదనంగా ఇచ్చినా భూములు వారికే ఇచ్చేస్తామన్న చంద్రబాబు. అదనంగా రూ. 5 కోట్లు చెల్లించేందుకు మూడు సంస్థలు ముందుకొచ్చాయి.

2016 జూలై 23: అదనంగా చెల్లించడానికి ముందుకొచ్చిన పీఎల్ఆర్ సంస్థకు అనేక షరతులు విధిస్తూ దేవాదాయ శాఖ లేఖ.

2016 జూలై 30: 72 గంటల్లో రూ. 28.05 కోట్లు కట్టాలంటూ పీఎల్ఆర్ సంస్థకు ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ నుంచి లేఖ.

2016 ఆగస్టు 22: సదావర్తి సత్రం భూముల విషయంలో దారుణమైన అవకతవకలు జరిగాయని, దానిపై సీబీఐ విచారణ జరిపించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కే హైకోర్టులో పిల్ దాఖలు చేశారు.

2016 అక్టోబర్ 18: సదావర్తి భూముల అమ్మకాన్ని నిలిపివేస్తున్నట్లు హైకోర్టుకు నివేదించిన రాష్ట్రప్రభుత్వం.

2017 మార్చి 15: దేవుడి భూములు మింగేస్తున్నారంటూ సదావర్తి కుంభకోణం వివరాలను అసెంబ్లీలో ప్రస్తావించిన ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.

2017 జూన్ 22: సదావర్తికి సంబంధించి పూర్తి వివరాలు తమ ముందు ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

2017 జూలై 3: సదావర్తి భూములకు సంబంధించి నాలుగువారాల్లో రూ. 5 కోట్లు అదనంగా కలిపి రూ.27.44 కోట్లు చెల్లించాలని ఆళ్ల రామకృష్ణారెడ్డిని కోరిన హైకోర్టు.

2017 జూలై 17: హైకోర్టు సూచించినట్లుగా రెండు వారాల గడువులోపు రూ.10 కోట్లు చెల్లించినట్లు ప్రకటించిన ఆళ్ల రామకృష్ణారెడ్డి.

2017 జూలై 31: హైకోర్టు సూచించినట్లుగా మిగిలిన రూ.17.44 కోట్లను కూడా చెల్లించినట్లు ఆర్కే ప్రకటన.

2017 ఆగస్టు 8: మళ్లీ వేలం నిర్వహించాల్సిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.

చంద్రబాబుకు పిచ్చి.. ఏదైనా పట్టుకుంటే వదలరు

- అధికారులకు ఆయన్ని చూస్తే భయం: గవర్నర్ నరసింహన్
- విద్యుత్ గురించి అధికారుల కంటే నాకే ఎక్కువ తెలుసు: బాబు


విజయవాడ గుణదలలో విద్యుత్ సౌధను ప్రారంభిస్తున్న గవర్నర్ నరసింహన్. చిత్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి దేవినేని

సాక్షి, అమరావతి: చంద్రబాబుకు పిచ్చి అని, ఏదైనా పట్టుకుంటే వదలరని గవర్నర్ నరసింహన్ వ్యాఖ్యానించారు. అధికారులకు ఆయన్ను చూస్తే భయమని.. రాత్రి ఏదైనా కల వస్తే ఉదయం లేచిన తర్వాత చంద్రబాబు వారితో ఆ పని చేయిస్తారని చెప్పారు. మంగళవారం విజయవాడలో నూతనంగా నిర్మించిన విద్యుత్ సౌధను సీఎం చంద్రబాబుతో కలసి గవర్నర్ ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. 'విద్యుత్ రంగంపై ముఖ్యమంత్రికి అపార అవగాహన ఉంది. ఇక్కడకు వచ్చిన తర్వాత నాకు కూడా జ్ఞానం వచ్చింది. విద్యుత్ సౌధకు మంచి పేరు పెట్టాలి. ట్రాన్స్‌కో, జెన్‌కో కార్యాలయమని కాకుండా సమృద్ధి భవన్ అని పెడితే బాగుంటుంది. ఉద్యోగులు కూడా కష్టపడి పనిచేయాలి..' అని గవర్నర్ సూచించారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. విద్యుత్ గురించి ఈ శాఖ అధికారులైన అజయ్‌జైన్, విజయానంద్‌తో పాటు ఇంజినీర్ల కంటే తనకే ఎక్కువ తెలుసన్నారు. దేనికైనా విద్యుత్ ముఖ్యమని.. ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరిగినప్పుడు దీనిపై వాయిదా తీర్మానాలిచ్చి మరీ వీధి పోరాటాల్లా గొడవపడేవారని చెప్పారు. విద్యుత్ చార్జీలు పెంచొద్దని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. విద్యుత్ సౌధలో ఒక జిమ్ కూడా పెడితే బాగుంటుందన్నారు.

గవర్నర్‌తో సీఎం భేటీ..

విజయవాడలోని ఓ హోటల్‌లో గవర్నర్ నరసింహన్‌తో సీఎం చంద్రబాబు కొద్దిసేపు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలతో పాటు పలు అంశాలపై గవర్నర్‌తో చర్చించినట్టు సమాచారం. విభజన చట్టంలోని హామీలతో పాటు 9, 10 షెడ్యూళ్లలోని ఆస్తుల గురించి చర్చించినట్టు తెలిసింది. డీజీపీ సాంబశివరావు కూడా గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

శాశ్వతంగా అధికారంలో ఉందాం

▶ మొదటి పేజీ తరువాయి

సంయమనంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నంద్యాల సభలో ప్రతిపక్షనేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపైనా పార్టీ నేతలతో సీఎం చర్చించారు. 'నన్ను ఎందుకు కాల్చి చంపాలి. నేను చేసిన పనులేంటి? ఆయన(వైఎస్ జగన్) చేసిన పనులేంటి?' అని సీఎం ప్రశ్నించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌పై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా, ఈనెల 9న 'క్విట్ ఇండియా డే' సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రోద్యమ చరిత్రలో క్విట్ ఇండియా పతాక సన్నివేశమని, జాతికి స్ఫూర్తినిచ్చిన ఉజ్వల ఘట్టమని పేర్కొన్నారు.

సీఎంతో ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ భేటీ

వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు తమ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు ఆసక్తిగా ఉన్నారని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ షాన్ కెల్లీ చెప్పారు. మంగళవారం ఆస్ట్రేలియా, క్వీన్స్‌ల్యాండ్ ప్రతినిధి బృందం సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యింది. ఏపీలో ఓ వర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు కెల్లీ చెప్పారు. దీనిపై త్వరలోనే ఎంవోయూ కుదుర్చుకుంటామన్నారు.

వ్యాపార సరళీకరణకు కొత్త చట్టం

రాష్ట్రంలో కొత్తగా పబ్లిక్ సర్వీస్ డెలివరీ గ్యారంటీ చట్టాన్ని తీసుకురావాల్సి ఉందని వ్యాపార సరళీకరణ కమిటీ ప్రతిపాదించింది. రాష్ట్రంలో వ్యాపార సరళీకరణకు 40 నూతన సేవలు తీసుకురావాలని సూచించింది. మంగళవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీటిపై చర్చించారు. ఈ సందర్భంగా ఈవోడీబీ ప్రతిపాదించిన వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళికను సీఎం ఆమోదించారు. 'క్లియరెన్సులు, అనుమతులు, లైసెన్సులు, పునరుద్ధరణ వంటి సేవలకు నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించడానికి ఈ పబ్లిక్ సర్వీస్ డెలివరీ గ్యారంటీ చట్టం ఉపయోగపడుతుంది. కాల పరిమితికి మించి జాప్యం జరిగితే సంబంధిత అథారిటీకి అప్పీల్ చేసే అవకాశం దీని ద్వారా లభిస్తుంది. అధికారులు కాలయాపన చేస్తే దరఖాస్తుదారుడు తగిన పరిహారం పొందొచ్చు..' అని సీఎం చెప్పారు.

అమరావతిలో మీడియా సంస్థలకు స్థలాలు..

రాజధాని అమరావతిలో పత్రికలు, మీడియా సంస్థల యాజమాన్యాలకు స్థలాలిస్తామని, జర్నలిస్టులకు ట్రిపుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో మంగళవారం కొందరు జర్నలిస్టులతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశం ప్రస్తావనకు రాగా.. జర్నలిస్టులకే కాదు మీడియా సంస్థలకూ స్థలాలిస్తామని సీఎం చెప్పారు. రాజధానితో పాటు జిల్లాల్లో పనిచేసే విలేకరులకూ స్థలాలిస్తామన్నారు. నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో మీడియా సంస్థలను ఆకట్టుకునేందుకే సీఎం చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. కాగా, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డిపై సీఎం ఈ సందర్భంగా పలు ఆరోపణలు చేశారు.

ఓటర్లను ప్రభావితం చేస్తుందంటూ ఆంధ్రజ్యోతికి నోటీసు

కర్నూలు(అగ్రికల్చర్): నంద్యాల ఓటర్లను ప్రభావితం చేసే విధంగా అభ్యంతరకర వ్యాఖ్యలతో ఈ నెల 7న కర్నూలు జిల్లా టాబ్లాయిడ్‌లో ప్రచురించిన కథనానికి సమాధానం చెప్పాలంటూ ఆంధ్రజ్యోతి పత్రికకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.సత్యనారాయణ మంగళవారం నోటీసు జారీ చేశారు. 'ప్రతి నాయకుడు' శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం ప్రెస్ కౌన్సిల్, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నట్లు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నిర్ధారించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ఆర్‌పీ యాక్ట్ సెక్షన్ 127ను ఉల్లంఘించడమేనని పేర్కొంటూ.. ఆంధ్రజ్యోతి యూనిట్ మేనేజర్‌కు కలెక్టర్ సత్యనారాయణ నోటీసు పంపించారు. ఈ కథనాన్ని పెయిడ్ న్యూస్‌గా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

చంద్రబాబు పాలనలో ముస్లింలకు భద్రత లేదు

వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రెహమాన్



నంద్యాల విద్య: చంద్రబాబు పాలనలో రాష్ట్రంలోని ముస్లింలకు భద్రత కరువైందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రెహమాన్ అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా నంద్యాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ముస్లింలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. మంత్రి వర్గంలో కూడా ముస్లింలకు చోటు కల్పించకుండా చంద్రబాబు అవమానించారని మండిపడ్డారు. నంద్యాల ఉపఎన్నికలో శిల్పామోహన్‌రెడ్డిని గెలిపించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జైత్ర యాత్రకు నాంది పలకాలని కోరారు. ముస్లింలకు మంచి భవిష్యత్తు ఉంటుందని, అనేక సంక్షేమ పథకాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడతారని తెలిపారు.

వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుకుందాం

- కార్పొరేషన్ ఏర్పాటు హామీపై ఆర్య వైశ్య మహాసభ హర్షం
- వైఎస్ జగన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వైశ్య ప్రముఖులు


వైఎస్ జగన్‌ను సన్మానిస్తున్న ఏపీ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

సాక్షి, హైదరాబాద్: తమ సంక్షేమం కోసం ఆర్య వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తానని ప్రకటించినందుకు నంద్యాల ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీకి వైశ్యులంతా ఓట్లు వేసి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. వెంకటేశ్వర్లు నేతృత్వంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వైశ్య ప్రముఖులు మంగళవారం జగన్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వైశ్య మహాసభ ప్రతినిధి బృందం సభ్యులు ఆయనను శాలువాలతో సత్కరించారు.

జగన్ మాట తప్పరు

2014 ఎన్నికల సందర్భంగా చంద్రబాబు తమను పిలిచి వైశ్య సంక్షేమం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని వెంకటేశ్వర్లు గుర్తుచేశారు. దీంతో తాము టీడీపీకే ఓట్లు వేశామన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు విషయం ఎన్నిసార్లు విన్నవించినా చంద్రబాబు స్పందించలేదన్నారు. తాము ఏనాడూ జగన్‌ను వ్యక్తిగతంగా కలుసుకుని కార్పొరేషన్ కావాలని కోరలేదన్నారు. తమ ఆకాంక్షను పత్రికల ద్వారా తెలుసుకుని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామనడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కోలగట్ల మాట్లాడుతూ... వైశ్యులకు రానున్న కాలంలో పూర్తి అండదండలు ఇస్తామని, రక్షణ కల్పిస్తామని జగన్ హామీ ఇచ్చారన్నారు. ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు గుబ్బా చంద్రశేఖర్ 'జగన్ మాట తప్పర'ని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని జగన్ ప్రకటించడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు.

శిల్పా ఎవరికీ హాని చేయలేదు

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి నంద్యాలలో ఎవరికీ హాని చేయలేదని, ఎవరి దగ్గర నుంచీ ఒక్క సెంటు భూమిని కూడా లాక్కోలేదని నంద్యాల వైశ్య ప్రముఖుడు నెరవాటి సత్యనారాయణ అన్నారు. శిల్పా తన సొంత నిధులతో వైఎస్సార్ కల్యాణ మండపం, ముస్లింల కోసం షాదిఖానాలు నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు కుప్పం ప్రసాద్, మ్యాడం సుబ్బలక్ష్మయ్య, రేపల్లె శ్రీనివాస్, గంగిశెట్టి శ్రీధర్, మేడా లక్ష్మయ్య, ఏలుకూరు సురేష్, శంకరయ్య, మురళి, రమేష్, సుందర్, ప్రవీణ్ తదితర వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

నంద్యాల ఉప పోరు

టీడీపీకి దమ్ము, ధైర్యం ఉందా?

- ...ఉంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి
- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు సవాల్
- ఉప ఎన్నికలో టీడీపీని ఓటమి భయం వెంటాడుతోంది
- అధికార పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు


మాట్లాడుతున్న అంబటి రాంబాబు, చిత్రంలో ఎమ్మెల్యేలు ముస్తఫా, ఐజయ్య, మార్క్‌ఫెడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీపీనాగిరెడ్డి, నాయకులు రత్నాకర్

నంద్యాల అర్బన్: ''రాజకీయాల్లో నైతిక విలువలను కాపాడేందుకు శిల్పా చక్రపాణిరెడ్డి ఎమ్మెల్సీ పదవికి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో రాజీనామా చేశారు. అధికార టీడీపీకి దమ్ము, ధైర్యం ఉంటే, వైఎస్సార్‌సీపీ నుంచి ఆ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి'' అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు సవాల్ విసిరారు. ఆయన మంగళవారం కర్నూలు జిల్లా నంద్యాలలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీని ఓటమి భయం వెంటాడుతోందన్నారు. ప్రజలు ఆ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఓడిపోతామనే భయంతోనే శిల్పా మోహన్‌రెడ్డి నామినేషన్ అఫిడవిట్‌లో అడ్వొకేట్ నోటరీ లైసెన్స్ రెన్యూవల్ కాలేదని, నామినేషన్‌ను తిరస్కరించాలని ఎన్నికల అధికారికి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల అధికారి నిజాయితీగా నామినేషన్‌ను ఆమోదించడం శుభ పరిణామమన్నారు. వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న శిల్పా నామినేషన్‌ను తిరస్కరించాలని కోరడం వెనుక ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించిందన్నారు. శిల్పా నామినేషన్‌ను ఎన్నికల అధికారి ఆమోదించినప్పుడే టీడీపీ ఓటమి పాలైనట్లు తేలిందన్నారు.

గ్రాఫిక్స్ చూసి మోసపోవద్దు

సీఎం చంద్రబాబుకు ఎన్నికల సమయంలోనే నంద్యాల అభివృద్ధి గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని అంబటి రాంబాబు విమర్శించారు. 2016 జనవరిలో గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో నంద్యాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని శిల్పా మోహన్‌రెడ్డి పదేపదే విన్నవించినా చంద్రబాబు పట్టించుకోలేదని గుర్తు చేశారు. పైగా నిధులు ఎక్కడ ఉన్నాయంటూ అవహేళన చేయడాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు. అమరావతి తరహా గ్రాఫిక్స్‌ను చూపి నంద్యాల ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. నంద్యాల ప్రజలు చంద్రబాబు గిమ్మిక్కులకు సరైన సమాధానం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య మాట్లాడుతూ... నంద్యాల ఉప ఎన్నికలో ఎలాగైనా గెలిచేందుకు చంద్రబాబు అడ్డదారులు తొక్కుతున్నారని దుయ్యబట్టారు. నంద్యాల అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ శిల్పా మోహన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి, టీడీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ముస్తఫా, మార్క్‌ఫెడ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీపీనాగిరెడ్డి, నాయకులు రత్నాకర్ పాల్గొన్నారు.

ధర్మానికి, అధర్మానికి మధ్య యుద్ధం

కర్నూలు ఎంపీ బుట్టారేణుక



నంద్యాల: నంద్యాల ఉప ఎన్నిక ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధమని కర్నూలు పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక అభివర్ణించారు. కర్నూలు జిల్లా నంద్యాల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. నంద్యాల నియోజకవర్గం వైఎస్సార్‌సీపీదని, టీడీపీ పోటీ నిలబెట్టడం ధర్మం కాదన్నారు. ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం తథ్యమన్నారు. నంద్యాల ప్రజలు వైఎస్సార్‌ను ఎప్పటికీ మర్చిపోరన్నారు. ఎన్నికల కోసమే చంద్రబాబు నంద్యాలలో అభివృద్ధి జపం చేస్తున్నారని విమర్శించారు.

టీడీపీ పతనం నంద్యాల నుంచి ప్రారంభం

నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య మాట్లాడుతూ చంద్రబాబు పచ్చి మోసకారని చెప్పారు. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వచ్చిన శిల్పా చక్రపాణిరెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారని, వైఎస్సార్‌సీపీలోంచి టీడీపీలోకి వెళ్లిన 20 మంది ఎమ్మెల్యేలు పదవులను అంటిపెట్టుకుని ఉన్నారని విమర్శించారు. టీడీపీ పతనం నంద్యాల నుంచే ప్రారంభం అవుతుందని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ పత్తికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంగాటి శ్రీదేవి పాల్గొన్నారు.

విద్య నేటి విద్యలో..
- జనరల్ స్టడీస్: పాలిటీ
- బ్యాంక్ పీవోస్, క్లర్క్స్: బ్యాంకింగ్ అవేర్‌నెస్

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన ఈ-మెయిల్
sakshieducation@gmail.com

పరీక్ష తేదీలు
- సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ)లో కానిస్టేబుల్ (జీడీ) పోస్టులకు మెడికల్ ఎగ్జామ్: ఆగస్టు 10
- యూపీఎస్సీ-సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (ఏసీఎస్) ఎగ్జామ్-2018: ఆగస్టు 12
- యూపీఎస్సీ-కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామ్-2017: ఆగస్టు 13

Government of India

చౌక ద్రవ్య విధానం అంటే?

- ఆధునిక ప్రపంచంలో ప్రతి దేశం ఒక కేంద్ర బ్యాంకును స్థాపించుకుంది. ఇది దేశంలోని ద్రవ్య మార్కెట్‌కు నాయకత్వం వహించడంతో పాటు ద్రవ్య విధానాన్ని రూపొందిస్తుంది. దీంతోపాటు దేశీయ బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక సంస్థల కార్యకలాపాల పర్యవేక్షణ, నియంత్రణ బాధ్యతలను నిర్వర్తిస్తుంది.
- ప్రపంచంలో మొట్టమొదటి కేంద్ర బ్యాంకుగా స్వీడన్‌లోని 'రిక్స్ బ్యాంకు'ను పేర్కొంటారు. దీన్ని 1656లో 'స్టాక్‌హోమ్ బ్యాంకు' పేరుతో 'జోహన్ పామ్‌స్ట్రచ్' నెలకొల్పాడు. అధిక కరెన్సీ ముద్రణ వల్ల నష్టాలు రావడంతో పార్లమెంటు తీర్మానం ద్వారా 1668, సెప్టెంబర్ 17న 'రిక్స్ బ్యాంకు'గా అవతరించింది.



కేంద్ర బ్యాంకు నిర్వహించే విధుల దృష్ట్యా 1694లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్'ను మొదటి కేంద్ర బ్యాంకుగా గుర్తించారు. అమెరికాలో 1913, డిసెంబర్ 23న ఫెడరల్ రిజర్వ్ సిస్టం రూపంలో ఒక కేంద్ర బ్యాంకు వ్యవస్థను నెలకొల్పి, దీనికి అనుబంధంగా 12 ప్రాంతీయ ఫెడరల్ బ్యాంకులను ఏర్పాటుచేశారు. 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్'ను ఆదర్శంగా తీసుకొని 1935లో మన దేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ని ఏర్పాటు చేశారు.

- 1926లో రాయల్ కమిషన్ ఆన్ ఇండియన్ కరెన్సీ లేదా హిల్టన్-యంగ్ కమిషన్ మన దేశంలో కేంద్ర బ్యాంకును స్థాపించాలని సలహా ఇచ్చింది. 1931లో ఏర్పాటుచేసిన 'ఇండియన్ సెంట్రల్ బ్యాంకింగ్ ఎంక్వైరీ కమిటీ' సైతం కేంద్ర బ్యాంకు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించింది. ఫలితంగా 1934 మార్చిలో రిజర్వ్ బ్యాంకు చట్టం రూపొందింది. 1935, ఏప్రిల్ 1న మన దేశ కేంద్ర బ్యాంకుగా 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' రూ.5 కోట్ల మూలధనంతో ఏర్పాటైంది. దీన్ని 1949, జనవరి 1న జాతీయం చేశారు. ఆర్‌బీఐ ప్రధాన కార్యాలయం ముంబైలో ఉంది. కోల్‌కతా, చెన్నై, న్యూఢిల్లీల్లో ప్రాంతీయ బోర్డు కార్యాలయాలు ఉన్నాయి.
- రిజర్వ్ బ్యాంకు గవర్నర్.. ముఖ్య కార్యనిర్వహణాధికారిగా వ్యవహరిస్తారు. ఆయనతోపాటు నలుగురు డిప్యూటీ గవర్నర్లు, 15 మంది ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఉంటారు. రిజర్వ్ బ్యాంకు మొదటి గవర్నర్‌గా ఓ.స్మిత్ వ్యవహరించారు. ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్ 2016, సెప్టెంబర్ 4న ఆర్‌బీఐ 24వ గవర్నర్‌గా నియమితులయ్యారు.
- ఆర్‌బీఐ.. ప్రభుత్వ విధానాలను అమలు చేస్తుంది. దీంతోపాటు ప్రభుత్వానికి కోశ వ్యవహారాల్లో మధ్యవర్తిగా వ్యవహరిస్తూ దేశ ద్రవ్య విధానాన్ని సమర్థంగా నిర్వహిస్తోంది. ఆర్‌బీఐ విధులను స్థూలంగా రెండు రకాలుగా పేర్కొనవచ్చు.

1. సంప్రదాయక విధులు
2. అభివృద్ధిపరమైన విధులు

సంప్రదాయక విధులు



కరెన్సీ నోట్ల జారీ: రిజర్వ్ బ్యాంక్ చట్టం -1934లోని సెక్షన్ 22 ప్రకారం మన దేశంలో రూ.2 నుంచి రూ. 10,000 లోపు విలువ కలిగిన కరెన్సీ నోట్లను జారీ చేసే గుత్తాధికారం 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా'కు ఉంది. అలాగే సెక్షన్ 26 ప్రకారం రిజర్వ్ బ్యాంకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం కరెన్సీ నోట్లను రద్దు చేయొచ్చు. 1938లో జారీ చేసిన రూ.10,000, రూ.5,000, రూ.1,000 కరెన్సీ నోట్లను 1946లో రద్దు చేశారు. మళ్లీ 1954లో ప్రవేశపెట్టారు. జనతా ప్రభుత్వం 1978, జనవరి 16న ఈ నోట్ల రద్దుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. మోదీ ప్రభుత్వం 2016, నవంబరు 8న రూ.500, రూ.1000 కరెన్సీ నోట్లను రద్దు చేసింది. వీటి స్థానంలో కొత్తగా రూ.2000 నోట్‌ను జారీ చేసింది. కరెన్సీ నోట్ల జారీకి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేకంగా ఒక జారీ డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేసింది. మన దేశంలో కరెన్సీ నోట్ల జారీకి 1935 నుంచి 1956 వరకు నైష్పత్తిక రిజర్వ్ పద్ధతిని అనుసరించారు. దీని ప్రకారం కరెన్సీ జారీకి 40 శాతం బంగారాన్ని నిల్వ ఉంచాలి. 1956, అక్టోబర్ 10 నుంచి కనిష్ట నిధుల పద్ధతి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం మొత్తం రూ.200 కోట్ల నిల్వల పరిమాణంలో రూ.115 కోట్ల విలువైన బంగారాన్ని, రూ.85 కోట్ల విదేశీ మారకద్రవ్యాన్ని నిల్వగా ఉంచాలి.

ప్రభుత్వ బ్యాంకు: ఆర్‌బీఐ కేంద్ర ప్రభుత్వానికి బ్యాంకర్‌గా, ప్రతినిధిగా, సలహాదారుగా వ్యవహరిస్తుంది. వాణిజ్య బ్యాంకులు ఖాతాదారులకు ఎలాంటి బ్యాంకింగ్ సౌకర్యాలు కల్పిస్తాయో అవే సౌకర్యాలను రిజర్వ్ బ్యాంక్ ప్రభుత్వానికి కల్పిస్తుంది. ప్రభుత్వ రుణాలను దీని ద్వారా జారీ చేస్తారు. ప్రభుత్వం ఇతర దేశాలకు చేయాల్సిన చెల్లింపుల కోసం ఆర్‌బీఐ విదేశీ మారక ద్రవ్యాన్ని సరఫరా చేస్తుంది. ప్రభుత్వం తరపున విదేశీ కరెన్సీ కొనుగోలు, అమ్మకాలను చేపట్టడంతోపాటు ప్రభుత్వ బంగారం నిల్వలను పరిరక్షిస్తుంది. దేశ ఆర్థిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ద్రవ్యోల్బణం, ప్రతి ద్రవ్యోల్బణం, కరెన్సీ మూల్యహీనీకరణ, లోటు ద్రవ్యవిధానం, చెల్లింపుల శేషం తదితర విషయాల్లో ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది.

బ్యాంకులకు బ్యాంకు: రిజర్వ్ బ్యాంకు వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహిస్తుంది. అవి స్వీకరించిన డిపాజిట్లలో కొంత భాగాన్ని రిజర్వ్ బ్యాంకులో నిల్వ ఉంచాలి. దీన్నే నగదు నిల్వల నిష్పత్తి అంటారు. ఆర్‌బీఐ.. వాణిజ్య బ్యాంకుల కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులకు అవసరమైనప్పుడు వాటి వద్ద ఉన్న ప్రభుత్వ బాండ్లను, ట్రెజరీ బిల్లులను రీ డిస్కౌంట్ చేసే సౌకర్యం కల్పిస్తుంది. అందుకే దీన్ని అంతిమ రుణదాతగా పేర్కొంటారు. రిజర్వ్ బ్యాంకు క్లియరింగ్ హౌజ్‌ను నిర్వహిస్తూ బ్యాంకుల మధ్య జరిగే లావాదేవీలను పర్యవేక్షిస్తుంది.

విదేశీ నిధుల పరిరక్షణ: విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని ప్రవేశపెట్టిన తర్వాత విదేశీ మారక నిల్వలన్నీ రిజర్వ్ బ్యాంకు అధీనంలోకి వచ్చాయి. ఈ చట్టం ప్రకారం అనుమతిలేనివారు విదేశీ మారకాన్ని అమ్మడానికి/కొనడానికి వీల్లేదు. విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే జరుగుతాయి.

మారకపు రేటులో స్థిరత్వ సాధన: మన దేశానికి అంతర్జాతీయ ద్రవ్యనిధిలో సభ్యత్వం ఉంది. అందువల్ల ఇతర దేశాలతోపాటు కరెన్సీ మారకపు రేటులో స్థిరత్వ సాధన రిజర్వ్ బ్యాంకు బాధ్యత. దీంతో అంతర్జాతీయ కరెన్సీలకు సంబంధించి రిజర్వ్ బ్యాంకు.. రక్షకుడిగా వ్యవహరిస్తుంది.

పరపతి నియంత్రణ: వాణిజ్య బ్యాంకులు తాము స్వీకరించిన ప్రాథమిక డిపాజిట్ల ఆధారంగా పరపతి ద్రవ్యాన్ని సృష్టిస్తాయి. పరపతి ద్రవ్యం ఎక్కువైనప్పుడు ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడతాయి. పరపతి ద్రవ్యం తక్కువైనప్పుడు ఆర్థిక వ్యవస్థలో ప్రతి ద్రవ్యోల్బణ పరిస్థితులు తలెత్తుతాయి. దీని దృష్ట్యా రిజర్వ్ బ్యాంకు పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించి పరపతిని నియంత్రిస్తుంది.

అభివృద్ధి పరమైన విధులు

బ్యాంకింగ్ వ్యవస్థ అభివృద్ధి: రిజర్వ్ బ్యాంకు దేశంలోని బ్యాంకుల కార్యకలాపాలను పర్యవేక్షించడంతోపాటు బ్యాంకింగ్ వ్యవస్థలో నూతన మార్పులను ప్రవేశపెడుతుంది. బ్యాంకుల అభివృద్ధికి బ్యాంకింగ్ కార్యకలాపాల శాఖను ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ శాఖల ఏర్పాటును ప్రోత్సహిస్తోంది.

వ్యవసాయ పరపతికి ప్రోత్సాహం: రిజర్వ్ బ్యాంకు గ్రామీణ, వ్యవసాయ పరపతిని అందించడంలో పరోక్షంగా కృషి చేస్తుంది. ఇందులో భాగంగా రాష్ట్ర సహకార బ్యాంకులకు, వ్యవసాయ పరపతిని అందించే విత్త సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తుంది. తద్వారా వ్యవసాయదారులకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణ సౌకర్యాల కల్పనకు తోడ్పడుతుంది. గ్రామీణ పరపతిలో శిఖరాగ్ర బ్యాంకుగా వ్యవహరించే నాబార్డు మూలధనంలో 50 శాతాన్ని రిజర్వ్ బ్యాంకే సమకూర్చింది.



పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటు: రిజర్వ్ బ్యాంకు పెద్ద పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతూనే చిన్న పరిశ్రమల అభివృద్ధికి సైతం కృషి చేస్తుంది. భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు, భారత పారిశ్రామిక విత్త సంస్థ, రాష్ట్ర విత్త సహాయ సంస్థల కార్యకలాపాల్లో రిజర్వ్ బ్యాంకు పాత్ర కీలకం. పారిశ్రామిక విత్త సహాయం నిమిత్తం రిజర్వ్ బ్యాంకు యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాను నెలకొల్పింది.

బిల్ మార్కెట్ అభివృద్ధికి కృషి: ఆర్‌బీఐ 1952లో బిల్ మార్కెట్ పథకాన్ని ప్రారంభించింది. తద్వారా సమర్థవంతమైన ద్రవ్య మార్కెట్‌కు పునాదులు వేసింది. నరసింహం కమిటీ సిఫారసుల మేరకు 1970లో కొత్త బిల్ మార్కెట్ పథకాన్ని ప్రారంభించడం ద్వారా రీ డిస్కౌంటింగ్ పద్ధతులను సులభతరం చేసింది. తద్వారా రుణాల మంజూరీలో అనవసర జాప్యాన్ని నివారించింది.

సిబ్బందికి శిక్షణ సౌకర్యాలు: దేశీయ బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ కోసం ఆర్‌బీఐ మూడు కళాశాలలను నిర్వహిస్తోంది. అవి..
1. బ్యాంకర్ల శిక్షణ కళాశాల (ముంబై)
2. వ్యవసాయ బ్యాంకింగ్ కళాశాల (పుణె)
3. రిజర్వ్ బ్యాంకు సిబ్బంది కళాశాల (చెన్నై).

ద్రవ్య విధానం



ఒక దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు ఆ దేశ ద్రవ్య విధానంపై ఆధారపడి ఉంటుంది. ద్రవ్య విధానం ఆర్థిక విధానంలో అంతర్భాగం. ద్రవ్య విధాన రూపకల్పనలో రిజర్వ్ బ్యాంకు పాత్ర విశిష్టమైంది. ఆర్‌బీఐ ఆర్థిక వ్యవస్థలో పరపతిని క్రమబద్ధం చేస్తూ ద్రవ్య సరఫరాను అదుపులో ఉంచుతుంది. తద్వారా సాధారణ ధరల స్థాయిలో సుస్థిరత తీసుకొస్తుంది. ఆర్థికాభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయడమే ద్రవ్య విధాన ముఖ్య లక్ష్యం. పరపతిని నియంత్రించేందుకు రెండు రకాల సాధనాలు ఉన్నాయి. అవి..
1. పరిమాణాత్మక నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక నియంత్రణ సాధనాలు

పరిమాణాత్మక నియంత్రణ సాధనాలు

బ్యాంకు రేటు: వాణిజ్య బ్యాంకులు తమ వద్ద ఉన్న వినిమయ బిల్లుల్ని డిస్కౌంట్ చేయడం ద్వారా లేదా సెక్యూరిటీలను హామీగా ఇవ్వడం ద్వారా రిజర్వ్ బ్యాంకు నుంచి రుణాలు పొందుతాయి. ఈ రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీ రేటును బ్యాంకు రేటు అంటారు. దీన్నే 'రీ డిస్కౌంటింగ్ రేటు'గా కూడా పేర్కొంటారు. ఆర్థిక వ్యవస్థలో పరపతి పరిమాణం ఎక్కువగా ఉండి ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడినప్పుడు ద్రవ్య సరఫరాను తగ్గించేందుకు రిజర్వ్ బ్యాంకు.. బ్యాంకు రేటును పెంచుతుంది. దీన్ని ఖరీదైన ద్రవ్య విధానం అంటారు. ఆర్థిక వ్యవస్థలో పరపతి పరిమాణం తక్కువగా ఉండి ప్రతిద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడినప్పుడు రిజర్వ్ బ్యాంకు ద్రవ్య సరఫరాను పెంచేందుకు బ్యాంకు రేటును తగ్గిస్తుంది. దీన్ని చౌక ద్రవ్య విధానం అంటారు. ప్రస్తుతం బ్యాంకు రేటు 6.25 శాతంగా, రెపో రేటు 6 శాతంగా, రివర్స్ రెపో రేటు 5.75 శాతంగా ఉంది.



అక్కెనపల్లి మీనయ్య
ఎకనామిక్స్ (హెచ్‌వోడీ)- రిటైర్డ్
నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
నల్లగొండ



AGRICULTURE SECTOR IN INDIA

కాంపిటీటివ్ గైడెన్స్
ఎకానమీ



- **What is the allowed FDI limit in India for seeds?**
  Ans: 100% FDI is allowed under automatic route for development of seeds.
- **What are the important schemes in Indian Agriculture sector?**
  Ans:
  - Pradhan Mantri Fasal Bima Yojana (PMFBY)
  - Pradhan Mantri Krishi Sinchayee Yojana (PMKSY)
  - Paramparagat Krishi Vikas Yojana (PKVY)
- **What is the level of exports from Indian Agriculture sector?**
  Ans:
  - India is among the 15 leading exporters of agricultural products in the world.
  - Total agricultural exports from India grew at a CAGR of 19 per cent over FY10-16 to reach USD 32.08 billion in FY16.
  - The contribution of agriculture to total export was 12.47 per cent in FY15 & 12.28 per cent in FY16.
  - In FY17 (April–January 2017), agricultural exports from India stood at USD12.84 billion.
  - India exported Basmati rice worth USD 1.62 billion during FY17 (till September 2016).
  - Guar gum meal emerged as major export commodity, the value of exports rose at a CAGR of 6.88 per cent over FY10 -16.
  - Total agricultural exports from India increased to USD 31.76 billion in FY16.
- **Which states are the key contributors of various agricultural products?**
  Ans:
  - West Bengal – Rice
  - Gujarat – Cotton
  - Maharastra – Jowar, Tobacco, Safflower
  - Uttarpradesh – Wheat
  - Assam - Tea
  - Karnataka – Sunflower seed, Maize, Ragi, Coffee, Cardamom
  - Madhya Pradesh – Soyabean, Pulses, Linseed
- **What are the Highlights of the of Agriculture Sector in India?**
  Ans:
  1. Central Statistics Office (CSO) estimates the share of agriculture & allied sector comprising of agriculture, livestock, forestry & fishery was almost 15.35 per cent of the Gross Value Added (GVA) during FY16.
  2. Food grain production reached 273.83 million tonnes in 2016-17, in comparison with 253.16 million tonnes in 2015-16, which is projected to further increase to 280.6 million tonnes by 2020-21.
  3. MSP for every agriculture produce increased significantly.
  4. Under the budget 2017-18, the government to double farmers income in coming 5 years.
  5. Target for agricultural credit in 2017-18 has been fixed at a record level of USD 148 billion. Farmers will also benefit from 60 days' interest waiver announced on 31 Dec 2016.
  6. Agriculture exports from India, during FY16 reached to USD 32.08 billion. The export of agricultural products is likely to cross USD 45 billion by 2019 – 20. India's exports of grapes to Europe & China are estimated to increase, with increase in production of exportable grapes.
  7. Nearly 80 per cent of the overall supply is sourced from Nasik, from a cultivated area of 55000 hectares, of which 33000 hectares of land is registered for cultivating grapes that are ear-marked forexport.
- **Which are the favourable policies supporting the agriculture sector growth?**
  - Paramparagat Krishi Vikas Yojana (PKVY)
    - This scheme ensures the promotion of organic farming. USD 45.83 million has been allocated for the scheme during the year 2015-16.
    - Adoption of farming will promote the balanced use of chemical fertilizers and enhance the quality of farm produce
  - *Foreign Direct Investment (FDI).*
    - 100 per cent Foreign Direct Investment (FDI) is allowed under automatic route in storage & ware housing including cold storages.
    - FDI policy for agriculture was amended to allow 100 per cent FDI under automatic route for development of seeds.
  - Pradhan Mantri Krishi Sinchayee Yojana (PMKSY)
    - The scheme ensures access to the means of irrigation to all agricultural farms in the country to produce 'per drop more crop', thus bringing much desired rural prosperity.
    - To increase agricultural production & productivity by increasing availability of water and its efficient use.



బి.శ్రీనివాసరావు,
లెక్చరర్ (ఎకనామిక్స్),
పి.ఆర్.గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ,
కాకినాడ.

Q శాతవాహనుల కాలం నాటి ప్రాచీనాంధ్ర దేశంలోని సామాజిక, ఆర్థిక, మత పరిస్థితుల్ని చర్చించండి?



గ్రూప్-1 ప్రత్యేకం
ఏపీ హిస్టరీ

జ: శాతవాహనులు యావదాంధ్ర దేశాన్ని ఏకంచేసి దాదాపు 4 శతాబ్దాలకుపైగా సుస్థిర పాలన అందించారు. వీరి కాలంలో సామాజిక, ఆర్థిక, మత పరిస్థితుల్లో అనేక కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.

సామాజిక పరిస్థితులు

- ఉత్తర భారతదేశంలో స్థిరపడిన వర్ణవ్యవస్థ ఆంధ్ర దేశంలోనూ ప్రవేశించింది. అయితే అది కఠినంగా లేదు. అనేక విదేశీ, స్వదేశీ తెగలూ ఇందులో కొత్తగా చేరాయి. వర్ణ సంకరం కూడా తరచూ జరుగుతున్నట్లు తెలుస్తుంది. కులవ్యవస్థ ఈ కాలంలో ఇంకా ఏర్పడలేదు. ఒకే కుటుంబంలోని వారు భిన్నవృత్తులు చేపట్టినట్లు దిమిక అనే చర్మకారుడు వేయించిన అమరావతి శాసనం తెలుపుతుంది. ఈ వృత్తుల నుంచే తర్వాత కులాలు ఏర్పడ్డాయి. సమాజంలో స్త్రీకి ఉన్నతస్థానం ఉంది. పూర్తి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలున్నట్లు తెలుస్తుంది. నాగానిక, బాలశ్రీ వంటి రాణులు పాలనలోనూ చురుగ్గా పాల్గొన్నారు. తమ భర్త మతంతో సంబంధం లేకుండా శాతవాహన స్త్రీలు బౌద్ధాన్ని ఆదరించారు. విద్యా, సంగీత, సాహిత్యాల్లోనూ నాటి స్త్రీలకు ప్రవేశముంది. గాథాసప్తశతిలోని పలు రచనలు స్త్రీలే చేశారు. కొందరు చరిత్రకారుల ప్రకారం ఈ కాలంలో మాతృస్వామిక వ్యవస్థ అమల్లో ఉంది. స్త్రీలకు ఆస్తిహక్కులు కూడా ఉండేవి.

ఆర్థిక పరిస్థితులు

- వ్యవసాయానికి శాతవాహనులు గొప్ప ప్రోత్సాహాన్ని అందించారు. నీటిపారుదల వసతులు కల్పించారు. వ్యవసాయాన్ని విస్తరించే చర్యల్లో భాగంగా, కొత్త భూములను సాగులోకి తెచ్చేందుకు బ్రాహ్మణులకు భూదానాలు చేశారు. సాగునీటి కోసం ఉదక యంత్రాలను ప్రవేశపెట్టారు. వీరికాలంలో 1/6వ వంతు భూమి శిస్తుగా ఉంది. ఈ కాలంలో ఆగ్నేయాసియా నుంచి తమలపాకులు, కొబ్బరి వంటి కొత్త పంటలు వచ్చి చేరాయి.
- శాతవాహనుల కాలంలో దేశ, విదేశీ వ్యాపారం విస్తృత స్థాయిలో కొనసాగింది. వ్యవసాయాభివృద్ధి వల్ల ఏర్పడిన మిగులుకు తోడు శాతవాహన రాజులు ఇచ్చిన ప్రోత్సాహం వల్ల వర్తక, వాణిజ్యాలకు గొప్ప ఊతం లభించింది. ఈ కాలంలో 18 రకాల చేతివృత్తులవారు ఉన్నారు. వ్యాపారులు శ్రేణులు అనే వర్తక సంఘాలుగా ఏర్పడ్డారు. వీరు బ్యాంకుల వలే డిపాజిట్లు స్వీకరించడం వంటి పనులు చేసేవారు.

ఈ కాలంనాటి విదేశీవ్యాపారం ప్రధానంగా రోమ్‌తో జరిగింది. టాలమీ, ప్లినీ మొదలగువారి రచనల్లో అనేక రేవు పట్టణాల ప్రస్తావన ఉంది. యజ్ఞశ్రీ శాతకర్ణి ఓడగుర్తు గల నాణేలు వీరు విదేశీవ్యాపారానికి అందించిన ప్రోత్సాహానికి నిదర్శనం. ముఖ్యమైన ఎగుమతులు మస్లిన్ వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, ముత్యాలు మొదలైనవి. కాగా ముఖ్య దిగుమతులు బంగారం, వెండి, రాగి, సీసం, గుర్రాలు తదితరాలు. విదేశీ వ్యాపారం భారతదేశానికి అనుకూలంగా ఉండేదని ప్లినీ రచనలు తెలుపుతున్నాయి.

మత పరిస్థితులు

- శాతవాహనుల కాలంలో వైదికమతంతో పాటు బౌద్ధ, జైనాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. పౌరాణిక హిందూ మతం కూడా ప్రారంభమైంది.
- **వైదిక మతం:** శాతవాహన రాజుల్లో అత్యధికులు ఈ మతాన్ని ఆదరించారు. మొదటి శాతకర్ణి చేసిన అనేక యుద్ధాల గురించి నానాఘాట్ శాసనం వివరిస్తుంది. గౌతమీపుత్ర శాతకర్ణికున్న ఏక బ్రాహ్మణ, ఆగమ నిలయ వంటి బిరుదులు వీరి వైదిక మతాభిమానానికి సూచికలు.
- **భాగవతమతం:** హాలుని గాథాసప్తశతిలోనూ, నానాఘాట్ శాసనంలోనూ దీనికి సంబంధించిన ప్రస్తావనలున్నాయి. గౌతమీపుత్ర శాతకర్ణిని రామకేశవులతో పోల్చారు.
- **శైవ మతం:** గుడిమల్లంలోని ప్రాచీన శివాలయాన్ని వీరి కాలంలోనే నిర్మించారు. గాథా సప్తశతి శివస్తోత్రంతో ప్రారంభమై గౌరీ స్తుతితో ముగుస్తుంది. వీటినిబట్టి చూస్తే శైవం కూడా బాగా ప్రాబల్యంలో ఉన్నట్లుగా తెలుస్తుంది.
- **బౌద్ధమతం:** ఒక్క హాలుడు తప్ప మిగిలిన రాజులంతా వైదికాన్ని ఆదరించినా, రాణులు, ప్రజల ఆదరణతో ఈ మతం ఉచ్ఛదశకు చేరుకుంది. ఆంధ్రదేశ వ్యాప్తంగా అనేక బౌద్ధ క్షేత్రాలు, గుహాలయాలు, స్థూపాలను వీరి కాలంలో నిర్మించారు. అమరావతి స్థూపం, నాగార్జున కొండలోని యజ్ఞశ్రీ నిర్మించిన విహారం ఆనాటి కట్టడాల్లో ముఖ్యమైనవి. ఈ కాలంలోనే ఆచార్య నాగార్జునుడు బౌద్ధమత సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తూ అనేక గ్రంథాలు రాశాడు. మహాయాన బౌద్ధానికి ఎనలేని సేవ చేశాడు.
- **జైనం:** శాతవాహనరాజు శ్రీముఖుడు జైనాన్ని ఆదరించినట్లు భావిస్తారు. ఈ కాలంలో కొండకుందాచార్యుడనే ప్రముఖ జైన సన్యాసి కొనకండ్ల కేంద్రంగా జైనమతాన్ని ప్రచారం చేశాడు. జైనంలో సరస్వతీ గచ్ఛం అనే ఒక నూతన శాఖను ఇతను ప్రారంభించాడు.
- **పౌరాణిక హిందూ మతం:** తీర్థయాత్రల ద్వారా మోక్షసాధన ప్రసాదించే పౌరాణిక హిందూ మతాన్ని కూడా ప్రజలు ఆదరించారు.



యాకూబ్ బాషా
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రతి వారం మీ భవిత మెయిన్ పేజీల్లో...

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
10+2/గ్రాడ్యుయేట్ స్పెషల్	ఇంజనీరింగ్/ ఎంబీఏ స్పెషల్	జాబ్ పాయింట్	కెరీర్ గైడెన్స్/ టెక్నాలజీ స్పెషల్	ఫారెన్ ఎడ్యుకేషన్ స్పెషల్	యూత్ స్టోరీ/ కరెంట్ అఫైర్స్ (ఇంగ్లిష్)	జాబ్ స్కిల్స్/ గెస్ట్ కాలమ్
గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం	గ్రూప్స్ ప్రత్యేకం

సాక్షి భవిత 7
స్పర్ధయా వర్ధతే విద్య
బుధవారం 9-8-2017

జాబ్ పాయింట్

ఎయిమ్స్-భువనేశ్వర్‌లో 243 పోస్టులు



ఒడిశాలోని భువనేశ్వర్‌లో ఉన్న ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్- భువనేశ్వర్)లో 243 సీనియర్ రెసిడెంట్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన వెలువడింది.

- **పోస్టు పేరు:** సీనియర్ రెసిడెంట్
- **మొత్తం పోస్టులు:** 243(అన్‌రిజర్వ్‌డ్ 142, ఓబీసీ-53, ఎస్సీ-36, ఎస్టీ-12)
- **విభాగాల వారీ ఖాళీలు:** అనస్థీసియాలజీ-9, బర్న్స్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ-5, కార్డియాలజీ-7, సీఎం అండ్ ఎఫ్ఎం-5, డెర్మటాలజీ-3, ఎండోక్రినాలజీ-6, గ్యాస్ట్రోఎంట్రాలజీ-5, జనరల్ మెడిసిన్-18, జనరల్ సర్జరీ-17, మెడికల్ ఆంకాలజీ/హెమటాలజీ-14, న్యూనటాలజీ-6, న్యూరాలజీ-7, న్యూరో సర్జరీ-12, ఓబీజీ-8, ఆప్తాల్మాలజీ-4, ఆర్థోపెడిక్స్-5, పీడియాట్రిక్ సర్జరీ-13, పీడియాట్రిక్స్-10, పీఎంఆర్-3, పల్మనరీ మెడిసిన్-3, రేడియో డయాగ్నసిస్-11, రేడియోథెరపీ-2, సర్జికల్ ఆంకాలజీ-12, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్-4, బయోకెమిస్ట్రీ-3, ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ-2, ఫార్మకాలజీ-3, ఫిజియాలజీ-3, యురాలజీ-8, ఈఎన్‌టీ-2, సైకియాట్రీ-1, డెంటిస్ట్రీ-3, న్యూక్లియర్ మెడిసిన్-4, మైక్రోబయాలజీ-1
- **వేతనం:** రూ.15,600-39,100 + నిబంధనల మేర ఇతర అలవెన్సులు.
- **అర్హతలు:** పీజీ మెడికల్ డిగ్రీ (ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ/డీఎం/ఎంసీహెచ్..). జూలై 2017లో ఈ కోర్సు పూర్తిచేయనున్న అభ్యర్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. నిబంధనల మేర ఇతర అర్హతలూ ఉండాలి.
- **వయో పరిమితి:** 2017 జూలై 31 నాటికి 33 ఏళ్లు మించకూడదు. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఆయా కేటగిరీల్లోని ఓపీహెచ్ అభ్యర్థులకూ నిబంధనల మేర వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** అభ్యర్థుల సంఖ్యను అనుసరించి రాతపరీక్ష.
- **దరఖాస్తు ఫీజు:** జనరల్/ఓబీసీ అభ్యర్థులకు రూ.1,000; ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ.500. ఓపీహెచ్ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఆగస్టు 28, 2017.
- **వెబ్‌సైట్:** www.aiimsbhubaneswar.edu.in

ఇస్రోలో 128 డ్రైవర్ ఖాళీలు

భారత ప్రభుత్వ అంతరిక్ష విభాగానికి చెందిన ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఐఎస్ఆర్ఓ-ఇస్రో).. 128 డ్రైవర్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువరించింది. ఎంపికైన అభ్యర్థులను దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఇస్రో కేంద్రాల్లో నియమించనున్నారు.

- **పోస్టుల పేరు-ఖాళీలు:** లైట్ వెహికల్ డ్రైవర్స్ (ఎల్‌వీడీ)-50 (అన్‌రిజర్వ్‌డ్-27 + ఓబీసీ-15 + ఎస్సీ-7 + ఎస్టీ-1); హెవీ వెహికల్ డ్రైవర్స్ (హెచ్‌వీడీ)-76 (అన్‌రిజర్వ్‌డ్-47 + ఓబీసీ-21 + ఎస్సీ-7 + ఎస్టీ-1); స్టాఫ్ కార్ డ్రైవర్స్ (ఎస్‌సీడీ)- 2 (అన్‌రిజర్వ్‌డ్).
- **ఇస్రో సెంటర్ల వారీ ఖాళీలు:** అహ్మదాబాద్-4; బెంగళూరు-22; న్యూఢిల్లీ-1; హైదరాబాద్-4; శ్రీహరికోట-18, తిరువనంతపురం-79.
- **వేతనం:** బేసిక్ పే రూ.19,900+ నిబంధనల మేర ఇతర అలవెన్సులు.
- **అర్హతలు:** పదో తరగతి ఉత్తీర్ణత. దీంతోపాటు ఎల్‌వీడీ/హెచ్‌వీడీ డ్రైవింగ్ లైసెన్స్, పబ్లిక్ సర్వీస్ బ్యాడ్జ్ తప్పనిసరి. ఏదైనా గవర్నమెంట్/సెమీ గవర్నమెంట్ ఏజెన్సీలు/రిజిస్టర్డ్ కంపెనీలు/సొసైటీలు/ట్రస్ట్‌ల్లో డ్రైవర్‌గా పనిచేసిన అనుభవం (ఎల్‌వీడీ, ఎస్‌వీడీ పోస్టులకు మూడేళ్లు, హెచ్‌వీడీ పోస్టులకు ఐదేళ్లు) కచ్చితంగా ఉండాలి.
- **వయోపరిమితి:** 2017 ఆగస్టు 28 నాటికి 35 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీల అభ్యర్థులకు నిబంధనల మేర వయోపరిమితిలో సడలింపు ఉంది.
- **ఎంపిక విధానం:** రాతపరీక్ష, స్కిల్ టెస్ట్.
- **రాతపరీక్ష విధానం:** మొత్తం 100 మార్కులకు ఉంటుంది. నాలుగు విభాగాలుగా ప్రశ్నలను విభజిస్తారు. పార్ట్-ఎ లో 'మోటార్ వెహికల్స్ యాక్ట్, 1939 అండ్ అమెండ్‌మెంట్స్', అందులోని మార్పుల గురించి 50 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. పార్ట్-బి లో ఇంగ్లిష్ 15 మార్కులకు, పార్ట్-సి లో అరిథమెటిక్ 15 మార్కులకు ఉంటుంది. పార్ట్-డి లో జనరల్ నాలెడ్జ్‌పై 20 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. పార్ట్-ఎలో 50 శాతం, మిగిలిన మూడు విభాగాల్లో 50 శాతం మార్కులు వచ్చిన అభ్యర్థులకు స్కిల్ టెస్ట్ (డ్రైవింగ్ టెస్ట్) ఉంటుంది. రాత పరీక్షలో ఉత్తీర్ణత మెరిట్ జాబితా, స్కిల్ టెస్ట్‌లో ప్రతిభ చూపినవారిని ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **రాత పరీక్ష కేంద్రాలు:** అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, డెహ్రాడూన్, గువాహటి, హైదరాబాద్, కోల్‌కతా, న్యూఢిల్లీ, తిరువనంతపురం.
- **దరఖాస్తు ఫీజు:** రూ.100. ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ పద్ధతిలో చెల్లించవచ్చు. ఎస్సీ /ఎస్టీ/ ఎక్స్-సర్వీస్‌మెన్/మహిళ/దివ్యాంగ కేటగిరీ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్‌కాపీని ప్రింటవుట్ తీసుకొని దానికి సంబంధిత ధ్రువపత్రాల నకళ్లు జతచేసి కవరులో ఉంచి 'అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఆర్ఎంటీ), అంతరిక్ష భవన్, ఇస్రో హెడ్‌క్వార్టర్స్, న్యూ బెల్ రోడ్, బెంగళూరు-560094' చిరునామాకు గడువులోగా పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** ఆగస్టు 28, 2017.
- **దరఖాస్తు హార్డ్ కాపీలు చేరడానికి చివరి తేదీ:** సెప్టెంబర్ 4, 2017.
- **రాత పరీక్ష తేదీ:** నవంబర్ 26, 2017.
- **వెబ్‌సైట్:** www.isac.gov.in

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌లో 30 ఖాళీలు

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌లో 30 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది. ఇది కెనరా బ్యాంక్ స్పాన్సర్‌షిప్‌తో నడిచే హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఈ సంస్థకు 142 శాఖలు ఉన్నాయి.

- **పోస్టు పేరు:** ప్రొబేషనరీ అసిస్టెంట్
- **మొత్తం ఖాళీలు:** 30
- **శాఖల వారీ ఖాళీలు:** బెంగళూరు-8; చెన్నై-4, హైదరాబాద్-5, ముంబై-4, జైపూర్-2, భోపాల్-1, ఇండోర్-1, ఢిల్లీ/నోయిడా/గ్రేటర్ నోయిడా (ఎన్‌సీఆర్)-5.
- **వేతనం:** రూ.28,750 + నిబంధనల మేర ఇతర అలవెన్సులు.
- **అర్హతలు:** ఏదైనా డిగ్రీ; డేటా ఎంట్రీ/కంప్యూటర్ అప్లికేషన్స్‌లో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం. అలాగే అభ్యర్థి దరఖాస్తు బ్రాంచ్ ఉండే ప్రాంతంలోని స్థానిక భాషలో రాయడం, చదవడం, మాట్లాడడం కచ్చితంగా వచ్చి ఉండాలి.
- **వయోపరిమితి:** 2017 మే 1 నాటికి 21-28 ఏళ్ల లోపు ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్ లిస్టింగ్, ఇంటర్వ్యూ. ఎంపికైన అభ్యర్థులకు ఏడాదిపాటు ప్రొబేషన్ ఉంటుంది. ప్రొబేషన్ పీరియడ్‌లో అభ్యర్థి పనితీరు, ప్రవర్తన ఆధారంగా నియామకం ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.100.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీని ప్రింటవుట్ తీసుకొని, సంబంధిత ధ్రువపత్రాలు జతచేసి ఇంటర్వ్యూ సమయంలో అందజేయాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఆగస్టు 14, 2017.
- **వెబ్‌సైట్:** www.canfinhomes.com



రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో 50 పోస్టులు

రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.. 50 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువరించింది.

- **పోస్టుల పేరు-ఖాళీలు:** ప్రాజెక్ట్ డైరెక్టర్/ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్-2; సీనియర్ ఆర్కిటెక్ట్ (ఓఎస్/సర్వర్/హార్డ్‌వేర్(ఇన్‌ఫ్రా)/డేటాబేస్ అడ్మినిస్ట్రేషన్)-3; సీనియర్ ఈఆర్‌పీ టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్)-4; టెక్నికల్ లీడ్(ఎస్ఏపీ-1+ డాట్ నెట్-3 + ఆండ్రాయిడ్ అప్లికేషన్స్-1 + జావా డెవలపర్-5 + నెట్‌వర్క్ బ్యాండ్‌విడ్త్-4)-14; టెక్నికల్ కన్సల్టెంట్ (ఓఎస్/సర్వర్/హార్డ్‌వేర్ అడ్మినిస్ట్రేషన్/జావా/డాట్‌నెట్/డీబీఏ/ఒరాకిల్/ఈఆర్‌పీ/ఎస్ఏపీ/స్టోరేజ్/సెక్యూరిటీ/ నెట్‌వర్క్)-25; ఆఫీస్ అడ్మిన్ (కోఆర్డినేటర్/ట్రెనింగ్ మేనేజర్)-2.
- **పోస్టు లెవెల్:** ప్రాజెక్ట్ డైరెక్టర్/ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ పోస్టులు 'ఈ5'; సీనియర్ ఆర్కిటెక్ట్, సీనియర్ ఈఆర్‌పీ టెక్నో ఫంక్షనల్, టెక్నికల్ లీడ్ పోస్టులు-ఈ3/ఈ4; మిగిలిన పోస్టులు-ఈ0/ఈ1/ఈ2 లెవెల్‌గా విభజించారు.
- **వేతనం:** 'ఈ0' లెవెల్‌కు రూ.12,600-రూ.32,500; 'ఈ1'కు రూ.16,400-రూ.40,500; 'ఈ2'కు రూ.20,600-రూ.46,500; 'ఈ3'కు రూ.24,900-రూ.50,500; 'ఈ4'కు రూ.29,100-రూ.54,500; 'ఈ5' లెవెల్ పోస్టులకు రూ.32,900-రూ.58,000.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను అనుసరించి డిగ్రీ /డిప్లొమా/ బీఈ /బీటెక్/బీసీఏ/ఎంసీఏ. దీంతోపాటు తగినంత ఉద్యోగానుభవం తదితరం ఉండాలి.
- **వయో పరిమితి:** 'ఈ0'లెవెల్ పోస్టులకు 21-28; 'ఈ1'కు 21-30; 'ఈ2'కు 21-32; 'ఈ3'కి 21-34; 'ఈ4'కు 21-36; 'ఈ5' లెవెల్‌కు 21-40 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనలు అనుసరించి వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆప్టిట్యూడ్ (ఎంసీక్యూ టైప్) టెస్ట్, షార్ట్ లిస్టింగ్, ఇంటర్వ్యూ. రాత పరీక్ష 100 మార్కులకు, ఇంటర్వ్యూ 50 మార్కులకు ఉంటుంది.
- **రాత పరీక్ష కేంద్రాలు:** ఢిల్లీ, హైదరాబాద్.
- **దరఖాస్తు ఫీజు:** రూ.1000; ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఆగస్టు 22, 2017.
- **వెబ్‌సైట్:** www.railtelindia.com

ఎయిర్ ఫోర్స్‌లో పీసీ, ఎస్సెస్సీ ఆఫీసర్లు

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లోని ఫ్లైయింగ్, మెటియోరాలజీ (గ్రౌండ్ డ్యూటీ) విభాగాల్లోని కమిషన్డ్ ఆఫీసర్స్ (పీసీ, ఎస్సెస్సీ) పోస్టుల భర్తీకి ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ స్కీమ్ అండ్ మెటియోరాలజీ బ్రాంచ్ ద్వారా దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది. పీసీ పోస్టులు పురుషులకు మాత్రమే పరిమితం. ఎస్సెస్సీ పోస్టులకు పురుషులతో పాటు మహిళలూ దరఖాస్తు చేసుకోవచ్చు.

- **పోస్టు పేరు:** కమిషన్డ్ ఆఫీసర్స్.
- **కోర్సు పేరు:** ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ అండ్ మెటియోరాలజీ బ్రాంచ్
- **కోర్సు ప్రారంభం:** జూలై 2018.
- **అర్హతలు:** ఫ్లైయింగ్ విభాగంలోని పోస్టులకు 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ. ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో 60 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన విద్యార్హత ఉండాలి. దీంతోపాటు ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ సీనియర్ డివిజన్ 'సి' సర్టిఫికెట్ తప్పనిసరి. మెటియోరాలజీ బ్రాంచ్‌లోని గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్) పోస్టులకు 50 శాతం మార్కులతో పీజీ (సైన్స్/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జాగ్రఫీ/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్/అప్లైడ్ ఫిజిక్స్/ ఓషియనోగ్రఫీ/మెటియోరాలజీ/అగ్రికల్చరల్ మెటియోరాలజీ/ఎకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్/ జియో-ఫిజిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ బయాలజీ). అలాగే మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో 55శాతం మార్కులతో డిగ్రీ.
- **వయో పరిమితి:** 2018 జూలై 1 నాటికి ఫ్లైయింగ్ విభాగంలోని పోస్టులకు 20-24 ఏళ్ల లోపు ఉండాలి; మెటియోరాలజీ (గ్రౌండ్ డ్యూటీ) పోస్టులకు 20-26 ఏళ్ల లోపు ఉండాలి.
- **శారీరక ప్రమాణాలు:** ఫ్లైయింగ్ బ్రాంచ్ పోస్టులకు.. ఎత్తు- 162.5 సెం.మీ, లెగ్ పొడవు- 99 సెం.మీ (కనిష్ఠం)-120 సెం.మీ (గరిష్ఠం); థై లెన్త్- 64 సెం.మీ (గరిష్ఠం); సిట్టింగ్ హైట్: 81.5 సెం.మీ (కనిష్ఠం)-96 (గరిష్ఠం) సెం.మీ. దీంతో పాటు ఎత్తు, వయసుకు తగినంత బరువు ఉండాలి; మెటియోరాలజీ (గ్రౌండ్ డ్యూటీ) పోస్టులకు.. ఎత్తు-పురుషులు 157.5 సెం.మీ; మహిళలు 152 సెం.మీ కనీస ఎత్తు కలిగి ఉండాలి. అలాగే ఎత్తు, వయసుకు తగినంత బరువు తప్పనిసరి.
- **ఎంపిక విధానం:** అభ్యర్థులకు డెహ్రాడూన్/మైసూర్/గాంధీనగర్/వారణాసిలోని ఏదైనా ఒక ఎయిర్‌ఫోర్స్ సెలక్షన్ బోర్డ్‌లో టెస్టింగ్, ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఇవి మూడు దశల్లో కొనసాగుతాయి. అవి..

  స్టేజ్-1: ఇది స్క్రీనింగ్ టెస్ట్. ఇందులో ఆఫీసర్ ఇంటెలిజెన్స్ రేటింగ్ టెస్ట్, పిక్చర్ పర్‌సెప్షన్ అండ్ డిస్కషన్ టెస్ట్ ఉంటాయి.

  స్టేజ్-2: సైకలాజికల్ టెస్ట్, గ్రూప్ టెస్ట్స్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ఉంటాయి. దీంతోపాటు ఫ్లైయింగ్ బ్రాంచ్ విభాగంలోని పోస్టుల అభ్యర్థులకు కంప్యూటరైజ్డ్ పైలట్ సెలక్షన్ సిస్టమ్ (సీపీఎస్ఎస్) ఉంటుంది.
- **శిక్షణ:** ఎంపికైన అభ్యర్థులకు జూలై 2018 నుంచి శిక్షణ ఉంటుంది. ఫ్లైయింగ్ విభాగం పోస్టులకు 74 వారాలు, మెటియోరాలజీ విభాగం పోస్టులకు 52 వారాలు శిక్షణ ఉంటుంది.
- **వేతనం:** శిక్షణ పూర్తై కమిషన్డ్ ఆఫీసర్‌గా నియమితులయ్యాక ఏడో వేతన సవరణ ప్రకారం లెవెల్ 10 స్థాయి జీతం ఇస్తారు. దీనికి డీఏ, టీఏ తదితరం అదనంగా చెల్లిస్తారు. వసతి, వైద్యం, క్యాంటిన్ సౌకర్యాలు ఉంటాయి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** ఆగస్టు 31, 2018
- **వెబ్‌సైట్:** www.careerairforce.nic.in

ఎన్‌ఐటీ కాలికట్‌లో 23 ఖాళీలు

కేరళలోని కాలికట్‌లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్‌ఐటీ)లో 23 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువడింది.

- **పోస్టుల పేరు-ఖాళీలు:** ప్రాజెక్ట్ నెట్‌వర్క్ టెక్నీషియన్(పీఎన్‌టీ)-1; ప్రాజెక్ట్ హార్డ్‌వేర్ టెక్నీషియన్ (పీహెచ్‌టీ)-1; ప్రాజెక్ట్ జూనియర్ నెట్‌వర్క్ టెక్నీషియన్ (పీజేఎన్‌టీ)-2; టెక్నికల్ అసిస్టెంట్ (నెట్‌వర్కింగ్ అండ్ హార్డ్‌వేర్ మెయింటెనెన్స్-13 + నెట్‌వర్కింగ్ అండ్ వెబ్‌సైట్ మెయింటెనెన్స్-6)-19.
- **వేతనం:** టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులకు రూ.13,750; పీహెచ్‌టీ, పీజేఎన్‌టీలకు-రూ.15,000; పీఎన్‌టీ పోస్టులకు-రూ.16,500.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను అనుసరించి బీఈ /బీటెక్/ డిప్లొమా/బీసీఏ. దీంతోపాటు నిబంధనల మేర ఉద్యోగానుభవం, సంబంధిత విభాగాల్లోని ప్రత్యేకాంశాల్లో నైపుణ్యం తప్పనిసరి.
- **వయో పరిమితి:** 2017 ఆగస్టు 1 నాటికి 33 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేర వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** తగిన అర్హతలు ఉన్న అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో కాలికట్‌లోని ఎన్‌ఐటీ ప్రాంగణంలో నిర్వహించే వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు నేరుగా హాజరుకావచ్చు. ఇంటర్వ్యూ రోజున మొదట స్కిల్ టెస్ట్ ఉంటుంది.
- **వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ:** ఆగస్టు 18, 2017.
- **వెబ్‌సైట్:** www.nitc.ac.in

బీఆర్‌బీఎన్‌ఎంపీఎల్‌లో 5 ఖాళీలు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణ్ ప్రైవేట్ లిమిటెడ్(బీఆర్‌బీఎన్‌ఎంపీఎల్).. బెంగళూరులోని తన కార్పొరేట్ ఆఫీస్‌తోపాటు మైసూర్, సల్బొని(పశ్చిమబెంగాల్)లో ఉన్న నోటు ముద్రణ కార్యాలయాల్లోని 5 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువరించింది.

పోస్టుల పేరు-ఖాళీలు: అసిస్టెంట్ మేనేజర్-5 (అకౌంట్స్ బ్యాక్‌గ్రౌండ్- 3 + సివిల్ ఇంజనీర్ బ్యాక్‌గ్రౌండ్-2)

వేతనం: రూ.58,344 + ఇతర అలవెన్సులు.

అర్హతలు: సంబంధిత పోస్టులను అనుసరించి ఛార్టెడ్ సీఏ/బీఈ/బీటెక్. అలాగే నిబంధనల మేర ఉద్యోగానుభవం, సంబంధిత విద్యార్హతల్లోని ప్రత్యేకాంశాలపై నైపుణ్యం.

వయోపరిమితి: 2017 ఆగస్టు 1 నాటికి 31 ఏళ్లకు మించకూడదు. రిజర్వేషన్ కేటగిరీల అభ్యర్థులకు నిబంధనలు అనుసరించి వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక విధానం: షార్ట్ లిస్టింగ్, ఇంటర్వ్యూ.

దరఖాస్తు ఫీజు: రూ.300; ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఫీజు లేదు.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దానికి సంబంధిత ధ్రువపత్రాల నకళ్లు తదితర వాటిని జతచేసి కవరులో ఉంచి 'ది డైరెక్టర్(ఎఫ్అండ్ఏ), భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణ్ ప్రైవేట్ లిమిటెడ్, నెం.3 అండ్ 4, ఫస్ట్ స్టేజ్, ఫస్ట్ ఫేజ్, బీటీఎం లేఔట్, బన్నెరఘట్ట రోడ్, పోస్ట్ బాక్స్ నెం.2924, డీఆర్ కాలేజ్ పీవో, బెంగళూరు-560029' చిరునామాకు గడువులోగా చేరేలా పంపాలి.

దరఖాస్తు కాపీలు చేరడానికి చివరి తేదీ: సెప్టెంబర్ 8, 2017.

వెబ్‌సైట్: www.brbnmpl.co.in

వెస్ట్ సెంట్రల్ రైల్వేలో 21 పోస్టులు

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ కేంద్రంగా పనిచేసే వెస్ట్ సెంట్రల్ రైల్వే.. స్పోర్ట్స్ కోటాలో 21 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతూ ప్రకటన వెలువరించింది. ఈ పోస్టులకు పురుష క్రీడాకారులు మాత్రమే అర్హులు.

- **క్రీడా విభాగాల వారీ ఖాళీలు:** అథ్లెటిక్స్‌లో.. 100 మీటర్లు-1, 800 మీటర్లు-1, 5,000 మీటర్లు-1, డిస్కస్ త్రో-1, జావెలిన్ త్రో-1; బ్యాడ్మింటన్ (సింగిల్స్)-2; క్రికెట్‌లో.. స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్-2, ఫాస్ట్ బౌలర్-1, ఆల్‌రౌండర్ (స్పిన్నర్ కమ్ బ్యాట్స్‌మన్)-1; హాకీలో.. మిడ్ ఫీల్డర్స్-2, డిఫెండర్స్-2; వాలీబాల్‌లో.. సెట్టర్ - 1, ఆల్‌రౌండర్-1; రెజ్లింగ్‌లో.. 74 కేజీల ఎఫ్ఎస్-1, 86 కేజీ ఎఫ్ఎస్-1, 75 కేజీ జీఆర్ఎస్-1, 80 కేజీ జీఆర్ఎస్-1.
- **వేతనం:** రూ.5,200-రూ.20,200. ఇందులో డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, రెజ్లింగ్ 75 కేజీ జీఆర్ఎస్, రెజ్లింగ్ 80 కేజీ జీఆర్ఎస్, బ్యాడ్మింటన్ (సింగిల్స్)లోని ఒక పోస్టుకు గ్రేడ్ పే రూ.2,800/2,400; మిగిలిన పోస్టులకు గ్రేడ్ పే రూ.2,000/ 1,900.
- **అర్హతలు:** గ్రేడ్ పే రూ.2,800/రూ.2,400 ఉన్న పోస్టులకు ఏదైనా డిగ్రీ, గ్రేడ్ పే రూ.2,000/రూ.1,900 ఉన్న పోస్టులకు ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన విద్యార్హత ఉండాలి. నిబంధనల మేర సంబంధిత క్రీడా విభాగంలో అంతర్జాతీయ / జాతీయ/ రాష్ట్ర స్థాయి పోటీల్లో దేశం/ రాష్ట్రం తరఫున పతకాలు పొంది ఉండాలి. లేదా ప్రాతినిధ్యం వహించి ఉండాలి.
- **వయో పరిమితి:** 2018 జనవరి 1 నాటికి 18-25 ఏళ్ల లోపు ఉండాలి.
- **దరఖాస్తు ఫీజు:** రూ.500; ఎస్సీ/ఎస్టీ/ఎక్స్-సర్వీస్‌మెన్/ మైనారిటీస్/ఆర్థికంగా వెనకబడిన తరగతుల వారికి రూ.250.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దానిని ప్రింటవుట్ తీసుకొని సంబంధిత ధ్రువపత్రాల నకళ్లు జతచేసి కవరులో ఉంచి ' చైర్మన్, రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్, వెస్ట్ సెంట్రల్ రైల్వే, ఆర్‌బీ-4, 290, సౌత్ సివిల్ లైన్, స్టేషన్ రోడ్, జబల్‌పూర్ (మధ్యప్రదేశ్)-482001' చిరునామాకు గడువులోగా చేరేలా స్పీడ్ పోస్ట్ ద్వారా పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** సెప్టెంబర్ 4, 2017.
- **హార్డ్ కాపీలు చేరడానికి చివరి తేదీ:** సెప్టెంబర్ 20, 2017.
- **వెబ్‌సైట్:** www.wcr.indianrailways.gov.in

సాక్షి బిజినెస్
బుధవారం 9-8-2017
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
259 ▼	79 ▼
32,014	9,979

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు పై రెండూ సూచీలు రాత్రి 11.30

సూచీ	విలువ	మార్పు
నాస్‌డాక్	6,404	▲ 21
డోజోన్స్	22,136	▲ 18
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,543	▲ 11
డాక్స్	12,292	▲ 35
షాంఘై	3,283	▲ 3
నికాయ్	19,996	▼ 60

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		● కొనుగోలు	● అమ్మకం
$	యూఎస్ డాలర్	థామస్‌కుక్	63.00	64.50
£	బ్రిటన్ పౌండ్	థామస్‌కుక్	81.90	84.50
€	యూరో	థామస్‌కుక్	74.03	76.43
¥	జపాన్ ఎన్ (100)	థామస్‌కుక్	56.71	58.56
AUS	ఆస్ట్రేలియా డాలర్	థామస్‌కుక్	49.61	51.28
SS	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	46.15	47.51
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.42	18.28
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.79	18.45
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.73	10.92

సెబీ 'షెల్' బాంబు!





331 కంపెనీల్లో ట్రేడింగ్ నిలిపివేత

- వాటిలో జేకేఐఎల్, ప్రకాశ్ ఇండస్ట్రీస్, పార్శ్వనాథ్ వంటివి కూడా
- వీటి మార్కెట్ విలువ తలా రూ.1,000– 2,000 కోట్ల పైమాటే
- ఈ కంపెనీల్లో ఇన్వెస్టర్ల వాటా దాదాపు రూ.9,000 కోట్లు బ్లాక్
- ఇన్వెస్టర్లకు విక్రయించి బయటపడే అవకాశమూ ఇవ్వని సెబీ
- సవాలక్ష నిబంధనల మధ్య ఇక ప్రతినెలా తొలి సోమవారమే ట్రేడింగ్

అనుమానాస్పద కంపెనీలంటూ... చర్యలు తీసుకోవటంపై విమర్శలు

సెబీ ఆదేశాలు మార్కెట్లపై... ఇంకా చెప్పాలంటే ఇన్వెస్టర్లపై సర్జికల్ స్ట్రయిక్ లాంటివే. ఎందుకంటే రాత్రికి రాత్రి 331 అనుమానాస్పద షెల్ కంపెనీలనూ నిఘా చర్యలకు సంబంధించి (జీఎస్ఎం) గ్రేడ్–6లో పెడుతున్నట్లు సెబీ ప్రకటించటం వాటిలో ఇన్వెస్ట్ చేసిన మదుపరులపై పిడుగుపడేయటమే. ఎందుకంటే సోమవారం వరకూ ఆయా కంపెనీల్లో షేర్లు కొనటం, విక్రయించటం చేసిన ఇన్వెస్టర్లు... మంగళవారం నుంచి వాటిలో ట్రేడింగ్‌ను నిషేధించటంతో హతాశులయ్యారు. వాటిని విక్రయించి బయటపడటానికి కూడా అవకాశం లేకపోవటంతో ఆందోళన చెందారు. ప్రతినెలా తొలి సోమవారంనాడు మాత్రమే వాటిలో ట్రేడింగ్ జరుగుతుందని నిబంధనల్లో పేర్కొనటంతో... అప్పటిదాకా వేచి చూడక తప్పని పరిస్థితి. అవి షెల్ కంపెనీలో, మోసపూరిత కంపెనీలో అయితే చర్యలు తీసుకోవాల్సింది వాటి ప్రమోటర్లపై తప్ప అందులో ఇన్వెస్ట్ చేసిన మదుపరులపై కాదనే విషయాన్ని సెబీ గమనంలోకి తీసుకోలేదన్నది స్పష్టంగా కనిపించింది.

జె– కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్. 2008 ప్రాంతంలో స్టాక్ మార్కెట్లో లిస్టయిన ఈ షేరు ధర సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి 285 రూపాయలు. దీని మార్కెట్ విలువ దాదాపు రూ.2,156 కోట్లు. గతేడాది రూ.1,437 కోట్ల వ్యాపారంపై రూ.105 కోట్ల లాభాన్ని కూడా ఆర్జించింది. ఈ కంపెనీలో ప్రమోటర్ల వాటా 44 శాతం. మిగిలింది మ్యూచ్‌వల్ ఫండ్లు, రిటైల్ ఇన్వెస్టర్ల చేతుల్లో ఉంది. దీనివిలువ దాదాపు రూ.1,200 కోట్లు. ఇలా ఇన్వెస్ట్ చేసిన ఫండ్లలో యూటీఐ, రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ, డీఎస్‌పీ బ్లాక్‌రాక్ వంటి దిగ్గజ ఎంఎఫ్‌లున్నాయి. అయితే ఇది షెల్ కంపెనీ అని, దీన్లో ట్రేడింగ్ చేయటానికి వీల్లేదని సెబీ సోమవారం రాత్రి వెలువరించిన ఉత్తర్వుల్లో పేర్కొంది. మరి రూ.1,200 కోట్ల విలువైన షేర్లను ఈ రిటైల్ ఇన్వెస్టర్లు గానీ, మ్యూచ్‌వల్ ఫండ్లు గానీ ఏం చేస్తాయి? వచ్చేనెల మొదటి వారం వరకూ ఎదురు చూసి... ట్రేడింగ్ మొదలయ్యాక విక్రయిస్తే కొనేదెవరు? పోనీ ఇంకొన్నాళ్లు అలాగే ఉంచుకుందామంటే సెబీ ఏకంగా వీటిని తదుపరి డీలిస్ట్ కూడా చేసేస్తామని చెబుతోంది. మరి వీళ్ల ఇన్వెస్ట్‌మెంట్లన్నీ బూడిదలో పోసినట్లేనా?

జె కుమార్ ఇన్‌ఫ్రా ఒక్కటే కాదు. రూ.2వేల కోట్ల మార్కెట్ క్యాప్ ఉన్న ప్రకాశ్ ఇండస్ట్రీస్, రూ.1,000 కోట్లకుపైగా మార్కెట్ క్యాపిటల్ ఉన్న రియల్టీ సంస్థ పార్శ్వనాథ్ డెవలపర్స్, రూ.500 కోట్లపైనే మార్కెట్ క్యాప్ ఉన్న ఎస్‌క్యూఎస్ ఇండియా బీఎఫ్‌ఎస్‌ఐ లిమిటెడ్ వంటి పెద్ద కంపెనీలు చాలానే ఈ జాబితాలో ఉన్నాయి.

అనుమానాస్పద షెల్ కంపెనీలైతే?

నిజానికి షెల్ కంపెనీలంటే ఏవో నేరం చేసిన కంపెనీలు కావు. ఏ కార్యకలాపాలూ లేకుండా... కేవలం పేపర్‌కు మాత్రమే పరిమితమైన కంపెనీలు. ఇవి పేపర్‌పై కనిపిస్తాయి తప్ప ఎలాంటి కార్యకలాపాలూ ఉండవు. అయితే సెబీ తాను చర్యలు తీసుకున్న జాబితాలోని కంపెనీలను 'అనుమానాస్పద షెల్ కంపెనీలు' అని మాత్రమే పేర్కొంది. ఆదాయపన్ను శాఖ (ఐటీ), తీవ్ర నేరాల పరిశోధన విభాగం (ఎస్ఎఫ్ఐవో) వివిధ దర్యాప్తుల్లో, వివిధ సందర్భాల్లో అనుమానాలు వ్యక్తం చేయడంతో, వాటి ఆధారంగా ఈ 331 కంపెనీలను షెల్ కంపెనీలుగా అనుమానిస్తున్నామంటూ సదరు జాబితాను సెబీకి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పంపించింది. వెంటనే సెబీ వీటిలో ట్రేడింగ్‌ను నిలిపేస్తూ వీటిని జీఎస్ఎం–6 గ్రేడ్‌లోకి బదలాయిస్తున్నట్లు రాత్రికి రాత్రే ఆదేశాలిచ్చింది. మొత్తం 331 కంపెనీల్లో కనీసం 124 కంపెనీలు పన్నులు ఎగ్గొట్టాయని భావిస్తుండగా, 175 కంపెనీలు ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. షెల్ కంపెనీల జాబితాలో తమ పేర్లు కూడా ఉండడం చూసి పార్శ్వనాథ్ డెవలపర్స్, జే కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ప్రకాశ్ ఇండస్ట్రీస్ షాక్‌కు గురయ్యాయి. తమ కంపెనీలు షెల్ కంపెనీలు కావని స్పష్టం చేశాయి.

నిజానికి అనుమానాస్పదం... అంటే దానర్థం అవి నిజంగా షెల్ కంపెనీలని కాదు! అది తేల్చటానికి ఆయా కంపెనీల ఆడిటింగ్, ఫోరెన్సిక్ ఆడిటింగ్ కూడా చేస్తామని సెబీ పేర్కొంది. అవన్నీ చేసి... ఆ కంపెనీలు ఎలాంటి వ్యాపారమూ చేయకుండానే పేపర్లపై లాభాలు చూపించి ఇన్వెస్టర్లను మోసం చేస్తున్నాయని తేలితే ఎలాంటి చర్యలైనా తీసుకోవచ్చు. వాటిపై ఆడిటింగ్ జరుగుతున్నట్లు కూడా బయటకు వస్తుంది కనక... ఆయా కంపెనీలపై నమ్మకం ఉన్న ఇన్వెస్టర్లు మాత్రమే తమ పెట్టుబడులు కొనసాగిస్తారు. లేనివారు అది తేలేలోగానే ఎగ్జిట్ అవుతారు. అపుడు ఇన్వెస్టర్లకు కూడా ఎగ్జిట్ అవకాశం ఇచ్చినట్లుంటుంది. అలాంటివేవీ లేకుండా... ఆడిటింగ్ ఇంకా నిర్వహించకుండానే వీటిపై చర్యలు కూడా తీసేసుకోవటంతోనే అసలు సమస్య వచ్చిపడింది. ఈ 331 కంపెనీలకు సంబంధించి దాదాపు రూ.9,000 కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద బ్లాక్ అయిపోయింది.

కేరాఫ్ పశ్చిమబెంగాల్

127 అక్కడివే; మహారాష్ట్ర వాటా 50

సెబీ ప్రకటించిన అనుమానిత 331 షెల్ (ఉత్తుత్తి) కంపెనీల్లో అధిక శాతం పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందినవి కావడం గమనార్హం. 127 కంపెనీలు ఈ రాష్ట్రానికి చెందినవే ఉన్నాయి. దీని తర్వాత అధికంగా మహారాష్ట్ర నుంచి 50 కంపెనీలు ఉన్నాయి. గుజరాత్, ఢిల్లీలో 30 కంపెనీల చొప్పున ఉండగా, ఒడిశా, అస్సాం, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కంపెనీలు కూడా ఉండడం గమనార్హం. ఈ కంపెనీలను నిఘా చర్యల పరిధిలోకి మార్చాలన్న సెబీ ఆదేశాల మేరకు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు వాటిపై చర్యలు తీసుకున్నాయి. ఫలితం... ఈ 331 కంపెనీలు ఉన్నట్టుండి మంగళవారం ట్రేడింగ్‌కు అందుబాటులో లేకుండా పోయాయి. దీంతో సామాన్య ఇన్వెస్టర్లకు ఏమైందో అంతుబట్టలేదు. ఈ కంపెనీల స్టాక్స్‌లో ప్రతీ నెలా మొదటి సోమవారమే ట్రేడింగ్‌కు అనుమతిస్తారు.



మా పేరు చూసి షాకయ్యాం...

అనుమానిత షెల్ కంపెనీల్లో మా పేరు ఉండడం చూసి షాకయ్యాం. కనీసం ఊహల్లోనూ మాది షెల్ కంపెనీ కానేకాదు.

– పార్శ్వనాథ్ డెవలపర్స్

నిబంధనలను పాటిస్తున్నాం...

ఎక్స్ఛేంజ్‌లతో, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌తో మా కంపెనీ నిబంధనలను అనుసరిస్తున్న విధానం తప్పు పట్టని విధంగా ఉంది.

– జే కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్

ఆదేశాలు సరికాదు...

సెబీ ఆదేశాల్లో యోగ్యత లేదు. ఇలా చేసి ఉండాల్సింది కాదు. స్టాక్ మార్కెట్లో మా కంపెనీ తప్పుడు విధానాలకు పాల్పడిన సందర్భమే లేదు.

– ప్రకాశ్ ఇండస్ట్రీస్

దిగ్భ్రాంతికి గురిచేసింది...

నిఘా జాబితాలో మా కంపెనీ పేరును చేర్చడం దిగ్భ్రాంతికి గురిచేసింది. అధికారులకు కావాల్సిన అన్ని వివరాలు ఇవ్వడంతోపాటు పూర్తిగా సహకారం అందిస్తాం. ఈ అంశం త్వరగా పరిష్కారమవుతుందని ఆశిస్తున్నాం.

– ఎస్‌క్యూఎస్ ఇండియా బీఎఫ్ఎస్ఐ లిమిటెడ్

తెలుగు కంపెనీలు 13

కంపెనీ	షేరు ధర (రూ.లలో)
1. ప్రొసీడ్ ఇండియా	--
2. యంత్ర నేచురల్ రిసోర్సెస్	0.31
3. త్రినేత్ర ఇన్‌ఫ్రా వెంచర్స్	--
4. ఎల్ఎన్ ఇండస్ట్రీస్ ఇండియా	2.19
5. వెన్‌మ్యాక్స్ డ్రగ్స్, ఫార్మా	4.10
6. ఫార్మాక్స్ ఇండియా	--
7. పాల్కో	29.25
8. జీఆర్ కేబుల్స్	0.32
9. సికింద్రాబాద్ హెల్త్‌కేర్	0.92
10. ఈడీ అండ్ టెక్ ఇంటర్నేషనల్	--
11. ఫ్రాంటియర్ ఇన్ఫర్మాటిక్స్	0.48
12. సైబర్‌మేట్ ఇన్ఫోటెక్	3.20
13. ఎర్గాన్ పవర్ కార్పొరేషన్	--



ఈ నిబంధనలతో నష్టం కాదా?

నిజంగా తప్పు చేసిన కంపెనీలో, లేదా ఇన్వెస్టర్లను మోసం చేస్తున్న కంపెనీలో అయితే వాటిపై ఎవరెలాంటి చర్యలు తీసుకున్నా తప్పు కాదు. కాకపోతే ఏ కంపెనీపై చర్య తీసుకున్నా... అది అందులో షేర్లు కొనుగోలు చేసిన ఇన్వెస్టర్లపై ప్రభావం చూపించకుండా ఉండాలి. కానీ సెబీ చర్య మదుపరులపై సర్జికల్ స్ట్రయిక్‌గా మారింది. సెబీ చర్యలను పలువురు విమర్శించే పరిస్థితి ఎందుకు ఏర్పడిందో ఒకసారి చూద్దాం...

(1) నిబంధన: ఆయా కంపెనీల్లో ఇకపై ప్రతినెలా మొదటి సోమవారం మాత్రమే ట్రేడింగ్ జరుగుతుంది.

విమర్శ: సెబీ ఈ ఉత్తర్వులు వెలువరించింది ఈ నెల 7వ తేదీ రాత్రి. అంటే మొదటి సోమవారం ట్రేడింగ్ అప్పటికే ముగిసిపోయింది. ఆయా కంపెనీల్లో అప్పటికే ఇన్వెస్ట్ చేసిన వారు వైదొలగాలంటే... వచ్చేనెల మొదటి సోమవారం వరకూ వేచి చూడక తప్పదు. అప్పటివరకూ తన పెట్టుబడి ఆయా కంపెనీల్లో లాక్ అయిపోయి ఉంటుంది. ఆ లోపు ఏఏ పరిణామాలు జరుగుతాయో ఊహించటం కూడా కష్టం.

(2) నిబంధన: ట్రేడ్–టు–ట్రేడ్ విభాగంలో ఇవి ట్రేడవుతాయి. షేర్ ధర ముందురోజు ముగింపు కన్నా పెరగటానికి వీలుండదు.

విమర్శ: ట్రేడ్–టు–ట్రేడ్ విభాగమంటే... దానికి సర్క్యూట్లు ఉండవు. అంటే ఒకేరోజు ఎంతయినా పెరగవచ్చు... లేదా ఎంతయినా తగ్గొచ్చు కూడా. ఇలా టీ2టీ విభాగంలో ఉండటం ఒకందుకు మంచిదే. అందరికీ ఎగ్జిట్ అయ్యే అవకాశం వస్తుంది. కాకపోతే ఇక్కడో చిక్కుంది. షేర్ ధర ముందు రోజు ముగింపుకన్నా పెరగకూడదనే నిబంధన ఉంది. ఉదాహరణకు... ఈ జాబితాలోని షేరు సోమవారంనాడు రూ.200 దగ్గర క్లోజయిందని అనుకుందాం. వచ్చేనెల మొదటి సోమవారం దీన్లో ట్రేడింగ్ జరుగుతుంది కానీ ధర మాత్రం రూ.200 కన్నా మించటానికి వీలుండదు. అంటే పెరిగే అవకాశం ఉండదన్న మాట. మరి పెరిగే అవకాశం లేనప్పుడు దీన్నెవరు కొంటారు? స్టాక్ మార్కెట్లో కొనే వాళ్లెవరైనా లాభాల కోసమే కదా!! పెరిగే అవకాశం ఉంటుందన్న ఆశతోనే ఎవరైనా షేర్లు కొంటారు. పెరగదని తెలిస్తే ఎవరూ కొనరు కూడా. మరి ఎవరూ కొనుగోలు చేయకపోతే ఒకేరోజు రూ.200 ఉన్న షేరు ధర రూ.10, రూ.5కు పడిపోయినా కూడా ఆశ్చర్యం అక్కర్లేదు. మరి ఈ లెక్కన వీటిలో ఇప్పటి దాకా ఇన్వెస్ట్ చేసినవారు దెబ్బతిన్నట్లే కదా!. ఇదెక్కడి తీరు?

అన్ని నిబంధనలూ పాటిస్తున్నా...



సెబీ చర్యలకు సంబంధించి పలు కంపెనీలు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, సెబీకి మంగళవారం వినతిపత్రాలు సమర్పించాయి. తమవి షెల్ కంపెనీలు కాదని, అర్థవంతమైన కార్యకలాపాలు నిర్వహిస్తూ... ఎప్పటికప్పుడు ఫలితాలను స్టాక్ ఎక్స్ఛేంజీలకు పంపిస్తున్నామని, ఏ సమాచారాన్నయినా ఇన్వెస్టర్లతో పంచుకుంటున్నామని అవి పేర్కొన్నాయి. అన్ని నిబంధనలూ పాటిస్తున్నా ఈ చర్యలు తీసుకోవటం సమంజసం కాదని అవి అభిప్రాయపడ్డాయి.

331 కంపెనీల జాబితా WWW.SAKSHIBUSINESS.COM లో..

– హైదరాబాద్– బిజినెస్ బ్యూరో

సెబీ చర్యలు తీసుకున్న కంపెనీల్లో దేశీయ ప్రముఖ మ్యూచువల్ ఫండ్స్, విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టిన కంపెనీలు కూడా ఉండడం గమనార్హం. జాబితాలోని 331 కంపెనీల్లో కేవలం 162 కంపెనీల స్టాక్స్‌లో ట్రేడింగ్‌ను నెలకోసారికి పరిమితం చేశామని, మిగిలిన కంపెనీల్లోనూ త్వరలో ఇదే విధమైన చర్యలు తీసుకోనున్నట్టు సెబీ అధికారి ఒకరు తెలుపగా, దీనిపై స్పష్టత లేదు. ఇక ఆదాయపన్ను శాఖ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు ఫలితాల ఆధారంగా మరిన్ని చర్యలు కూడా ఉండనున్నట్టు తెలుస్తోంది. 37,000 షెల్ కంపెనీలు పన్ను ఎగవేతకు పాల్పడినట్టు గుర్తించామని, 3 లక్షలకుపైగా కంపెనీలపై అనుమానిత లావాదేవీలకు సంబంధించి నిఘా కొనసాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ఓ సందర్భంలో వెల్లడించారు.

క్యాపిటల్ గెయిన్స్ ప్రయోజనం పొందేందుకేనా?

ఐటీ విభాగం, సెబీ జరిపిన విచారణల్లో లిస్టెడ్ షెల్ కంపెనీలు స్టాక్ ఎక్స్ఛేంజీల మాధ్యమంగా మనీలాండరింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడుతున్నాయని పలు సందర్భాల్లో బయటపడింది. ఈ కార్యకలాపాలు నిర్వహించే వారు... డొల్ల కంపెనీల షేర్లను కొనుక్కుని, రేట్లను కృత్రిమంగా పెంచేసి.. ఏడాది తర్వాత అమ్ముకోవడం ద్వారా దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ) మినహాయింపు ప్రయోజనాలు పొందుతున్నారని వెల్లడైంది.

సేవింగ్స్‌పై వడ్డీ అరశాతం కోత: యాక్సిస్



ముంబై: ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంక్ తాజాగా పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును అరశాతం తగ్గించింది. సేవింగ్స్ అకౌంట్లో డిపాజిట్లు రూ. 50 లక్షల కన్నా తక్కువుంటే ఇకపై 3.5 శాతం వడ్డీ రేటు మాత్రమే చెల్లించనుంది. రూ. 50 లక్షలు పైబడిన మొత్తం ఉంటే మాత్రం యథాప్రకారం 4 శాతంగానే కొనసాగించనున్నట్లు బ్యాంకు వెల్లడించింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ.. రూ. 1 కోటి కన్నా తక్కువగా డిపాజిట్లున్న పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును తగ్గించిన తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్ణాటక బ్యాంకులు కూడా సేవింగ్స్ అకౌంట్లపై రేటును తగ్గించాయి.

భారతి ఇన్‌ఫ్రాలో 3.65 శాతం ఎయిర్‌టెల్ వాటా విక్రయం



న్యూఢిల్లీ: టెలికం దిగ్గజం భారతి ఎయిర్‌టెల్..తన టవర్ల కంపెనీ భారతి ఇన్‌ఫ్రాటెల్‌లో 3.65 శాతం వాటా (6.5 కోట్ల షేర్లు) విక్రయించి, రూ. 2,570 కోట్ల నిధుల్ని సమీకరించింది. భారతి ఇన్‌ఫ్రాటెల్ క్రితం రోజు ముగింపు ధరతో పోలిస్తే 4 శాతం డిస్కౌంట్‌కు...షేర్‌కు రూ. 380.6 ధరతో ఈ వాటాను బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో విక్రయించినట్లు భారతి ఎయిర్‌టెల్ తెలిపింది. తాజా లావాదేవీతో ఇన్‌ఫ్రాటెల్‌లో ఎయిర్‌టెల్ వాటా 58 శాతానికి తగ్గింది.

గోల్డ్ బాండ్ల ద్వారా రూ.6,030 కోట్లు



ముంబై: సావరిన్ గోల్డ్ బాండ్ల ద్వారా ఇప్పటి వరకూ రూ.6,030 కోట్ల విలువైన పెట్టుబడులను సమీకరించగలిగినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఒక ప్రకటనలో పేర్కొంది. జూలై 28న జారీ చేసిన సావరిన్ గోల్డ్ బాండ్లకు సంబంధించి ట్రేడింగ్ మంగళవారం నుంచి స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ప్రారంభమయిన సందర్భంలో ఆర్‌బీఐ తాజా ప్రకటన విడుదల చేసింది. 2015 నవంబర్ 5న తొలిసారిగా కేంద్రం గోల్డ్ బాండ్ స్కీమ్‌ను ఆవిష్కరించింది. ఫిజికల్ గోల్డ్‌కు డిమాండ్‌ను తగ్గించడం, ఈ మొత్తాలను పొదుపులుగా మళ్లించి ఆర్థికాభివృద్ధికి దోహదపడేలా చేయడం ఈ విధాన లక్ష్యం.

ఉపాధికి ఊతం.. బిగ్ డేటా

చిన్న వ్యాపారులకు రుణ లభ్యత కీలకం ● తద్వారా ఉద్యోగాల కల్పన, ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ● నందన్ నీలేకని



బెంగళూరు: ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధిపరమైన సమస్యలకు బిగ్ డేటానే పరిష్కారమని ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకని చెప్పారు. ఇప్పటిదాకా రుణాలు సరిగ్గా దొరకక ఇబ్బంది పడుతున్న చిన్న వ్యాపారాలకు కూడా దీంతో తోడ్పాటు లభించగలదని పరిశ్రమల సమాఖ్య సీఐఐ నిర్వహించిన సదస్సులో ఆయన వ్యాఖ్యానించారు. 'బిగ్ డేటా అనేది ఏదో అర్థం కాని సాంకేతిక పదమో, గిమ్మిక్కో కాదు. ఇది వాస్తవానికి దేశంలోని చిన్న వ్యాపార సంస్థల పెట్టుబడి ప్రక్రియకు, వృద్ధికి తోడ్పడుతోంది. ఇవి అంతిమంగా ఆర్థిక వృద్ధికి, ఉపాధి కల్పనకు దోహదపడతాయి' అని ఆయన చెప్పారు. వస్తు, సేవల పన్నుల విధానం జీఎస్‌టీ అమల్లోకి రావడంతో వ్యాపార సంస్థలకు సంబంధించిన కీలక గణాంకాలు అందుబాటులోకి వస్తున్నాయని నీలేకని తెలిపారు. 'జీఎస్‌టీ పరిధిలోని దాదాపు ఎనభై లక్షల పైగా చిన్న వ్యాపార సంస్థలకు క్రమంగా రుణాలు లభించడం మొదలవుతుంది. ఆయా వ్యాపార సంస్థలు.. రుణ సదుపాయం అందుబాటులోకి వచ్చాక మరింత వృద్ధి చెందుతాయి.. తదనుగుణంగా ఉద్యోగాల కల్పన కూడా జరుగుతుంది' అని చెప్పారు. వ్యాపారాల పనితీరుకు సంబంధించి సరైన డేటా లేకనే చిన్న వ్యాపార సంస్థలకు రుణాలు లభించడం కష్టమవుతోందని నీలేకని చెప్పారు. మరోవైపు, మొండి బాకీల అంశంపై స్పందిస్తూ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సారథ్యంలోని ఆర్‌బీఐ ఈ సమస్య పరిష్కారానికి చెప్పుకోతగ్గ ప్రయత్నమే చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఐఐఎం పరీక్ష రాయకపోవడం మంచిదైంది..

ఐఐఎం ప్రవేశ పరీక్ష రాయకపోవడం తన అదృష్టమని లేకపోతే.. తాను ఇన్ఫీ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తితో కలిసి పనిచేసే అవకాశం కోల్పోయి ఉండేవాడినని నీలేకని వ్యాఖ్యానించారు. అప్పట్లో ఆ పరీక్ష రాసి ఉండి ఉంటే ప్రస్తుతం ఏ సబ్బుల కంపెనీలోనో మరో దాన్లోనో మేనేజరుగా స్థిరపడిపోయి ఉండేవాడినని ఆయన చమత్కరించారు. 'ఐఐఎం ప్రవేశ పరీక్షను మిస్ కావడం నా అదృష్టం. అప్పట్లో నేను ఉద్యోగం వెదుకుతూ ఓ చిన్న కంపెనీకి వెళితే అక్కడ నారాయణ మూర్తి నాకు ఆఫర్ ఇచ్చారు. ఆ తర్వాత మా అనుబంధం మరింత బలపడింది.. అదే ఇన్ఫోసిస్ ఆవిర్భావానికి దారి తీసింది. ఆ తర్వాత ఏం జరిగిందో అందరికీ తెలుసు. ఒకవేళ నేను గానీ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ రాసి ఉంటే ఇన్ఫీలో భాగమయ్యే వాణ్ని కాను. అదృష్టవశాత్తూ అంతకన్నా ముందుగానే నేను ఇన్ఫోసిస్‌లో చేరాను' అని నీలేకని చెప్పారు. ఐఐటీలో విద్యాభ్యాసం, అక్కడి పరిస్థితులు తనలో ఆత్మవిశ్వాసం పెంపొందించాయని, నాయకుడిగా ఆలోచన ధోరణిని మార్చుకోవడానికి తోడ్పడ్డాయని ఆయన వివరించారు.

ఐసీఐసీఐ బ్యాంక్ ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్



ఐసీఐసీఐ బ్యాంక్ ఇన్‌స్టెంట్ క్రెడిట్ కార్డ్‌ను ఆవిష్కరించింది. ఈ తరహా సేవలను అందిస్తున్న తొలి బ్యాంక్ దేశంలో ఐసీఐసీఐయేనని ఒక ప్రకటనలో పేర్కొంది. దీనిద్వారా వినియోగదారులు ఫిజికల్ కార్డ్ కోసం ఎదురుచూడకుండా– తక్షణమే ఆన్‌లైన్ షాపింగ్‌ను ప్రారంభించవచ్చని పేర్కొంది. సేవింగ్స్ ఖాతా వినియోగదారులకు క్రెడిట్‌కార్డ్‌ను ఇన్‌స్టెంట్‌గా, పూర్తి డిజిటల్ రూపంలో, పేపర్ లెస్ విధానంలో అందిస్తున్నట్లు తెలిపింది. ఈ ఆఫర్‌ను వినియోగదారులు తక్షణమే క్రెడిట్ కార్డ్ నంబర్, ఇతర వివరాలను ఆన్‌లైన్‌లో (క్రెడిట్ కార్డ్ ఇన్ ఏ ఫ్లాష్ అనే ప్లాట్‌ఫామ్‌పై) పొందవచ్చు. క్రెడిట్ కార్డ్ పరిమితి రూ. 4 లక్షలు.

సాక్షి బిజినెస్ వెబ్‌సైట్‌లో...

- రోజుకు రూ.75తో రూ.33 లక్షల సంపద
- ఎల్ఐసీ కన్నేసిన షేర్లు ఇవే
- టైర్ల కంపెనీల షేర్లను కొనచ్చా ?
- టాటా స్టీల్‌పై టాప్ సిఫార్సులు
- బీఎస్ఈ 500 స్టాక్స్‌లో ఎఫ్ఐఐల షాపింగ్
- ఎంపిక చేసిన కొనుగోళ్లు కొనసాగించండి
- లోహ షేర్లు మిలమిల

మరిన్ని ఆసక్తికరమైన కథనాలు, స్టాక్ అప్‌డేట్స్..

WWW.SAKSHIBUSINESS.COM



నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి (వరంగల్, వ్యాపారస్తులు)	రూ.4,700 (కనిష్టం)	రూ.5,060 (గరిష్టం)
మిర్చి (వరంగల్, తేజ)	రూ.1,700(కనిష్టం)	రూ.4,800(గరిష్టం)
పసుపు (నిజామాబాద్, కొమ్ము)	రూ.3,527(కనిష్టం)	రూ.8,284(గరిష్టం)
ఉల్లి (కర్నూలు)	రూ.260 (కనిష్టం)	రూ.840 (గరిష్టం)
చక్కెర(చెన్నై)	రూ.4,050	
బియ్యం(కరీంనగర్)	రూ.3,600 (హెచ్ఎంటీ)	
కందిపప్పు(చెన్నై)	రూ.6,000	
సుబాబులు(కృష్ణా)	రూ.4,400 (టన్నుకు)	
ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)	రూ.6,781	











అమెరికా మార్కెట్లోకి టైటాన్

అమెజాన్‌తో భాగస్వామ్యం

బెంగళూరు: లైఫ్ స్టయిల్ బ్రాండ్ టైటాన్... తన ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో విక్రయించడానికి అంతర్జాతీయ ఈ-టైలింగ్ దిగ్గజం అమెజాన్‌తో జతకట్టింది. తమ గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రాం కింద టైటాన్ విస్తృత వాచీల శ్రేణిని అమెరికాలో విక్రయిస్తామని అమెజాన్ ఇండియా డైరెక్టర్ గోపాల్ పిళ్లై తెలిపారు. ఈ భాగస్వామ్యాన్ని బ్రిటన్, జర్మనీ, జపాన్‌తో పాటు ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలకు కూడా విస్తరించాలని యోచిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. టైటాన్, ఫాస్ట్‌ట్రాక్ బ్రాండ్స్ కింద ఎంపిక చేసిన 500 మోడల్స్‌తో అమెరికా మార్కెట్లో ప్రవేశించనున్నట్లు టైటాన్ కంపెనీ సీఈవో (వాచీల విభాగం) ఎస్.రవికాంత్ తెలిపారు.

టెక్నీషియన్ల కోసం 'ట్యాప్‌మీ'

విశాఖపట్నం: టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా 'ట్యాప్‌మీ' సరికొత్త కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. దేశంలో 83 శాతం మంది టెక్నీషియన్లు అవ్యవస్థీకృత రంగంలోనే పనిచేస్తుండడంపై దీనిపై దృష్టి సారించినట్లు ట్యాప్‌మీ సహ వ్యవస్థాపకుడు స్నేహాన్షు గాంధీ చెప్పారు. ''మేం వ్యాపారవేత్తలను తయారు చేయబోతున్నాం. మాతో కలసి భాగస్వాములుగా పనిచేసే టెక్నీషియన్ల కోసం చూస్తున్నాం. ఈ భాగస్వామ్యం వల్ల టెక్నీషియన్లకు కొత్త కస్టమర్లు అందుబాటులోకి వస్తారు'' అని చెప్పారు. ఇందుకోసం తాము ఓ సాఫ్ట్‌వేర్ రూపొందించామని, దాంతో మొబైల్ యాప్ నుంచే టెక్నీషియన్లకు బుకింగ్‌లను కేటాయించే వీలుంటుందన్నారు. ఇందులోనే ధరలు, ఆన్‌లైన్ రసీదులు పొందొచ్చన్నారు. ఇప్పటి వరకు హైదరాబాద్, విశాఖపట్నం, ఢిల్లీ ఎన్‌సీఆర్, పాట్నా తదితర ప్రాంతాల్లో 325 టెక్నీషియన్లు మాతో చేతులు కలిపినట్టు గాంధీ తెలిపారు.

నేటి బోర్డు మీటింగ్స్

- అరబిందో ఫార్మా
- ఎన్ఎండీసీ
- ఎన్‌హెచ్‌పీసీ
- టాటా మోటార్స్
- 3ఎం ఇండియా
- వండర్‌లా
- థామస్‌కుక్
- ఇంజినీర్స్ ఇండియా
- ఐనాక్స్ విండ్
- జిందాల్ స్టెయిన్‌లెస్

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	28,590	▲	70
బంగారం (99.5, 10గ్రా)	28,440	▲	70
వెండి (కిలో)	37,275	▲	215
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	– –		
బంగారం (22 క్యారెట్లు)	27,170	▲	60
వెండి (కిలో)	– –		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	29,060	▲	60
బంగారం (22 క్యారెట్లు)	27,170	▲	70
వెండి(కిలో)	38,345	▲	50
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	29,420	▼	30
బంగారం (22 క్యారెట్లు)	27,280	▲	50
వెండి(కిలో)	38,500		0
విశాఖపట్నం			
బంగారం (24 క్యారెట్లు)	29,600	▲	140
బంగారం (22 క్యారెట్లు)	27,200	▲	100
వెండి(కిలో)	39,200	▼	300
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	29,400		0
బంగారం (22 క్యారెట్లు)	27,400	▲	50
వెండి(కిలో)	38,700	▲	200
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	29,430	▲	80
బంగారం (22 క్యారెట్లు)	27,220	▲	70
వెండి(కిలో)	38,600	▲	300

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	49.14 (రాత్రి 11.30కు)	$49.39 (సోమవారం ముగింపు)
బ్రెంట్	52.16 (రాత్రి 11.30కు)	$52.37 (సోమవారం ముగింపు)

వడ్డీ రేట్లు

బేస్‌రేట్ రేంజ్	9.00 – 9.55
డిపాజిట్ రేట్ రేంజ్ (ఏడాది)	6.25 – 6.90
డాలర్ లిబార్ (6 నెలలు)	1.45

అంకెలు శాతాల్లో

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 9-8-2017

విశాఖ	340–00
చిత్తూరు	365–00
వరంగల్	326–00
ముంబై	371–00
చెన్నై	372–00
విజయవాడ	335–00
గోదావరి	335–00
నమక్కల్	365–00
8-8-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	324–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.95
బెంగళూరు	365–00
ఢిల్లీ	340–00
కోల్‌కతా	364–00

సెన్సెక్స్ 260 పాయింట్లు డౌన్

10,000 పాయింట్ల దిగువకు నిఫ్టీ

- అనుమానాస్పద షెల్ కంపెనీలపై సెబీ ఆదేశాల ప్రభావం

ముంబై: స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయిన 331 షెల్ కంపెనీల్లో ట్రేడింగ్‌ను నిలుపుచేసేందుకు మార్కెట్ నియంత్రణా సంస్థ సెబీ ఆదేశాలు జారీచేయడంతో మంగళవారం బీఎస్ఈ సెన్సెక్స్ 260 పాయింట్లు పతనమయ్యింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కీలక 10,000 పాయింట్లస్థాయి దిగువన ముగిసింది. అనుమానాస్పద షెల్ కంపెనీలపై చర్యలు చేపట్టాలంటూ గత రాత్రి స్టాక్ ఎక్స్ఛేంజీలను సెబీ ఆదేశించిన సంగతి తెలిసిందే. ప్రపంచ ట్రెండ్ సానుకూలంగా వుండటంతో 32,341 పాయింట్ల గరిష్టస్థాయి వద్ద సెన్సెక్స్ ప్రారంభమైనప్పటికీ, వెనువెంటనే అమ్మకాలు వెల్లువెత్తడంతో 32,000 పాయింట్లస్థాయిలోపునకు పడిపోయింది. 31,915 పాయింట్ల కనిష్టస్థాయివరకూ తగ్గిన సెన్సెక్స్, ముగింపులో కాస్త కోలుకుని 32,014 పాయింట్ల వద్ద క్లోజయ్యింది. క్రితం ముగింపుతో పోలిస్తే చివరకు 260 పాయింట్లు క్షీణించింది. నిఫ్టీ 10,083 పాయింట్ల గరిష్టస్థాయి నుంచి 9,947 పాయింట్ల కనిష్టస్థాయికి పతనమయ్యింది. చివరకు 79 పాయింట్ల నష్టంతో 9,979 పాయింట్ల వద్ద ముగిసింది.



డాక్టర్ రెడ్డీస్ భారీ క్షీణత...


కొద్దిరోజులుగా పడిపోతూ వస్తున్న ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబ్ తాజాగా మరో 5 శాతం పతనమయ్యి రూ. 2,095 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో అత్యధికంగా తగ్గిన షేరు ఇదే. ఎస్‌బీఐ ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, యాక్సిస్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, మారుతి సుజుకి, హీరో మోటో కార్ప్, సన్‌ఫార్మా, కొటక్ బ్యాంక్, లుపిన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ షేర్లు తగ్గాయి. ప్రపంచ ట్రెండ్‌కు అనుగుణంగా మెటల్ షేర్లు మాత్రం మెరుపులు మెరిపించాయి. టాటా స్టీల్, హిందాల్కో, వేదాంత, నాల్కో, సెయిల్, ఎన్ఎండీసీలు 1-4 శాతం మధ్య ర్యాలీ జరిపాయి.

స్టాక్ మార్కెట్ డేటా

టర్నోవర్ (రూ. కోట్లలో)


బీఎస్ఈ	7,319
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	28,333
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	7,25,970
ఎఫ్ఐఐ	1540
డీఐఐ	799

రూ.1.43 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి...



తాజా స్టాక్ మార్కెట్ క్షీణతతో రూ. 1.43 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద హరించుకుపోయింది. బీఎస్ఈలో లిస్టయిన కంపెనీల మార్కెట్ విలువ రూ. 1,43,635 కోట్లు తగ్గి రూ. 1,31,84,912 కోట్లకు దిగింది.

తగ్గిన జేఎస్‌పీఎల్ నష్టాలు



న్యూఢిల్లీ: అధిక ఆదాయాల దన్నుతో నవీన్ జిందాల్ గ్రూపులో భాగమైన జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ (జేఎస్‌పీఎల్) జూన్ త్రైమాసికంలో నష్టాలను గణనీయంగా తగ్గించుకుంది. రూ.420 కోట్ల నష్టాన్ని కంపెనీ ప్రకటించింది. ఇది అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.1,238 కోట్లు కావడం గమనార్హం. మొత్తం ఆదాయం గతేడాది ఇదే కాలంలో పోల్చి చూసుకుంటే 19.5 శాతం పెరుగుదలతో రూ.6,126 కోట్లకు చేరింది. పన్నుకు ముందస్తు లాభం 63 శాతం మెరుగుపడినట్టు కంపెనీ తెలిపింది. ఇక జూన్ క్వార్టర్ నాటికి నికర రుణ భారం అంతకుముందు త్రైమాసికం స్థాయిలోనే కొనసాగింది. స్టీల్ ఉత్పత్తి 1.26 మిలియన్ టన్నులుగా ఉంది. కంపెనీ సబ్సిడరీ జిందాల్ పవర్ లిమిటెడ్ పనితీరు మెరుగుపడింది.

నిధుల సమీకరణ

ఇక కంపెనీ తన రుణ భారాన్ని తగ్గించుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించింది. అధీకృత మూలధనం ప్రస్తుతమున్న రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్లకు పెంచేందుకూ బోర్డు అంగీకారం తెలిపింది.


31 శాతం పెరిగిన కావేరి సీడ్స్ లాభం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: విత్తన ఉత్పత్తి కంపెనీ కావేరి సీడ్ జూన్ త్రైమాసికం స్టాండలోన్ ఫలితాల్లో నికరలాభం క్రితంతో పోలిస్తే 31 శాతం పెరిగి రూ.202 కోట్లు నమోదు చేసింది. టర్నోవరు రూ.499 కోట్ల నుంచి రూ.595 కోట్లకు ఎగసింది. 2017-18 సంవత్సరానికి గాను రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.3 మధ్యంతర డివిడెండు చెల్లించాలన్న నిర్ణయాన్ని బోర్డు అంగీకరించింది. తెలంగాణలోని సిద్దిపేట జిల్లా బెజ్జంకి సమీపంలో రూ.15 కోట్లతో 24.25 ఎకరాల స్థలం కొనుగోలుకు ఆమోదం తెలిపింది.

ఎన్‌సీసీ లాభం 21 శాతం జంప్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: జూన్ త్రైమాసికం స్టాండలోన్ ఫలితాల్లో ఎన్‌సీసీ నికర లాభం క్రితంతో పోలిస్తే 21 శాతం పెరిగి రూ.63.4 కోట్లు నమోదు చేసింది. టర్నోవరు రూ.1,930 కోట్ల నుంచి రూ.2,034 కోట్లకు ఎగసింది. ఎబిటా రూ.171 కోట్లుగా ఉంది. త్రైమాసికంలో రూ.6051 కోట్ల ఆర్డర్లను కంపెనీ సాధించింది. ఆర్డరు బుక్ ప్రస్తుతం రూ.22,009 కోట్లకు చేరుకుంది.

30 శాతం పెరిగిన ముత్తూట్ ఫైనాన్స్ నికరలాభం



న్యూఢిల్లీ: నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ- ముత్తూట్ ఫైనాన్స్ నికర లాభం 2017 జూన్ 30వ తేదీతో ముగిసిన త్రైమాసికంలో (ఏప్రిల్-జూన్) భారీగా 30 శాతం పెరిగింది. గత ఏడాది ఇదే కాలంతో పోల్చితే లాభం రూ. 270 కోట్ల నుంచి రూ. 351 కోట్లకు చేరింది. ఇది తమ కంపెనీకి సంబంధించి రికార్డుస్థాయి నికర లాభం వృద్ధిరేటని సంస్థ చైర్మన్ ఎంజీ గార్గ్ ముత్తూట్ తెలిపారు. కాగా, మూడు నెలల్లో నికర ఆదాయం 8 శాతం పెరిగి రూ. 1,301 కోట్ల నుంచి రూ.1,399 కోట్లకు చేరింది. రుణ మంజూరీ 8 శాతం వృద్ధితో రూ. 25,860 కోట్ల నుంచి రూ. 27,852 కోట్లకు చేరింది.

11న డాలర్ ఇండస్ట్రీస్ ఫలితాలు - బీఎస్ఈలో లిస్టింగ్‌పైనా నిర్ణయం

కోల్‌కతా: 'బిగ్‌బాస్' పేరుతో లోదుస్తులను విక్రయిస్తున్న ప్రముఖ హౌజైరీ కంపెనీ డాలర్ ఇండస్ట్రీస్ జూన్ త్రైమాసికానికి సంబంధించిన ఫలితాలను ఈ నెల 11న ప్రకటించనుంది. ఈ ఏడాది ఏప్రిల్లో ఎన్ఎస్ఈలో లిస్ట్ కాగా, బీఎస్ఈలోనూ లిస్ట్ చేసే విషయమై ఈ నెల 11న జరిగే బోర్డ్ సమావేశంలో నిర్ణయం తీసుకోనుంది.

డీఎల్ఎఫ్.. 'ఫ్యూచర్స్' సిగ్నల్స్!



ఈ రోజు ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌లో (ఎఫ్అండ్ ఓ) ఏ షేర్లయితే బెటర్? ఆ 'ఫ్యూచర్ సిగ్నల్స్' 'సాక్షి' పాఠకులకు ప్రత్యేకం...

డీఎల్ఎఫ్...

కొన్ని షెల్ కంపెనీల ట్రేడింగ్ నిలిపివేతకు సెబీ ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఆ కంపెనీలతోపాటు చురుగ్గా ట్రేడింగ్ జరిగే పలు మిడ్, స్మాల్ సైజు షేర్లలో సైతం భారీ అమ్మకాలు జరిగాయి. వీటిలో రియల్టీ షేరు డీఎల్ఎఫ్ ఒకటి. ఈ షేరు 6 శాతంపైగా పతనమై రెండు నెలల కనిష్టస్థాయి రూ. 178.60 వద్ద ముగిసింది. డీఎల్ఎఫ్ ఫ్యూచర్ కాంట్రాక్టు ఓపెన్ ఇంట్రస్ట్ (ఓఐ)లో తాజాగా 29.70 లక్షల షేర్లు (6.18 శాతం) యాడ్ అయ్యాయి. దీంతో మొత్తం ఓఐ 5.10 కోట్ల షేర్లకు పెరిగింది. స్పాట్ ధరతో పోలిస్తే ఫ్యూచర్ ప్రీమియం రూ. 1.30 నుంచి రూ. 0.55కు పడిపోయింది. షేరు క్షీణిస్తూ ఓఐ పెరగడం, ప్రీమియం తగ్గడం షార్టింగ్ కార్యకలాపాల్ని సూచిస్తోంది. ఆప్షన్ విభాగంలో రూ. 185, రూ.190 స్ట్రయిక్స్ వద్ద పెద్ద ఎత్తున కాల్ రైటింగ్ జరగడంతో 14.10 లక్షలు, 21.35 లక్షల షేర్ల చొప్పున యాడ్ అయ్యాయి. ఈ స్ట్రయిక్స్ వద్ద కాల్ బిల్డప్ 15.10 లక్షలు, 32.75 లక్షలకు పెరిగింది. మరోవైపు షేరు క్షీణించినా, సమీప స్ట్రయిక్స్ రూ. 175, రూ. 170 వద్ద పుట్ రైటింగ్ కూడా అధికంగానే జరిగింది. ఈ స్ట్రయిక్స్ వద్ద 5.05 లక్షలు, 13.30 లక్షల షేర్ల చొప్పున యాడ్‌కావడంతో పుట్ బిల్డప్ 11.25 లక్షలు, 20.10 లక్షలకు పెరిగింది. రూ. 180 దిగువన షేరు ముగిసినప్పటికీ, ఈ స్ట్రయిక్ వద్ద కాల్ రైటింగ్ కంటే పుట్ రైటింగ్ ఎక్కువగా జరగడం విశేషం. ఇక్కడ 6.95 లక్షల కాల్ బిల్డప్, 12.15 లక్షల పుట్ బిల్డప్ వుంది. సమీప భవిష్యత్తులో ఈ షేరు రూ. 175పైన స్థిరపడితే రూ.185-190 శ్రేణిని చేరవచ్చని, రూ. 175 దిగువన క్రమేపీ రూ. 170 స్థాయికి దిగిరావచ్చని, రూ. 170 స్థాయిని వదులుకుంటేనే ఇది మరింతగా తగ్గవచ్చని ఈ ఆప్షన్ డేటా సూచిస్తున్నది.

→ టాటా స్టీల్ ఎఫ్ అండ్ ఓ సంకేతాలు ఎలా వున్నాయి?
ఈ వివరాలు W . లో W

జవాన్ల పిల్లల విద్యకు 'కొటక్' సహకారం



హైదరాబాద్: ప్రైవేటు రంగంలోని కొటక్ మహీంద్రా బ్యాంకు 70వ స్వాతంత్ర్యదినాన్ని పురస్కరించుకుని జవాన్ల పిల్లల విద్యకు సహకారం అందించేందుకు ముందుకు వచ్చింది. గతేడాది పెద్ద నోట్ల రద్దు తర్వాత ఆన్‌లైన్‌లోనే జీరో బ్యాలన్స్ ఖాతా తెరిచేందుకు వీలుగా 811 సర్వీసును బ్యాంకు అందుబాటులోకి తెచ్చింది. ఈ కార్యక్రమం కింద ఈ నెల 8 నుంచి సెప్టెంబర్ 15లోపు 811 ఖాతా ప్రారంభించే వారికి ప్రత్యేకంగా తయారు చేసిన డెబిట్ కార్డును అందిస్తుంది. దీనికి మొదటి ఏడాది రూ.99 మాత్రమే చార్జీ చేస్తారు. ఆ తర్వాత ఏటా రూ.299 చార్జీ ఉంటుంది. ఇప్పటికే 811 ద్వారా ఖాతా తెరిచిన వారు సైతం ఫిజికల్ డెబిట్ కార్డుకు ఈ ఆఫర్ సమయంలో దరఖాస్తు చేసుకుంటే వారికి సైతం ప్రత్యేకంగా రూపొందించిన కార్డును అందిస్తామని తెలిపింది. ఈ కార్డుల ఫీజుల ద్వారా అందే ఆదాయంలో కొంత మేరకు జవాన్ల పిల్లల విద్యకు సాయంగా అందించనున్నట్లు కొటక్ మహీంద్రా బ్యాంకు తెలిపింది.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ACC LIMITED	1812.15	1817.35
ADANI PORT	414.8	414.25
AMBUJA CEME	274.15	279.5
ASIAN PAINT	1147.35	1149.65
AXIS BANK L	499.45	505.8
BAJAJ AUTO	2911.6	2889.25
BANK OF BAR	156.55	160.05
BHARTI AIRT	417.8	417.45
BOSCH LIMIT	24189.4	24353.85
BHARAT PETR	505.05	527.7
CIPLA LTD	578.6	566.5
COAL INDIA	245.05	251.5
EICHER MOTO	32120.85	31969.85
GAIL (INDIA	386.75	381.6
HCL TECHNOL	882	886
HDFC LTD	1719.9	1725.4
HDFC BANK L	1777.9	1788.55
HERO MOTOCO	3913.4	3952.7
HINDALCO I	234.9	227.65
HINDUSTAN Uni	1191	1186.3
INDIABULLS	1195.8	1199.5
ICICI BANK	295.5	300.15
INDUSIND BA	1638.65	1650.5
BHARTI INFR	383.6	397.85
INFOSYS LIM	963.85	968.25
INDIAN OIL	413.25	431.2
ITC LTD	274.15	279.85
KOTAK MAHIN	987.7	997.9
LARSEN & TO	1171.2	1179.95
LUPIN LIMIT	974.5	985.05
MAHINDRA &	1400	1400.75
MARUTI SUZU	7755.9	7838.65
NTPC LTD	171.15	174.45
OIL AND NAT	164	165.9
POWER GRID	222.9	225.95
RELIANCE IN	1602.55	1616.35
STATE BANK	303.65	311.2
SUN PHARMAC	500.35	505.55
TATA MOTORS	430	430
TATA MOTORS	248.45	250.35
TATA POWER	78.25	80
TATA STEEL	616.45	600.05
TATA CONSUL	2503.05	2503.45
TECH MAHIND	398.25	406.35
ULTRATECH C	4056.7	4049.95
VEDANTA LIM	297.7	287.7
WIPRO LTD	287.4	287.75
YES BANK LI	1763.55	1799.85
ZEE ENTERTA	539.95	540.65

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1391.75	1405.9
ASHOK LEYLA	112.1	111.2
BAJAJ FINSE	5336.1	5433.05
BAJAJ FINAN	1779.8	1798.15
BHARAT ELEC	181.85	181.8
BHEL	134.65	138.9
BRITANNIA I	4072.35	4107.8
CADILA HEAL	530	533.05
COLGATE PAL	1066.85	1071.85
CONTAINER C	1168.55	1184.4
CUMMINS IND	936.3	946.15
DABUR INDIA	314.95	319.45
DLF LIMITED	178.6	191.35
EMAMI LIMIT	1150.25	1150.25
GLAXOSMITHK	2380	2399.8
GLENMARK PH	668.25	688.75
GODREJ CONS	946.8	967.2
GLAXOSMITHK	5541.5	5458
HAVELLS IND	485.15	494.9
HINDUSTAN Pet	436.15	458.1
HINDUSTAN Zinc	284.65	285.15
ICICI PRU L	433.65	437.4
IDEA CELLUL	91.65	93.05
INTERGLOBE	1295.5	1287.65
JSW STEEL L	230.85	229.05
LIC HOUSING	681.1	687.55
MARICO LIMI	333.95	334.25
UNITED SPIR	2548.2	2573.2
MOTHERSON S	336.65	339.55
NHPC LTD	31.25	31
NMDC LTD.	127.65	125.75
ORACLE FIN	3568.6	3595.25
OIL INDIA L	282.35	287.25
PIRAMAL ENT	2919.15	2963.5
PETRONET LN	211.35	213
POWER FIN C	135.65	136.7
P&G HYGIENE	8087.05	8099.25
PIDILITE IN	810.3	813.55
PUNJAB NATI	148.8	152.1
RURAL ELEC	179.05	181.3
STEEL AUTHO	62.95	62.4
SHREE CEMEN	17767.65	18122.85
SIEMENS LTD	1344.45	1359.55
SHRIRAM TRA	970.85	988.1
SUN TV NETW	725.6	754.6
TITAN COMPA	609.4	614.85
TORRENT PHA	1270.2	1290
UNITED BREW	820.95	823.05
UPL LIMITED	863.35	877.65

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	9.55	9.1
Alphageo	822	839.55
Alu Flouride	57.9	58.3
Amar Raja Bat	802.45	822.55
And Bank	54.2	55.7
And Cemen	9.68	9.97
And Paper	300	307.8
And Petro	26.5	26.75
Anjani Portl	224.5	224.35
Aries Agro Ltd	150.6	148.15
Aurobindo Ph	726.5	724.15
Avantel Soft	235.8	238.3
Avanti Feeds	1760.2	1803.2
AvonOrg	5.85	6.34
BN Rathi Sec	33.05	33.65
Balaji Amin	327.2	323.95
Bambino Agro	180	183.3
Bartronics	14.75	15.05
Bhagira Chem	175	177.6
Bhagya Nag	23.1	23.5
Bhagya Wood	26.5	26.6
Brilliant Sec	7.82	7.72
CIL Securi	39.7	40.95
Color Chip	52.1	54.05
Combat Drugs	11.71	11.71
Cont Coffee	280	281.85

A B C D

3M INDIA LI	13605.75	13826.4
63 MOONS TE	59.85	61.15
8K MILES SO	522.15	529.9
AARTI DRUGS	564.65	558.7
AARTI INDUS	949.2	936.4
AARVEE DEN.	57.05	57.3
ABAN OFFSHO	179.5	178.15
ABBOTT INDI	4375.5	4453.05
ACCELYA KAL	1370	1387.9
ACCORD SYNE	60	60
ACTION CONS	65.25	67.5
ADANI ENTER	137.35	140.1
ADANI TRANS	126.15	127.75
ADF FOODS L	221.55	229.85
ADITYA BIRL	94.2	99.15
ADITYA BIRL	167.25	170.3
ADLABS ENTE	61.35	59.05
ADOR WELDIN	384.15	379.8
ADVANCED EN	308.65	310.3
ADVANI HOT.	59.3	62.1
AEGIS LOGIS	187.8	186.3
AGRI-TECH (	63.55	67.25
AGRO TECH F	522	526.8
AHLUWALIA C	271	281.55
AIA ENGINEE	1464.8	1439.75
AIRAN LIMIT	152.5	143.8
AJANTA PHAR	1298.3	1338.05
AJMERA REAL	199.7	205.25
AKASH INFRA	83.7	78.35
AKSHARCHEM	771.2	792.15
AKZO NOBEL	1804.85	1810.5
ALBERT DAVI	319.45	321.75
ALEMBIC PHA	530.85	530.4
ALICON CAST	571.1	579.8
ALKALI META	64.5	65.15
ALKEM LABOR	1846.25	1875
ALKYL AMINE	391.65	391.65
ALLAHABAD B	69.85	71.85
ALLCARGO LO	168.95	171.55
ALLSEC TECH	339.5	350
ALPHAGEO (I	824.65	838.85
AMBIKA COTT	1380.5	1383.05
AMRUTAJAN H	622.5	626.7
ANANT RAJ L	57.1	60.8
ANJANI PORT	224.45	229
APAR INDUST	770.9	789.6
APCOTEX IND	396.8	405.25
APL APOLLO	1598.85	1591.75
APOLLO HOSP	1251.05	1268.05
APOLLO SIND	707.1	725
APOLLO TYRE	280.45	285.5
APTECH LIMI	213.25	215.5
ARCHIDPLY I	97.75	96.95
ARCOTECH LI	101.3	102.6
ARIHANT SUP	178.85	180.65
ARMAN FIN S	185.6	191.95
ARO GRANITE	64.8	66.25
ARROW GREEN	548.95	570
ARSHIYA LIM	68.75	68.2
ARTEM GLOBA	131.05	132.1
ARVIND LIMI	381.1	389.1
ARVIND SMAR	143.2	146.25
ASAHI INDIA	291.45	296.45
ASAHI SONGW	309.4	314.95
ASHAPURA IN	399.4	399.8
ASHAPURA MI	53.6	56.15
ASHIANA HOU	187.55	189.15
ASHOKA BUIL	181.75	187.4
ASIAN GRANI	408.85	420.1
ASIAN HOTEL	130	130.55
ASIAN HOTEL	166	168
ASIAN HOTEL	272.45	288
ASTEC LIFES	561.55	572.65
ASTRA MICRO	129.45	131.15
ASTRAL POLY	654.15	641.3
ASTRAZENECA	895.95	914.25
ATLANTA LIM	96.3	100.5
ATUL AUTO L	430.25	433.4
ATUL LTD	2086.1	2091.05
AU SMALL FI	568.35	551.4
AURIONPRO S	126.1	125.15
AUTOLINE IN	79.9	88.55
AUTOLITE (I	63.75	70.75
AUTOMOTIVE	73.2	76.1
AUTOMOTIVE	760.35	773.2
AVANTI FEED	1763.55	1801.3
AVENUE SUPE	902.3	923.8
AXISCADES E	143.7	146.1
AYM SYNTEX	70.3	72.75
BAJAJ CORP	400.7	407.85
BAJAJ ELECT	329.85	331.95
BAJAJ HOLDI	2540.2	2562.3
BAL PHARMA	101.15	103.05
BALAJI TELE	159.6	164.15
BALKRISHNA	81.35	83.5
BALKRISHNA	1617.55	1650.15
BALMER LAWR	248.3	251.5
BALRAMPUR C	170.1	178.95
BANARAS BEA	57.25	57.05
BANCO PRODU	224.9	226.7
BANK OF IND	152.55	158.05
BANNARI AM	302.1	304.95
BANNARI AMM	2036.6	2079.45
BANSAL MULT	52.5	50
BANSWARA SY	148.5	155.6

PAGE INDUST	16244.15	16426.4
PALRED TECH	98.65	104.45
PANACEA BIO	145.1	141.25
PANACHE DIG	107.5	96.85
PANAMA PETR	190.8	192.4
PARAG MILK	248.25	250.8
PATEL ENGIN	78.8	81.35
PATEL INT.	82	83.7
PC JEWELLER	291.35	270.8
PDS MULTINA	245.95	247
PEARL GLOBA	157.15	160.5
PENNAR ENG	116.8	121.55

SANOFI INDI	4217.85	4348.7
SARDA ENERG	343.75	343.55
SAREGAMA IN	379.1	411.4
SASKEN TECH	475.85	489.5
SATIN CREDI	291.4	293.5
SAVITA OIL	1160.95	1158.2
SCHAEFFLER	4357	4344.2
SCHNEIDER E	126.6	128.8
SEAMEC LIMI	174.85	182.4
SELAN EXPLO	163.85	159.25
SEQUENT SCI	119.7	121.75
SESHASAYEE	699.15	710.55
SHAKTI PUMP	502.35	497.25

THE BYKE HO	197.05	199
THE GE SHPG	387.7	385.2
THE GROB TE	309.5	302.05
THE HI-TECH	350.75	359.6
THE INDIA C	193.2	200.05
THE INDIAN	129.95	129.05
THE MANDHAN	157.6	164
THE P K TEA	145	145.95
THE PHOENIX	511.6	498.85
THE RAMCO C	687.3	692
THE RUBY MI	326.55	345.55
THE STATE T	165.15	167.65
THE TINPLAT	140.6	142.3

BASF INDIA	1432.45	1462.35
BATA INDIA	634.25	641.3
BAYER CROPS	4446.75	4485.4
BEARDSELL L	54.7	54.95
BEML LIMITE	1697.75	1718.05
BERGER PAIN	253.1	248.95
BF INVESTME	169	173.8
BF UTILITIE	360.35	370.2
BGR ENERGY	140.45	142.95
BHAGERIA IN	255.5	263.45
BHANSALI EN	77.5	79.45
BHARAT BIJL	1275.55	1280.6

DHUNSERI IN	385.95	399.4
DHUNSERI PE	83.25	81.15
DHUNSERI TE	290.35	291.25
DIC INDIA L	526	527.45
DILIP BUILD	579.2	539.05
DISH TV IND	76.45	76.8
DOLLAR INDU	2190.05	2177.2
DOLPHIN OFF	88.55	89.35
DONEAR IND.	63.95	63.7
DR. LAL PAT	826.05	831.65
DWARIKESH S	674.65	749.6
DYNAMATIC T	2337.4	2377.05

GUJ IND POW	131	132.85
GUJ NAR VAL	279.2	288.85
GUJ STATE F	125.15	126.4
GUJ. APOLLO	180.55	183.45
GUJARAT ALK	400.15	399.7
GUJARAT AMB	110.75	107.15
GUJARAT FLU	781.15	813.35
GUJARAT GAS	774.15	758.2
GUJARAT MIN	138.95	139.85
GUJARAT PIP	140.85	142.1
GUJARAT STA	185.25	187.35
GULF OIL LU	804.4	810.55

JAYSHREE TE	101.25	102.3
JBF INDUSTR	175.3	201.5
JBM AUTO LI	344.8	360.25
JET AIRWAYS	630.2	633.9
JET FREIGHT	104	99.4
JET KNITWEA	67	70
JHS SVEND.	70.25	70.8
JIND POL IN	61.1	63.85
JINDAL DRIL	163.05	163.95
JINDAL PHOT	69.2	71.3
JINDAL POLY	406.35	411.4
JINDAL SAW	93.1	96.2

MAHINDRA CI	243.35	250.7
MAHINDRA HO	378.9	382.7
MAHINDRA LI	422.15	429.15
MAITHAN ALL	470.55	478.1
MAJESCO LIM	362.6	363.3
MAN INDUSTR	86.2	89.15
MAN INFRA L	65.15	66.9
MANAKSIA LT	78.05	78.65
MANAPPURAM	104.35	106.3
MANG.CHEM.F	67.85	68.7
MANGALAM CE	375.55	377.7
MANGALAM DR	155.35	155.55

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు


మంగళవారం ఉదయం ఆలయంలోకి వెళుతున్న సర్వదర్శనం భక్తులు

సాక్షి, తిరుమల: చంద్రగ్రహణం అనంతరం తిరుమల శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. సోమవారం రాత్రి 10.52 నుంచి మంగళవారం వేకువజాము 12.48 గంటల మధ్య చంద్రగ్రహణం ముగిసింది. వేకువజామున 2 గంటలకు ఆలయ మహాద్వారం, వెండివాకిలి, బంగారు వాకిళ్లు తెరిచారు. శుద్ధి, సంప్రోక్షణ, పుణ్యాహవచనం, ఇతర వైదిక కార్యక్రమాలు ముగించారు. ఆ తర్వాత వరుసగా సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాద పద్మారాధన సేవలు నిర్వహించారు. అలాగే ఉదయం 7 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. మరోవైపు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్య అన్నప్రసాద కేంద్రంలో కూడా శుద్ధి, అల్పాహారం, ఇతర అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యకమాన్ని తిరుమల జేఈవో కేఎస్ శ్రీనివాసరాజు పర్యవేక్షించారు. తిరుచానూరు అమ్మవారి ఆలయంతోపాటు తిరుపతిలోని టీటీడీ అనుబంధ ఆలయాల్లోనూ వైదిక శుద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.

నేటినుంచి రాష్ట్రస్థాయి బాలల నాటికల పోటీలు

సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట వ్యక్తి పురస్కారాల ప్రదానం

తెనాలి: గుంటూరు జిల్లా తెనాలిలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న సూపర్‌స్టార్ కృష్ణ చిల్డ్రన్ ఆర్ట్స్ అకాడమీ ఏడో రాష్ట్రస్థాయి బాలల నాటికల పోటీలు బుధవారం ప్రారంభం కానున్నాయి. 9, 10, 11 తేదీల్లో ఈ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రఖ్య చిల్డ్రన్ ఆర్ట్స్ థియేటర్ నిర్వహణలో స్థానిక తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ప్రారంభ సభలో తెనాలికి చెందిన ప్రముఖ సినీ, టీవీ, రంగస్థల నటుడు గోపరాజు రమణ, ప్రముఖ సాహితీవేత్త రావినూతల శ్రీరామమూర్తికి సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట వ్యక్తి పురస్కారాలను అందజేస్తారు. 10న రెడ్‌క్రాస్, తెనాలి కార్యదర్శి ముమ్మనేని భానుమతి, రంగస్థల నటీమణి బి.లక్ష్మీజ్యోతికి, 'కృష్ణశ్రీ' బాలపురస్కారాన్ని కూచిపూడి నర్తకి వై.రీతికకు, 11న అంతర్జాతీయ కళాకారుడు ఆరాధ్యుల కోటేశ్వరరావు, అంతర్జాతీయ వెయిట్‌లిఫ్టర్ ఘట్టమనేని సాయిరేవతికి పురస్కారాలు అందజేయనున్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆరాధ్యుల కన్న, కార్యదర్శి అద్దేపల్లి లక్ష్మణ్‌శాస్త్రి వీటిని పర్యవేక్షించనున్నారు.

రద్దయిన నోట్ల మార్పిడి ముఠా అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

రాజమహేంద్రవరం క్రైం: కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన రూ.500, రూ.1000 నోట్లు మార్పిడి చేసే ముఠాను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం పోలీస్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ జిల్లా ఎస్పీ బి.రాజకుమారి వివరాలు వెల్లడించారు. లాలా చెరువులోని హౌసింగ్ బోర్డు కాలనీలో సత్యసాయి అపార్ట్‌మెంట్ రాయుడు నాగకుమార్‌కు చెందిన ఫ్లాట్ నెంబర్ 203లో రద్దు చేసిన పాత నోట్లు దాచిపెట్టారన్న సమాచారంతో దాడి చేసినట్లు తెలిపారు. నోట్లు దాచి ఉంచిన పది మంది నిందితులను అరెస్ట్ చేశామన్నారు. వారి నుంచి రూ.1కోటి 16 లక్షల 35 వేలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రద్దయిన నోట్లను కమిషన్ పద్ధతిలో మార్పిడి చేయడానికి ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకున్నామని వివరించారు. నిందితుల వద్ద నుంచి పాతనోట్లతో పాటు రూ 55,000 కొత్తనోట్లు, ఒక కారు, 10 సెల్‌ఫోన్లు, 5 బైక్‌లు కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అరెస్టయిన నిందితుల్లో రాజమహేంద్రవరానికి చెందిన రాయుడు నాగ కుమార్, సోమి జగదీష్, గుడ్ల తారక ప్రసన్న కుమార్, వెంకట సత్య నారాయణ, వాండ్రాసి వీర యామగిరి చిరంజీవి, గొలకోటి నాగేశ్వరరావు, అలి యాస్ కోటి బాబు, తొరం శ్రీనివాస్, కోరుకొండ మండలం నిడిగట్లకు చెందిన మేడిశెట్టి శివరామ్, పశ్చిమగోదావరి జిల్లా ఉండ్రాజవరానికి చెందిన కడలి వీర వెంకట శ్రీరామ చంద్రమూర్తి, కొవ్వూరు అచ్చియమ్మ కాలనీకి చెందిన ముసునూరి తేజో లక్ష్మి నారాయణ ప్రసాద్ ఉన్నారు. సీజ్ చేసిన నోట్ల విషయాన్ని ఆదాయపు పన్ను శాఖ అధికారులకు సమాచారం అందించామని తెలిపారు.

ఎన్ఆర్ఐల ద్వారా మార్పిడి చేసేందుకు యత్నాలు...

రద్దు చేసిన రూ.500, రూ.1000 నోట్లను మార్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఐలకు ఈ నెల 17వ తేదీ వరకూ గడువు ఇచ్చింది. దీన్ని ఆసరాగా చేసుకున్న ముఠాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో నోట్లు మార్పిడికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. రూ.1 లక్ష పాత నోట్లుకు కేవలం రూ.10 వేలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిస్తోంది.

మద్యం మత్తులో 'నారాయణ' డ్రైవర్..
గాల్లో చిన్నారుల ప్రాణాలు

- నారాయణ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్వాకం
- పూటుగా మద్యం తాగి స్కూల్ బస్సు నడిపిన వైనం
- మీడియా ద్వారా సమాచారం అందుకుని అప్రమత్తమయిన పోలీసులు
- డ్రైవర్ అరెస్ట్, కోర్టులో హాజరు
- నెల రోజులు జైలు, రూ.2 వేలు జరిమానా విధించిన కోర్టు

బాపట్ల టౌన్

బాపట్ల పట్టణం.. మంగళవారం, ఉదయం ఏడు గంటల సమయం.. అప్పటికే అధికార పార్టీ నేతకు చెందిన రమ్య వైన్స్ తెరుచుకునే ఉంది. అంతలోనే మంత్రి నారాయణ విద్యాసంస్థలకు చెందిన ఏపీ07 7సీ 2240 నంబర్ గల బస్సు వైన్ షాపు ఎదుట ఆగింది. బస్ డ్రైవర్ వైన్ షాపులోకి వెళ్లి మద్యం తాగొచ్చి 20 మంది పిల్లలను బస్సులో ఎక్కించుకుని నారాయణ స్కూల్‌కు బయలుదేరాడు.. అయితే డ్రైవర్ మద్యం తాగడం గమనించిన మీడియా పోలీసులకు సమాచారం ఇవ్వడం.. వారొచ్చి డ్రైవర్‌ను అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపర్చడం చకచకా జరిగిపోయాయి.

పూటుగా తాగాడు..

గుంటూరు జిల్లా బాపట్ల పట్టణంలోని నారాయణ విద్యాసంస్థలకు చెందిన బస్సు డ్రైవర్ నరాలశెట్టి సురేంద్రనాథ్ మంగళవారం తెల్లవారుజామున ఏడు గంటల సమయంలో స్థానిక రమ్య వైన్స్‌లో పూటుగా మద్యం తాగాడు. బయటకు వచ్చి బస్సులో 20 మంది విద్యార్థులను ఎక్కించుకుని స్కూల్‌కు బయలుదేరాడు. అయితే మద్యం షాపులోంచి వస్తున్న సమయంలో డ్రైవర్‌ను గమనించిన మీడియా వీడియోతీసి దానిని గుంటూరు రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకటప్పలనాయుడుకు వాట్సాప్ ద్వారా పంపింది. స్పందించిన ఎస్పీ డ్రైవర్‌ను అరెస్ట్‌చేయాలంటూ ఓఎస్‌డీ సుధాకర్ నేతృత్వంలో బాపట్ల పోలీసులను ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన బాపట్ల పట్టణ ఎస్ఐ కె.శ్రీనివాసరెడ్డి తన సిబ్బందితో స్కూల్ బస్సును వెంబడించారు. పోలీసుల రాకను పసిగట్టిన డ్రైవర్ బస్సును పాఠశాల వద్ద ఆపి పారిపోయే ప్రయత్నం చేశాడు. వెంటనే పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు.


డ్రైవర్‌ను పరీక్షిస్తున్న ఎస్ఐ కె.శ్రీనివాసరెడ్డి
నారాయణ విద్యాసంస్థల వద్ద నిలుపుదల చేసిన స్కూల్ బస్సు

నిర్ఘాంతపోయిన పోలీసులు

స్కూల్ బస్సు డ్రైవర్‌ను పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా 206 మిల్లీ గ్రాములుగా చూపించింది. మామూలుగా 30 మిల్లీ గ్రాములు ఉంటేనే మత్తులో ఉన్నట్లు నిర్ధారించి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదుచేస్తారు. అలాంటిది ఏకంగా 206 మిల్లీ గ్రాములు చూపడంతో పోలీసులు నిర్ఘాంతపోయారు. ఇంతలా మద్యం తాగి స్కూల్ బస్సు నడపడమంటే పిల్లల ప్రాణాలతో చెలగాటమాడటమేనని ఆందోళన వ్యక్తంచేశారు. వెంటనే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరిచారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.రవి.. డ్రైవర్ సురేంద్రనాథ్‌కు నెల రోజులు జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధించారు. జరిమానా కట్టకపోతే మరో నెల జైలు శిక్ష అనుభవించాలంటూ తీర్పుచెప్పారు.రాష్ట్ర మంత్రి నారాయణకు చెందిన స్కూల్ డ్రైవర్ ఇలా మద్యంతాగి స్కూల్ బస్సు నడపడంపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. అధికార పార్టీకే చెందిన వైన్స్ తెల్లవారు జామున ఐదు గంటలకే తెరుస్తున్నా ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వాట్సాప్ సమాచారంతో స్పందించిన పోలీసులను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

నిప్పు అయితే ఆ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు

- సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సవాల్
- కాకినాడ, నంద్యాల ఎన్నికల్లో టీడీపీకి గుణపాఠం తప్పదు



సాక్షి, రాజమహేంద్రవరం: తాను నిప్పు అని తనకు తానే గొప్పలు చెప్పుకునే సీఎం చంద్రబాబు దమ్ముంటే టీడీపీలోకి ఫిరాయించిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని చిత్తూరు జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం ఆయన తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ నుంచి తమ పార్టీలో చేరిన శిల్పా చక్రపాణిరెడ్డి ఆ పార్టీ ద్వారా దక్కిన ఎమ్మెల్సీ పదవీకాలం 5 ఏళ్ల 9 నెలలు ఉన్నా తృణప్రాయంగా వదిలేశారని గుర్తు చేశారు. భారతదేశానికి రాజకీయ పాఠాలు చెప్పానని గొప్పలు చెప్పుకునే చంద్రబాబుకు వేరే పార్టీ (వైఎస్సార్‌సీపీ) గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలను రాజీనామా చేయకుండా తన పార్టీలోకి చేర్చుకోవడం తప్పు అని తెలియదా అని ప్రశ్నించారు. రాజ్యాంగంపై గౌరవం, ప్రజలపై నమ్మకం ఉంటే ఆ ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు తనపై తనకు, ప్రజలపై నమ్మకం లేకనే ఎన్నికలకు రావడంలేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జరుగుతున్న నంద్యాల శాసనసభ, కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలు రెండింటినీ కూడా చంద్రబాబు తీసుకురాలేదని గుర్తు చేశారు. కాకినాడలో మాజీ కార్పొరేటర్లు, నేతలు వైఎస్సార్‌సీపీలోకి చేరడమే తమ పార్టీ విజయానికి సంకేతాలని పేర్కొన్నారు. ఈ ఎన్నికలతోనే చంద్రబాబు ప్రభుత్వం పతనం ప్రారంభం కాబోతోందని జోస్యం చెప్పారు. పుష్కరాల్లో షార్ట్‌ఫిల్మ్ తీయడానికి 29 మందిని చంపిన వ్యక్తి చంద్రబాబు కాదని ఆ బాధిత కుటుంబాల చేత చెప్పించగలరా? పుష్కర మృతుల కుటుంబాలు, రాష్ట్ర ప్రజల మనోవేదననే తమ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత జగన్ తన మాటల ద్వారా తెలియజేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, జిల్లా అధికార ప్రతినిధి మేడపాటి షర్మిలారెడ్డి, రాజమహేంద్రవరం సిటీ, రూరల్ కో ఆర్డినేటర్లు రౌతు సూర్యప్రకాశరావు, ఆకుల వీర్రాజు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గుర్రం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారార్భాటానికే ఆదివాసీ దినోత్సవం

ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మండిపాటు

పాడేరు: విశాఖ ఏజెన్సీ అరకులో ప్రభుత్వం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తుండటం, దానికి సీఎం హాజరు కానుండటం అధికార తెలుగుదేశం పార్టీ ప్రచార ఆర్భాటానికేనని పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి విమర్శించారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక ఆదివాసీల సంక్షేమం పట్ల తీవ్ర వివక్ష ఏర్పడిందని, సరైన గుర్తింపు లేదని మండిపడ్డారు. ప్రస్తుతం గిరిజనుల భాగస్వామ్యం లేకుండా లక్షలాది రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించి ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించడం వల్ల ఒరిగిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆదివాసీల పట్ల సవతి ప్రేమ చూపిస్తున్నారని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఇంతవరకు గిరిజన మంత్రి లేరని, గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేయలేదన్నారు. ఆదివాసీల పట్ల చంద్రబాబు వివక్ష చూపుతున్నారనేందుకు ఇదే నిదర్శనమని దుయ్యబట్టారు.

మిరప రైతులకు నీటి కష్టాలు


మిరప పంటను కాపాడుకునేందుకు మొక్కలకు నీళ్లు పోస్తున్న రైతు మద్దిలేటి కుటుంబసభ్యులు

కోటి ఆశలతో సాగు చేస్తున్న మిరప పంట కళ్ల ఎదుటే ఎండిపోతోంది. బోర్లు, బావుల నుంచి బిందెల ద్వారా నీరు తెచ్చి పంటను కాపాడేందుకు రైతులు పయత్నిస్తున్నారు. కర్నూలు జిల్లా జూపాడుబంగ్లా మండలం భాస్కరాపురం గ్రామానికి చెందిన 40 మంది రైతులు వారం క్రితం కురిసిన ఓ మోస్తరు వర్షానికి 60 ఎకరాల్లో మిరప మొక్కలు నాటారు. ఆ తర్వాత వర్షాలు కురవకపోవడంతో అవి ఎండిపోతున్నాయి. మిరప మొక్కలను బతికించుకోవటానికి రైతులు తమ కుటుంబసభ్యులతో కలసి ఇలా బిందెలతో నీళ్లపోస్తున్నారు. కాగా, మిరప పంటపై రూ.50 వేలు పెట్టబడిపెట్టామని, అవి ఎండిపోతే రూ.30 లక్షల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– జూపాడుబంగ్లా

ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు పెనుకొండలో హాల్ట్

రైల్వేస్టేషన్ (విజయవాడ)

బెంగళూరుసిటీ– భువనేశ్వర్–బెంగళూరు సిటీ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురం జిల్లా పెనుకొండలో 2 నిముషాల హాల్ట్‌ను కల్పిస్తున్నట్లు విజయవాడ డివిజన్ ఇన్‌చార్జ్ పీఆర్వో జేవీఆర్కే రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆరు నెలలుగా ప్రయోగాత్మకంగా పెనుకొండలో హాల్ట్‌ను కల్పించామని ఆ గడువు నేటితో ముగియడంతో హాల్ట్ కొనసాగించమని రైల్వే ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయని దీంతో హాల్ట్‌ను కొనసాగిస్తున్నట్లు పీఆర్వో తెలిపారు.

ప్రత్యేకరైళ్లకు అదనపు బోగీలు

ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా పలు ప్రత్యేక రైళ్లకు అదనపు స్లీపర్ బోగీలు ఏర్పాటు చేస్తున్నట్లు రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అదనపు బోగీలు ఏర్పాటు చేస్తున్న రైళ్లు	తేదీ	పెరగనున్న స్లీపర్ బోగీలు
సికింద్రాబాద్–కాకినాడ టౌన్(07075)	ఆగస్టు 11	2
కాకినాడ టౌన్–సికింద్రాబాద్(07076)	ఆగస్టు 12	2
కాచిగూడ–కాకినాడ పోర్ట్(07425)	ఆగస్టు 11–సెప్టెంబర్ 22	1
కాకినాడ పోర్టు–కాచిగూడ(07426)	ఆగస్టు 12–సెప్టెంబర్ 23	1
కాచిగూడ–కృష్ణరాజపురం(07603)	ఆగస్టు 13–సెప్టెంబర్ 24	1
కృష్ణరాజపురం–కాచిగూడ(07604)	ఆగస్టు 14–సెప్టెంబర్ 25	1

తాగుడుకి డబ్బు ఇవ్వలేదని తల్లిని చంపాడు

విశాఖ జిల్లా అచ్యుతాపురంలో దారుణం

కశింకోట (అనకాపల్లి): తాగుడుపై ఉన్న మమకారం తల్లిపై లేకపోయింది.. మద్యం తాగేందుకు డబ్బు ఇవ్వలేదని ఆగ్రహించిన ఓ కొడుకు వృద్ధురాలైన కన్నతల్లిని కత్తితో పీక కోసి హతమార్చాడు. సభ్య సమాజాన్ని నివ్వెరపరిచిన ఈ ఘటన విశాఖ జిల్లా కశింకోట మండలం అచ్యుతాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన అప్పికొండ రాజులమ్మ (75)కు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రెండో కుమారుడు సత్యనారాయణ (50) అచ్యుతాపురంలోనే వేరే ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాడు. మద్యానికి బానిసైన అతను డబ్బుల కోసం తరచూ తల్లిని వేధించేవాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 6న రాజులమ్మ వితంతు పింఛన్ సొమ్ము రూ.వెయ్యి తెచ్చుకుంది. ఈ విషయం తెలిసిన సత్యనారాయణ ఆ సొమ్ము ఇవ్వాలని పట్టుపట్టాడు. అందుకు ఆమె నిరాకరించింది. ఈ నేపథ్యంలో రాజులమ్మ మంగళవారం మధ్యాహ్నం ఇంటి బయట వంట చేసుకుంటుండగా సత్యనారాయణ వెనకవైపు నుంచి వచ్చి కత్తితో పీక కోసి హత్య చేశాడు. రక్తపు మడుగులో తల్లి గిలగిలలాడుతున్నా లెక్క చేయకుండా ఆమె నడుం వద్ద ఉన్న నగదుతో కూడిన చిక్కం (సంచి)ని లాక్కొని పరారయ్యాడు. నిందితునికి భార్య, పిల్లలు ఉన్నప్పటికీ అతని వేధింపులు భరించలేక వారు విడిగా ఉంటున్నారు. కాగా, రాజులమ్మ భర్త 35 ఏళ్ల క్రితమే మృతి చెందాడు. విశ్రాంత రైల్వే ఉద్యోగి అయిన ఆమె పెద్ద కుమారుడు జోగినాయుడు అనకాపల్లి వద్ద కొత్తూరులో నివాసం ఉంటున్నాడు. అతనే తల్లి బాగోగులు చూసుకునే వాడు. జోగినాయుడు ఫిర్యాదుమేరకు కశింకోట పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

74 రోజుల పాటు పర్యాటక ఉత్సవాల సందడి

సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా 74 రోజులపాటు పర్యాటక ఉత్సవాలు నిర్వహించేందుకు వీలుగా ప్రభుత్వం ఒక క్యాలెండర్‌ను విడుదలచేసింది. ఉత్సవాల నిర్వహణకోసం పర్యాటక, సాంస్కృతికశాఖ నుంచి రూ.65 కోట్లు విడుదల చేస్తూ ఆ శాఖ కార్యదర్శి ముఖేష్కుమార్ మీనా మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. సాగర తీరం విశాఖపట్నం మొదలు, రాజధాని ప్రాంతం అమరావతి, గోదావరి సవ్వడిచేసే రాజమహేంద్రవరం, తిరుపతి, అనంతపురం తదితర ప్రాంతాల్లో పర్యాటక ఉత్సవాల నిర్వహణ ద్వారా పెద్ద ఎత్తున సందడి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

దత్తత గ్రామానికీ సీఎం ఉత్తుత్తి హామీలు

- పెదలబుడు పంచాయతీపై ముఖ్యమంత్రి చిన్నచూపు
- ఆచరణకు నోచుకోని చంద్రబాబు హామీలు
- నేడు గవర్నర్‌తో కలిసి అరకు రాక
- రద్దయిన పెదలబుడు పర్యటన

సాక్షి, విశాఖపట్నం

తమ పంచాయతీని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి దత్తత తీసుకుంటున్నారని తెలియగానే ఆ మారుమూల ఏజెన్సీవాసులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. పంచాయతీ రూపురేఖలు మారిపోతాయని.. తమ బతుకుల్లో వెలుగులు వస్తాయని సంబరపడ్డారు. కానీ రెండున్నరేళ్లు గడుస్తున్నా నేటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగానే ఉంది.

దత్తత గ్రామానికి పైసా కూడా విదల్చని సీఎం

విశాఖ ఏజెన్సీలోని పెదలబడు పంచాయతీని 2014లో సీఎం చంద్రబాబు దత్తత తీసుకున్నారు. 22 గ్రామాలు, 11,280 మంది జనాభాతో మేజర్ పంచాయతీల్లో ఇది ఒకటి. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన అరకులోయ ఈ పంచాయతీలో పరిధిలోనిదే. బాక్సైట్ ఉద్యమ నేపథ్యంలో ఏడాదిన్నర పాటు దత్తత పంచాయతీలో అడుగుపెట్టలేకపోయిన సీఎం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గతేడాది ఆగస్టు 9న అరుకులో పర్యటించినప్పుడు దత్తత గ్రామమైన పెదలబుడు వెళ్లారు. మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దుతానంటూ ఈ సందర్భంగా సీఎం ఇచ్చిన హామీలు నీటిమూటలుగానే మిగిలిపోయాయి. తలపెట్టిన పనుల్లో ఏ ఒక్కటీ కార్యరూపం దాల్చలేదు. వరుసగా రెండోసారి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు గవర్నర్ ఈఎల్ఎన్ నరసింహన్‌తో కలిసి సీఎం బుధవారం అరుకులో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పెదలబుడులో కూడా పర్యటించాలని తొలుత షెడ్యూల్ ఖరారైనప్పటికీ ఏడాదైనా ఇచ్చిన హామీలు పట్టాలెక్కక పోవడంతో ఎక్కడ వ్యతిరేకత వస్తుందోననే ఆందోళనతో గ్రామ పర్యటనను సీఎం రద్దు చేసుకున్నారు.


అధ్వానంగా ఉన్న పెదలబుడు పంచాయతీ అరకు జీసీసీ గోడౌన్ రహదారి

ఆచరణకు నోచని సీఎం హామీలు

పంచాయతీలో రక్షితనీరందని 13 గ్రామాల్లో కుళాయిల ద్వారా ఇంటింటికీ తాగునీరు సరఫరా చేస్తామని, ఇందుకోసం రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నట్టు సీఎం హామీ ఇచ్చారు. ఇప్పటికి కనీసం ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు కూడా ప్రారంభం కాని పరిస్థితి.

- ప్రతి గ్రామంలో మూడు నెలల్లోనే సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని, ఇందుకోసం రూ.9.5 కోట్లు మంజూరు చేస్తున్నట్టుగా హామీ ఇచ్చారు. వీటితో పాటు వివిధ శాఖల నిధులు కలిపి రూ.14 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు ఉత్తర్వులిచ్చి ఏడాదైనా సీసీ రోడ్లు కాదు కదా.. కనీసం డ్రైనేజీ సౌకర్యం కూడా పూర్తిస్థాయిలో కల్పించనేలేదు.
- అధ్వానంగా ఉన్న పిట్టమామిడి వలస, గరడగుడ, గంజాయిగుడ, కాగువలస గ్రామాల్లో సైతం అంతర్గత రహదారుల నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు.
- పంచాయతీలో 450 మందికి సొంత ఇళ్లు లేవు. వీరందరికీ పక్కా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఇప్పటివరకు 25 ఇళ్ల నిర్మాణం మాత్రమే పూర్తిచేశారు. 392 ఇళ్లు వివిధ దశల్లో ఉండగా, 33 ఇళ్ల నిర్మాణం అసలు ప్రారంభమే కాలేదు.
- గతేడాది నవంబర్‌లోగానే ఫైబర్ గ్రిడ్ ద్వారా ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ కనెక్షన్ ఇస్తా.. రెండు ఫోన్ కనెక్షన్లతో పాటు వందకు పైగా టీవీ చానల్స్ ఉచితంగా చూసే సౌకర్యం కల్పిస్తా.. ఫైబర్ గ్రిడ్ ఏర్పాటు చేసిన తొలి పంచాయతీ మీదేనంటు గొప్పలు చెప్పారు. కానీ కనీసం సర్వే కూడా జరగలేదు.
- పంచాయతీ పరిధిలో ప్రతి డ్వాక్రా మహిళకు రూ.లక్ష చొప్పున రుణాలు ఇస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు.
- పెదలబుడు వారపు సంతలో సౌకర్యాల కల్పనకు రూ.60 లక్షలతో శంకుస్థాపనచేసి వదిలేశారు.
- ప్రతి గ్రామంలోనూ ఎల్ఈడీ వీధి దీపాలు, ప్రతి ఇంటికీ ఎల్ఈడీ దీపాలు పంపిణీ చేస్తామన్నారు. అరుకులోయలో మినహా మిగిలిన గ్రామాల్లో నేటికీ ఆ హామీ అమలుకాలేదు.
- అరుకువేలీ–పెదలబుడు మధ్య పెద్దగెడ్డపై వంతెన నిర్మిస్తామన్న ఇచ్చిన హామీ కూడా ఆచరణకు నోచుకోలేదు.
- అరుకులోయలో బీఈడీ, ఇంజినీరింగ్, నర్సింగ్, డీఎడ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్న హామీ కూడా ఆచరణకు దూరంగానే ఉంది.
- గిరిజనుల సంప్రదాయ కళ థింసా నృత్యాన్ని కూచిపూడి నాట్యం తరహాలో ప్రమోట్‌చేస్తానని చెప్పి తర్వాత ఆ ఊసే మరిచారు.

మెడ్‌టెక్ అక్రమాల్లో ఆ నలుగురే కీలకం



మెడ్‌టెక్ పార్క్ ముఖద్వారం

- జుడిష్‌రాజ్‌కు బెయిలు రాకూడదని ‘పెద్దల’పాట్లు
- ఆయన బయటికొస్తే అందరి పేర్లూ వెల్లడిస్తారని ఆందోళన
- కేంద్రం నిధులు సీజ్ చేసే అవకాశం

సాక్షి, అమరావతి: వందల కోట్ల రూపాయల అవినీతి అక్రమాలకు నిలయమైన మెడ్‌టెక్ పార్కు వ్యవహారంలో నలుగురి పాత్ర కీలకంగా మారిందని అధికార వర్గాలు చెబుతున్నాయి. కేంద్రంలో అత్యంత పలుకుబడి కలిగిన రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తితో పాటు, రాష్ట్రానికి చెందిన ఓ మంత్రి, ఒక ఉన్నతాధికారి, ఆరోగ్య శాఖకు సలహాదారుగా ఉన్న వ్యక్తి ప్రధాన పాత్ర పోషించారని ఐఏఎస్ అధికారి ఒకరు తెలిపారు. గత మూడేళ్లలో ప్రభుత్వ పరిధిలో జరిగిన అతిపెద్ద స్కాంలలో ఇదే పెద్దదన్నారు. ఈ విషయమై ‘మెడ్‌టెక్ పార్కులో అవినీతి చెట్లు’ శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో టెండర్లు ముగిసి, ఎల్1 వచ్చిన కంపెనీ ఏదో తెలిశాక... ఎకరాకు రూ.30 లక్షలు నిర్ణయించిన రేటును రూ.3.5 కోట్లకు పెంచారంటే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చని అధికార వర్గాలు అంటున్నాయి. బ్లాక్ లిస్టులో ఉన్న కంపెనీకి నిర్వహణా పనులు ఇవ్వడమే పెద్ద తప్పు అయితే, కనీసం సాల్వెన్సీ సర్టిఫికెట్ లేకపోవడం మరో తప్పు అంటున్నారు. పైన పేర్కొన్న నలుగురు 2015లోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించి చర్చించుకుని పథక రచన చేశారని విశ్వసనీయ వర్గాల సమాచారం. మరో ఏడాదిన్నరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో చిన్నా చితక పనులు చేసి కమీషన్లు తీసుకుంటే జనంలో పలుచన అవుతామని, అదే ప్రాజెక్ట్ అయితే ఇబ్బంది ఉండదనేది ఇందులో ప్రమేయమున్న మంత్రి ఆలోచనగా తెలిసింది.

ఆయనకు బెయిల్ వస్తే..

ప్రస్తుతం పోలీసులు అరెస్ట్ చేయడంతో విశాఖపట్నం సెంట్రల్ జైల్లో ఉన్న మెడ్‌టెక్ జోన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జుడిష్‌రాజ్‌కు బెయిల్ రాకుండా చూడాలని, ఆయన బయటికొస్తే అందరి బండారం బయట పడుతుందని కొంత మంది పెద్దలు పోలీసులపై ఒత్తిడి తెస్తున్నారు. కేరళకు చెందిన జుడిష్ రాజ్ 2017 మార్చి 8న ఈ ప్రాజెక్టులో అవినీతి జరుగుతోందని అప్పటి వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారు. ఆ తర్వాత ఆయన్ను ఏప్రిల్‌లో పదవి నుంచి తొలగించారు. ఆగస్ట్ 2న ఆయన అన్ని విషయాలను మీడియాకు వివరించారు. ఈ విషయమై ఆగస్ట్ 4న ఆయనపై కేసు నమోదు కావడంతో అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ఇపుడు ఆయన నోరు విప్పితే అందరి పేర్లు బయటికొస్తాయనే భయంతో ‘పెద్దలు’ పాట్లు పడుతున్నట్లు వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఓ అధికారి చెప్పారు. మీడియా సమావేశంలో జుడిష్‌రాజ్‌తో పాటు పాల్గొన్న రామరాజు అనే వ్యక్తిని వదిలేయడం వెనుక కుట్ర జరిగినట్టు స్పష్టమవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మెడ్‌టెక్‌జోన్ పార్కు అభివృద్ధికి ఇప్పటి వరకు కేంద్రం రూ.150 కోట్లు కేటాయించినట్టు తేలింది. అందులో ఇప్పటికే రూ.75 కోట్లు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టులో అవినీతి చోటుచేసుకోవడంపై కేంద్ర విజిలెన్స్ కమిషన్‌తో పాటు పలు విభాగాలకు ఫిర్యాదులు వెళ్లాయి. ఈ తరుణంలో కేంద్ర నిధులు సీజ్ చేసే అవకాశమున్నట్టు తెలిసింది.

ఎవరిపై ఏయే కేసులున్నాయో చెప్పండి

- పట్టిక రూపంలో వివరాలు మా ముందుంచండి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆర్కేకు హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ వచ్చే వారానికి వాయిదా



సాక్షి, హైదరాబాద్: అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలపై నమోదైన కేసులను ఉపసంహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పలు జీవోలను సవాల్ చేస్తూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టు మంగళవారం విచారణ జరిపింది. కేసుల నుంచి ఉపశమనం పొందుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల్లో ఎవరిపై హత్యారోపణలు ఉన్నాయి, ఎవరిపై అత్యాచార ఆరోపణలు ఉన్నాయి, ఎవరిపై దోపిడీ ఆరోపణలున్నాయి.. తదితర వివరాలను ఓ టేబుల్(పట్టిక) రూపంలో తమ ముందుంచాలని పిటిషనర్ తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డికి స్పష్టం చేసింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

కేసుల ఉపసంహరణ అత్యంత దారుణం

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై ఆయన తరపు న్యాయవాది సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులపై నమోదైన కేసులకు సంబంధించి పలు కోర్టుల్లో సాగుతున్న ప్రాసిక్యూషన్‌ను ఉపసంహరించుకోవాలని ఆయా కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆదేశిస్తూ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో జీవోలు జారీ చేసిందన్నారు. తీవ్ర నేరారోపణలున్న వారిపై కూడా కేసుల ఉపసంహరణ జీవోలిచ్చిందని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. కేసుల ఉపసంహరణ అంశం పూర్తిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పరిధిలోనిదని, ఇందులో ప్రభుత్వం ఏ రకంగానూ జోక్యం చేసుకోకూడదని స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించిందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలపై కేసుల ఉపసంహరణకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. కేసుల ఉపసంహరణ విషయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలే తప్ప, ఒత్తిళ్ల కారణంతో నిర్ణయాలు తీసుకోవడానికి వీల్లేదని వివరించారు. అధికారంలో ఉన్నాం కాబట్టి ఏం చేసినా చెల్లుబాటు అవుతుందంటే కుదరదని పేర్కొన్నారు. హత్య, అత్యాచారం, మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం, దోపిడీ తదితర కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కూడా కేసులు ఉపసంహరిస్తుండడం అత్యంత దారుణమన్నారు. ఈ సమయంలో ధర్మాసనం స్పందిస్తూ... ఎవరిపై ఏయే కేసులు ఉన్నాయో ఓ టేబుల్ రూపంలో తమ ముందుంచాలని సుధాకర్‌రెడ్డికి స్పష్టం చేసింది.

నేరస్థులకు చంద్రబాబు రక్షణ

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ధ్వజం
- తమవాడైతే చాలు ఎలాంటి కేసులైనా ఎత్తేస్తారు
- నేరాలు చేయండి.. కాపాడుతా అంటున్నారు
- న్యాయస్థానంలో చంద్రబాబు ప్రభుత్వానికి ఓటమి తప్పదు



సాక్షి, అమరావతి: తమవాడైతే చాలు ఎలాంటి కేసులైనా ఎత్తివేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం వెనుకాడడం లేదని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) మండిపడ్డారు. కొన్ని సెక్షన్లలో కేసుల ఉపసంహరణకు అవకాశం లేకున్నా అడ్డగోలుగా జీవోలు ఇచ్చారని ధ్వజమెత్తారు. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలపై దాఖలైన కేసులను ఉపసంహరించుకుంటూ ప్రభుత్వం ఇచ్చిన జీవోలను సవాల్ చేస్తూ ఆయన హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రభుత్వానికి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కోర్టు నిర్ణయాన్ని స్వాగతించారు.

ఇదెక్కడి న్యాయం?

ఉప ముఖ్యమంత్రి, స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులపై నమోదైన పోలీస్ కేసులను ఉపసంహరిస్తూ చంద్రబాబు ప్రభుత్వం అన్యాయంగా జీవోలు జారీ చేసిందని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి విమర్శించారు. ఇలాంటి జీవోలు ఇచ్చేలా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, భయపెట్టినట్టు తెలుస్తోందన్నారు. లూటీలు, ప్రభుత్వ ఉన్నతాధికారులను నిర్బంధించడం, మహిళలపై అత్యాచార యత్నాలు, హత్యలు లాంటి తీవ్రమైన నేరాలు చేస్తే 323, 335, 341, 353, 354, 376, 302, 307 సెక్షన్ల కింద కేసులు పెడతారని, ఇలాంటి కేసులను ఉపసంహరించుకోవడం ఎంత వరకు న్యాయమని నిలదీశారు.

సమాజానికి తప్పుడు సందేశం

జీవోల విడుదలతో సమాజానికి ప్రభుత్వం తప్పుడు సందేశాన్ని ఇచ్చిందని ఆర్కే పేర్కొన్నారు. మీ ఇష్టమొచ్చినట్టు లూటీలు, అత్యాచారాలు, హత్యలు చేయండి, మిమ్మల్ని కాపాడేందుకు నేనున్నానంటూ చంద్రబాబు చెప్పినట్టుగా ఉందన్నారు. తప్పులు చేసినా వారిని కూడా నీతిమంతులు, గొప్పవాళ్లన్నట్టు కేసుల నుంచి తప్పించడం దారుణమన్నారు. జీవోల ఉపసంహరణపై న్యాయస్థానం వివరణ కోరిందని, దీనికి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందో వేచిచూస్తున్నామన్నారు. న్యాయస్థానంలో చంద్రబాబు ప్రభుత్వం ఓడిపోక తప్పదని స్పష్టం చేశారు. అన్నింటికీ తెగబడ్డ చంద్రబాబు ఐపీసీ సెక్షన్లతోపాటు ఓటుకు కోట్లు కేసు కూడా ఉపసంహరించుకుంటూ జీవోలిచ్చుకుంటాడేమోనని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు చంద్రబాబు 120 జీవోల్లో 1,400 మందిని కేసుల నుంచి తప్పించాడని ఆర్కే వెల్లడించారు.

గరగపర్రు దళితులకు చెక్కుల పంపిణీలో ఉద్రిక్తత


గరగపర్రులో యనమదుర్రు వంతెనపై బైఠాయించి ఆందోళన చేస్తున్న దళితులు

- కొద్దిమందికే ఇస్తున్నారంటూ ఆందోళనకు దిగిన బాధితులు
- కలెక్టర్ కారును అడ్డగించి నిరసన

పాలకోడేరు: పశ్చిమగోదావరి జిల్లా గరగపర్రులో సాంఘిక బహిష్కరణకు గురైన దళితులకు చెక్కులు పంపిణీలో ఉద్రిక్తత తలెత్తింది. కొద్దిమందికే చెక్కులిస్తున్నారంటూ బాధితులు ఆందోళనకు దిగారు. కలెక్టర్ కారును అడ్డగించి నిరసన తెలిపారు. బాధితులకు చెక్కులు పంపిణీ చేసేందుకు మంగళవారం గరగపర్రులో సభ ఏర్పాటు చేశారు. అయితే బాధితులందరికీ చెక్కులు రాకపోవడంతో దళితులంతా ఆవేశానికి లోనయ్యారు. అందరికీ ఒకేసారి చెక్కులు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ యనమదుర్రు డ్రెయిన్ వంతెనపై బైఠాయించి ఆందోళనకు దిగారు. కలెక్టర్ కారును అడ్డగించి నిరసన తెలిపారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇంతలో అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే శివరామరాజు నిరసనకారులకు సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా.. అందరికీ చెక్కులిస్తామని హామీ ఇస్తేనే కదులుతామని వారు తేల్చిచెప్పి ఆందోళనను కొనసాగించారు. అనంతరం సబ్‌కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ వారితో చర్చలు జరిపారు. 230 మందికిగానూ 171 మందికి ఇప్పుడు చెక్కులు ఇస్తామని.. మిగిలిన వారికి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని సర్దిచెప్పారు. దీంతో బాధితులు చెక్కులు తీసుకోవడానికి ముందుకొచ్చారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రేషన్‌కార్డుల ప్రాతిపదికన 230 మందికి రూ.లక్ష చొప్పున చెక్కులు అందిస్తున్నామని చెప్పారు. ఇంకా బాధితులెవరైనా ఉంటే ఎస్సీ సర్టిఫికెట్ చూపిస్తే చెక్కులు అందిస్తామన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ జి.రత్నమణి, డీఎస్పీ పూర్ణచంద్రరావు, సర్పంచ్ ఎలిజబెత్, ఎంపీటీసీ స్వరూపారాణి, పీవీరావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సూర్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కాగా, బాధితులందరికీ రూ.లక్ష చొప్పున సాయమందించాల్సిందేనని మాజీ ఎంపీ హర్షకుమార్ డిమాండ్ చేశారు.

ఎస్సీ సబ్‌ప్లాన్‌పై నీతిఆయోగ్ ద్వారా పర్యవేక్షణ

సాక్షి, న్యూఢిల్లీ: షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక (ఎస్సీ సబ్‌ప్లాన్)ను నీతిఆయోగ్ రూపొందించిన ఫ్రేమ్‌వర్క్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలే తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు మంగళవారం లోక్‌సభలో ఆయన సమాధానం ఇచ్చారు.

ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది: ఎంపి జేసీ



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, అయినా కొద్ది మెజార్టీతోనైనా నంద్యాల ఉప ఎన్నికలో గెలుస్తామని టీడీపీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఉప ఎన్నికలంటే అధికారంలో ఉన్న ప్రభుత్వానికి సహజంగానే టెన్షన్ ఉంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అభ్యర్థి గెలుపునకు దోహదం చేస్తాయన్నారు. 2019లోనూ ఆయనే ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ఈ ఎన్నికల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అభివృద్ధి పనులు చేయడం లేదని, ఇప్పుడు జరుగుతున్న పనుల్ని చూసి ప్రజలు ఓట్లు వేయరని అభిప్రాయపడ్డారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు అసెంబ్లీ సీట్ల సంఖ్య పెరిగే అవకాశం లేదని, అలాగే వైఎస్సార్‌సీపీతో బీజేపీ కలిసే అవకాశాలు లేవన్నారు.

అమరావతికి అంతర్జాతీయ ఖ్యాతి

అమెరికా, ఐరోపా దేశాల్లో మన చారిత్రక విశేషాలు



సాక్షి, అమరావతి: అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఐరోపా దేశాల్లో త్వరలో జరగబోయే అంతర్జాతీయ బౌద్ధ విశేషాల ప్రదర్శనలో ‘అమరావతి’, ‘ఆంధ్రదేశం’ అంశాలపై ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేయనున్నారు. ‘మెట్రో పాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్’ ఏర్పడి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు సంస్థ ఆసియా ప్రతినిధి జాన్‌గయ్ తెలిపారు. మంగళవారం వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్‌తో ఆయన సమావేశమై వివరాలు అందించారు. నవంబర్‌లో మరోమారు అమరావతిని సందర్శించి ప్రదర్శనకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి సహా, ప్రముఖులకు ఆహ్వానాలు అందిస్తామని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని మ్యూజియాలలో ఉన్న అమరావతి, ఆంధ్రదేశానికి సంబంధించిన బౌద్ధ విశేషాలు, కళాఖండాలు, చారిత్రక వస్తువులను సేకరించి అంతర్జాతీయ ప్రదర్శనలో ఉంచబోతున్నట్టు జాన్‌గయ్ చెప్పారు. దీనిద్వారా ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చి అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక నగరంగా విలసిల్లుతుందని పేర్కొన్నారు. 9 మాసాల పాటు ఈ ప్రదర్శన జరుగుతుందని, ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటుందని పరకాల ప్రభాకర్ చెప్పారు.

కృష్ణా బోర్డు సమావేశం వాయిదా

సాక్షి, హైదరాబాద్: కృష్ణా బేసిన్‌లో నెలకొన్న సమస్యలపై ఈనెల 18న జరగాల్సిన సమావేశాన్ని 22కు వాయిదా వేస్తూ కృష్ణా బోర్డు నిర్ణయించింది. 18న తెలుగు రాష్ట్రాల పరిధిలో పార్లమెంటరీ కమిటీ పర్యటిస్తున్న దృష్ట్యా, ఈ సమావేశాన్ని వాయిదా వేసింది. ఈ మేరకు కృష్ణా బోర్డు సభ్యకార్యదర్శి సమీర్ ఛటర్జీ కొత్త సమావేశపు తేదీ, ఎజెండాల అంశాలను పేర్కొంటూ ఇరు రాష్ట్రాలకు లేఖలు రాశారు.


వైఎస్సార్‌సీపీలోకి ముగ్గురు మాజీ కార్పొరేటర్లు

సాక్షి, హైదరాబాద్: కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ముగ్గురు మాజీ కార్పొరేటర్లు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ కార్పొరేటర్లు బసవ చంద్రమౌళి, దండు మహంతి లక్ష్మణరావు, కంపర రమేష్ ఉన్నారు. రాష్ట్రంలో ప్రజలు వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనను మళ్లీ కోరుకుంటున్నారని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తాము వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు మాజీ కార్పొరేటర్లు పేర్కొన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయాన్ని పార్టీకి బహుమానంగా ఇస్తామని వారన్నారు. జగన్‌ను సీఎంగా చూడాలన్నదే తమ ఆశయమని, ఆయన మార్గదర్శకంలో ముందుకెళ్తామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నేతలు చలమలశెట్టి సునీల్, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, ముత్తా శశిధర్, జక్కంపూడి రాజా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం పార్టీ అధినేత వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరిన కాకినాడ మాజీ కార్పొరేటర్లు బసవ చంద్రమౌళి, దండు మహంతి లక్ష్మణ్‌రావ్, కంపార రమేశ్. చిత్రంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ద్వారంపూడి చంద్రశేఖర్, ముత్తా శశిధర్, చలమలశెట్టి సునీల్, జక్కంపూడి రాజా

మొండి బకాయిలు రూ.5 వేల కోట్లు దాటితే దివాలే

వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్రం జవాబు


విజయసాయిరెడ్డి

సాక్షి, హైదరాబాద్: మొండి బకాయిలు రూ.5 వేల కోట్లకుపైగా పేరుకుపోయి, వాటిలో 60 శాతానికి పైగా నిరర్థక ఆస్తులుగా(ఎన్‌పీఏ) బ్యాంకులు గుర్తించిన సంస్థలను దివాలా తీసిన సంస్థలుగా పరిగణిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి సంతోష్‌కుమార్ గంగ్వార్ రాజ్యసభలో ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ సభ్యుడు వేణుంబాక విజయసాయిరెడ్డి మంగళవారం రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఇన్‌సాల్వెన్సీ, బ్యాంక్రప్టసీ కోడ్ కింద మొండి బకాయిలుగా ఖాతాలను గుర్తించడానికి వివక్షారహితమైన ఒక ప్రాతిపదికను ఏర్పర్చడానికి ఆర్‌బీఐ ఒక అంతర్గత సలహా కమిటీని ఏర్పాటు చేసిందని చెప్పారు. 2016 మార్చి 31 వరకూ రూ.5 వేల కోట్లకుపైగా మొండి బకాయిలు కలిగి ఉండి, అందులో 60 శాతం నిరర్థక ఆస్తులుగా గుర్తించిన ఖాతాలు(సంస్థలు) దివాలా జాబితాలోకి వస్తాయన్నారు. ఈ ప్రాతిపదికన 12 సంస్థలు దివాలా తీశాయన్నారు. రిజర్వు బ్యాంకు 1995 జూలై 28న జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం ఖాతాదారులతో వన్ టైం సెటిల్‌మెంట్ లేదా కాంప్రమైజ్ సెటిల్‌మెంట్ చేసుకునేందుకు విధించిన నియమాలను సరళీకృతం చేసినట్లు మంత్రి మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆర్థిక లోటులో రాష్ట్రాలు

దేశంలోని 29 రాష్ట్రాల్లో 2017–18 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ 4,48,122 కోట్ల ఆర్థిక లోటు ఉన్నట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ చెప్పారు. ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. నానాటికీ పెరిగిపోతున్న రాష్ట్రాల ఆర్థిక లోటును నియంత్రించడానికి, దాని ప్రభావం ఆర్థిక వ్యవస్థపై పడకుండా రిజర్వు బ్యాంక్ ఏవైనా సలహాలు, సూచనలు చేసిందా అన్న ప్రశ్నకు మంత్రి లేదని బదులిచ్చారు. ఆర్థిక లోటు నియంత్రణకు 14వ ఆర్థిక సంఘం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు.

మద్యంపై ఉద్యమిస్తున్న మహిళలపై లాఠీచార్జి

- ఇద్దరు మహిళలకు గాయాలు, ఆస్పత్రికి తరలింపు
- గుంటూరు జిల్లా బాపట్లలో ఘటన
- చుట్టుపక్కల గ్రామాల మహిళలు తరలివచ్చి దుకాణం ఎదుట ధర్నా


రాస్తారోకో చేస్తున్న మహిళలను అక్కడి నుంచి నెట్టేస్తున్న పోలీసులు

బాపట్ల: ఇళ్ల మధ్య మద్యం అమ్మొద్దని ఉద్యమిస్తున్న మహిళలపై పోలీసులు లాఠీ చార్జి చేశారు. ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. గుంటూరు జిల్లా బాపట్లలో వెదుళ్లపల్లి సమీపంలో, తులసీనగర్‌కు వెళ్లే రోడ్డులో మద్యం దుకాణం ఏర్పాటుపై మహిళలు రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నారు. దుకాణం నివాసగృహాలకు సమీపంలో ఉండటంతో ఇబ్బందిపడుతున్నామని, వేరే చోట ఏర్పాటు చేసుకోవాలని కోరినా యజమాని ససేమిరా అనడంతో సోమవారం రాత్రి షాపులోకి వెళ్లి మద్యం సీసాలు పగలగొట్టి నిరసన వ్యక్తంచేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మహిళలను పంపించారు. మరలా మంగళవారం సమస్యను పరిష్కరించకపోగా పోలీసులే దుకాణం వద్ద ఉండి మద్యం విక్రయాలు జరిపించారు. దీంతో ఒక్కసారిగా ఆగ్రహించిన మహిళలు పోలీసుల తీరుపై మండిపడుతూ జాతీయరహదారిని దిగ్బంధం చేశారు. మహిళలకు న్యాయం చేయాల్సిన పోలీసులు వారిపైనే లాఠీచార్జి చేశారు. ఈ సంఘటనలో ప్రకాశం జిల్లా, చీరాల మండలం, కావూరివారిపాలెం గ్రామానికి చెందిన కావూరి శ్రీలక్ష్మి, కుక్కల అంకమ్మకు తీవ్ర గాయాలయ్యాయి.

అధికార పార్టీ కనుసన్నల్లో పోలీసులు

మహిళలపై పోలీసులు లాఠీ చార్జి చేయడంతో చుట్టుపక్కల 8 గ్రామాల్లోని మహిళలంతా పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకుని 216 జాతీయరహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల చేతుల్లో పోలీసులున్నారని, తాము మాత్రం వెనక్కితగ్గేదే లేదని చెప్పారు. మద్యం దుకాణాన్ని తొలగించేంత వరకూ ఉద్యమిస్తూనే ఉంటామని స్పష్టంచేశారు. దీంతో సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8.30 వరకూ సుమారు రెండు గంటల పాటు జాతీయ రహదారిపై వాహనాలు భారీస్థాయిలో నిలిచిపోయాయి.

విద్యుత్ శాఖలో బదిలీల సిత్రాలు

ట్రాన్స్‌కో మార్గదర్శకాలను తుంగలో తొక్కిన వైనం

సాక్షి, రాజమహేంద్రవరం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో(ఏపీఈపీడీసీఎల్) ఉద్యోగుల బదిలీల వ్యవహారంలో చిత్ర విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. సీనియారిటీని లెక్కించడంలో ట్రాన్స్‌కో మార్గదర్శకాలకు విరుద్ధంగా జూన్ 25న బదిలీలు చేసిన ఏపీఈపీడీసీఎల్ తర్వాత కూడా బదిలీల్లో మార్పులు చేసింది. కొందరు అధికారులు ఆపరేషన్ విభాగాల్లో పోస్టుల కోసం పెద్ద ఎత్తున పైరవీలు చేయడంతో మూడేళ్ల కాలపరిమితి ముగియకపోయినా ఆ స్థానంలో ఉన్న అధికారిని బదిలీ చేశారు. పైరవీలు చేసుకున్న అధికారికి ఆ పోస్టును కట్టపెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ బదిలీల తంతు కొనసాగుతూనే ఉంది. తమకు అన్యాయం జరిగిందంటూ కొందరు అధికారులు గళమెత్తడంతో వారికి న్యాయం చేసేందుకు తాజాగా కొత్తవారిని బలిచేశారు. శనివారం రాజమహేంద్రవరం సర్కిల్‌లో మరో ముగ్గురు డీఈలను బదిలీ చేస్తూ ఏపీఈపీడీసీఎల్ నిర్ణయం తీసుకుంది. కాకినాడ ఆపరేషన్ డీఈగా పని చేస్తున్న పి.సాల్మన్‌రాజును అమలాపురం ఆపరేషన్ డీఈగా పంపుతూ ఆ స్థానంలో ఉన్న ఎన్.రమేశ్‌ను రాజమహేంద్రవరం ట్రాన్స్‌ఫార్మర్స్ డీఈగా బదిలీ చేశారు. అక్కడ పని చేస్తున్న డీఈ జి.ప్రసాద్‌ను కాకినాడ ఆపరేషన్ డీఈగా నియమించారు.

బదిలీల తీరుపై తనిఖీ చేయిస్తాం

ట్రాన్స్‌కో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారమే విద్యుత్ పంపిణీ సంస్థలు ఉద్యోగులను బదిలీ చేయాల్సి ఉంటుందని ట్రాన్స్‌కో సీఎండీ కె.విజయానంద్ చెప్పారు. సీనియారిటీ నిర్ధారణలో లోపాలు ఉంటే సరిచేసి మళ్లీ మార్గదర్శకాలను జారీ చేశామన్నారు. మార్గదర్శకాలకు భిన్నంగా బదిలీలు జరిగితే వాటిపై తనిఖీ చేయించి సరి చేయిస్తామని తెలిపారు.

ఉల్లి ధరకు రెక్కలు

క్వింటా ధర రూ.3,100 ● ఒకే రోజు రూ.800 పెరిగిన వైనం

కర్నూలు (వైఎస్ఆర్ సర్కిల్): ఉల్లి ధరలకు రెక్కలు వచ్చాయి. కర్నూలు మార్కెట్ యార్డులో మంగళవారం క్వింటా ధర రూ.3,100 పలికింది. ఒకే రోజు రూ.800 పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం వెల్లివిరిసింది. మంగళవారం కర్నూలు మార్కెట్ యార్డుకు 1,899 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అత్యధికంగా క్వింటా ధర రూ.3,100 పలుకగా, మోడల్ ధర రూ.2,450, అత్యల్పంగా రూ.1,090 పలికింది. గత ఏడాది ఇదే సీజన్‌లో ధర రూ.600 నుంచి రూ.1000 వరకు ఉంది.

ఇతర రాష్ట్రాల్లో పంట దెబ్బతినడంతోనే...

మహారాష్ట్ర, గుజరాత్, ఒడిశా, పశ్చిమ బెంగాళ్ తదితర రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉల్లిసాగు దెబ్బతినింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో ఉల్లికి బాగా డిమాండ్ ఏర్పడింది. కర్నూలు మార్కెట్ యార్డు నుంచి ఆ రాష్ట్రాలకు ఎగుమతి పెరగడంతో ధరలకు రెక్కలొచ్చాయి. ఫలితంగా మార్కెట్‌లో ఉల్లి ధర రూ.50 వరకు పలుకుతోంది. టమాటాతో పాటు ఉల్లి ధర పెరగడంతో వినియోగదారులు బెంబెలెత్తిపోతున్నారు.


కర్నూలులో ఉల్లితో రైతులు

ఉల్లి (క్వింటాల్)ధర ఇలా పెరిగింది..

జూలై 26వతేదీ	రూ.940
జూలై 28వతేదీ	రూ.1,310
జూలై 29వ తేదీ	రూ.1,330
జూలై 31వ తేదీ	రూ. 2,200
ఆగస్టు 3వ తేదీ	రూ.2,500
ఆగస్టు 4వ తేదీ	రూ.2,750
ఆగస్టు 7వ తేదీ	రూ.2,810
ఆగస్టు 8వ తేదీ	రూ. 3,100

నోట్ల కట్టలతో పూజ

శ్రావణ శుక్రవారం నాడు బెంగళూరులో ఓ వ్యక్తి ధూంధాం



వరలక్ష్మి పూజలో ఉంచిన నోట్ల కట్టలు, నగలు

జయనగర (బెంగళూరు): బెంగళూరులో హెచ్‌ఎస్‌ఆర్ లేఔట్‌లో ఒక సంపన్నుడు వరమహాలక్ష్మి పండుగను అట్టహాసంగా నిర్వహించాడు. ధనలక్ష్మి ఆశ్చర్యపోయేలా నోట్ల కట్టలతో పూజలు చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కళ్లుచెదిరే ఈ ఫొటోలు ఆశ్చర్యం గొల్పుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే సూరి అలియాస్ సురేశ్ అనే వ్యక్తి బెంగళూరు అభివృద్ధి సంస్థ (బీడీఏ)లో బ్రోకర్‌గా పనులు, పైరవీలు చేసి పెడుతుంటారు. వరమహాలక్ష్మి పండుగ సందర్భంగా గత శుక్రవారం ఆయన ఇంట్లో చేసిన పూజలో భారీసంఖ్యలో నోట్ల కట్టలు, బంగారు నగలు లక్ష్మీదేవి విగ్రహం ముందు పెట్టారు. ఈ ఫొటోలపై సురేశ్ స్పందిస్తూ... ఆ డబ్బు తాను కష్టపడి సంపాదించినదేనని, రియల్‌ఎస్టేట్ వ్యవహారాలు న్యాయబద్ధంగా నిర్వహించి ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. తన కష్టార్జితాన్నే అమ్మవారి ముందుంచి పూజ నిర్వహించానని చెప్పారు. తన ఇంటిపై ఐటీ శాఖ దాడి చేసినా వారికి లెక్కలు చూపిస్తానని, ఎలాంటి భయం లేదని అన్నారు. తన వ్యతిరేకులు పూజ ఫొటోలను మీడియాకు అందించారని సురేశ్ అన్నారు.

తెలుగు రాష్ట్రాల మధ్య అంతర్రాష్ట్ర బదిలీలు

- ఆదేశాలు జారీ చేసిన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎస్‌లు
- జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి కేడర్లలో అవకాశం
- దంపతులతో పాటు పరస్పర బదిలీలకూ ఛాన్స్
- స్థానికత ఆధారంగా, స్పష్టమైన ఖాళీలుండాలని షరతు
- నెలలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచన

సాక్షి, అమరావతి: రాష్ట్రం విడిపోయిన తేదీ నుంచి ప్రభుత్వ ఉద్యోగుల్లో భర్త ఒక రాష్ట్రంలో, భార్య మరో రాష్ట్రంలో పని చేస్తున్న దంపతులకు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఊరట కలిగించే నిర్ణయం తీసుకున్నాయి. రాష్ట్ర కేడర్ ఉద్యోగుల పంపిణీ మార్గదర్శకాల మేరకు సొంత రాష్ట్రంలో కాకుండా పొరుగు రాష్ట్రంలో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా సొంత రాష్ట్రంలో పనిచేసే వెసులుబాటును కల్పించాయి. ఇందులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య ఉద్యోగుల అంతర్ రాష్ట్ర బదిలీలకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. ఈ మేరకు తెలంగాణ సీఎస్ ఎస్.పి.సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎస్ దినేశ్ కుమార్ సంయుక్తంగా మంగళవారం సర్క్యులర్ (మెమో) జారీ చేశారు. జిల్లా, జోనల్, మల్టీ జోనల్, రాష్ట్ర స్థాయి కేడర్ పోస్టుల్లో భార్యాభర్తలతో పాటు పరస్పర బదిలీలకు రెండు రాష్ట్రాల మధ్య అవకాశం కల్పించారు. భార్యాభర్తల్లో ఎవరో ఒకరు స్థానికులై ఉండాలి. అలాంటి వారికి బదిలీ అవకావశం కల్పిస్తారు. ఉద్యోగుల స్థానికత ఆధారంగా పరస్పర బదిలీలకు కూడా అవకాశం కల్పించారు.



అంటే తెలంగాణలో పని చేస్తున్న ఉద్యోగి ఆంధ్రా స్థానికుడైతే ఏపీలో పని చేస్తున్న ఉద్యోగి తెలంగాణలో స్థానికుడైతే ఇద్దరూ పరస్పర బదిలీ కోరిన పక్షంలో అవకాశం కల్పిస్తారు. ఈ బదిలీలన్నింటికీ స్పష్టమైన ఖాళీలుండాలనే నిబంధన విధించారు.

వ్యక్తిగత కారణాలతో నో ఛాన్స్

కేంద్ర ప్రభుత్వం తుది పంపిణీ పూర్తి చేసిన రాష్ట్ర స్థాయి కేడర్ ఉద్యోగుల పరస్పర బదిలీలకు అవకాశం కల్పిస్తారు. వ్యక్తిగత కారణాలు, మెడికల్ గ్రౌండ్స్‌పై అంతర్ రాష్ట్ర బదిలీలకు అవకాశం ఉండదని మెమోలో స్పష్టం చేశారు. సర్వీసులో అంతర్ రాష్ట్ర బదిలీ అనేది ఒకసారి మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా, జోనల్ కేడర్ ఉద్యోగులు పరస్పర బదిలీలు కోరిన పక్షంలో రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు స్థానికులు కావడంతో పాటు స్పష్టమైన ఖాళీలుండాలని స్పష్టం చేశారు. భార్యాభర్తల విషయంలో ఎవరో ఒకరు స్థానికులై ఉండాలి. ఇలాంటి బదిలీల్లో పే స్కేలులో ఎటువంటి మార్పు లేకుండా ఏ పోస్టులోనైనా ప్రభుత్వం చేర్చుకుంటుంది. ఈ బదిలీలు ఉద్యోగుల కోరిక మేరకు చేస్తున్నందున ఎటువంటి టీఏ, డీఏలు వర్తించవని స్పష్టం చేశారు. జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపాలిటీలకు సంబంధించి సంబంధిత శాఖలు అంతర్ రాష్ట్ర బదిలీలను చేయాలన్నా పైన పేర్కొన్న నిబంధనలే వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల అంతర్ రాష్ట్ర బదిలీలకు ఒకే రకమైన యాజమాన్యం, కేటగిరి, సబ్జెక్టుల్లోనే అవకాశం కల్పిస్తారు. రాష్ట్ర స్థాయి కేడర్ ఉద్యోగుల అంతర్ రాష్ట్ర బదిలీలకు చెందిన ప్రతిపాదనలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ పరిపాలన శాఖకు పంపించాలని పేర్కొన్నారు. ఉద్యోగుల వివరాలను ఆయా శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల పరిశీలన అనంతరమే ఆయా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు ఫైళ్లు సర్క్యులేట్ చేయాలని స్పష్టం చేశారు. నిర్ధారించిన నమూనా పత్రంలో అంతర్ రాష్ట్ర బదిలీల వివరాలతో నెల రోజుల్లోగా దరఖాస్తులు చేసుకోవాలని, రెండు నెలల్లోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

13 రోజుల్లో రజనీ కొత్త రాజకీయపార్టీ!

సాక్షి ప్రతినిధి, చెన్నై: సూపర్‌స్టార్ రజనీకాంత్ మరో 13 రోజుల్లో తమిళనాడులో కొత్త రాజకీయపార్టీని ప్రారంభిస్తారని గాంధేయ మక్కల్ ఇయక్కం అధ్యక్షుడు తమిళరువి మణియన్ అన్నారు. తాను ఇటీవల రజనీకాంత్‌ను స్వయంగా కలసినపుడు ఆయన మాటల ద్వారా ఈ విషయం అర్థమైందని మంగళవారం మీడియాతో తెలిపారు. అభిమానులతో రెండో విడత సమావేశాలు ముగిసిన వెంటనే బహిరంగ సభలో రజనీ కొత్త రాజకీయపార్టీని ప్రకటిస్తారని చెప్పారు.

చెన్నైలో ప్రేమజంట అనుమానాస్పద మృతి

కేకేనగర్(చెన్నై): చెన్నైలోని ఓ ఇంటిలో విగతజీవులుగా పడి వున్న ప్రేమజంట మృతదేహాలను మంగళవారం పోలీసులు గుర్తించారు. చెన్నైలోని మడిపాక్కం సెంధూరన్ కాలనీకి చెందిన సంకీర్తన(18) ఇంజనీరింగ్ విద్యార్థిని. ఈమె తండ్రి హైదరాబాద్‌లో రైల్వేలో పని చేస్తున్నారు. తల్లి చెన్నైలో ప్రభుత్వ ఉద్యోగి. నాలుగేళ్ల క్రితం సంకీర్తన స్కూల్ వ్యాన్ డ్రైవర్ రవికుమార్(20)తో ప్రేమలో పడింది. మంగళవారం మధ్యాహ్నం ఆఫీసు నుంచి సంకీర్తనకు ఆమె తల్లి ఫోన్ చేసింది. ఫోన్ ఎత్తకపోవడంతో కింది అంతస్తులో ఉన్న వారికి ఫోన్‌చేసి సంకీర్తనను పిలవమని చెప్పింది. వారు వెళ్లి ఎంత సేపు తలుపు తట్టినా తలుపులు తెరచుకోలేదు. లోపల గడియపెట్టి ఉండడంతో వారు ఈ విషయాన్ని పోలీసులకు తెలపగా పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా గదిలో రవి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. నేలపై సంకీర్తన మృత దేహంఉంది. సంకీర్తనను హత్య చేసి తాను కూడా ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు.

చోరీ కేసులో పోలీసుల అరెస్ట్

చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుడిని దోచుకున్న వైనం

సాక్షి ప్రతినిధి, చెన్నై: చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్‌లో ఒక ప్రయాణికునిపై దాడిచేసి సొమ్ము దోచుకున్న కేసులో ప్రత్యేక సాయుధ పోలీసు దళానికి చెందిన ముగ్గురు కానిస్టేబుళ్లను పోలీసులు అరెస్ట్‌చేశారు. మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిషాకు చెందిన బిజేంద్రరెడ్డి(23) అనే ప్రయాణికుడు ధన్‌బాద్ ఎక్స్‌ప్రెస్‌లో కేరళ వెళ్లేందుకు స్టేషన్‌కు చేరుకునేలోగా రైలు వెళ్లిపోయింది. దీంతో స్టేషన్‌లోని వెయిటింగ్ రూములో వేచి ఉండగా యూనిఫాంలో వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతడిని మారుమూల ప్రాంతానికి తీసుకెళ్లి కొట్టి రిస్ట్‌వాచ్, సెల్‌ఫోన్, రూ.1500 నగదు దోచుకున్నారు. బాధితుని ఫిర్యాదుమేరకు సీసీ టీవీ ద్వారా తమిళనాడు ప్రత్యేక సాయుధ దళం 13వ బెటాలియన్‌కు చెందిన హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణన్, రాజ్, అరుళ్‌దాస్‌లను నిందితులుగా గుర్తించి అరెస్ట్‌చేశారు. మూడు నెలల పాటు బెయిల్ లభించని సెక్షన్లపై కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించారు.

‘సిట్’లో ఉన్న అధికారులెవరో తెలపండి

సర్కారుకు హైకోర్టు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: బీ ఫార్మసీ విద్యార్థిని ఆయేషామీరా హత్య కేసులో పునర్ దర్యాప్తు నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)లో ఏ ఏ అధికారులున్నారు.. ఈ సిట్ ఎవరి పర్యవేక్షణలో పనిచేస్తుంది.. తదితర వివరాలను తమ ముందుంచాలని ఉమ్మడి హైకోర్టు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదావేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. అయేషామీరా హత్య కేసులో పిడతల సత్యంబాబును నిర్దోషిగా ప్రకటిస్తూ ఇచ్చిన తీర్పులో హైకోర్టు నిర్ణయాత్మక అభిప్రాయాలు వ్యక్తంచేసిందని, దీని ప్రకారం పునర్ దర్యాప్తు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ రమా మేల్కోటే, పాత్రికేయురాలు కె.సజయ, సామాజిక కార్యకర్త వల్లూరుపల్లి సంధ్యారాణి సంయుక్తంగా హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలుచేసిన విషయం తెలిసిందే. అలాగే తమ కుమార్తె హత్య కేసు దర్యాప్తు బాధ్యతలను సీబీఐ లేదా సిట్‌కు అప్పగించాలని, ఆ దర్యాప్తును హైకోర్టు పర్యవేక్షించాలని కోరుతూ ఆయేషా తల్లిదండ్రులు శంషాద్‌బేగం, సయ్యద్ ఇక్బాల్‌బాష మరో పిటిషన్ దాఖలుచేశారు. ఈ రెండు వ్యాజ్యాలపై ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా హోంశాఖ ప్రభుత్వ న్యాయవాది పద్మావతి స్పందిస్తూ.. ఆయేషా హత్య కేసులో పునర్ దర్యాప్తు నిమిత్తం ప్రభుత్వం ఇప్పటికే సిట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన ఉత్తర్వుల కాపీని ఆమె ధర్మాసనం ముందుంచారు. ఆ కాపీని పరిశీలించిన ధర్మాసనం, సిట్‌లో ఎవరెవరు ఉంటారు, దానికి ఎవరు నేతృత్వం వహిస్తారు.. తదితర వివరాలు లేకపోవడంపై ప్రశ్నించింది. ఆ వివరాలను తమ ముందుంచాలంటూ విచారణను గురువారానికి వాయిదావేసింది.

సీల్డ్ కవర్‌లో వివరాలు: ఇదిలా ఉంటే ఆయేషా హత్యకేసులో సక్రమంగా దర్యాప్తు చేయనందుకు, అసలైన నేరస్తులను చట్టం ముందు నిలబెట్టడంలో విఫలమైనందుకు బాధ్యులెవరో గుర్తించి, వారిపై చట్ట ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునే విషయంలో అపెక్స్ కమిటీ ఇప్పటి వరకు ఏం చేసిందో తెలియచేయాలంటూ గత విచారణ సమయంలో ధర్మాసనం కోరిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. అపెక్స్ కమిటీ ఏం చేసిందన్న దానికి సంబంధించిన వివరాలను సీల్డ్ కవర్‌లో కోర్టు ముందుంచింది.

ఆ మూడు హార్బర్లకు రిటైనింగ్ వాల్స్ నిర్మించాలి: సీఐసీఈ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని భావనపాడు, మచిలీపట్నం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్లకు రిటైనింగ్ వాల్స్ నిర్మించాల్సి ఉందని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోస్టల్ ఇంజనీరింగ్ ఫర్ ఫిషరీస్ (సీఐసీఈ) పేర్కొంది. ఈ మేరకు సీఐసీఈ నివేదికను రూపొందించింది. ఈ మూడు హార్బర్ల సముద్ర ముఖద్వారం వద్ద తరుచూ ఇసుక మేటలు వేస్తున్నాయని, దీని వల్ల మరపడవల నిర్వాహకులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపింది. నిరంతరం మరపడవలు సముద్రంలోకి వెళ్లడానికి అనువుగా రిటైనింగ్‌వాల్స్ నిర్మించాల్సి ఉందని నివేదికలో పేర్కొంది. రాష్ట్రంలోని మొత్తం 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలు, హార్బర్లలోని పరిస్థితుల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను సీఐసీఈ పరిశీలిస్తోంది. వీటిలో గువ్వలదిన్నె హార్బర్ నిర్మాణానికి సంబంధించిన సమగ్ర నివేదికను (డీపీఆర్) రూపొందించి ప్రభుత్వ పరిశీలనకు పంపింది. ఒక్కో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి కనీసం రూ. 400 కోట్లకు పైగా వ్యయం అయ్యే అవకాశాలున్నాయని నివేదికలో పేర్కొనట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది.

సూపర్ స్పెషాలిటీ సీట్లపై సందిగ్ధం

- 10, 11 తేదీల్లో కౌన్సెలింగ్.. ఆందోళనలో అభ్యర్థులు
- 371డీ ప్రకారం ఏపీ సీట్లు రాష్ట్ర అభ్యర్థులకే ఇవ్వాలని లేఖ రాసిన హెల్త్ వర్సిటీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని సూపర్ స్పెషాలిటీ వైద్య సీట్ల భర్తీపై ఇంకా సందిగ్ధం వీడలేదు. ఓపెన్ పూల్‌లో ఈ సీట్లు భర్తీ అవుతాయని కొందరు చెబుతుంటే.. లేదు 371డీ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రంలోని సీట్లు మనకే చెందుతాయని మరికొందరు అంటున్నారు. మరోవైపు ఈ నెల 10, 11వ తేదీల్లో కౌన్సెలింగ్ జరగనుంది. అయినా సీట్ల భర్తీపై స్పష్టత రాకపోవడంతో అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది సూపర్ స్పెషాలిటీ సీట్లను కూడా నీట్ పరిధిలోకి తెచ్చారు. రాష్ట్రంలో మొత్తం 62 సూపర్ స్పెషాలిటీ సీట్లున్నాయి. దేశవ్యాప్తంగా అయితే ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో కలిపి 1,500కు పైగా సీట్లున్నట్టు అంచనా. వీటి కోసం దాదాపు 30 వేల మందికి పైగా అభ్యర్థులు పోటీపడ్డారు. 371డీ ఆర్టికల్ ప్రకారం ఏపీలోని ఎంబీబీఎస్, పీజీ సీట్లను రాష్ట్రానికే కేటాయించారు. కానీ సూపర్ స్పెషాలిటీ సీట్ల విషయంలో మాత్రం స్పష్టత రాలేదు. ఈ సీట్ల కోసం నిర్వహించిన ప్రవేశపరీక్ష నోటిఫికేషన్‌లో మాత్రం అన్ని రాష్ట్రాల సీట్లు ఓపెన్ పూల్‌లోనే ఉంటాయని స్పష్టం చేశారు. ఇందులో 371డీ ఆర్టికల్ పరిధిలో ఉన్న రాష్ట్రాలకు కూడా మినహాయింపు ఇవ్వలేదు.



కేంద్రానికి లేఖ రాశాం..

ఏపీలోని సూపర్ స్పెషాలిటీ సీట్లను రాష్ట్ర అభ్యర్థులకే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్టు ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ డా.కె.అప్పలనాయుడు ‘సాక్షి’తో చెప్పారు. సూపర్ స్పెషాలిటీ సీట్లకు కూడా 371డీ ఆర్టికల్‌ను వర్తింపజేయాలని కేంద్రంతో పాటు సీబీఎస్‌ఈని కోరినట్టు తెలిపారు. జవాబు కోసం వేచి చూస్తున్నామని, కేంద్రం ఆదేశాల మేరకే సీట్ల భర్తీ జరుగుతుందన్నారు.

డీఎంకే మాజీ మంత్రి తనయుడి అరెస్టు

విదేశీ మారక ద్రవ్యం కేసులో ఈడీ వర్గాల విచారణ



సాక్షి, చెన్నై: విదేశీ మారక ద్రవ్యం కేసులో డీఎంకేకు చెందిన తమిళనాడు మాజీ మంత్రి దివంగత కోశిమణి తనయుడు అన్బళగన్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్గాలు సోమవారం రాత్రి అరెస్టు చేశాయి. ఇటీవల చెన్నైలోని మన్నడికి చెందిన లియాకత్ అలీ ఖాతాలో కోట్లాది రూపాయలు నగదు జమ కావడాన్ని ఈడీ వర్గాలు గుర్తించాయి. ఆయన్ను అరెస్టు చేసి విచారించగా, ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలు నిమిత్తం నకిలీ పేర్లతో హాంకాంగ్‌కు రూ.80 కోట్ల మేరకు నగదు మార్పిడి సాగినట్టు తేలింది. ఈ కేసును విచారిస్తున్న ఈడీ వర్గాలు సోమవారం రాత్రి అన్బళగన్ అరెస్టుచేశాయి. తిరువాన్మీయూరులోని నివాసంలో ఆయన్ను అరెస్టుచేసి, రాత్రికి రాత్రే ఎగ్మూర్ కోర్టు న్యాయమూర్తి రోష్లిన్ ఎదుట హాజరుపరచిన అనంతరం పుళల్ జైలుకు తరలించారు. లియాకత్ ఖాతాలోకి నగదు వివిధ బ్యాంక్‌ల నుంచి జమ కావడంతో, ఆయా బ్యాంకుల్లోని సీసీ కెమెరాల్లోని దృశ్యాల ఆధారంగా ఈ కేసులో అన్బళగన్‌ను కూడా ఈడీ వర్గాలు చేర్చాయి.

కుక్కపిల్లల హంతకురాలికి జైలుశిక్ష

నిద్ర పట్టడం లేదని 8 కుక్కపిల్లలను చంపిన మహిళ

బనశంకరి (బెంగళూరు): కుక్క పిల్లలను చంపిన పొన్నమ్మ అనే మహిళకు బెంగళూరు ఏసీఎంఎం కోర్టు రూ.వెయ్యి జరిమానా, 15 రోజుల జైలుశిక్ష విధించింది. 2016 మార్చి 16 తేదీన పీణ్యాలోని శెట్టిహళ్లిలో 15 రోజుల వయసున్న 8 కుక్కపిల్లలను పొన్నమ్మ అనే మహిళ రాళ్లతో కొట్టి చంపింది. రాత్రివేళల్లో తల్లికుక్క మొరుగుతూ నిద్రాభంగం కలిగిస్తోందనే ఆగ్రహమే దీనికి కారణం. పసికూనలు చనిపోయిన ఆవేదనను తట్టుకోలేక 15 రోజులకు తల్లి కుక్క కూడా మరణించింది. ఈ ఘటనపై స్థానికులు అందించిన సమాచారం మేరకు క్యాపా ప్రాణి దయాసంఘం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పొన్నమ్మపై కోర్టులో కేసు వేశారు. కోర్టు మంగళవారం పొన్నమ్మకు రూ.వెయ్యి జరిమానా, 15 రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

విభజన సంవత్సరంలో ఏపీ రెవెన్యూ అంతరం రూ.4,117 కోట్లు

కేంద్ర ప్రభుత్వం వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: రాష్ట్ర విభజన జరిగిన సంవత్సరంలో ఏపీకి సంబంధించిన రెవెన్యూ అంతరాన్ని రూ.4,117.89 కోట్లుగా నిర్ధారించినట్టు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు మంగళవారం రాజ్యసభలో అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ జవాబిచ్చారు. ‘2014–15 ఆర్థిక సంవత్సరంలో ఏపీకి సంబంధించిన రెవెన్యూ అంతరాన్ని రూ.4,117.89 కోట్లుగా నిర్ధారించాం. కేంద్రం ఇచ్చిన రూ.2,303 కోట్ల ప్రత్యేక సాయం పోగా.. 2014 జూన్ 2 నుంచి 2015 మార్చి 31 మధ్య కాలంలో రూ.13,775.76 కోట్ల మేర రెవెన్యూ లోటు ఏర్పడిందని అకౌంటెంట్ జనరల్ తెలిపారు..’ అని ఆర్థిక శాఖ సహాయ మంత్రి వెల్లడించారు. కాగా, ఏపీకి ఇవ్వాల్సిన రెవెన్యూ అంతరంలో కొత్త పథకాలను, పెరిగిన వ్యయాలను అనర్హమైనవిగా తేల్చినట్లు మంత్రి చెప్పారు.

రైతు బజార్లలో దళారులను దించిన ప్రభుత్వం



పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి

సాక్షి, అమరావతి: రైతు బజార్లలో కూరగాయల ధరలు ఇష్టమొచ్చినట్లు పెంచేసేందుకు ప్రభుత్వమే దళారులను రంగంలోకి దింపిందని పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని రైతు బజార్ల నిర్వహణ పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు రఘువీరా లేఖ రాశారు. విజయవాడలోని సీఎం క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న రైతు బజార్ మురికి కూపంగా ఉన్నా చంద్రబాబుకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు ‘స్వచ్ఛ భారత్’ కమిటీకి జాతీయ అధ్యక్షుడిగా ఉండి కూడా రాష్ట్రాన్ని మురికి కూపంగా మార్చుతున్నారని మండిపడ్డారు. ఉల్లి, టమాట రైతులకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే వినియోగదారులు మాత్రం అధిక ధరలకు కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు.

60 వేల రేషన్ కార్డులకు తిరిగి సరుకులు: మంత్రి ప్రత్తిపాటి

సాక్షి, అమరావతి: వివిధ కారణాలతో (6 స్టెప్ వ్యాలిడేషన్) రద్దు చేసిన రేషన్ కార్డులను తిరిగి పునఃపరిశీలించి వాటిలో 60 వేల కార్డుదారులకు వచ్చే నెల నుంచి రేషన్ ఇవ్వాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం అన్ని జిల్లాల వినియోగదారుల ఫోరం ప్రతినిధులు, అధికారులతో మంత్రి ప్రత్తిపాటి సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఐరిస్, వేలిముద్రలు సరిగా పడని లబ్ధిదారులకు ఫొటో తీసుకొని రేషన్ సరుకులు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఉప్పులో అయోడిన్ ఉండటం లేదని ఫోరం ప్రతినిధులు తెలపగా తమిళనాడు నుంచి నాణ్యమైన ఉప్పును దిగుమతి చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. 1,000 కార్డుదారులు కలిగిన రేషన్‌షాపును రెండు దుకాణాలుగా విభజించాలని ఫోరం ప్రతినిధులు కోరగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేషన్ షాపులు ఉన్న ప్రతి ఏరియాలో వినియోగదారుల ఇన్ఫర్మేషన్ సెంటర్లను, ప్రతి జిల్లాలో ఫుడ్ టెస్టింగ్ లాబ్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.

సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
బుధవారం ॥ 9-8-2017


దక్షిణాది బద్రి లింబాద్రి
- పక్క పేజీలో


బర్త్‌డే గిఫ్ట్
- పక్క పేజీలో


పిల్లలతో శాంతిశ్రీహరి
ఫొటోలు: శివ మల్లాల

నాకు బావే దేవుడు అంటుంది. అలా అయితే దేవుడు భక్తులను వదిలిపోడుగా. బావ వెళ్లిపోయాడు. 'ఇంతకు ముందు బావ ఎంగిలే ప్రసాదం. ఆ తర్వాత ముద్ద కూడా దిగేది కాదు ఈ కష్టాలలో నాకు తోడుగా ఉంది దేవుడే' అంటున్నారు శాంతిశ్రీహరి.

మాతోనే ఉన్నాడు

నేను నా దైవం

హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని శాంతి శ్రీహరి ఇల్లు. ఇంటర్వ్యూ అంటే 'ససేమిరా!' అన్న శాంతి 'నేను–నా దైవం' అనగానే కొన్ని క్షణాలు మౌనంగా ఉన్నారు. తర్వాత తనే ముందుగా చెప్పడం మొదలుపెట్టారు.

'నాలుగేళ్ల క్రితం వరకు మా ఇల్లు రోజూ పండగలా ఉండేది. ఏ కష్టమూ మా ఇంటి గుమ్మం దాటి లోపలికి రాదు అని ధీమాగా ఉండేదాన్ని. కానీ, కాలం బావ (శ్రీహరి)ను తీసుకెళ్లిపోయింది. ఒక్కసారిగా స్వర్గం నుంచి అగాధంలోకి పడిపోయినట్టు అనిపించింది. మూడేళ్లు తిండికి, నీళ్లకు దూరమై బావ ధ్యాసలోనే ఉండిపోయాను. బావను మర్చిపోవడానికి 'మత్తు'కి దగ్గరయ్యాను. ఆరోగ్యం పాడైంది. పూర్తిగా నీరసించిపోయాను. జీవశ్చవంలా పడుండేదాన్ని. నా కొడుకు తన చేతుల్తో ఎత్తుకుపోయి ఆసుపత్రిలో చేర్చాడు. ఆ రోజు 'నేను పోతే ఈ పిల్లలేం అయిపోతారు, వీళ్ల కోసమైనా బతికించు దేవుడా' అనుకున్నాను. ఈ రోజుకీ పిల్లల (పెద్దబ్బాయి శశాంక్, చిన్నబ్బాయి మేఘాంశ్) కోసం ఇలా ఉన్నానంటే ఇది ఆ దైవ నిర్ణయమే! ఆస్తులు కరుగుతున్నాయి. బాధ లేదు. పెద్దోడి చదువు పూర్తి కావస్తోంది. చిన్నోడి కాలేజీ చదువు ఇంకా మూడేళ్లు ఉంది. వాడికి మూడేళ్ల ఫీజు ఒకేసారి కట్టేశాను. పెద్దోడు అడిగాడు 'ఏంటమ్మా! ఎవరైనా మూడేళ్ల ఫీజు ఒకేసారి కట్టేస్తారా' అని. నేను చెప్పాను 'ఒరే అప్పటి వరకు ఏమౌతుందో.. నేను ఫీజు కట్టలేని స్థితి వస్తే?! ఒక వేళ ఆరోగ్యం క్షీణించి మీ నాన్నలాగే నేనూ పోతే' అన్నాను. వాడేం మాట్లాడలేదు. బావ దూరమయ్యాడనే బాధ, రేపేం జరుగుతుందో, ఎలా గడుస్తుందో అనే భయం నుంచి ఇప్పుడిప్పుడే ఎలాగైనా పిల్లలను స్థిరపరచాలనే ధైర్యం కలుగుతోంది. ఏదో దైవశక్తి ఉంది కాబట్టే నన్ను నడిపిస్తోంది.'

- **అసలు మీ జీవితమే కష్టంతోనే మొదలైంది కదా! అప్పట్లో దైవాన్ని తలుచుకుంటూ గడిపేవారా?**

నిజమే, కానీ అప్పట్లో అది కష్టం అనిపించలేదు. నలుగురు అక్కచెల్లెళ్లం, ముగ్గురు తమ్ముళ్లు. నాన్న (సి.ఎల్.ఆనందన్ తమిళ సినిమా నటుడు) చనిపోయాడు. కుటుంబం గడవడం కోసం నేనీ సినిమా రంగంలో అడుగుపెట్టాను. అందరి కడుపు నిండాలంటే నేను నటించాలి. వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటున్నాను అనుకునేదాన్ని. అలా రోజులు గడిచిపోయాయి. దైవం అంటే భయమూ, భక్తి రెండూ ఉన్నాయి. కానీ, తలుచుకోవడం అంటూ ఏమీ ఉండేది కాదు. చిన్నప్పుడు మా అమ్మ అప్పుడప్పుడు అమ్మవారి ఆలయానికే తీసుకెళ్లేది. భక్తిగా దండం పెట్టుకోవడం వరకే నాకు తెలిసేది. అయితే అప్పుడూ ఇప్పుడూ ఏదో శక్తి ఉందని, అదే ఈ సమస్త లోకాన్ని నడిపిస్తుందని నమ్ముతాను.

- **మీ ప్రొఫెషన్‌ని పక్కన పెట్టి మిమ్మల్ని ప్రేమించి పెళ్లిచేసుకున్నారు శ్రీహరి. ఆ ప్రేమలో దైవత్వం ఉందంటారా?**

ముమ్మాటికి. ఆయనా ఎంతో కష్టపడి ఈ రంగంలో ఎదిగినవారు. నన్నుగా ఇష్టపడిన వ్యక్తి. ఆయన పరిచయమయ్యాక నా ప్రపంచమే మారిపోయింది. బావనే దైవం అయ్యాడు నాకు. బావ తప్ప మరో ప్రపంచం లేదన్నట్టుగా ఉండేది. ఎక్కడికెళ్లినా బావతోనే, ఏం చేసినా బావ కోసమే అన్నట్టుగా ఉండేదాన్ని. ఒకసారి బావ వాళ్ల గురువు (దాసరి నారాయణరావు) గారింట్లో పెద్ద లాఫింగ్ బుద్ధని చూశాడట. భలేగా ఉందే అన్నాడు ఇంటికి వచ్చి. అంతే, ఆ రోజు సిటీ అంతా తిరిగాను. ప్రతీ షాప్ వెతికాను. బావ సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఎదురుగా ఆయన కోరుకున్న లాఫింగ్ బుద్ధ. ఎంత సంతోషపడిపోయాడో... అలాగే నాకేదైనా నచ్చితే ఎంత కష్టమైనా సరే ఆ రోజుకు దాన్ని నా ముందుంచేవాడు. బావ నన్ను ఎంతలా అర్థం చేసుకున్నాడో ఒక్కమాటలో చెప్పలేను. ఏ దేవుడో కరుణించి నాకు దేవుడిలాంటి భర్తను ఇచ్చాడు అనుకునేదాన్ని. కానీ, ఆ దేవుడే నా బావను తీసుకెళ్లిపోయాడు.

> అమ్మనాన్నలతో చిన్నప్పుడు గుళ్లకు తిరిగాం. పూజల్లో పాల్గొన్నాం. కానీ, అమ్మనాన్నలెప్పుడూ పూజలు చేయమని ఒత్తిడి చేయలేదు. 'మనల్ని నడిపే శక్తి ఒకటి ఉంది. ఆ శక్తి నుంచే పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. పాజిటివ్‌గా ఆలోచిస్తే మంచి జరుగుతుంద'ని నాన్న చెప్పేవారు. అదే నమ్ముతాం.
> - శశాంక్ శ్రీహరి
> మేఘాంశ్ శ్రీహరి

- **దైవం దగ్గర చేసిన మనిషిని దైవమే తీసుకెళ్లిపోతే ఆ దైవం మీద కోపం రాలేదా?**

బావ పోయాక నా ప్రపంచమే తలకిందులైపోయింది. దేవుడ్ని తిట్టుకున్న సందర్భాలు ఎన్నో. కానీ, నా రాత ఇలా ఉంటే దేవుడు మాత్రం ఏం చేస్తాడు? అని ఇప్పుడు నాకు నేను నచ్చజెప్పుకుంటాను. ఈ మిగిలిన జీవితాన్ని గడిపే ధైర్యం ఇవ్వు స్వామి అని వేడుకుంటున్నాను. బావ ఉన్నప్పుడు అంతా చుట్టూ ఉన్నారు. ఇప్పుడు ఎవరూ లేరు. జీవితం నేర్పిన కఠినపాఠాలను అర్థం చేసుకుంటున్నాను. చాలాసార్లు అనిపించింది నేనూ బావతో పాటే వెళ్లిపోతే బాగుండు అని. కానీ, పిల్లలు... మా బావ శరీరంగా లేడు. కానీ, మాతోనే ఉన్నాడు. లేకపోతే, ఈ నాలుగేళ్లలో నేనూ నా పిల్లలు రోడ్డు మీద ఉండేవాళ్లమే కదా! అలా జరగకుండా మా బావనే మమ్మల్ని చూసుకుంటున్నాడు. బావ ముందు కూర్చుని ఇప్పుడూ మాట్లాడతాను.



ఎందుకిలా చేసి పోయావని తిడతాను. ఏడుస్తాను. (చెమ్మగిల్లిన కళ్లను తుడుచుకుంటూ) రోజుకు మూడుపూటలా ఆయన ఫొటో ముందు భోజనం పెట్టిన తర్వాతే నేనూ పిల్లలు తింటాం. పిల్లలు ఏం తెచ్చుకున్నా వాళ్ల నాన్నకు ముందు పెట్టి తర్వాత వాళ్లు తింటారు.

- **ఆలయాలకు వెళ్లిన సందర్భాలు?**

చెన్నైలో మేల్‌మలయనూర్‌లో అంగలమ్మన్ ఆలయం ఉంది. అక్కడి అమ్మవారు శక్తిమాత. వెయ్యేళ్ల నాటి గుడి అని చెబుతారు. వారం క్రితమే మా తమ్ముడు కుటుంబంతో కలిసి ఆ అమ్మవారి ఆలయానికి వెళ్లి, మొక్కుతీర్చుకొని వచ్చాను. వేపాకులే దుస్తులుగా కట్టుకొని చెల్లించే మొక్కు అది. నేను, మా బావ అక్కడే పెళ్లి చేసుకున్నాం. శ్రీశైలం, తిరుపతి, ఇక్కడి పెద్దమ్మగుడి, వరంగల్‌లోని భద్రకాళి ఆలయాలకు చాలాసార్లు వెళ్లాం. తిరుపతిలో నేనూ, పిల్లలు గుండు కూడా చేయించుకున్నాం. ఒకసారి కంచికి వెళ్లాం. అక్కడ మఠంలోని పెద్దస్వామిని దర్శించుకున్నప్పుడు చెయ్యెత్తి ఆశీర్వదించారు. ఎందుకో తెలియదు కళ్లలో నీళ్లు వచ్చాయి. అక్కడ ఏదో శక్తి ఉందనిపించింది.

- **నిత్యం ఏ దేవుణ్ణి ప్రార్థిస్తారు?**

మా బావకు శివయ్య అంటే ఎంత ఇష్టమో చెప్పలేను. అలా నేనూ శివయ్యను పూజించేదాన్ని. బావతో పాటు నేనూ పూజలో పాల్గొనేదాన్ని. గణేషుడు, శివుడు, లక్ష్మి దేవి శ్లోకాలన్నీ బావ ఒక డైరీలో రాయించి నాకు ఇచ్చాడు. పూజ సమయంలో వాటిని చదివేదాన్ని. బావ ఎక్కడి నుంచి తెప్పించాడో కానీ శివుడి స్వర్ణలింగం మా ఇంట్లో ఉండేది. దాదాపు మూడు వందల గ్రాముల బరువని చెప్పాడు. ఉదయాన్నే రోజూ పంతులుగారు వచ్చి మా ఇంట్లోని స్వర్ణలింగానికి పూజలు జరిపించేవారు. బావ దాదాపు గంటన్నరసేపు పూజ చేసేవాడు. పూజకు కావల్సినవన్నీ నేను సిద్ధం చేసేదాన్ని. ఇప్పుడు ఇంట్లో నిత్య పూజలు లేవు. కానీ, స్నానం చేసిన తర్వాత దేవుని గదికి వెళ్లి రెండు అగరువత్తులు వెలిగించి దండం పెట్టుకొని వస్తాను. ఈ మధ్యే అమితమైన బాధ కలిగించిన సంఘటన ఒకటి జరిగింది. నాలుగురోజుల క్రితం ఎప్పటిలాగే నేను స్నానం చేసి, దేవుడి గదికి వెళ్లాను. అక్కడ చూస్తే ఏదో వెలితిగా అనిపించింది. బంగారు శివలింగం లేదు. ఎవరో దొంగిలించారు. ఎవరినీ నిందించలేదు. ఎవరికీ కంప్లైంట్ చేయలేదు. ఇంతటి సహనం నాకు ఎలా అబ్బిందా! అని ఆశ్చర్యం కలిగింది. దేవుడు విగ్రహంలో కాదు నా నిగ్రహంలో ఉన్నాడు అనిపించింది. శివయ్య మళ్లీ నా ఇంటికి వస్తాడని నమ్మకం ఏర్పడింది.

- **మీ పిల్లలకు దైవం గురించి ఏం చెబుతుంటారు?**

పిల్లల చిన్నతనం అంతా వాళ్లు నిద్ర లేస్తూనే శ్లోకాలు వినపడేవి. ఇప్పుడు దేవుడి గదివైపు కూడా రారు. 'దేవుడికి దండం పెట్టుకోండ్రా' అని చెబుతాను. కానీ, వారు ఇష్టపడరు. మా నాన్న అన్నేసి గంటలు పూజలు చేసేవాడు. మరి ఆ దేవుడు మా నుంచి మా నాన్నను ఎందుకు తీసుకెళ్లాడు అంటారు. పెద్దవాళ్లయ్యాక వాళ్లే తెలుసుకుంటారని ఊరుకుంటాను. పుష్కరాలప్పుడు మాత్రం పిల్లలను తీసుకెళ్లి వాళ్ల నాన్నకు చేయవలసిన క్రతువును చేయించి వచ్చాను.

- **ఇంత జీవితంలో మనుషుల్లో మీరు చూసిన దైవత్వం...?**

బావలోనే చూశాను. ఎవరు సాయం అడిగినా లేదనేవారు కాదు. మా పాప జ్ఞాపకంగా అక్షర పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి మేడ్చల్ మండలంలోని నాలుగు ఊళ్లలోని స్కూళ్లకు ఫ్లోరైడ్ ఫ్రీ వాటర్ సదుపాయం కల్పించాడు. ఆ ఫౌండేషన్‌కి నిధులు ఎప్పుడూ అందేలా తనే జాగ్రత్తలు తీసుకున్నాడు. మా ఫామ్‌హౌజ్ నుంచి వచ్చే బియ్యం, కూరగాయలు ఆశ్రమాలకు, జూనియర్ ఆర్టిస్టులకూ పంపించేవాడు. పుట్టినరోజులకు హోమ్‌లకు వెళ్లేవాడు. అన్నదానాలు చేసేవాడు.

బావకు సీరియస్‌గా ఉందని తెలిసినక్షణం నుంచి ఆయనను గౌరవంగా సాగనంపేవరకు బావ దగ్గర అన్నం నీళ్లు మాని ఆయన స్నేహితులు సి.కళ్యాణ్, ఆలగడ్డ శ్రీనివాస్ ఉన్నారు. ప్రతియేటా బావ పోయిన రోజున ఆ ఇద్దరు వచ్చి దండంపెట్టుకొని వెళతారు. వాళ్లను చూసినప్పుడు అనిపిస్తుంది దైవం ఇలా కొందరి రూపం లో కనిపిస్తుంటాడని. ఈ నెల 15న బావ పుట్టినరోజు. ఆ రోజున బావ సమాధి దగ్గరే రోజంతా గడుపుతుంటాను. ఈసారి బావ చేసిన కార్యక్రమాలనే నేనూ చేయాలనుకుంటున్నాను. సేవలో భాగం అవ్వాలనుకుంటున్నాను.

- **ఈ క్షణం దేవుడు ప్రత్యక్షమై ఏదైనా కోరుకోమంటే..?**

పిల్లల భవిష్యత్తు. వాళ్లు ఈ లోకాన్ని అర్థం చేసుకొని నిలదొక్కుకోవాలి. అంతవరకు నన్ను బతికించు స్వామి అని దండం పెట్టుకుంటాను.

- నిర్మలారెడ్డి చిల్కమర్రి

కంగ్రాట్స్


అనూహ్యమైన పరుగులో సమీర్ సింగ్

దేవుణ్ణి నమ్మిన పరుగు

వంద రోజుల్లో పదివేల కిలోమీటర్లు పరుగు తీయాలనుకున్న అతడి సంకల్పం సుసాధ్యమైంది.

నలభై నాలుగేళ్ల సమీర్ సింగ్ నిన్న మొన్నటి దాకా ఎవరికీ తెలియదు. ఇప్పుడు దేశానికి తెలిశాడు. ప్రపంచానికి తెలిశాడు. ఇంకా మీడియా వల్ల దేశంలోని నలుమూలలకూ తెలియనున్నాడు. ఇంతకూ అతను ఏం చేశాడు? పరిగెత్తాడు. పరిగెత్తడం సులభమే చాలా మంది చేస్తారు అనుకుంటున్నారా? హండ్రెడ్ మీటర్ల పరుగు, టూ హండ్రెడ్ మీటర్ల పరుగు కాదు అతనిది. పోనీ మహా అయితే యాభై కిలోమీటర్ల పరుగే పెద్ద గొప్ప పరుగుగా భావించే మారథాన్ పరుగు కూడా కాదు. అతని కల పెద్దది. 100 రోజుల్లో రోజుకు వంద కిలోమీటర్ల చొప్పున పదివేల కిలోమీటర్లు ఏకధాటిగా పరిగెత్తాలి అని అతడు నిర్ణయించుకున్నాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన సమీర్ సింగ్ తొమ్మిది నెలల క్రితం ముంబై వచ్చాడు. అతడు మధ్యప్రదేశ్‌లో కుర్రాళ్లకు పరుగు నేర్పించే టీచర్. కాని తాను లోకానికి ఏదైనా చేసి చూపించాలని ముంబై వచ్చాడు. డబ్బున్నవాడు కాదు. ముంబై వచ్చినప్పటి నుంచి వాళ్ల సహాయం వీళ్ల సహాయం పొంది మురికివాడల్లో చోటు సంపాదించుకున్నవాడే. ముంబైలో అనామక తన ఉనికికి అతడొక అర్థం కల్పించాలనుకున్నాడు.

ఏప్రిల్ 29 పరుగు మొదలు

ఏప్రిల్ 29, 2017న సమీర్ సింగ్ తెల్లవారు జామున నాలుగ్గంటలకు తన స్నేహితుడితో ముంబైలో పరుగు మొదలెట్టాడు. ఇరవై కిలోమీటర్లు పరిగెట్టి దక్షిణ ముంబై కొసదాకా చేరుకున్నారు. ఆ తర్వాత స్నేహితుడు ఆగిపోయాడు. సమీర్ సింగ్ పరుగు కొనసాగించాడు. ఆరోజు నుంచి సమీర్ సింగ్ ప్రతి రోజూ తెల్లవారు జామున లేచి రోజుకు వంద కిలోమీటర్లు ముంబై రోడ్ల మీద ఉత్త కాళ్లతో పరిగెత్తడం మొదలుపెట్టాడు. మధ్యలో కొద్ది పాటి విరామం, అల్పాహారం స్వీకరించడం, మళ్లీ పరిగెత్తడం. చేతికి జి.పి.ఎస్ వాచ్ ఉండటం వల్ల అది ఎన్ని కిలోమీటర్లు పరిగెత్తామో చూపిస్తుంది. జనం మొదట ఇతణ్ణి చూసి పిచ్చివాడనుకున్నారు. కొందరు వారించే ప్రయత్నం చేశారు. చాలా కొద్ది మంది ఇతణ్ణి ప్రోత్సహించారు. మొదట ఉత్త కాళ్లతో ఆ తర్వాత చిరిగిపోయిన బూట్లతో ఆ తర్వాత స్నేహితులు ఇచ్చిన మంచి బూట్లతో రోజూ అతడు పరిగెత్తాడు.

దేవుణ్ణి నమ్మినవాడు...


ఈ పరుగు ఎందుకు అని అడిగితే మానవ దేహం గొప్పతనం నిరూపించడానికి అని అంటాడు. మన శరీరానికి గొప్ప శక్తి ఉంది. దేవుడు ఆ శక్తి మనకు ఇచ్చాడు. మనం ఎంత కోరుకుంటే దేహం అంత ఇవ్వగలదు. కాని చాలామంది మన శరీరానికి పరిమితులు ఉంటాయని చెప్పుకుని చేయదగ్గ పని చేయక ఆగిపోతుంటారు అంటాడు సమీర్ సింగ్. పదివేల కిలోమీటర్లు రోజూ పరిగెత్తితే అతడికి ఏమీ కాలేదు. పైగా ఏ రోజుకారోజు నేను ఉత్సాహంతో నిండాను అంటాడతడు. అయితే గత బుధవారం మాత్రం గ్యాస్ట్రో సమస్య వల్ల ఒక రాత్రంతా అతడు హాస్పిటల్‌లో ఉండాల్సి వచ్చింది. కాని ఆ తెల్లవారే యధావిధిగా అతడు పరిగెత్తాడు. ఆగస్టు 6 ఆదివారం అతడి వంద రోజులు పూర్తయ్యాయి. కేవలం 36 కిలోమీటర్ల తక్కువతో అతడు మొత్తం పదివేల పరుగులు పూర్తి చేశాడు. ఇంత పెద్ద రికార్డు మరే భారతీయుడూ సాధించలేదు. అన్నట్టు సమీర్ సింగ్ కృష్ణుడి భక్తుడు. ఆ కృష్ణుడి నుంచే శక్తి పొందాను అని చెప్పుకున్నాడు. తన మీద తనకు విశ్వాసం దేవుని మీద విశ్వాసం ఉన్నవాడు కనుకనే ఇవాళ 'ఫెయిత్ రన్నర్' ఇతడు ప్రపంచ గుర్తింపు పొందాడు.

ఆత్మీయం

స్మరణీయం.... రమణీయం



శ్రీరాముడు సకల గుణాభిరాముడు. మానవుడిగా పుట్టినా, మంచిలక్షణాలను, ధర్మప్రవర్తనను కలిగి ఉండటం వల్ల దేవుడిగా కొనియాడబడ్డాడు. మొదటి మంచి లక్షణంగా చెప్పుకోవాలంటే, పితృవాక్యపరిపాలకుడు. లేలేత వయసులో ఉన్నప్పుడే విశ్వామిత్రుడు వచ్చి, యాగరక్షణ కోసం తనను పంపమని తండ్రిని అడిగినప్పుడు లక్ష్మణునితో కలసి మౌనంగా విశ్వామిత్రుని వెంట నడిచాడు. సీతాస్వయంవరంలో శివధనుర్భంగం చేసి, సీతను గెలుచుకున్నప్పుడు కూడా తనంతట తాను ఆమెను పరిణయం చేసుకోలేదు. గురువు ద్వారా తలిదండ్రులకు సమాచారాన్ని తెలియజేసి, వారు వచ్చిన తర్వాతనే వివాహం చేసుకున్నాడు. అయోధ్యానగరానికి రాజయ్యాకా, అంతకు ముందూ కూడా తాను దశరథ తనయుడనని తప్ప రాజునని ఏనాడూ చెప్పుకోలేదు. తండ్రి ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం మరికొద్దిసేపటిలో యువరాజుగా పట్టాభిషిక్తుడు కావలసిన వాడు కూడా వనవాసం చేసేందుకు సిద్ధపడ్డాడు. తన వనవాసానికి కారకురాలైన సవతి తల్లి కైకను పన్నెత్తి ఒక్కమాట అనలేదు. కన్నతల్లి కౌసల్యను ఎంతగా ప్రేమించాడో, సుమిత్రను, కైకను కూడా అంతగా ప్రేమించాడు. గౌరవించాడు. వనవాస సమయంలో తండ్రి మృతి చెందాడన్న వార్తను తెలుసుకుని ఎంతగానో దుఃఖించాడు. పెద్దకుమారుడిగా ఆయనకు తానే శ్రాద్ధకర్మలు నిర్వర్తించాడు. జటాయువు తండ్రికి స్నేహితుడని తెలుసుకుని, జటాయువుకు కూడా శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వర్తించాడు. అంతేకాదు, మంచిశిష్యుడు, మంచి భర్త, మంచి స్నేహితుడు, మంచి సోదరుడు, స్ఫూర్తిప్రదాత. దేవుళ్లను పూజించడమే కాదు, వారిలోని మంచి లక్షణాలను కూడా అలవరచుకోవాలి. అనుసరించాలి. అప్పుడే ఆ భక్తికి అర్థం... పరమార్థం.



సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆ
బుధవా
9-8-2


వల్లూరమ్మవారు

వరాల తల్లి... వల్లూరమ్మ


వల్లూరమ్మ ఆలయం ముఖద్వారం

రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన అమ్మవారి ఆలయాలలో ప్రకాశంజిల్లా టంగుటూరు మండలం వల్లూరు గ్రామంలోని వల్లూరమ్మ ఆలయం ఒకటి. మూడు వందల సంవత్సరాల క్రితం హోమ గుండం నుండి ఉల్కాముఖిగా ఆవిర్భవించిన ఆదిశక్తి వల్లూరు గ్రామ నామంతో వల్లూరమ్మగా విఖ్యాతిపొంది, భక్తుల పూజలందుకుంటూ, ప్రజలను, పశుసంపదను వ్యాధిబాధల నుండి, దుష్టశక్తుల నుండి కాపాడే చల్లనితల్లిగా విరాజిల్లుతోంది.

వల్లూరమ్మ, జ్వాలాముఖి అమ్మవార్లిరువురూ బరూరు నరసింహ యోగీంద్రులనే సిద్ధుడి మంత్రప్రభావంతో హోమ గుండం నుంచి 300 సంవత్సరాల క్రితం ఆవిర్భవించారని ఆసక్తిదాయక కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఈ అమ్మవార్ల పేర్ల మీదుగా వల్లూరమ్మ, వల్లూరయ్య అని, జాలమ్మ, జాలయ్య అనీ ఈ ప్రాంతంలో పిల్లలకు పేర్లు పెట్టడం సంప్రదాయం.

వల్లూరమ్మ సన్నిధిలో శతచండీ యాగం

వల్లూరమ్మ ఆలయం తరువాతి కాలంలో కొంత శిథిలావస్థకు చేరి నిరాదరణకు గురైంది. 1984 జూన్ 24నుండి 29 వరకు ఆలయ ఆవరణలో శత చండీయాగాన్ని నిర్వహించారు. ఈ యాగం నిర్వహణతో ఆలయం దశ తిరిగింది. 1995లో మరోసారి చండీ యాగం జరిగింది. 1993లో ఆలయ జీర్ణోద్ధరణ, కుంభాభిషేకం, అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ, విమాన గోపుర నిర్మాణం, ముఖ మండప నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, సింహ ద్వార నిర్మాణం జరిగాయి. అనంతరం ఆలయంలో పరివార దేవతలుగా గంగమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠించారు. దేవాదాయ శాఖ పలువురు భక్తుల, దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసింది.

పొంగళ్ల సమర్పణ

ప్రతి ఆదివారం వల్లూరమ్మ ఆలయంలో భక్తులు పొంగళ్లను, మొక్కుబడులను సమర్పిస్తారు. రైతులు. వ్యాపారులు, సంతానార్థులు, అవివాహితులు తమ ఈప్సితాలు నెరవేరేలా చూడమంటూ అమ్మవారిని ప్రార్థిస్తారు. పొర్లుదండాలు పెడతారు. మేళతాళాలతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు.

వాహన పూజలు

వల్లూరమ్మ ఆలయం వాహన పూజలకు ప్రసిద్ధి చెందింది. జిల్లాకు చెందినవారే గాక గుంటూరు, నెల్లూరు జిల్లాల నుండి కూడా భక్తులు కొత్త వాహనాలను ఆలయానికి తీసుకువచ్చి పూజలు జరిపిస్తారు. ఆలయం చుట్టూ ఒకసారి వాహనంపై ప్రదక్షిణ చేస్తారు. అలా చేస్తే అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని, ప్రమాదాలు జరగవని విశ్వాసం.

సుందర శిల్పాలయం!

దాతలు, భక్తుల సహకారంతో ఆలయం లోపలి భాగంగా 16 విగ్రహాలను, శిల్పాలను ఏర్పాటు చేశారు. అష్టలక్ష్ములతోపాటు గాయత్రి, సరస్వతి, రాజరాజేశ్వరి అమ్మవారు, శివపార్వతులు, వినాయకుడు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, దక్షిణామూర్తివంటి దేవతామూర్తులను ఏర్పాటుచేస్తున్నారు. ఇవి జీవకళ ఉట్టిపడుతూ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

విశేష కార్యక్రమాలు

వల్లూరమ్మ ఆలయంలో శ్రావణ మాసంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహిస్తారు. వెయ్యిమందికిపైగా మహిళలు పాల్గొంటారు. ఆశ్వయుజ మాసంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కనుమ పర్వదినంనాడు అమ్మవారికి గ్రామోత్సవంతోపాటు వల్లూరు చెరువులో వల్లూరమ్మకు తెప్పోత్సవం నిర్వహిస్తారు. ప్రతి శుక్రవారం గుడి ఉత్సవం జరుగుతుంది.

ఆలయానికి చేరుకునే మార్గం

వల్లూరమ్మ ఆలయం విజయవాడ–చెన్నై ప్రధాన జాతీయ రహదారి పక్కన ఉంది. పల్లెవెలుగు బస్సులు, ఆటోలు, ప్రైవేటు వాహనాలు అందుబాటులో ఉంటాయి. వల్లూరు గ్రామం ఒంగోలుకు 12 కి.మీ.లదూరంలో ఉంది. బస సౌకర్యాలు ఒంగోలు, టంగుటూరుల ఉన్నాయి. వల్లూరమ్మ దేవస్థానంలో కూడా భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలను దేవస్థానం అధికారులు కల్పిస్తున్నారు.

- ఎంవిఎస్ శాస్త్రి, సాక్షి, ఒంగోలు


● మహేశ్‌బాబు

బర్త్‌డే గిఫ్ట్

మహేశ్‌బాబు బర్త్‌డే నేడు. ఆ విషయం ఫ్యాన్స్‌కి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వాళ్లను ఖుషీ చేయాలని 'స్పైడర్' టీమ్ ఓ గిఫ్ట్ ఇవ్వడానికి ప్లాన్ చేసింది. మహేశ్ పుట్టినరోజు సందర్భంగా చిత్రసమర్పకుడు 'ఠాగూర్' మధు, నిర్మాత ఎన్వీ ప్రసాద్, దర్శకుడు మురుగదాస్ ఈ రోజు కొత్త టీజర్‌ను విడుదల చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం రిలీజ్ చేసిన టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ– ''ఒక్క పాట మినహా షూటింగ్ పూర్తయింది. ఈ నెల 23 వరకు పాట షూటింగ్ జరుగుతుంది. దీంతో షూటింగ్ పూర్తవుతుంది. మరోవైపు డబ్బింగ్, రీ–రికార్డింగ్ కార్యక్రమాలు జరుపుతున్నాం. దసరా కానుకగా సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమాను విడుదల చేస్తాం'' అన్నారు.

మా కాంబినేషన్‌లో మరో విజయం

''**సం**గీతం వచ్చు కదా అని కథలో అనవసరంగా ఎక్కడ పడితే అక్క వాడకూడదు. కథకు తగ్గట్టు ఎక్కడ తక్కువ వాడాలో కూడా తెలుసుండాలి. నేను కథకు తగ్గట్టుగానే మ్యూజిక్ ఇస్తాను'' అని సంగీత దర్శకు దేవిశ్రీ ప్రసాద్ అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, రకుల్‌ప్రీత్ సి జంటగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన 'జయ జానకి నాయ ఈ శుక్రవారం విడుదలవుతోంది. ఈ చి నికి సంగీతం అందించిన దేవిశ్రీ ప్రసా


● దేవిశ్రీ

మాట్లాడుతూ– ''బోయపాటి స్టైల్ మి అయిన ఫ్యామిలీ మాస్ ఎంటర్‌టైనర్ ఇది సినిమా ప్రారంభం నుంచి మనం కూడా కథతో పాటే ప్రయాణిస్తాం. ఓ సారి దర్శకుడు త్రివిక్రమ్‌గారు ఫో చేసి పవన్ కల్యాణ్‌గారి చిత్రానికి 'అత్తారింటికి దారేది' అన్నదే టైటిల్ అన్నారు. అంతపెద్ద స్టార్ హీరోకి ఆ టైటిల్ ఏంటి? అనుకున్నా. కానీ, కథ పరంగా చూస్తే కరెక్టే అనిపించింది. ఈ చిత్రానికి 'జయ జానకి నాయక' అని బోయపాటిగారు చెప్పగానే కథ నాకు తెలుసు కాబట్టి, క క్ట్‌గా సరిపోతుందనిపించింది. ప్రతి ఫ్రేమ్ బాగుంటుంది. కథకు తగ్గట్టుగా భారీ ఖర్చుతో తీశారు. స్టార్టింగ్ టు ఎండింగ్ ప్రేక్షకులు ఎంజా చేసే సినిమా ఇది. 'భద్ర, తులసి, లెజెండ్' తర్వాత బోయపాటిగారు, కాంబినేషన్‌లో వస్తున్న 'జయ జానకి నాయక' మరో విజయంగా భా స్తున్నాం'' అన్నారు.

లవ్ డాక్టర్ — నన్నడగొద్దు ప్లీజ్


ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ అన్నయ్యా.. నేను రోజూ 'లవ్ డాక్టర్' చదువుతాను. ఇంచుమించు ఒన్ ఇయర్ నుంచి మేం ప్రేమించుకుంటున్నాం. పేరెంట్స్‌ని ఒప్పించి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. అయితే అమ్మాయి వాళ్ల ఇంట్లో చెప్పడానికి బాగా భయపడుతోంది. 'వాళ్లు ఒప్పుకోరు చచ్చిపోదాం' అంటోంది. 'అలా చెయ్యడం తప్పు' అని చెప్పా. కాస్త కూల్‌గానే ఉంది. కానీ, 'ఇంట్లో వాళ్లకు చెబితేనే కదా తెలిసేది' అంటే 'ఈ సంగతి తెలిస్తే మా పేరెంట్స్ చనిపోతారు' అంటోంది. వాళ్లు తనకి పెళ్లి చెయ్యాలని చూస్తున్నారు. 'మా పేరెంట్స్ వచ్చి మీ పేరెంట్స్‌తో మాట్లాడతారు' అంటే... 'వద్దు మా ఇంట్లో వాళ్లు బాధపడతారు' అంటోంది. పైగా 'నేను హ్యాపీగా లేకపోయినా ఫర్లేదు, మా పేరెంట్స్ బాగుండాలి' అంటోంది. 'తన అమ్మానాన్నలు ఏం చెబితే అదే వింటా' అంటోంది. నేను తను లేకుండా బతకలేను. ఏం చెయ్యమంటారు సార్. సలహా ఇవ్వండి.

- సుభాని

అగాధమవు జలనిధిలోనా ఆణిముత్యమున్నటులే
శోకాన మరుగున దాగి సుఖమున్నదిలే.....

'సార్.. బ్లాక్ అండ్ వైట్ పాటలు పాడితే యూత్‌కి ఏమి అర్థమౌతుంది సార్'

ఈ మాత్రం అర్థం కాదా?

'ఏంటి సార్ ఈ మాత్రం.. అని నొక్కి నొక్కి చెబుతున్నారు. ఒక్క ముక్క అంటే ఒక్క ముక్కా అర్థం కాలేదు'

అది తెలుగు... నీలాంబరీ!!

'అది తెలుగు... అని మళ్లీ నొక్కుతున్నారేంటి సార్? అంటే ఇవాళ్టి యూత్‌కి తెలుగు రాదు... అని అంటున్నారా?'

అవ్వ! నేనలా అన్నానా!!

'మీదంతా మతలబులే సార్... ఫస్ట్ ఆఫ్ ఆల్ స్ట్రెయిట్‌గా ఏదీ చెప్పరు. ఇక చెబితే ఇలా అర్థం కాకుండా చెబుతారు. అసలు దాని మీనింగ్ మీకు తెలుసా సార్?'

సముద్రమంతా దుఃఖం మింగేస్తున్న.. ప్రేమను తుఫానులు కుదిపేస్తున్నాయి ఆ సముద్రం లోతులలోనే సుఖం దాగి ఉంది అని చెప్పా!

అమ్మాయి ప్రేమ ఆణిముత్యం లాంటిది దాన్ని శంకించకు! పడవ మళ్లించు కొత్త దీవి వైపుకు పయనించు.. అని చెప్పా!! లైఫ్ ఈజ్ టూ షార్ట్ టు క్రై... పేరెంట్స్‌ను కన్విన్స్ చేయలేనప్పుడు పేరెంట్స్‌ను గౌరవించమని చెప్పా!!

'అరటి తొక్క మరుగున దాగి పండు ఉన్నట్లే...' అని నవ్వింది నీలు.

lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

8							7	5
5			7	2		9	1	
	9	7	5			4		8
2				8			9	
	8	3				5	4	
	1			5				3
		1			4	8	6	
	2	8		9	3			4
4	7							2

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

3	1	8	7	9	5	4	6	2
9	6	7	2	4	3	5	1	8
5	4	2	8	6	1	9	7	3
6	7	5	1	3	8	2	4	9
1	8	9	5	2	4	6	3	7
2	3	4	9	7	6	8	5	1
7	5	1	4	8	2	3	9	6
4	2	6	3	1	9	7	8	5
8	9	3	6	5	7	1	2	4



స్వర్ణాలంకృతులైన లింబాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి మూల విరాట్టు

దక్షిణాది బద్రి... లింబాద్రి

నిజామాబాద్ జిల్లాలోని లింబాద్రి గుట్ట తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయం. పచ్చని కొండల నడుమ ప్రకృతి రమణీయత మధ్యన అలరారే ఈ క్షేత్రంలోని స్వయంభూ శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని సందర్శించుకోవడానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తారు. ఏటా కార్తీక మాసంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. కార్తీక పౌర్ణమి రోజున జరిగే రథోత్సవానికి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడాభక్తులు వస్తారు.



లింబాద్రి గుట్టపైన

అభయాంజనేయ స్వామి

రథోత్సవం

భీమ్‌గల్ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో లింబాద్రి గుట్ట ఉంది. రెండంతస్తుల గుట్ట ఇది. మొదటి అంతస్తుపైకి మెట్ల మార్గం, రహదారి మార్గం ఉన్నాయి. మొదటి అంతస్తులో శ్రీవారి మాడ వీధులు, కమలా పుష్కరిణి, కళ్యాణ మంటపం, రథం గుడి, అయోధ్య ఆంజనేయ స్వామి ఆలయం ఉంటాయి. రెండవ అంతస్తులో లోతైన రాతి గుహలో కొలువుదీరిన స్వామి వారి మూల విరాట్టు ఉంది. ఈ స్వామిని దర్శించుకోవడానికి ఇరుకైన గుహ మార్గం గుండా వెళ్లాలి. ఈ గుహ మార్గం ప్రవేశ ద్వారం వద్ద జోడు లింగాలు ఉంటాయి. గుహామార్గం ద్వారా వంగుని 250 మీటర్లు వెళితే రాతి గుహలతో ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన గర్భాలయంలో శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారి మూల విరాట్టు, పక్కనే నరనారాయణుల (కృష్ణార్జునుల) విగ్రహాలు కనువిందు చేస్తాయి.

శాంత నరసింహుడు

సాధారణంగా ఏ నరసింహ క్షేత్రంలో చూసినా స్వామి వారి విగ్రహం ఉగ్ర రూపంతో ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం తొడపైన లక్ష్మీదేవిని కూర్చోబెట్టుకుని శాంత రూపంలో దర్శనమిస్తాడు.

స్వయంభూ నరసింహ క్షేత్రం

శ్రీ లక్ష్మీ నరసింహుడి స్వయంభూ క్షేత్రాలలో ఇదొకటి. బ్రహ్మదేవుడు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ సమయంలో పార్వతి పాదాలను చూడడంతో కోపోద్రిక్తుడైన ముక్కంటి తన గోటితో బ్రహ్మ ఐదవ తలను తొలగించాడని పురాణం చెబుతుంది. దీంతో బ్రహ్మ ఇక్కడే తపమాచరించి శ్రీహరిని నరసింహుడిగా సాక్షాత్కరించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. దీంతో లక్ష్మీసమేతుడుగా స్వామి వారు ఇక్కడే వెలియడం అరుదైన విషయమని చెబుతారు.

దక్షిణ బద్రీనాథ్‌గా ప్రసిద్ధి

పవిత్ర బద్రీనాథ్ క్షేత్రం తర్వాత గర్భాలయంలో స్వామి వారి మూలవిరాట్టు పక్కన నరనారాయణుల విగ్రహాలు ఇక్కడ మాత్రమే ఉన్నాయి. దీంతో ఈ క్షేత్రానికి దక్షిణ బద్రీనాథ్‌గా విశిష్టత వచ్చింది.

జోడులింగాలు

పరమశివుడు తనకు సంప్రాప్తించిన బ్రహ్మహత్యా దోష నివారణకై తపమాచరించి దోష విముక్తుడై శ్రీవారి ఆజ్ఞచే ఈ క్షేత్రంలోనే జోడు లింగాల రూపాన వెలిసాడట. ఇందుకు ప్రతీకగా గర్భాలయ మార్గ ప్రవేశ ద్వారం వద్ద భక్తులకు జోడు లింగాలు దర్శనమిస్తాయి. యముడు ఈ క్షేత్రంలో బిల్వవృక్ష రూపంలో తపమాచరించి శాంతి పొందినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఇంద్రుడు ఈ క్షేత్రంలో స్వామిని కమలాలతో పూజించి శాప విముక్తుడైనాడట.

అయోధ్య హనుమాన్

శ్రీరాముని ఆజ్ఞతో కవి పుంగవుడైన హనుమంతుడు ఇక్కడకు వచ్చి తపమాచరించి నరసింహుని రూపంలో ఉన్న శ్రీరాముని దర్శించాడట. అందుకే కొండ దిగువ ప్రాంతంలో క్షేత్ర పాలకుడైన అయోధ్య హనుమాన్ ఆలయం కనిపిస్తుంది.

కమలా పుష్కరిణి

ఇక్కడి పుష్కరిణికి కమలా పుష్కరిణిగా పేరు. సతీ విక్రయ దోష నివారణకై సత్య హరిశ్చంద్రుడు నరసింహుని సేవించి తరించాడట. నరనారాయణులు సన్నిధానంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారట. ధర్మరాజు ఈ క్షేత్రాన్ని దర్శించి కృతార్థుడైనట్లు, ప్రహ్లాదుడు తపమాచరించినట్లు పురాణకథనం.

నామధేయులు

ఈ ప్రాంతంతో పాటు జిల్లా, పక్క జిల్లా అయిన రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలో అడుగడుగునా లింబాద్రి, లింబన్న, లింబయ్య, నర్సింహులు, నర్సయ్య, నర్సయ్య, నర్సింగ్ తదితర పేర్లు గల వ్యక్తులు తారసపడతారు. మండలంలో అడుగుడుగునా ఈ పేర్లు గల వాళ్లు కనబడతారు.

ఎలా వెళ్లాలి

హైదరాబాద్ నుండి నేరుగా ఆర్మూర్ వరకు బస్సులో రావచ్చు. నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి ఆర్మూర్ వరకు 25 కి.మీ. అక్కడి నుండి భీమ్‌గల్ మండల కేంద్రానికి 25 కిలోమీటర్లు. భీమ్‌గల్ నుండి 5 కిలో మీటర్ల దూరంలోని లింబాద్రి గుట్టకు బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల ద్వారా చేరుకోవచ్చు. బ్రహ్మోత్సవాల సమయంలో మాత్రమే దేవాలయం బస సౌకర్యం కల్పిస్తుంది.

- క్రైర రవి గౌడ్, సాక్షి, భీమ్‌గల్, నిజామాబాద్ జిల్లా

నాయుడుగారుంటే ఆనందపడేవారు!



తేజ

“మా పిల్లలు ఓపెన్‌గా మాట్లాడతారు. ‘ఈ కథ తీస్తున్నావా? ఫ్లాపేలే! నువ్వెళ్లి వాళ్లతో సినిమా తీయొచ్చుగా’ అంటుంటారు. ‘మీరేమో ఇక్కడ కూర్చుని చెబుతారు. వాళ్లు డేట్స్ ఇవ్వరు. ఒక్క హిట్ సాధించాలి’ అనేవాణ్ణి. ఈ ట్రైలర్ విడుదలకు ముందు నేనొస్తుంటే కొందరు లోపలకు వెళ్లి తలుపులు వేసుకునేవారు. ఇప్పుడు ఎదురొచ్చి ‘ట్రైలర్ బాగుంది. కంగ్రాట్స్’ అంటుంటే... ‘ఇదేదో ఆడే సిన్మాలా ఉంది’ అనుకున్నా. మా పిల్లలూ ‘హిట్’ అంటున్నారు” అన్నారు తేజ. రానా, కాజల్ అగర్వాల్ జంటగా ఆయన దర్శకత్వంలో డి. సురేశ్‌బాబు, కిరణ్‌రెడ్డి, భరత్ చౌదరిలు నిర్మించిన ‘నేనే రాజు నేనే మంత్రి’ ఈ శుక్రవారం విడుదలవుతోంది. తేజ చెప్పిన సంగతులు...

● నేను, మా ఫ్యామిలీ పొలిటికల్ సిన్మాలకు వెళ్లం. నేను వెళ్లనప్పుడు అలాంటి సినిమా ఎందుకు తీస్తా? ట్రైలర్, అందులో డైలాగులను చూసి పొలిటికల్ థ్రిల్లర్ అనుకుంటున్నారు గానీ... ఇందులో మసాలాలన్నీ ఉన్నాయి. రాజకీయాలు పది శాతమే ఉన్నాయి. రాజకీయ నేపథ్యంలో తీసిన భార్యాభర్తల కథే ఈ సిన్మా. కమర్షియల్ మీటర్‌లో ఆర్ట్ ఫిల్మ్‌గా తీశా. ● ఈ సిన్మాలో జోగేంద్ర అనే వ్యక్తి ఐదేళ్ల జీవిత కథను, అందులో మంచి–చెడు, దేశానికి బాగు చేసే, చేటు చేసే పనులు... అన్నీ చూపించా. రేపు మనం ఈ సీన్ చేస్తున్నామని రానాకి చెబితే, మర్నాడు క్యారెక్టర్‌కు కావల్సిన మూడ్‌లో సెట్‌కి వచ్చేవాడు. చాలామంది ‘నాకు నటన బాగా వచ్చు. నేను సూపర్ స్టార్’ అన్నట్టు సెట్‌కి వస్తారు, అదే ఫీల్‌తో చేస్తారు. రానా అలా కాదు. పాత్రకు తగ్గట్టు మారతాడు. ● నేను దర్శకుడిగా ఫెయిల్ అయ్యానో? లేదో? కానీ... కథకుడిగా కొన్ని సార్లు ఫెయిలయ్యా! ఈసారి కథ బలంగా ఉండాలనుకున్నా. ఈ కథను రాజశేఖర్‌గారితో ‘అహం’గా తీయాలనుకున్నా. వర్కౌట్ కాలేదు. కథకు న్యాయం చేయాలేనేమోనని వెనక్కి వచ్చేశా. తర్వాత సురేశ్‌బాబుతో కూర్చున్నాక రానాకు సూట్ అయ్యేలా కథలో మంచి మార్పులు జరిగాయి. నాకు పర్‌ఫెక్ట్ ప్రొడ్యూసర్ ఆయన. నేను అనుకున్న లెవల్ కంటే సినిమా బాగా రావడానికి ఆయనే కారణం. ట్రైలర్ బాగుందని షేక్ హ్యాండ్ ఇచ్చేవాళ్లలో కొందరు ‘సురేశ్‌బాబు బాగుందని చెప్పారంటే తప్పకుండా బాగుంటుంది’ అంటున్నారు. ● మద్రాస్‌లో సురేశ్ ప్రొడక్షన్స్ ఆఫీసు వెనుక అవుట్ హౌస్‌లో మా ఫ్యామిలీ ఉండేది. నేను స్కూల్‌కి వెళుతూ, వస్తూ గోడపై పోస్టర్లలో రామానాయుడిగారి పేరు చూస్తుండేవాణ్ణి. ఇప్పుడు సురేశ్ సంస్థలో సినిమా చేయడం హ్యాపీ. నాయుడుగారుంటే ఆయన మనవడితో మంచి సినిమా తీసినందుకు సంతోషపడేవారు. రష్ చూసి రానాతో ‘మీ తాతగారు ఉండుంటే బాగుండేది’ అన్నాను.

“ఆరో తరగతి, ఏడో తరగతి పిల్లలకు డ్రగ్స్ అలవాటు చేశారు. దీన్ని సహించకూడదు. చిన్న పిల్లలను కాపాడండి. వాళ్లే ఫ్యూచర్ సిటిజన్స్” అన్నారు తేజ. డ్రగ్స్ అంశంలో సినీ ప్రముఖుల పేర్లు రావడం సినిమాలపై ప్రభావం చూపిస్తుందా? అని తేజను అడగ్గా... “కథ బాగుంటే ప్రేక్షకులు చూస్తారు. అన్నా హజారే గొప్ప వ్యక్తి. ఆయన్ను హీరోగా పెట్టి సినిమా తీస్తే చూస్తారా? చూడరు! ఫలానా వ్యక్తి డ్రగ్స్ తీసుకుంటున్నాడనేది అనవసరం. సినిమా బాగుంటే చూస్తారు. వ్యక్తిగత అభిరుచులు, అభిప్రాయాలతో మనం (ప్రేక్షకులు) కనెక్ట్ అవ్వం” అన్నారు.

కొత్త సీజేఐగా జస్టిస్ దీపక్ మిశ్రా



సుప్రీంకోర్టులో కీలక తీర్పులనిచ్చిన న్యాయమూర్తి

న్యూఢిల్లీ/భువనేశ్వర్: 45వ భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ దీపక్ మిశ్రా (63) నియమితులు కానున్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఆయనే అత్యంత సీనియర్ జడ్జి. జస్టిస్ దీపక్ మిశ్రాను సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ న్యాయమంత్రిత్వ శాఖ మంగళవారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ పదవీ విరమణ చేసిన అనంతరం ఈ నెల 28న జస్టిస్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. 13 నెలలపాటు ఆయన ప్రధాన న్యాయమూర్తి పదవిలో కొనసాగుతారు. జస్టిస్ దీపక్ మిశ్రాను తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా నియమించాల్సిందిగా జస్టిస్ జేఎస్ ఖేహర్ గత నెలలో న్యాయమంత్రిత్వ శాఖకు సిఫారసు చేయడం తెలిసిందే. సీజేఐ పదవిని చేపట్టనున్న మూడో ఒడిశా వ్యక్తి జస్టిస్ దీపక్ మిశ్రా. గతంలో ఒడిశాకు చెందిన జస్టిస్ రంగనాథ్ మిశ్రా, జస్టిస్ గోపాల వల్లభ పట్నాయక్‌లు సీజేఐలుగా పనిచేశారు.

సంచలన తీర్పులకు చిరునామా జస్టిస్ మిశ్రా!

1977లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించిన మిశ్రా అంచెలంచెలుగా ఎదుగుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవిని అలంకరించనున్నారు. 1996లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన ఆయన 1997లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ మిశ్రా... 2010లో ఢిల్లీ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తి అయ్యారు. అనంతరం 2011లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపికయ్యారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఉండగా పలు కేసుల్లో సంచలనాత్మక తీర్పులను ఆయన వెలువరించారు. 1993 నాటి ముంబై పేలుళ్ల కేసులో దోషి ఉగ్రవాది యాకుబ్ మెమన్‌కు ఉరిశిక్ష అమలు చేసే సమయంలో అర్ధరాత్రి ఒంటిగంటకు సుప్రీంకోర్టు తలుపు తెరిచి విచారణ జరిపిన ధర్మాసనానికి జస్టిస్ మిశ్రా నేతృత్వం వహించారు. దేశాన్ని కుదిపేసిన 2012 డిసెంబరు 16 నాటి ఢిల్లీలో నిర్భయపై క్రూరమైన అత్యాచారం కేసులో నలుగురు దోషులకు ఢిల్లీ హైకోర్టు విధించిన మరణశిక్షను ఆయన సమర్థించారు.

సినిమా ప్రదర్శనకు ముందు థియేటర్లలో జాతీయగీతం వేయాలని తీర్పునిచ్చింది కూడా జస్టిస్ మిశ్రానే. ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) నమోదైన 24 గంటల్లోపు వాటిని వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని జస్టిస్ దీపక్ మిశ్రా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఆదేశించారు. తదుపరి సీజేఐగా జస్టిస్ మిశ్రాపై చాలా పెద్ద బాధ్యతలే ఉన్నాయి. అయోధ్యలో బాబ్రీ మసీదు కూల్చివేత, కావేరీ జలాల వివాదం, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)లో సంస్కరణలు, పనామా పేపర్ల లీకులు, సెబీ–సహారా చెల్లింపులు సహా పలు కీలక కేసులను విచారించే ధర్మాసనాలకు జస్టిస్ మిశ్రా నేతృత్వం వహించాల్సి ఉంటుంది.




మంగళవారం కోయంబత్తూరులో పశువులకు మంజూరైన 'ఆరోగ్య కార్డు'లివి. పశువుల్లో రోగాల వ్యాప్తిని నిరోధించడం, పశువులను యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్‌తో గుర్తించడం తదితర లక్ష్యాలతో కేంద్ర వ్యవసాయశాఖ ఈ కార్డులను మంజూరుచేస్తోంది.

ఆ కేఫ్‌లో మగవారికి అదనపు ట్యాక్స్

మెల్‌బోర్న్: హోటళ్లు, కేఫ్‌లలో ట్యాక్స్‌లు వేయడం చూస్తుంటాం. అయితే ఆడ, మగ తేడాతో ప్రత్యేక పన్నులు వేసే కేఫ్‌ల గురించి మాత్రం ఎరుగం. ఆస్ట్రేలియాలోని ఓ కేఫ్ వినూత్నంగా మగవారికి ప్రత్యేక పన్ను వేసి వార్తల్లోకెక్కింది. మెల్‌బోర్న్‌లోని బ్రన్స్‌విక్‌లో ఉన్న 'హ్యాండ్సమ్ హర్'అనే కేఫ్ ప్రతి నెలలో వారం పాటు మగవారికి 18 శాతం అదనపు పన్ను వేస్తుంది. అయితే దీనిని కట్టాలా? వద్దా అనేది మాత్రం వారి ఇష్టానికే వదిలేస్తుంది. ఇలా వసూలు చేసిన మొత్తాన్ని మహిళలకు సాయం అందించే ఓ చారిటీ సంస్థకు పంపుతోంది. సీట్ల విషయంలో కూడా ఆడవారికి తొలి ప్రాధాన్యం ఇస్తామని కేఫ్ యజమాని అలెక్జాండ్రా ఓబ్రిన్ చెప్పారు. లింగవివక్షపై అవగాహన పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆమె తెలిపారు.

అమిత్ షా సారథ్యానికి మూడేళ్లు



న్యూఢిల్లీ: బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా అమిత్ షా బుధవారంతో మూడేళ్లు పూర్తి చేసుకోనున్నారు. ఆయన 2014 జూలైలో రాజ్‌నాథ్ సింగ్ నుంచి పార్టీ పగ్గాలు చేపట్టగా, ఆగస్టు 9న పార్టీ జాతీయ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ మూడేళ్ల వ్యవధిలో కాషాయ దళం దేశంలో వేగంగా విస్తరించింది. గోవా, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీలలో మెజారిటీ లేకపోయినా వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. వ్యూహ నిపుణుడిగా, కార్యదక్షుడిగా పేర్కొందిన అమిత్ షా ప్రధాని నరేంద్ర మోదీ అంతరాత్మ అని పరిశీలకులు చెబుతుంటారు. మోదీకి ఉన్న ప్రజాదరణకు అమిత్ కార్యదక్షత, చాతుర్యం తోడుకావడంతో బీజేపీ 13 రాష్ట్రాల్లో అధికారంలోకి రావడమేకాక, మరో ఐదు రాష్ట్రాల్లో సంకీర్ణ ప్రభుత్వాల్లో అధికారంలో కొనసాగుతోంది.

హెచ్-1బీ ఆంక్షలతో అమెరికాకే నష్టం

వాషింగ్టన్: హెచ్–1బీ వీసాలపై ఆంక్షలతో భారత్ వంటి దేశాల నుంచి మేధావుల్ని ఆకర్షించడం కష్టంగా మారవచ్చని అమెరికాకు చెందిన సెంటర్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్(సీజీడీ) పేర్కొంది. అదే జరిగితే ప్రపంచ ఐటీ రంగంలో అమెరికా పోటీతత్వం తగ్గవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. ఆ మేరకు ఒక నివేదిక విడుదల చేస్తూ.. 'నైపుణ్యమున్న వారిని ఆకర్షించడం భారత్, అమెరికా ఐటీ విభాగాలకు చాలా కీలకం.. ఇరు దేశాల్లో ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో వారిదే ముఖ్య పాత్ర ' అని పేర్కొంది. అమెరికా ఉన్నత స్థితిలో ఉండడానికి హెచ్–1బీ వీసా కూడా కారణమని , హెచ్–1బీ వీసా పథకంతో రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలు లబ్ధి పొందాయని సీజీడీ ప్రతినిధి గౌరవ్ ఖన్నా తెలిపారు. మేథో వలసతో భారత్‌కు నష్టం కంటే లాభమే జరిగిందని ఆయన పేర్కొన్నారు. 2000వ సంవత్సరం నుంచి అమెరికాకు వలసలు.. భారత్ నుంచి ఐటీ అవుట్‌సోర్సింగ్‌పై పరిశోధించిన సీజీడీ ఈ వివరాలు వెల్లడించింది. అమెరికా ఉద్యోగులపై హెచ్–1బీ కొంత వ్యతిరేక ప్రభావం చూపినా.. ఈ పథకం అమలుతో భారత్, అమెరికాలు ఉమ్మడిగా 17.3 బిలియన్ డాలర్ల ఆదాయం ఆర్జించాయని సీజీడీ తెలిపింది. 2010లో ఇరు దేశాల్లో ఐటీ ఉత్పత్తి స్థిరంగా 0.45 శాతం పెరిగిందని, ఐటీ రంగంలో మంచి పెరుగుదల నమోదైందని పేర్కొంది.

గుజరాత్ ఎన్నికల్లో ఓటు రశీదు యంత్రాలు!



న్యూఢిల్లీ: సెప్టెంబర్‌కల్లా తయారీ సంస్థల నుంచి ఓటు రశీదు యంత్రాలు(వీవీపీఏటీ–ఈవీఎం) వస్తే రాబోయే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో వాటిని వినియోగిస్తామని సుప్రీంకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) వివరణ ఇచ్చింది. గుజరాత్ ఎన్నికల్లో 70,000 ఓటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్(వీవీపీఏటీ) యూనిట్లు అవసరమవుతాయని, సెప్టెంబర్‌కల్లా 73,500 యూనిట్లు వస్తే ఎన్నికల్లో వాడతామని కోర్టుకు తెలిపింది. వీటిలో భారత్ ఎలక్ట్రానిక్స్, ఈసీఐఎల్ నుంచి ఆగస్టు 31కల్లా 48వేల యూనిట్లు, సెప్టెంబర్ చివరికల్లా మరో 25,500 యూనిట్లు డెలివరీ రావాల్సి ఉందని తెలిపింది. ప్రస్తుతం ఈసీ వద్ద 53,500 యూనిట్లు ఉన్నాయి. గుజరాత్ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ లేదా ఈవీఎంలతోపాటు ఓటు రశీదు యంత్రాలనూ వినియోగించాలని ఈసీని ఆదేశించాలని కోరుతూ గుజరాత్ పటిదార్ నేత సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసు విచారణ సందర్భంగా ఓటు రశీదు యంత్రాల వాడకంపై ఈసీని సుప్రీంకోర్టు వివరణ కోరిన సంగతి తెలిసిందే.

అధికారాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఆందోళనకరం: సోనియా



ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో సోనియా, మన్మోహన్, ఆంటోనీ

న్యూఢిల్లీ: స్వప్రయోజనాల కోసం కొందరు వ్యక్తులు అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ఆందోళన కలిగిస్తోందని కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ వ్యాఖ్యానించారు. క్విట్ ఇండియా ఉద్యమం 75ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మంగళవారం ఢిల్లీలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏర్పాటుచేసిన సమావేశంలో సోనియా మాట్లాడారు. వ్యక్తుల, సంస్థల స్వేచ్ఛను కాపాడేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా సోనియా అన్నారు. పాతపెద్ద నోట్ల రద్దు, వస్తుసేవల పన్ను(జీఎస్టీ) అమలు కారణంగా దేశంలో యువత, రైతాంగం సమస్యల వలయంలో చిక్కుకున్నారని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యాఖ్యానించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కాంగ్రెస్ పోషించిన పాత్ర గురించి ఈ సమావేశంలో చర్చించారు. కాగా, తీవ్రమైన జ్వరం కారణంగా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఈ సమావేశానికి హాజరుకాలేదు.

ఈ శతాబ్దిలో అతిపెద్ద స్కాం

రూ. 500, రూ. 2,000 నోట్లను రెండు రకాలుగా ముద్రించారు

- రాజ్యసభలో కాంగ్రెస్ ఆరోపణ



రాజ్యసభలో వేర్వేరు కొలతలున్న రూ.500 నోట్ల జిరాక్సు ప్రతిని చూపిస్తున్న సిబల్

న్యూఢిల్లీ: పార్లమెంట్ ఉభయ సభలు మంగళవారం విపక్షాల నిరసనలు, నినాదాలతో దద్దరిల్లాయి. రూ. 500, రూ. 2,000 నోట్లను పెద్దసైజులో, చిన్నసైజులో రెండు రకాలుగా ముద్రించారని, ఇది ఈ శతాబ్దంలోనే అతిపెద్ద కుంభకోణమని రాజ్యసభలో కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. గుజరాత్‌లో రాహుల్ గాంధీ వాహనంపై జరిగిన రాళ్ల దాడిపై లోక్‌సభలో తీవ్ర నిరసన తెలిపింది. అధికార విపక్షాల వాగ్యుద్ధంతో రెండు సభలు పలుసార్లు వాయిదా పడ్డాయి.

అధికార పార్టీ కోసం అచ్చేశారు: సిబల్

రాజ్యసభ ఉదయం 11 గంటలకు మొదలవగానే కపిల్ సిబల్(కాంగ్రెస్) నోట్ల అంశాన్ని లేవనెత్తారు. 'అధికార పార్టీ సభ్యుల కోసం ఒక రకాన్ని, ఇతరుల కోసం మరో రకాన్ని ముద్రించారు.. పాత రూ. 500, రూ. 1,000 నోట్లను ప్రభుత్వం ఎందుకు రద్దు చేసిందో ఇప్పుడు అర్థమైంది. నోట్ల రద్దుతో నల్లధనం, అవినీతి, నకిలీ కరెన్సీకి అడ్డుకట్ట వేయడంలో విఫలం అయ్యారు' అన్నారు. ఇది ఈ శతాబ్దంలోనే అతిపెద్ద కుంభకోణమని విపక్ష నేత గులాం నబీ ఆజాద్ అభివర్ణించారు. 'ప్రభుత్వానికి ఐదు నిమిషాలు కూడా అధికారంలో కొనసాగే హక్కులేదు' అని మండిపడ్డారు. చెలామణిలోని కరెన్సీ విశ్వసనీయతకు భంగం కలిగిందని ఆనంద్ శర్మ, ఇది హేయమైన నేరమని ప్రమోద్ తివారీ ధ్వజమెత్తారు. ఏ దేశంలోనూ ఒక నోటు రెండు సైజుల్లో లేదని ఎన్డీఏ కూటమిలోని జేడీయూ సభ్యుడు శరద్ యాదవ్ కూడా అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ సభ్యుడు డెరెక్ ఓబ్రియాన్ సహా పలువురు విపక్ష సభ్యులు రెండు సైజుల్లో ముద్రించిన రూ. 500 నోట్లను సభలో ప్రదర్శించారు. అయితే జైట్లీ ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వలేదు. కాంగ్రెస్ జీరో అవర్‌లో నోటీసు ఇవ్వకుండా అల్ప విషయాలను లేవనెత్తుతూ సభాకార్యక్రమాలను అడ్డుకుంటోందని జైట్లీ మండిపడ్డారు.

మీకు ఎక్కడ దొరికాయి?: నక్వీ

విపక్ష ఆరోపణలను మంత్రులు రవిశంకర్ ప్రసాద్, ముక్తార్ అబ్బాస్ నక్వీలు ఖండించారు. నోట్ల రద్దు వల్ల అవినీతిపరులు ఇబ్బందిపడడంతో కాంగ్రెస్ గందరగోళం సృష్టిస్తోందని నక్వీ ఎదురుదాడి చేశారు. రెండు రకాల నోట్లు విపక్ష సభ్యులకు ఎక్కడ లభించాయని ప్రసాద్ ప్రశ్నించారు. చర్చకు ప్రత్యేక నోటీసు ఇవ్వాలని డిప్యూటీ చైర్మన్ కురియన్ విపక్ష సభ్యులకు సూచించారు. గందరగోళం సద్దుమణగకపోవడంతో సభను 15 నిమిషాలు వాయిదా వేశారు. తర్వాత సభ మొదలవగానే విపక్ష సభ్యులు మళ్లీ నినాదాలు చేశారు. ఆరు వాయిదాల తర్వాత సభ మధ్యాహ్నం 2.30కి మళ్లీ మొదలైంది. నోట్లలో తేడాలు తీవ్ర విషయమని, మొత్తం ద్రవ్య వ్యవస్థే ప్రభావితమైందని సిబల్ అన్నారు. అంతకుముందు.. రవాణా రంగంలో భారీ సంస్కరణలకు ఉద్దేశించిన మోటారు వాహనాల బిల్లు–2017ను సెలక్ట్ కమిటీకి పంపడానికి సభ ఆమోదం తెలిపింది. సిబల్ తర్వాత విలేకర్లతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. 'ఆర్బీఐ వెబ్‌సైట్ ప్రకారం.. రూ. 500 నోటు ప్రామాణిక వెడల్పు, పొడవు కొలతలు 66ఎంఎం x 150ఎంఎం. అయితే కొన్ని నోట్లు పొడవు 151ఎంఎం, 153 ఎంఎంగా ఉంది. ఆర్బీఐ ప్రకారం.. రూ. 2,000 నోటు సైజు 66ఎంఎం x 166 ఎంఎం కాగా కొన్ని నోట్ల పొడవు 167 ఎంఎంగా ఉంది. ఎడమ, కుడి, పైభాగం, కిందిభాగం సైజుల్లో, డిజైన్లలోనూ తేడాలు ఉన్నాయి' అని వెల్లడించారు.

ఆ నోట్లవి ప్రత్యేక కొలతలు: ప్రభుత్వం

పెద్ద నోట్ల సైజులు ప్రత్యేకమైనవని ఆర్థిక శాఖ సహాయ మంత్రి అర్జున్‌రాం మేఘ్‌వాల్ రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 'ఒక్కో విలువ గల బ్యాంకు నోటుకు ప్రత్యేక కొలతలు ఉన్నాయి. రూ.500 నోటు కొలతలు 60ఎంఎం x 150 ఎంఎం కాగా రూ. 2,000 నోటు సైటు కొలతలు 66ఎంఎం x 166ఎంఎం' అని తెలిపారు.

రాహుల్ చనిపోయేవారు: కాంగ్రెస్

గతవారం గుజరాత్ పర్యటనలో తమ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీపై జరిగిన దాడిలో ఆయనకు రాయి తగిలి ఉంటే చనిపోయేవారని లోక్‌సభలో కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'రాహుల్‌పై హత్యాయత్నాలు జరిగాయి. ఆయనకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశారా? కశ్మీర్‌లో ఉగ్రవాదులు రాళ్లు రువ్వుతారని అంటారు. మరి గుజరాత్‌లోని బీజేపీ కార్యకర్తలు ఉగ్రవాదులుగా మారారా? ఈ ఘటనపై బీజేపీ క్షమాపణ చెప్పి, దుండగులపై చర్య తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు. హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ అంశంపై సుదీర్ఘ వివరణ ఇచ్చారు. 'రాహుల్ తన 121 పర్యటనలకు గాను 100 పర్యటనల్లో బుల్లెట్ ప్రూఫ్ కారు వాడలేదు.. విదేశీ పర్యటనల్లోనూ ప్రొటోకాల్ ఉల్లంఘించారు. భద్రత లేకుండా ఆయన ఎక్కడికి వెళ్లారు, ఏం దాచాలనుకుంటున్నారు? రాహుల్ తన భద్రతను తానే నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆయనకు గుజరాత్ పర్యటనలో బుల్లెట్‌ప్రూఫ్ వాహనం, జామర్‌తో భద్రత కల్పించాం' అని తెలిపారు.

బాబ్రీ మసీదు స్థలం మాదే


- ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతంలో మసీదు నిర్మించుకోవచ్చని విన్నపం
- అయోధ్య కేసులో సుప్రీంకోర్టుకు విన్నవించిన యూపీ షియా వక్ఫ్ బోర్డు



న్యూఢిల్లీ: దశాబ్దాల నాటి అయోధ్య వివాదం కొత్త మలుపు తిరిగింది. రామజన్మభూమికి సమీపంలోని ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతంలో మసీదు నిర్మించుకోవచ్చని ఉత్తర ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్ బోర్డు మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. మందిరం–మసీదు ఒకేచోట ఉంటే వివాదాలకు దారితీస్తుందని పేర్కొంది. సున్నీ బోర్డుకు కేటాయించిన బాబ్రీ మసీదు స్థలం తమ ఆస్తేనని స్పష్టం చేసింది. కాబట్టి ఈ వివాదంపై ఇతర భాగస్వాములతో చర్చించి, శాంతియుతంగా పరిష్కరించుకొనే హక్కు తమకే ఉందని తెలిపింది. ఈ కేసుకు సుహృద్భావ వాతావరణంలో ముగింపునివ్వాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానంలో 30 పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ కేసులో ఇతర పార్టీలతో చర్చలు జరిపి పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని బోర్డు చెప్పింది. రామజన్మభూమి–బాబ్రీ మసీదు కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీం విచారిస్తోంది. ఈ వాదనలు వినేందుకు జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్ఏ నజీర్‌తో కూడిన ధర్మాసనాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఇటీవల నియమించారు. ఈ కేసుకు సంబంధించి 2010లో అలహాబాద్ హైకోర్టు... అయోధ్యలోని వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని మూడు భాగాలుగా పంచుతూ 2:1 మెజార్టీతో తీర్పునిచ్చింది. ఈ కేసులో మూడు పార్టీలైన సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహి అఖారా, రామ మందిరాలకు సమాన భాగాలు పంచింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే జస్టిస్ ఖేహర్ ముగ్గురు న్యాయమూర్తుల ప్రత్యేక ధర్మాసనాన్ని ఏర్పాటు చేశారు.

ద్వితీయార్ధంలో సాధారణమే

రుతుపవనాలపై వాతావరణ శాఖ



న్యూఢిల్లీ: ప్రస్తుత నైరుతి రుతుపవన కాలం ద్వితీయార్ధంలో సాధారణ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడించింది. జూన్–సెప్టెంబర్ మధ్య కురిసే సరాసరి వర్షపాతంతో పోలిస్తే ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వర్షపాతం వంద శాతం ఉండొచ్చని ఐఎండీ తెలిపింది. వర్షపాతం 94 నుంచి 104 శాతాల మధ్య నమోదైతే దానిని సాధారణ వర్షపాతంగా పరిగణిస్తారు. ఆగస్టులో సరాసరిలో 99% వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఈ రుతుపవన కాలంలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని గతంలో ఐఎండీ చెప్పడం తెలిసిందే. అయితే జూన్ 1–ఆగస్టు 7 మధ్య మూడు శాతం లోటు నమోదైంది. తత్ఫలితంగా దక్షిణ భారతంలో కరువు పరిస్థితులు నెలకొనగా ఉత్తర, ఈశాన్య భాగాల్లో మాత్రం భారీ వర్షాలు, వరదలు సంభవించాయి. పసిఫిక్ మహాసముద్రంపై ఎల్‌నినో ప్రభావం 2018 ఏప్రిల్ వరకు తటస్థంగానే కొనసాగనుందని ఐఎండీ తాజాగా చెప్పింది. ఆగస్టు, సెప్టెంబరుల్లో మంచి వర్షాలు కురిసేలాహిందూ మహా సముద్రంలోనూ పరిస్థితులు ఉన్నాయంది.

ఇక ఉర్దూలోనూ 'నీట్'

న్యూఢిల్లీ: వైద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్ష నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్)ను ఇక నుంచి ఉర్దూలోనూ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంగళవారం కేంద్రం సుప్రీంకోర్టుకు స్పష్టం చేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి నీట్‌ను ఉర్దూ లోనూ నిర్వహిస్తామని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ రంజిత్ కుమార్ సుప్రీంకోర్టుకు హాజరై జస్టిస్ దీపక్ మిశ్రా ధర్మాసనానికి లిఖితపూర్వక వివరణ నిచ్చారు. గతంలో ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా అనే ఓ విద్యార్థి సంఘం 'నీట్'ను ఉర్దూలో నిర్వహించాలని కోరుతూ వ్యాజ్యం వేసింది.

కశ్మీర్, కాలాపానీల్లోకి మేం వస్తే ఏం చేస్తారు?

డోక్లామ్‌లో ప్రతిష్టంభనపై చైనా వ్యాఖ్య



బీజింగ్: చైనా దళాలు, భారత దళాలు డోక్లామ్ నుంచి ఒకేసారి వెనక్కు వెళ్లాలన్న భారత ప్రతిపాదనను చైనా తోసిపుచ్చింది. ఉత్తరాఖండ్‌లోని కాలాపానీ లేదా కశ్మీర్‌లోకి తమ దళాలు చొరబడితే భారత్ ఏం చేస్తుందని మంగళవారం వ్యాఖ్యానించింది. చైనా విదేశాంగ శాఖకు చెందిన అధికారిణి వాంగ్ వెన్లీ మాట్లాడుతూ 'డోక్లాం మూడు దేశాల సరిహద్దు అయినంత మాత్రాన భారత్ అక్కడ రోడ్డు నిర్మాణానికి అడ్డుతగలడం సమంజసం కాదు. భారత్, చైనా, నేపాల్‌లకు కలిపి సరిహద్దుగా ఉన్న కాలాపానీలోనో, భారత్–పాక్ సరిహద్దు అయిన కశ్మీర్‌లోకో మేం వస్తే ఎలా ఉంటుంది?' అని అన్నారు. డోక్లామ్‌లో ఒక్క భారతీయ సైనికుడు ఒక్కరోజు ఉన్నా అది తమ సార్వభౌమత్వాన్ని, భూభాగ సమగ్రతను ఉల్లంఘించినట్లేనని ఆమె వ్యాఖ్యానించారు. చైనాలోని భారత విలేకరుల బృందంతో ఆమె మాట్లాడారు. ఇప్పుడు భారత్‌తో చర్చలు జరిపితే తమ ప్రభుత్వం అసమర్థమైనదని ప్రజలు అనుకుంటారనీ, కాబట్టి భారత సైన్యం వెనక్కు వెళ్లే వరకు చర్చలకు ఆస్కారం ఉండదని అధికారిణి పేర్కొన్నారు. భారత్‌తో యుద్ధానికి చైనా సిద్ధమవుతోందా అని ప్రశ్నించగా అది భారత వైఖరిపై ఆధారపడి ఉంటుందని ఆమె అన్నారు. చైనా సంయమనాన్ని పాటిస్తోందని వాంగ్ వెన్లీ పేర్కొన్నారు. డోక్లామ్ ప్రాంతం చైనాదేనని భూటాన్ దేశమే ఒప్పుకుందనీ, చైనా, భారత్ బలగాలు మోహరించిన ప్రాంతం తమది కాదని దౌత్య వర్గాల ద్వారా భూటాన్ చెప్పిందన్నారు. చైనా భూభాగంపైనే భారత సరిహద్దు దళాలు ఉన్నాయనీ, ఈ సమాచారాన్ని భూటాన్ మీడియా, బ్లాగుల ద్వారానే తాము సేకరించామని ఆమె చెప్పారు. అయితే ఇందుకు సంబంధించిన ఆధారాలను వాంగ్ వెన్లీ చెప్పలేదు.

పారిశ్రామిక విప్లవం 4.0

రేపటి నుంచి భారత సాంకేతిక సదస్సు • బెంగళూరు వేదికగా శాస్త్రవేత్తల సమావేశం • పారిశ్రామిక, వ్యవసాయరంగాలపై చర్చలు

సాక్షి ప్రత్యేక ప్రతినిధి, బెంగళూరు: భారత్‌ను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడమే లక్ష్యంగా రేపటి నుంచి రెండు రోజులపాటు బెంగళూరులో 'ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్–2017' నిర్వహిస్తున్నారు. ఈ సదస్సు 2013లో తొలిసారి బెంగళూరులోనే మొదలైంది. ప్రపంచ దేశాలు నాలుగో పారిశ్రామిక విప్లవంవైపు దృష్టి సారించిన నేపథ్యంలో ఈ ఏడాది 'పారిశ్రామిక విప్లవం 4.0' పేరుతో కీలక సదస్సు నిర్వహిస్తున్నారు. దీనికి ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్(ఐటీసీ) చైర్మన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎల్.వి. మురళీకృష్ణారెడ్డి అధ్యక్షతన వహిస్తారు. భారత్ పారిశ్రామిక రంగంలో దూసుకెళ్లేందుకు 10 అంశాలు కీలకమని భావించిన నిర్వాహకులు కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సిస్టమ్ ఇంజినీరింగ్ తదితర అంశాలపై చర్చలు జరపనున్నారు. నిమ్‌హాన్స్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఈ సదస్సులో అమెరికా, స్విట్జర్లాండ్ తదితర దేశాలకు చెందిన ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులు హాజరై డెమోలు ఇస్తారు. ఇస్రో సాధించిన విజయాలపైనా ప్రత్యేక చర్చ ఉంటుంది. వెయ్యిమంది పారిశ్రామికరంగ ప్రతినిధులు, ఇంజనీరింగ్ కాలేజీల ప్రొఫెసర్లు, విద్యార్థులు, ప్రభుత్వరంగ నిపుణులూ పాల్గొంటారు.

వ్యవసాయరంగంపై ప్రత్యేక సదస్సు

సదస్సులో భాగంగా వ్యవసాయంపై 200 మందితో వర్క్‌షాపు నిర్వహిస్తున్నారు. ఇక్రిశాట్, నాబార్డ్ ప్రతినిధులు పాల్గొననున్న ఈ వర్క్‌షాపులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ ఉత్పత్తులు, కూలీలు, సాగులో జాగ్రత్తలపై చర్చలు జరపుతారు. ఇటీవల శాస్త్రసాంకేతిక రంగాల్లో భారత్ సాధించిన విజయాలు, సాధించాల్సిన అంశాలపై 48 స్టాళ్లతో ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. భారత రక్షణ పరిశోధన–అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో), ఓఎన్‌జీసీ, ఐబీఎం, ఇక్రిశాట్, ఇస్రో సంస్థల ప్రతినిధులు కొత్త టెక్నాలజీ అంశాలను వివరిస్తారు. ఎఫ్ఈఈ(ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌లెన్సీ), డబ్ల్యూఏఈ(వరల్డ్ అకాడమీ ఆఫ్ ఇంజినీర్స్), ఏఐఎంఓ(ఆలిండియా మాన్యుఫ్యాక్చరర్స్ ఆర్గనైజేషన్), ఏఎస్ఎంఈ(అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజినీర్స్), ఐఐపీఈ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రొడక్షన్ ఇంజినీర్స్) ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నారు. ఐఐపీఈ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఉడే. పి.కృష్ణా, బెంగళూరు ఇస్రో శాటిలైట్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎం.అన్నాదొరై, అగ్రిటెక్ చైర్మన్ డాక్టర్ ఎస్.అయ్యప్పన్, ఐటీసీ నేషనల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ ఆర్.ఎం. వాసగమ్, కర్ణాటక వ్యవసాయ, ఉద్యానవన శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.మహేశ్వరరావు తదితర ప్రతినిధులు హాజరుకానున్నారు.

దేశాభివృద్ధికి దోహదం



సాంకేతిక రంగ నిపుణులకు ఈ సదస్సు చక్కని వేదిక. పరిశోధన, సాంకేతిక రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులపై చర్చలు జరుగుతాయి. సదస్సు మన దేశాభివృద్ధికి దోహదపడుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగసంస్థలకు, విద్యార్థులకూ ప్రయోజనం ఉంటుంది.

– డాక్టర్ ఎల్.వి. మురళీకృష్ణారెడ్డి
ఐటీసీ చైర్మన్



సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
బుధవారం
9-8-2017

పుణ్య తీర్థం


వల్లూరమ్మవారు

వరాల తల్లి... వల్లూరమ్మ


వల్లూరమ్మ ఆలయం ముఖద్వారం

రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన అమ్మవారి ఆలయాలలో ప్రకాశంజిల్లా టంగుటూరు మండలం వల్లూరు గ్రామంలోని వల్లూరమ్మ ఆలయం ఒకటి. మూడు వందల సంవత్సరాల క్రితం హోమ గుండం నుండి ఉల్కాముఖిగా ఆవిర్భవించిన ఆదిశక్తి వల్లూరు గ్రామ నామంతో వల్లూరమ్మగా విఖ్యాతిపొంది, భక్తుల పూజలందుకుంటూ, ప్రజలను, పశుసంపదను వ్యాధిబాధల నుండి, దుష్టశక్తుల నుండి కాపాడే చల్లనితల్లిగా విరాజిల్లుతోంది.

వల్లూరమ్మ, జ్వాలాముఖి అమ్మవార్లిరువురూ బరూరు నరసింహ యోగీంద్రులనే సిద్ధుడి మంత్రప్రభావంతో హోమ గుండం నుంచి 300 సంవత్సరాల క్రితం ఆవిర్భవించారని ఆసక్తిదాయక కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఈ అమ్మవార్ల పేర్ల మీదుగా వల్లూరమ్మ, వల్లూరయ్య అని, జాలమ్మ, జాలయ్య అనీ ఈ ప్రాంతంలో పిల్లలకు పేర్లు పెట్టడం సంప్రదాయం.

వల్లూరమ్మ సన్నిధిలో శతచండీ యాగం

వల్లూరమ్మ ఆలయం తరువాతి కాలంలో కొంత శిథిలావస్థకు చేరి నిరాదరణకు గురైంది. 1984 జూన్ 24నుండి 29 వరకు ఆలయ ఆవరణలో శత చండీయాగాన్ని నిర్వహించారు. ఈ యాగం నిర్వహణతో ఆలయం దశ తిరిగింది. 1995లో మరోసారి చండీ యాగం జరిగింది. 1993లో ఆలయ జీర్ణోద్ధరణ, కుంభాభిషేకం, అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ, విమాన గోపుర నిర్మాణం, ముఖ మండప నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణం, సింహ ద్వార నిర్మాణం జరిగాయి. అనంతరం ఆలయంలో పరివార దేవతలుగా గంగమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠించారు. దేవాదాయ శాఖ పలువురు భక్తుల, దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసింది.

పొంగళ్ల సమర్పణ

ప్రతి ఆదివారం వల్లూరమ్మ ఆలయంలో భక్తులు పొంగళ్లను, మొక్కుబడులను సమర్పిస్తారు. రైతులు. వ్యాపారులు, సంతానార్థులు, అవివాహితులు తమ ఈప్సితాలు నెరవేరేలా చూడమంటూ అమ్మవారిని ప్రార్థిస్తారు. పొర్లుదండాలు పెడతారు. మేళతాళాలతో గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు.

వాహన పూజలు

వల్లూరమ్మ ఆలయం వాహన పూజలకు ప్రసిద్ధి చెందింది. జిల్లాకు చెందినవారే గాక గుంటూరు, నెల్లూరు జిల్లాల నుండి కూడా భక్తులు కొత్త వాహనాలను ఆలయానికి తీసుకువచ్చి పూజలు జరిపిస్తారు. ఆలయం చుట్టూ ఒకసారి వాహనంపై ప్రదక్షిణ చేస్తారు. అలా చేస్తే అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని, ప్రమాదాలు జరగవని విశ్వాసం.

సుందర శిల్పాలయం!

దాతలు, భక్తుల సహకారంతో ఆలయం లోపలి భాగంగా 16 విగ్రహాలను, శిల్పాలను ఏర్పాటు చేశారు. అష్టలక్ష్ములతోపాటు గాయత్రి, సరస్వతి, రాజరాజేశ్వరి అమ్మవారు, శివపార్వతులు, వినాయకుడు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, దక్షిణామూర్తివంటి దేవతామూర్తులను ఏర్పాటుచేస్తున్నారు. ఇవి జీవకళ ఉట్టిపడుతూ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

విశేష కార్యక్రమాలు

వల్లూరమ్మ ఆలయంలో శ్రావణ మాసంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహిస్తారు. వెయ్యిమందికిపైగా మహిళలు పాల్గొంటారు. ఆశ్వయుజ మాసంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కనుమ పర్వదినంనాడు అమ్మవారికి గ్రామోత్సవంతోపాటు వల్లూరు చెరువులో వల్లూరమ్మకు తెప్పోత్సవం నిర్వహిస్తారు. ప్రతి శుక్రవారం గుడి ఉత్సవం జరుగుతుంది.

ఆలయానికి చేరుకునే మార్గం

వల్లూరమ్మ ఆలయం విజయవాడ–చెన్నై ప్రధాన జాతీయ రహదారి పక్కన ఉంది. పల్లెవెలుగు బస్సులు, ఆటోలు, ప్రైవేటు వాహనాలు అందుబాటులో ఉంటాయి. వల్లూరు గ్రామం ఒంగోలుకు 12 కి.మీ.లదూరంలో ఉంది. బస సౌకర్యాలు ఒంగోలు, టంగుటూరుల ఉన్నాయి. వల్లూరమ్మ దేవస్థానంలో కూడా భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలను దేవస్థానం అధికారులు కల్పిస్తున్నారు.

- ఎంవిఎస్ శాస్త్రి, సాక్షి, ఒంగోలు


స్వయంభూశక్తులైన లింబాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి మూల విరాట్టు

దక్షిణాది బద్రి... లింబాద్రి


లింబాద్రి గుట్టపైన
రథోత్సవం
అయోధ్యాంజనేయ స్వామి

నిజామాబాద్ జిల్లాలోని లింబాద్రి గుట్ట తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయం. పచ్చని కొండల నడుమ ప్రకృతి రమణీయత మధ్యన అలరారే ఈ క్షేత్రంలోని స్వయంభూ శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని సందర్శించుకోవడానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తారు. ఏటా కార్తీక మాసంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. కార్తీక పౌర్ణమి రోజున జరిగే రథోత్సవానికి మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి కూడాభక్తులు వస్తారు.

భీమ్‌గల్ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో లింబాద్రి గుట్ట ఉంది. రెండంతస్తుల గుట్ట ఇది. మొదటి అంతస్తుపైకి మెట్ల మార్గం, రహదారి మార్గం ఉన్నాయి. మొదటి అంతస్తులో శ్రీవారి మాడ వీధులు, కమలా పుష్కరిణి, కళ్యాణ మంటపం, రథం గుడి, అయోధ్య ఆంజనేయ స్వామి ఆలయం ఉంటాయి. రెండవ అంతస్తులో లోతైన రాతి గుహలో కొలువుదీరిన స్వామి వారి మూల విరాట్టు ఉంది. ఈ స్వామిని దర్శించుకోవడానికి ఇరుకైన గుహ మార్గం గుండా వెళ్లాలి. ఈ గుహ మార్గం ప్రవేశ ద్వారం వద్ద జోడు లింగాలు ఉంటాయి. గుహమార్గం ద్వారా వంగుని 250 మీటర్లు వెళితే రాతి గుహలతో ప్రకృతిసిద్ధంగా ఏర్పడిన గర్భాలయంలో శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారి మూల విరాట్టు, పక్కనే నరనారాయణుల (కృష్ణార్జునుల) విగ్రహాలు కనువిందు చేస్తాయి.

శాంతనరసింహుడు

సాధారణంగా ఏ నరసింహ క్షేత్రంలో చూసినా స్వామి వారి విగ్రహం ఉగ్ర రూపంతో ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం తొడపైన లక్ష్మీదేవిని కూర్చోబెట్టుకుని శాంత రూపంలో దర్శనమిస్తాడు.

స్వయంభూ నరసింహ క్షేత్రం

శ్రీ లక్ష్మీ నరసింహుడి స్వయంభూ క్షేత్రాలలో ఇదొకటి. బ్రహ్మదేవుడు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ సమయంలో పార్వతి పాదాలను చూడడంతో కోపోద్రిక్తుడైన ముక్కంటి తన గోటితో బ్రహ్మ ఐదవ తలను తొలగించాడని పురాణం చెబుతుంది. దీంతో బ్రహ్మ ఇక్కడే తపమాచరించి శ్రీహరిని నరసింహుడిగా సాక్షాత్కరించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. దీంతో లక్ష్మీసమేతుడుగా స్వామి వారు ఇక్కడే వెలియడం అరుదైన విషయమని చెబుతారు.

దక్షిణ బద్రీనాథ్‌గా ప్రసిద్ధి

పవిత్ర బద్రీనాథ్ క్షేత్రం తర్వాత గర్భాలయంలో స్వామి వారి మూలవిరాట్టు పక్కన నరనారాయణుల విగ్రహాలు ఇక్కడ మాత్రమే ఉన్నాయి. దీంతో ఈ క్షేత్రానికి దక్షిణ బద్రీనాథ్‌గా విశిష్టత వచ్చింది.

జోడులింగాలు

పరమశివుడు తనకు సంప్రాప్తించిన బ్రహ్మహత్యా దోష నివారణకై తపమాచరించి దోష విముక్తుడై శ్రీవారి ఆజ్ఞచే ఈ క్షేత్రంలోనే జోడు లింగాల రూపాన వెలిసాడట. ఇందుకు ప్రతీకగా గర్భాలయ మార్గ ప్రవేశ ద్వారం వద్ద భక్తులకు జోడు లింగాలు దర్శనమిస్తాయి. యముడు ఈ క్షేత్రంలో బిల్వవృక్ష రూపంలో తపమాచరించి శాంతి పొందినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఇంద్రుడు ఈ క్షేత్రంలో స్వామిని కమలాలతో పూజించి శాప విముక్తుడైనాడట.

అయోధ్య హనుమాన్

శ్రీరాముని ఆజ్ఞతో కవి పుంగవుడైన హనుమంతుడు ఇక్కడకు వచ్చి తపమాచరించి నరసింహుని రూపంలో ఉన్న శ్రీరాముని దర్శించాడట. అందుకే కొండ దిగువ ప్రాంతంలో క్షేత్ర పాలకుడైన అయోధ్య హనుమాన్ ఆలయం కనిపిస్తుంది.

కమలా పుష్కరిణి

ఇక్కడి పుష్కరిణికి కమలా పుష్కరిణిగా పేరు. సతీ విక్రయ దోష నివారణకై సత్య హరిశ్చంద్రుడు నరసింహుని సేవించి తరించాడట. నరనారాయణులు సన్నిధానంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారట. ధర్మరాజు ఈ క్షేత్రాన్ని దర్శించి కృతార్థుడైనట్లు, ప్రహ్లాదుడు తపమాచరించినట్లు పురాణకథనం.

నామధేయులు

ఈ ప్రాంతంతో పాటు జిల్లా, పక్క జిల్లా అయిన రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలో అడుగడుగునా లింబాద్రి, లింబన్న, లింబయ్య, నర్సింహులు, నర్సయ్య, నర్సయ్య, నర్సింగ్ తదితర పేర్లు గల వ్యక్తులు తారసపడతారు. మండలంలో అడుగుడుగునా ఈ పేర్లు గల వాళ్లు కనబడతారు.

ఎలా వెళ్లాలి

హైదరాబాద్ నుండి నేరుగా ఆర్మూర్ వరకు బస్సులో రావచ్చు. నిజామాబాద్ జిల్లా కేంద్రం నుండి ఆర్మూర్ వరకు 25 కి.మీ. అక్కడి నుండి భీమ్‌గల్ మండల కేంద్రానికి 25 కిలోమీటర్లు. భీమ్‌గల్ నుండి 5 కిలో మీటర్ల దూరంలోని లింబాద్రి గుట్టకు బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల ద్వారా చేరుకోవచ్చు. బ్రహ్మోత్సవాల సమయంలో మాత్రమే దేవాలయం బస సౌకర్యం కల్పిస్తుంది.

- కైర రవి గౌడ్, సాక్షి, భీమ్‌గల్, నిజామాబాద్ జిల్లా


● మహేశ్‌బాబు

బర్త్‌డే గిఫ్ట్

మహేశ్‌బాబు బర్త్‌డే నేడు. ఆ విషయం ఫ్యాన్స్‌కి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వాళ్లను ఖుషీ చేయాలని ‘స్పైడర్’ టీమ్ ఓ గిఫ్ట్ ఇవ్వడానికి ప్లాన్ చేసింది. మహేశ్ పుట్టినరోజు సందర్భంగా చిత్రసమర్పకుడు ‘ఠాగూర్’ మధు, నిర్మాత ఎన్వీ ప్రసాద్, దర్శకుడు మురుగదాస్ ఈ రోజు కొత్త టీజర్‌ను విడుదల చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం రిలీజ్ చేసిన టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ– ‘‘ఒక్క పాట మినహా షూటింగ్ పూర్తయింది. ఈ నెల 23 వరకు పాట షూటింగ్ జరుగుతుంది. దీంతో షూటింగ్ పూర్తవుతుంది. మరోవైపు డబ్బింగ్, రీ–రికార్డింగ్ కార్యక్రమాలు జరుపుతున్నాం. దసరా కానుకగా సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ భాషల్లో ఈ సినిమాను విడుదల చేస్తాం’’ అన్నారు.

మా కాంబినేషన్‌లో మరో విజయం!


● దేవిశ్రీ

‘‘**సం**గీతం వచ్చు కదా అని కథలో అనవసరంగా ఎక్కడ పడితే అక్కడ వాడకూడదు. కథకు తగ్గట్టు ఎక్కడ తక్కువ వాడాలో కూడా తెలుసుండాలి. నేను కథకు తగ్గట్టుగానే మ్యూజిక్ ఇస్తాను’’ అని సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, రకుల్‌ప్రీత్ సింగ్ జంటగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన ‘జయ జానకి నాయక’ ఈ శుక్రవారం విడుదలవుతోంది. ఈ చిత్రానికి సంగీతం అందించిన దేవిశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ– ‘‘బోయపాటి స్టైల్ మిక్స్ అయిన ఫ్యామిలీ మాస్ ఎంటర్‌టైనర్ ఇది. సినిమా ప్రారంభం నుంచి మనం కూడా కథతో పాటే ప్రయాణిస్తాం. ఓ సారి దర్శకుడు త్రివిక్రమ్‌గారు ఫోన్ చేసి పవన్ కల్యాణ్‌గారి చిత్రానికి ‘అత్తారింటికి దారేది’ అన్నదే టైటిల్ అన్నారు. అంతపెద్ద స్టార్ హీరోకి ఆ టైటిల్ ఏంటి? అనుకున్నా. కానీ, కథ పరంగా చూస్తే కరెక్టే అనిపించింది. ఈ చిత్రానికి ‘జయ జానకి నాయక’ అని బోయపాటిగారు చెప్పగానే కథ నాకు తెలుసు కాబట్టి, కరెక్ట్‌గా సరిపోతుందనిపించింది. ప్రతి ఫ్రేమ్ బాగుంటుంది. కథకు తగ్గట్టుగా భారీ ఖర్చుతో తీశారు. స్టార్టింగ్ టు ఎండింగ్ ప్రేక్షకులు ఎంజాయ్ చేసే సినిమా ఇది. ‘భద్ర, తులసి, లెజెండ్’ తర్వాత బోయపాటిగారు, నా కాంబినేషన్‌లో వస్తున్న ‘జయ జానకి నాయక’ మరో విజయంగా భావిస్తున్నాం’’ అన్నారు.

నాయుడుగారుంటే ఆనందపడేవారు!


● తేజ

“**మా** పిల్లలు ఓపెన్‌గా మాట్లాడతారు. ‘ఈ కథ తీస్తున్నావా? ఫ్లాపేలే! నువ్వెళ్లి వాళ్లతో సినిమా తీయొచ్చుగా’ అంటుంటారు. ‘మీరేమో ఇక్కడ కూర్చుని చెబుతారు. వాళ్లు డేట్స్ ఇవ్వరు. ఒక్క హిట్ సాధించాలి’ అనేవాణ్ణి. ఈ ట్రైలర్ విడుదలకు ముందు నేనొస్తుంటే కొందరు లోపలకు వెళ్లి తలుపులు వేసుకునేవారు. ఇప్పుడు ఎదురొచ్చి ‘ట్రైలర్ బాగుంది. కంగ్రాట్స్’ అంటుంటే... ‘ఇదేదో ఆడే సిన్మాలా ఉంది’ అనుకున్నా. మా పిల్లలూ ‘హిట్’ అంటున్నారు” అన్నారు తేజ. రానా, కాజల్ అగర్వాల్ జంటగా ఆయన దర్శకత్వంలో డి. సురేశ్‌బాబు, కిరణ్‌రెడ్డి, భరత్ చౌదరిలు నిర్మించిన ‘నేనే రాజు నేనే మంత్రి’ ఈ శుక్రవారం విడుదలవుతోంది. తేజ చెప్పిన సంగతులు...

● నేను, మా ఫ్యామిలీ పొలిటికల్ సిన్మాలకు వెళ్లం. నేను వెళ్లనప్పుడు అలాంటి సినిమా ఎందుకు తీస్తా? ట్రైలర్, అందులో డైలాగులను చూసి పొలిటికల్ థ్రిల్లర్ అనుకుంటున్నారు గానీ... ఇందులో మసాలాలన్నీ ఉన్నాయి. రాజకీయాలు పది శాతమే ఉన్నాయి. రాజకీయ నేపథ్యంలో తీసిన భార్యాభర్తల కథే ఈ సిన్మా. కమర్షియల్ మీటర్‌లో ఆర్ట్ ఫిల్మ్‌గా తీశా. ● ఈ సిన్మాలో జోగేంద్ర అనే వ్యక్తి ఐదేళ్ల జీవిత కథను, అందులో మంచి–చెడు, దేశానికి బాగు చేసే, చేటు చేసే పనులు... అన్నీ చూపించా. రేపు మనం ఈ సీన్ చేస్తున్నామని రానాకి చెబితే, మర్నాడు క్యారెక్టర్‌కు కావల్సిన మూడ్‌లో సెట్‌కి వచ్చేవాడు. చాలామంది ‘నాకు నటన బాగా వచ్చు. నేను సూపర్ స్టార్’ అన్నట్టు సెట్‌కి వస్తారు, అదే ఫీల్‌తో చేస్తారు. రానా అలా కాదు. పాత్రకు తగ్గట్టు మారతాడు. ● నేను దర్శకుడిగా ఫెయిల్ అయ్యానో? లేదో? కానీ... కథకుడిగా కొన్నిసార్లు ఫెయిలయ్యా! ఈసారి కథ బలంగా ఉండాలనుకున్నా. ఈ కథను రాజశేఖర్‌గారితో ‘అహం’గా తీయాలనుకున్నా. వర్కౌట్ కాలేదు. కథకు న్యాయం చేయాలేనేమోనని వెనక్కి వచ్చేశా. తర్వాత సురేశ్‌బాబుతో కూర్చున్నాక రానాకు సూట్ అయ్యేలా కథలో మంచి మార్పులు జరిగాయి. నాకు పర్‌ఫెక్ట్ ప్రొడ్యూసర్ ఆయన. నేను అనుకున్న లెవల్ కంటే సినిమా బాగా రావడానికి ఆయనే కారణం. ట్రైలర్ బాగుందని షేక్ హ్యాండ్ ఇచ్చేవాళ్లలో కొందరు ‘సురేశ్‌బాబు బాగుందని చెప్పారంటే తప్పకుండా బాగుంటుంది’ అంటున్నారు. ● మద్రాస్‌లో సురేశ్ ప్రొడక్షన్స్ ఆఫీసు వెనుక అవుట్ హౌస్‌లో మా ఫ్యామిలీ ఉండేది. నేను స్కూల్‌కి వెళుతూ, వస్తూ గోడపై పోస్టర్లలో రామానాయుడిగారి పేరు చూస్తుండేవాణ్ణి. ఇప్పుడు సురేశ్ సంస్థలో సినిమా చేయడం హ్యాపీ. నాయుడుగారుంటే ఆయన మనవడితో మంచి సినిమా తీసినందుకు సంతోషపడేవారు. రష్ చూసి రానాతో ‘మీ తాతగారు ఉండుంటే బాగుండేది’ అన్నాను.

“ఆరో తరగతి, ఏడో తరగతి పిల్లలకు డ్రగ్స్ అలవాటు చేశారు. దీన్ని సహించకూడదు. చిన్న పిల్లలను కాపాడండి. వాళ్లే ఫ్యూచర్ సిటిజన్స్” అన్నారు తేజ. డ్రగ్స్ అంశంలో సినీ ప్రముఖుల పేర్లు రావడం సినిమాలపై ప్రభావం చూపిస్తుందా? అని తేజను అడగ్గా... “కథ బాగుంటే ప్రేక్షకులు చూస్తారు. అన్నా హజారే గొప్ప వ్యక్తి. ఆయన్ను హీరోగా పెట్టి సినిమా తీస్తే చూస్తారా? చూడరు! ఫలానా వ్యక్తి డ్రగ్స్ తీసుకుంటున్నాడనేది అనవసరం. సినిమా బాగుంటే చూస్తారు. వ్యక్తిగత అభిరుచులు, అభిప్రాయాలతో మనం (ప్రేక్షకులు) కనెక్ట్ అవ్వం” అన్నారు.

లవ్ డాక్టర్ | నన్నడగొద్దు ప్లీజ్


ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ అన్నయ్యా.. నేను రోజూ ‘లవ్ డాక్టర్’ చదువుతాను. ఇంచుమించు ఒన్ ఇయర్ నుంచి మేం ప్రేమించుకుంటున్నాం. పేరెంట్స్‌ని ఒప్పించి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. అయితే అమ్మాయి వాళ్ల ఇంట్లో చెప్పడానికి బాగా భయపడుతోంది. ‘వాళ్లు ఒప్పుకోరు చచ్చిపోదాం’ అంటోంది. ‘అలా చెయ్యడం తప్పు’ అని చెప్పా. కాస్త కూల్‌గానే ఉంది. కానీ, ‘ఇంట్లో వాళ్లకు చెబితేనే కదా తెలిసేది’ అంటే ‘ఈ సంగతి తెలిస్తే మా పేరెంట్స్ చనిపోతారు’ అంటోంది. వాళ్లు తనకి పెళ్లి చెయ్యాలని చూస్తున్నారు. ‘మా పేరెంట్స్ వచ్చి మీ పేరెంట్స్‌తో మాట్లాడతారు’ అంటే... ‘వద్దు మా ఇంట్లో వాళ్లు బాధపడతారు’ అంటోంది. పైగా ‘నేను హ్యాపీగా లేకపోయినా ఫర్లేదు, మా పేరెంట్స్ బాగుండాలి’ అంటోంది. ‘తన అమ్మానాన్నలు ఏం చెబితే అదే వింటా’ అంటోంది. నేను తను లేకుండా బతకలేను. ఏం చెయ్యమంటారు సార్. సలహా ఇవ్వండి.

- సుభాని

అగాధమవు జలనిధిలోనా ఆణిముత్యమున్నటులే
శోకాన మరుగున దాగి సుఖమున్నదిలే.....

‘సార్.. బ్లాక్ అండ్ వైట్ పాటలు పాడితే యూత్‌కి ఏమి అర్థమౌతుంది సార్’

ఈ మాత్రం అర్థం కాదా?

‘ఏంటి సార్ ఈ మాత్రం.. అని నొక్కి నొక్కి చెబుతున్నారు. ఒక్క ముక్క అంటే ఒక్క ముక్కా అర్థం కాలేదు’

అది తెలుగు... నీలాంబరీ!!

‘అది తెలుగు... అని మళ్లీ నొక్కుతున్నారేంటి సార్? అంటే ఇవాళ్టి యూత్‌కి తెలుగు రాదు... అని అంటున్నారా?’

అవ్వ! నేనలా అన్నానా!!

‘మీదంతా మతలబులే సార్... ఫస్ట్ ఆఫ్ ఆల్ స్ట్రెయిట్‌గా ఏదీ చెప్పరు. ఇక చెబితే ఇలా అర్థం కాకుండా చెబుతారు. అసలు దాని మీనింగ్ మీకు తెలుసా సార్?’

సముద్రమంతా దుఃఖం మింగేస్తున్న.. ప్రేమను తుఫానులు కుదిపేస్తున్నాయి ఆ సముద్రం లోతులలోనే సుఖం దాగి ఉంది అని చెప్పా!

అమ్మాయి ప్రేమ ఆణిముత్యం లాంటిది దాన్ని శంకించకు! పడవ మళ్లించు కొత్త దీవి వైపుకు పయనించు.. అని చెప్పా!! లైఫ్ ఈజ్ టూ షార్ట్ టు క్రై... పేరెంట్స్‌ను కన్విన్స్ చేయలేనప్పుడు పేరెంట్స్‌ను గౌరవించమని చెప్పా!!

‘అరటి తొక్క మరుగున దాగి పండు ఉన్నట్లే...’ అని నవ్వింది నీలు.

lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

8							7	5
5			7	2		9	1	
	9	7	5			4		8
2				8			9	
	8	3				5	4	
	1			5				3
		1			4	8	6	
	2	8		9	3			4
4	7							2

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరంలోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

3	1	8	[illegible]	9	5	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	2	[illegible]	3	5	1	8
5	[illegible]	[illegible]	8	[illegible]	[illegible]	[illegible]	7	[illegible]
6	[illegible]	5	1	[illegible]	8	[illegible]	4	[illegible]
1	8	9	5	2	4	6	3	7
[illegible]	3	[illegible]	9	[illegible]	6	8	[illegible]	1
[illegible]	5	[illegible]	[illegible]	[illegible]	2	[illegible]	[illegible]	6
4	2	6	3	[illegible]	9	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	6	5	[illegible]	1	2	4



